


పుట్టింట కలల పంట
మెట్టింట వలపుల జంట
కట్టింది సరితా చీరంట

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకునవి సేయకునికి పరాయణము పరమధర్మపథములకెల్లన్

THE ANDHRA PATRIKA GROUP OF MAGAZINES

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు

సంపుటి: 82 4-5-'90 సంచిక: 37

శకసం.1912 వైశాఖమాసం 14వ తేదీ

PRINTER, PUBLISHER & SANCHALAKUDU:
CHAKRAPANI

EDITORS:
VEERAJI
M. MADHAVA RAO

ASSOCIATE EDITORS:
POTLURI VENKATA RAO
Dr. GUMMANURU RAMESH BABU

SUB-EDITORS:
P. PRAMEELA
K. S. B. TILAK
BHISETTY LAXMANA RAO

ARTISTS:
KASI
CHALAM

PRODUCTION & ADMINISTRATIVE MANAGER:
M. THYAGARAJ

SENIOR ADVERTISEMENT MANAGER:
K. RAMACHANDRAIAH

CIRCULATION MANAGER:
S. APPADORAI

Printed and Published for
Nageswara Rao Estates Ltd., by
VAMARAJU CHAKRAPANI at the
Andhra Patrika Press, Gandhinagar,
Vijayawada-520 003,
Editor: VEERAJI
Phones Business: 61247, 61248,
Editorial: 75667.

వీక్లీ పోస్ట్

కమలాబాయి

20-4-1990 ఆంధ్ర సచిత్ర వార పత్రికలో పాత తరం నాయిక 'సురభి కమలాబాయి'ని పరిచయం చేసినందుకు సంతోష మన్పించింది. అరిపాక సూరిబాబుకి కృతజ్ఞతలు! సీరియల్స్ 'వజ్ర సంకల్పం', హిట్ లిస్ట్, సూపర్ హీరో' యిప్పుడిప్పుడే వేగాన్ని పుంజుకొనుటయే గాక పరమ కుతూహల పూరితంగా నున్నవనుట అత్యుక్తి కాబోదు! కె. ఆర్. కె. మోహన్‌గారి 'అందని బహుమతి' సర్వ జనావళికి కనువిప్పుసుమండి! ఆయనకు నా అభినందనలు! ఏతా వాతా చెప్పేదేమిటంటే ప్రతి పేజీ (అంటే ప్రతి అంశము) ద్విగుణీకృతోత్సాహం కల్గించెరది. (జి. కె.తో సహా) 20-4-1990 ఆం. స. వా. పత్రిక, ఇందుకు 'వీరాజీ'గారెంతో అభినందనీయులు! సకాలానికి మీ (మా) అభిమాన పత్రిక అందజేయగలరని విశ్వసిస్తూ!

—గొడవర్తి సూర్యమోహనరావు, ముంగండ.

కథలు

6-4-90 ఆంధ్ర సచిత్ర వార పత్రికలో దూరి వెంకటరావుగారి నాకీ శిక్ష చాలదు కథ మాకు ఎంతో నచ్చింది. రచయిత తీసుకొన్న కథ అంశం చాలా బాగుంది.

తర్వాత సీరియల్స్ అన్నీ మంచి ఇంటరెస్టింగా ఉండి వేటికవి పోటీ పడుతున్నాయి అని మేమనడంలో అతిశయోక్తి లేదు కదా!

పాఠకులు 'సెక్స్' కథలపై తమ అభిప్రాయాలు ఎంతో ఉన్నతంగా తెలియపర్చారు. సదా మీ (మా) పత్రిక సుందరంగా ఉండాలని అభిలషిస్తూ...

మీ (మా) ఆంధ్ర సచిత్ర వార పత్రిక పాఠకులు

—పెయ్యేటి సోదరీమణులు, ఒంగోలు

ఆలస్యం

వాణీ విశ్వనాథ్ ముఖ చిత్రం (20-4-90) అందంగా ఉంది. అయితే పత్రిక ఆలస్యాన్ని భరించలేకుండా ఉన్నాం. ఆలస్యానికి కారణాలేమైనా అభిమానులు ఆగలేక పోతున్నారనడంలో సందేహం లేదు. మున్నెం శారదగారి 'సూపర్ హీరో' చక్కగా ఉండి ఈవారం రజని కరుణాకర్‌ల వివాహం, విజయేంద్ర ఆశీర్వాదంతో జరగటం నాటకీయంగా ఉంది. అలాగే దమయంతి హోటల్ రూంలో ఇరుక్కుపోవడం వ్యభిచార నేరం క్రింద పోలీసులు అరెస్టు చేయడం కథ బాగుంది.

—పోలోజు వెంకటాచారి, బోధన్

ఈ వారం ప్రత్యేకం:

ఇన్సాట్-1 డి విజయం (సంపాదకీయం)-7, ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్-8, టానా పోటీ కథ-10, పారిశ్రామిక ప్రగతికి బంగారు సోపానం (తాజాకాలమ్)-22, 'మహాభారత్' సంగ్రామం-44, తొలి కార్టూన్ శ్రేష్ఠి రామారావు-51.

కథలు:
ధర్మవీర-24, మంచిమిత్రులు (దెయ్యం కథ)-38, కానుగ చెట్టు (కథల కాణాచి)-52, పాము-పగ (2వ భాగం)-64.


సీరియల్ నవలలు:
మున్నెం శారద- సూపర్‌హీరో-16, అమరేశ్వరరావు-హిట్‌లిస్ట్-32, శాతవాహన-వజ్రసంకల్పం-46, చల్లా సుబ్రహ్మణ్యం- లవ్‌గేమ్-58.

వ్యాసాలు, శీర్షికలు:
వీక్లీపోస్ట్-4, యువతాకవితా-13, ప్రశ్నావళి-14, హల్లో డాక్టర్ ఏం చెయ్యాలి?-15, హీరో సుమన్‌తో ఇంటర్వ్యూ-18, న్యాయచట్టం ప్రశ్నలు-జవాబులు-31, టిట్‌ఫర్ టాట్-45, పాముల భక్షకుడు-69, సినిమా సినిమా-71, సాహితీవజీల్-75.

ముఖచిత్రం: 'ఖుష్బూ' (ఫోటో: జగ్‌మోహన్)

విడిప్రతి వెల నాలుగు రూపాయలు!

G4138


అందరిలో
మీకో ప్రత్యేకత
• స్వచ్ఛమైన పట్టుచీరలు • ఫ్యాన్సీచీరలు
• డ్రెస్‌మెటీరియల్స్
• సల్వార్‌సూట్లు
మరియు సూటింగ్ • షర్టింగ్
కంచి పట్టుచీరలకు
ప్రత్యేక నిలయం
బొమ్మన
సారీ మందిర్
ఫోన్ : 241504
తిలక్ రోడ్, ఆబిడ్స్, హైదరాబాద్.








ఆ నొప్పికి స్ట్రాంగ్ చికిత్స అత్యంతావశ్యం

విపరీతమైన తలనొప్పులు, వొళ్ళునొప్పులు, భరించలేని నరముల తీపులు మరియు బెణుకులు—వీటన్నిటికీ అమృతాంజన్ స్ట్రాంగ్ పెయిన్‌బామ్ వుపశమనము చేకూర్చగలదు.

మీకు సుపరిచితమైన అమృతాంజన్‌లో యిమిడివున్న మూలపదార్థాములే మరింత శక్తివంతంగా సమ్మిళితం చేయబడినాయి అమృతాంజన్ స్ట్రాంగ్‌లో. విపరీతమైన నొప్పులను, బాధలను త్వరితంగా వుపశమింప జేయగలందులకే స్ట్రాంగ్‌గా తయారుచేయబడింది అమృతాంజన్ స్ట్రాంగ్.

అమృతాంజన్ స్ట్రాంగ్



మిక్కిలి బాధాకరమైన నొప్పులకు

అమృతాంజన్ లిమిటెడ్

OBM 881 TG

సంపాదకీయం...

ఇన్సాట్ - 1డి ప్రయోగ విజయం!

అనంత విశ్వగోళ ప్రమాణాలతో పోలిస్తే అణుమాత్రంకూడా ఉండని మానవ నిర్మిత అతి చిన్ని ఉపగ్రహాలు-ఈ సువిశాల భూగోళంచుట్టూ నిర్దేశిత కక్ష్యలలో పరిభ్రమిస్తూ, అంతుపట్టదనుకున్న రోదసీ నిగూఢ రహస్యాన్ని ఛేదించడంలో విజ్ఞానవేత్తలకి వేగులవారిగా, వార్తాహారులుగా పనిచేయడమేగాక, సగటు మనిషి సుఖ జీవనానికి టెలీకమ్యూనికేషన్ రంగంలో-అతని ఊహకి మించిన అపురూపమైన సేవలని అందిస్తున్నాయి! ప్రక్క-ప్రక్కన కూర్చున్న మనుషులు పరస్పరావగాహన కొరవడి భావసంధానం చేసుకోలేక కొట్టుమిట్టాడుతున్న ఈ 'దుష్ట'కాలంలో-సువిశాల భూగోళంమీద మానవుడు చొరలేని దుర్గమప్రాంతాల సమాచారాన్ని అందని దూరంలో వున్న మరొకచోటి మనిషికి లిప్తపాటులో అందించగల కృత్రిమ సమాచార ఉపగ్రహాలు మనకి, వేల కిలోమీటర్లదూరంలో అంతరిక్షంలో నిఘావేసి తుఫానుల పోకడలను, వానల రాకడలను భూమిమీదకి అందిస్తున్నాయి. రష్యావారి 'స్పుత్నిక్'(1957) ప్రయోగ విజయంతో ఊపు అందుకున్న యీ వైజ్ఞానికరంగ ప్రగతి మూడు దశాబ్దాలు నిండకుండానే అనూహ్యామైన విజయాలు సాధించింది!

స్వతంత్ర భారతదేశం కూడా 1972నాటి నుంచే రోదసీరంగంలో ప్రవేశించి 1984 నాటికి రోదసీ కక్ష్యలోకి 'రాకేష్‌శర్మ'ని పంపించి అంతరిక్షరంగంలో పరిశోధనలు చేస్తున్న దేశాలలో పెద్దపీట సంపాదించుకొంది.

మనవారు ఇండియన్ నేషనల్ సాటిలైట్ సిస్టమ్(ఇన్‌సాట్ సీరీస్)కి రూపకల్పన చేసుకోవడంతో వాతావరణ సమాచార పరిశోధన, టెలివిజన్ ప్రసారాలు, రేడియో ప్రసారాలు మొదలైనవాటిని మనకు కావలసిన పద్ధతిలో మనకనుగుణంగా రోదసీ కక్ష్యలో పరిభ్రమించే కృత్రిమ ఉపగ్రహాల ద్వారా స్వీకరించి యీ రంగంలో సొంత వనరులతో, సొంతకాళ్లమీద నిలబడగల ప్రయత్నాలకు గట్టి పునాదులు పడ్డాయి.


అయితే 'ఇన్‌సాట్' పరంపరలోని నాలుగు ఉపగ్రహాలు కూడా మన శాస్త్రవేత్తలు మన అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిర్దేశించిన ప్రమాణాలలో 'అమెరికా' లోని ఫోర్డ్ ఎయిరోస్పేస్ కార్పొరేషన్ తయారుచేసి యిచ్చినవే! ఇన్‌సాట్-1ఎ, 1982 ఏప్రియల్ 10వ తేదీనాడు అమెరికాలోని 'కేప్‌కెన్ వెరాల్' రోదసీకేంద్రం నుంచి కక్ష్యలో ప్రవేశపెట్టబడ్డది. భూమికి 37వేల కి.మీ. ఎత్తున పనిచేయడం ప్రారంభించినట్టే ప్రారంభించి ఆరు నెలలు నిండకుండానే బాలారిష్టానికి గురయ్యింది. మరునటి సంవత్సరం అక్టోబర్ 15న ఛాలెంజర్ ద్వారా స్థిరకక్ష్య చేరుకున్న 'ఇన్‌సాట్-1బి' చిన్నిచిన్ని లోపాలకు తట్టుకొని పనిచేయడం ప్రారంభించి యిప్పటిదాకా అపార సేవలని అందిస్తున్నది! మొన్నటి భీకర తుఫానుని పసికట్టింది కూడా యీ ఉపగ్రహమే! దురదృష్టవశాత్తు ఇన్‌సాట్-1సి పది సంవత్సరాలపాటు పనిచేయగల 'సత్తా' వున్నప్పటికి అందులోని విద్యుత్ ప్రసార సదుపాయలోపం కారణంగా అంతంతమాత్రంగా పనిచేసి ఏడాది తిరగకుండానే కన్నుమూసింది. వాస్తవానికి ఇన్‌సాట్-1డి ప్రయోగం పోయిన సంవత్సరం జూన్‌లోనే జరగవలసివుంది.

కానీ దురదృష్టవశాత్తు ఆ ప్రయత్నం విఫలమయ్యింది. దీనివల్ల టెలివిజన్ ప్రసారాలకు, టెలికమ్యూనికేషన్ ప్రసారాలకు యితరదేశాల కృత్రిమ ఉపగ్రహాల సేవలని అద్దెకు తీసుకోవలసివచ్చింది! ఇప్పుడు యీ 'ఇన్‌శాట్1-డి' జులైలో విజయవంతంగా పనిచేయడం ప్రారంభిస్తే మన అవసరాలని ఆదుకోగలుగుతుంది. ఇన్‌సాట్ సీరీస్ మన అంతరిక్ష పరిశోధనాశాఖ టెలీకమ్యూనికేషన్లశాఖ, మన వాతావరణ పరిశోధనశాఖ. మన రేడియో, దూరదర్శన్ వ్యవస్థ యీ నాలుగూ కలిసి సంకల్పించి సాధించిన ప్రాజెక్టు! అత్యవసర సమయంలో అంతరిక్ష విజయప్రవేశం చేసిన ఇన్‌సాట్1-డి ఇన్‌సాట్1-"బి"లాగా లేదా "బి" కన్నా బాగా-మనకు మాటలు, పాటలు, బొమ్మలు, వాతావరణ పోకడలు రోదసిద్వారా; రోదసినుంచీకూడా పంపించగలదని ఆశిద్దాం! ఇన్‌సాట్-1డి ప్రయోగంతో సంబంధంవున్న వారందరికీ హృదయపూర్వక జేజేలు!

తెలుగువారి నిరంతర సేవలో మాకిది 82వ సంవత్సరం

హేమాహేమీలను 'మట్టి'కరిపించిన

'ఫ్రెంచ్ ఓపెన్'



1990వ సంవత్సరం ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ కూడా **1989**వ సంవత్సరం ఫ్రెంచ్ ఓపెన్ లాగానే రెండు సింగిల్స్ విభాగాల్లోను సరికొత్త ఛాంపియన్లని, రికార్డులను యిచ్చింది.

ప్రపంచ కప్ 'సాకర్' వలన ఎప్పటిలా లభించే ప్రాముఖ్యత లభించకపోయినా, ఇవాన్ లెండిల్, మార్టినా నవ్రతిలోవా లాంటి అగ్రశ్రేణి క్రీడాకారులు వింబుల్డన్ కోసం వీటిని వదులుకున్నా యీ పోటీలు మొదటి నుండి చివరిదాకా సంచలనాత్మకంగా జరిగాయి.

అంచనాలు గల్లంతు

పురుషుల విభాగంలో టాప్ సీడ్ మరియు క్రిందటి సంవత్సరం ఫైనలిస్ట్ అయిన 'స్టీఫాన్ ఎడ్బర్గ్' మొట్టమొదటి రౌండ్‌లోనే అన్‌సీడెడ్ ఆటగాడైన స్పెయిన్‌కి చెందిన 'సెర్గీ బ్రుగ్వేరా' చేతిలో ఓడిపోయాడు. అలాగే టోర్నమెంట్ రెండోసీడ్ మరియు 'వరల్డ్ నంబర్ త్రీ' "బూమ్ బూమ్ బెకర్" కూడా మొదటి రౌండ్‌లోనే యుగస్లావియాకి చెందిన "గొరాన్ ఇవానిసెవిక్" చేతిలో ఓడిపోయాడు. ప్రథమ, ద్వితీయ ర్యాంక్ ఆటగాళ్ళిద్దరూ మొదటి రౌండ్‌లోనే ఓడిపోవడం గ్రాండ్ శ్లామ్ చరిత్రలోనే ప్రథమం కాగా మొదటి సీడ్ మొదటి రౌండ్‌లో ఓడిపోవడం ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ చరిత్రలో ప్రథమం. మొదటి రౌండ్‌లో ఓడిపోయిన ప్రముఖుల్లో భారతదేశానికి చెందిన 'రమేష్ కృష్ణన్,' అమెరికాకి చెందిన 'జేబెర్గర్' కూడా వున్నారు.

తన రంగు, రంగుల బట్టలతో, తను ధరించిన స్టాకింగ్స్‌తో దానికి మ్యాచ్ అయ్యే హెడ్ బ్యాండ్‌తో కోర్టులో ఆడుతూ, మధ్య మధ్యలో ప్రేక్షకులను నవ్వించే 'ఆంద్రూ అగస్సీ' అంపైర్లతో మొదటి రౌండ్‌లోనే వివాదం తెచ్చుకొన్నాడు. వెయ్యి డాలర్ల జరిమానా కట్టాడు. క్రిందటి సంవత్సరం ఛాంపియన్, 11వ సీడ్ అయిన 18 సంవత్సరాల మైఖేల్ ఛాంగ్ అతి కష్టం మీద క్వార్టర్ ఫైనల్స్‌కి రాగలిగినా అక్కడ మూడవ సీడైన 'ఆంద్రూ అగస్సీ' చేతిలో ఓడిపోయాడు. అగస్సీ సెమీస్‌లో 'ఆస్ట్రియా'కి చెందిన 'థామస్ మస్టర్'ని ఓడించగా, 'ఈక్వెడార్'కి చెందిన 30 సంవత్సరాల 'ఆంద్రెజ్ గోమెజ్' స్వీడన్‌కి చెందిన 'స్వెన్సన్'ని ఓడించి ఫైనల్స్‌కు చేరుకున్నారు. పది సంవత్సరాలుగా ఫ్రెంచ్ ఓపెన్‌లో ఆడుతున్నా మొట్ట మొదటిసారిగా ఫైనల్స్ చేరుకున్నాడు. దశాబ్దంపైగా టెన్నిస్ ఆడుతున్న అయిదవ సీడ్ గోమెజ్‌కి యిదే మొదటి గ్రాండ్ శ్లామ్ ఫైనల్. ఫైనల్స్‌లో తన అద్భుతమైన సర్వీసులతో, స్ట్రోక్ ప్లేతో అగస్సీని నాలుగు సెట్లలో ఓడించి తన మొట్ట మొదటి గ్రాండ్ శ్లామ్ టైటిల్ గెల్చుకున్నాడు.

కొత్త రికార్డులకు దారి

సుదీర్ఘమైన పోటీ

ఈ సంవత్సరం మరో రికార్డు కూడా నమోదు చేయబడింది. నెదర్లాండ్స్‌కి చెందిన 'పాల్ హార్‌హ్యూస్', అమెరికాకి చెందిన 'జిమ్‌ప్యూ'ల మధ్య అతి సుదీర్ఘమైన (టైబ్రేకర్ పద్ధతిలో) ఫ్రెంచ్ ఓపెన్ మ్యాచ్ జరిగింది. వీరిద్దరు కలిసి 61 గేమ్స్ ఆడారు. నాలుగు గంటల నలభై ఎనిమిది నిమిషాల పాటు జరిగిన యీ 'మరథాన్'లో హార్‌హ్యూస్ 6-4, 7-6, 6-7, 6-7, 7-5తో గెలిచాడు.




ఆంధ్రసచిత్రవారపత్రిక



మహిళల సింగిల్స్ విభాగంలో కూడా మొదటి నుండీ అనూహ్యమైన ఫలితాలనే యిచ్చాయి. అయిదవ సీడ్ జీనాగారిసన్ మొదటి రౌండ్‌లోనే ఓడిపోయింది. క్రిందటి సంవత్సరం అందరి అంచనాలను తల్లక్రిందులు చేసి 'స్టెఫీగ్రాఫ్'ని ఓడించిన ఫ్రెంచ్ ఓపెన్ గెలుచుకున్న 'స్పానిష్ సెన్సేషన్' అరంటా సాంచెజ్ వికారియో రెండవ రౌండ్‌లోనే టోర్నమెంట్ బయటకి వచ్చేసింది. తన దేశానికే చెందిన, తన డబుల్స్ పార్టనర్ అయిన 'మెర్సిడిస్ పాజ్' చేతిలో పరాజయం పొందింది. ఇదే టెన్నిస్ టోర్నమెంట్‌లో అమెరికాకి చెందిన యువతార 'జెన్నిఫర్ కాప్రియాతి' తన గ్రాండ్ శ్లామ్ జీవితం ప్రారంభించింది.

నూతన బాల

అతి చిన్నవయస్సులోనే ఒక ప్రొఫెషనల్ టోర్నమెంట్ ఫైనల్స్ చేరుకుని రికార్డు సృష్టించిన యీ 14 సంవత్సరాల కాప్రియాతి సెమీఫైనల్స్ వరకు చేరుకొని అతి చిన్న వయస్సులోనే ఫ్రెంచి ఓపెన్ సెమీ ఫైనల్స్ చేరుకున్న రికార్డుని కూడా తన సొంతం చేసుకుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనలిస్ట్ అయిన మరొక సీడెడ్ ప్లేయర్ 'మేరీ జో ఫెర్నాండెజ్'ని క్వార్టర్ ఫైనల్స్‌లో ఓడించి సెమీఫైనల్స్‌లో 'మోనికా సెలెష్' చేతిలో ఓడిపోయింది. అర్జంటీనాకి చెందిన గాబ్రియేలా సబటిని తన పూర్‌ఫామ్ కొనసాగిస్తూ 'జోనా నవోత్నా' చేతిలో ఓడిపోవడంతో కనీసం క్వార్టర్ ఫైనల్స్ కూడా చేరుకోలేకపోయింది. తన డబుల్స్ పార్టనర్ 'స్టెఫీ గ్రాఫ్'కి ఒక రకమైన వింత 'ఎలర్జీ' రావడంతో సబటిని డబుల్స్ పోటీ నుండి కూడా విరమించుకొంది. గ్రాఫ్‌కి యీ టోర్నమెంట్ మొదటి నుంచి 'సైనసైటిస్'తోపాటు ఒక వింత 'ఎలర్జీ' కూడా పట్టుకుంది. ప్రతిసారి ఫ్రెంచ్ ఓపెన్ ఆడుతున్నప్పుడు యిలాగ ఆరోగ్యం పాడవుతుందన్నప్పటికీ ఒక సెట్ పోగొట్టుకోకుండానే ఫైనల్స్ చేరింది. బహుశా 'ఫ్రెంచ్ ఓపెన్' అంటేనే ఎలర్జీ వచ్చినట్టుంది. యుగస్లావియాకి చెందిన 16 యేళ్ల 'మోనికా సెలెష్' నాలుగవ రౌండ్‌లో క్వార్టర్స్‌లో తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొన్నా తరువాత సెమీఫైనల్స్‌కి చేరుకొంది. నాలుగవ రౌండ్‌లో కెనడాకి చెందిన 'హరికేన్ హెలెన్' అని ముద్దుగా పిలువబడే హెలెన్ కెలెసీ చేతిలో ఒక సెట్ కోల్పోయి చివరికి 6-4, 4-6, 6-4 స్కోరుతో గెలిచింది. క్వార్టర్స్‌లో బల్గేరియాకి చెందిన 'మాన్యుయేలా మలీవా' చేతిలో యించుమించు ఓడిపోయే పరిస్థితిని ఎదుర్కొంది. ఫైనల్స్‌లో 'మోనికా సెలెష్' వరల్డ్ నెం-1 'స్టెఫీ'ని వరుస సెట్లలో ఓడించి తన మొట్ట మొదటి గ్రాండ్ శ్లామ్ టైటిల్ గెలుచుకొంది. తన రంగు రంగుల బట్టలతో డబుల్ ఫిస్టెడ్ ఫోర్‌హ్యాండ్, బ్యాక్ హ్యాండ్‌లతో ప్రతి షాట్‌కీ గర్జిస్తూ ఆడే మోనికా ఒకప్పుడు 'అన్ బీటబుల్' అనుకున్న 'స్టెఫీ'ని 7-6, 6-4 స్కోరుతో చిత్తు చేసి 'అరంటా' పేరు మీదనున్న వరల్డ్ రికార్డుని తను లాగేసుకొంది. క్రిందటి సంవత్సరం 'గ్రాఫ్'ని ఓడించి గ్రాఫ్ మీదే 'గ్రాఫ్' రికార్డుని బ్రద్దలుకొట్టిన 17 యేళ్ళ అరంటా రికార్డు మోనికా వశమయ్యింది. 16 యేళ్ల 'మోనికా' అతి చిన్న వయస్సులో యీ టైటిల్ గెలుచుకున్న మహిళ అయ్యింది. దీనిని బట్టి వచ్చే సంవత్సరం 'కాప్రియాతి' యీ రికార్డు గెలుస్తుందా? ఇంతకుముందు బెర్లిన్‌లో జరిగిన ఒక టోర్నమెంట్ ఫైనల్లో కూడా 'సెలెష్' స్టెఫీని వరుస సెట్లలో ఓడించిన వరుసగా 66 మ్యాచ్‌ల్లో గ్రాఫ్ సాధించిన విజయపరంపరకు అడ్డుకట్ట వేసింది. ఈ టైటిల్ గెలుపు 'మోనికా'కి వరుసగా 32వ విజయం. వరుసగా ఆరవ టైటిల్. గత రెండు సంవత్సరాలలో ఎవరూ సాధించలేకపోయిన ఘనతని కూడా సాధించింది. వరుసగా రెండుసార్లు అదివరుస సెట్లలో 'గ్రాఫ్'ని చిత్తు చేసింది. క్రిందటి సంవత్సరం యిదే టోర్నమెంట్‌లో గ్రాఫ్ చేతిలో 0-6, 1-6 స్కోరుతో ఓడిపోయి కన్నీరు పెట్టిన 'సెలెష్'కి యిది తియ్యని ప్రతీకారం.


కాప్రియాతి

పుర్రచేతికి పట్టం

ఈసారి ఛాంపియన్లు యిద్దరూ 'లెఫ్ట్ హేండర్స్' కావడం విశేషం. మొదటి రౌండ్‌లో యుగస్లావియాకి చెందిన 'ఇవాని సెవిక్' ప.జర్మనీకి చెందిన 'బెకర్'ని ఓడించగా, ఫైనల్స్‌లో యుగస్లావియాకి చెందిన 'మోనికా', పశ్చిమ జర్మనీకే చెందిన 'గ్రాఫ్'ని ఓడించింది.

దీనిని బట్టి చూస్తే జూన్ వారాంతంలో ప్రారంభమయ్యే 'వింబుల్డన్'లో 'గ్రాఫ్'కి 'మోనికా' 'కాప్రియాతి', 'సబటిని'లతో పాటు, 'ఆల్‌టైమ్ గ్రేట్' 'మార్టినా నవ్రతిలోవా' నుండి గట్టిపోటీ వుంటుంది.

జూనియర్స్ విభాగంలో 'బాలికల'టైటిల్ 'మెగడలీనా మలీవా' గెలుచుకుంది. ఈమె బల్గేరియాకి చెందిన 'మాన్యుయేలా', 'కాథరీనా మలీవా'ల చెల్లెలు. బాలుర విభాగంలో 'ఇటలీ'కి చెందిన 'ఆండ్రియాగాడెంజీ' గెలుచుకున్నాడు. సీనియర్స్ మహిళల డబుల్స్ టాప్‌సీడ్స్ జోనానవోత్నా, హెలీనాసుకోవాలు గెలుచుకోగా, పురుషుల విభాగంలో స్పెయిన్ జంట ఎమీలియో సాంచెజ్, 'సెర్గి క్యాజల్' గెలుచుకున్నారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో స్పెయిన్‌కి చెందిన అరంటాసాంచెజ్ మెక్సికోకి చెంది 'జోర్జ్ లొజానో' గెలిచారు.


ఈ టైటిల్ గెలవడంతో 'సెలెష్' ఈ శతాబ్దంలోనే గ్రాండ్ శ్లామ్ టైటిల్ గెలుచుకున్న అతి చిన్న వయస్కురాలయింది. ఈ గెలుపుతో 'మోనికా'కి 3,00,000 అమెరికన్ డాలర్లు లభించాయి.

-వీర జైకిరణ్



సమాధానం

మోదు రాజేశ్వరరావు



"డాడీ!"

"ఏంటమ్మాయ్!"

'ఇవ్వాళ"

"ఆ ఇవ్వాళ"

"మరేమో మా టీచర్ కాంపోజిషన్ నోట్ బుక్ కొనుక్కురమ్మన్నారు."

"అలాగా."

"మరి మాక్కూడా ఫీజుకట్టేందుకు ఆఖరి రోజు డాడీ."

"అలాగామ్మా..... అయితే వెళ్ళి మీ మమ్మీనడగండి తల్లులు. నా దగ్గర మూటలేంలేవు మీ తాత నాకు మిగిల్చిందీలేదు.... మీ అమ్మ నా దగ్గరకి పట్టుకొచ్చిందీలేదు" వంటింట్లోవున్న సావిత్రికి వినిపించేట్టు గట్టిగా అరిచాడు. పాపం పిల్లలకి అర్థంకాక అలాగే వుండిపోయారు బిక్కమొహాలువేసుకుంటూ.

"వెళ్ళండి వెళ్ళి మీ మమ్మీ దగ్గర ఏడ్వండి" అంటూ కాఫీ కప్పును టేబిల్ మీద విసురుగాపెట్టాడు సుందరం.

ఆ కేకకి పిల్లలు అదిరిపడి పారిపోయారు దూరంగా.

సావిత్రి వంటింట్లోనుండి బయటికి వచ్చింది. సుందరం బూట్లువేసుకుంటూ తల పైకెత్తి "ఏం...... ఏం కావాలి?" అన్నాడు.

"ఎందుకండీ అనవసరంగా వాళ్ళని తిడతారు?"

"ఏం అంత పౌరుషం వొచ్చిందా - వాళ్ళనంటె.... అంత పౌరుషమేవుంటే ఇంకా రావలిసినదంతా తెచ్చిపెట్టమను" గట్టిగా అరిచాడు సుందరం.

"ఇంకా వాళ్ళదగ్గిరేవుంది...పాత ఇల్లు తప్ప. అయినా మీకేం తక్కువచేసారు యాభైవేలు నగదు, స్కూటర్, కలర్ టీవి.... ఇవన్నీ చాలకనా ఇంకా వాళ్ళ మీదపడి ఏడుస్తున్నారు" సావిత్రి గబగబా దండకం చదివింది.

"అవన్నీ పెట్టారనేగా నీ కింత అహంకారం?"

"అహంకారం అంటె నాకు తెలిసుంటే నే నిన్నికష్టాలు పడివుండగలనా?"

"అంటే?"

"మీ కర్థంకాదులెండి!"

"సర్లే ఎలాగోఏడు... నాకాఫీసుకు టైం అవుతుంది... సాయంత్రం రావడం ఆలస్యం అవుతుంది......బహుశా రాత్రికూడా కావచ్చు వస్తాను" సుందరం స్కూటర్ వీధిలోవున్న దుమ్మును సావిత్రిమీదకు విరజిమ్ముతూ బర్రున ముందుకుసాగింది.

పారిపోతున్న సుందరంవైపు చూస్తూ అలావుండిపోయి ఆలోచనల విహారం చేసింది సావిత్రి గుమ్మంలోనే.

ఆరేళ్ళక్రితం సుందరం సావిత్రి అందమైన నవదంపతులు. పాపం ప్రస్తుతం అందవిహీనులైన వయోదంపతులు. సుందరంకి డబ్బంటే పిచ్చి కాని ఉద్యోగంచేస్తున్న సావిత్రిని అభిమానంతో మానెయ్యమన్నాడు. ఆడదాని సంపాదనతో బ్రతకడం యిష్టంలేదన్నాడు. అందులోనూ భార్య సంపాదనమీద, పాపం సావిత్రి కాదనలేకపోయింది. మానేసింది.

ఆమె చదువుకున్న ఎం.ఏ; బి.ఇడి. నిరర్థకంఅయింది. నాలుగేళ్ళు తిరిగాక ముగ్గురుపిల్లల తల్లైంది.

ఇద్దరుపాపలు, ఓ బాబు. సంసారం ఈదలేక సుందరం అపుడపుడు వెర్రికేకలు వేస్తుంటాడు. తనకొచ్చిన జీతం చాలదంటూ తలకిందులుగాపడి చిందులుతొక్కుతుంటాడు. ఆ సందర్భంలోనే సావిత్రి అమ్మగారిమీద కూడా అపుడపుడూ విసుర్లు, విరసాలు, అది ముదిరిపోయి ఈమధ్య యింటికి రావడం ఆలస్యంగానే వస్తున్నా అదొక్కటైనా సహించేది పాపం సావిత్రి. దానికితోడు కాస్త బలం మందు... ఆ రాత్రంతా సావిత్రికి పిల్లలకి జాగరణ - అందరూ ఏవనుకున్నా ఫర్వాలేదనుకొనే సుందరంకి, సావిత్రి ఆ విషయంలో పూర్తి వ్యతిరేకి.... పాపం అందుకే అందమైన సంసారం ఇలా......

"మమ్మీ స్కూల్కి టైం అయ్యింది. టిఫిన్ పెట్టు" పెదపాప కేకతో ఈ లోకం లోకివచ్చింది సావిత్రి.

పిల్లలందరికి అన్నీ అందించి స్కూలుకి పంపించింది. తను సంసారసముద్రంలోకి దూకింది. సరిగ్గా పదిదాటింది పాపం ఆరోజు

టానా-ఆంధ్రసచిత్ర వార పత్రికల సంయుక్త సాహితీ సంబరంలో రు.500/- బహుమతి పొందిన కథ

నావ ఎక్కేసరికి!

* * * * * * *

"ఏవిటి సుందరం ఎపుడుచూసినా వర్రీస్ వర్రీస్ అంటావ్?" సత్యం అడిగాడు.

"అవును నిజంగానే వర్రీస్..... గవర్నమెంటువారిచ్చే ఈ రెండువేలు జీతం ఏం సరిపోతుందిరా మా సంసారానికి. ముగ్గురు పిల్లలు....వాళ్ళ చదువులు...." సుందరం చదవబోయాడు.

"ఏంరా అందరికీ అదే జీతం వస్తుందిగా మరి మేం ఎలావున్నాం. అయినా శుభ్రంగా వుద్యోగంచేస్తున్న మా చెల్లాయిని ఆ పాటు మానెయ్యమన్నావ్. ఆమె ఎంతో కొంత తెస్తుందిగా. నీక్కాస్తా...."

"ఆవిడ వుద్యోగంచెయ్యడం నా కిష్టం లేదురా."

"ఏం? ఎందుకనీ?"

"ఆడవాళ్ళ సంపాదనతో మనం బ్రతకడం....."

"మనకి చేతకాదన్నపుడు... ఆమె సహకారం, సహాయంపొందడంలో...."

"నా కిష్టంలేదురా."

"ఆమెకి ఆ అర్హతలున్నాయికదరా."

"అయితే"

"సుందరం నువ్వు చాలా పొరబడుతున్నావ్.... భార్య అంటె మనతో కలిసి సంసారజీవనంచేస్తూ మనకి వండి వడ్డించే యంత్రంగా మలచకూడదు. ఆమె యింటిలో సహధర్మచారిణి అనుకున్నా నీకు సంపాదనలో సహాయకారిగా ఎందుకనుకోకూడదు?"

"సారీ నేననుకోలేను.... సరేకాని ఓ పిఫ్టీవుంటే యివ్వు."

"ఎందుకు.... బార్ కేనా.... లేకపోతే పేకాటకా..... లేదా సాయంత్రం ఆ సరోజతో బీచ్కా.... ఎందుకురా నీకీ వ్యసనాలు సుందరం?"

"బాధలు.... బాధలు తట్టుకోలేకనేరా సత్యం!"

"బాధలుపడుతూ వ్యసనాలకిలోనైనవాడు యిలా చెబుతాడు. నామాట విని యివన్నీ మానుకుంటే నీ సంసారం హాయిగా......"

మాట పూర్తికాకముందే సుందరం పారిపోయాడు సరోజ టేబుల్ దగ్గరకి!

* * * * * * *

రాత్రి పదిగంటలు దాటింది. సావిత్రి భోజనంచెయ్యకుండా సుందరంకోసం మేడమీద మంచు కురుస్తున్నా అలా నిల్చుంది. పిల్లలంతా హాయిగా నిద్రపోతున్నారు.

సావిత్రికి యిదేం కొత్తకాదు. ఆమెకు ఆ జీవనం అలవాటై దాదాపు రెండేళ్లైంది.

దూరంగా ఏదో స్కూటర్వస్తున్న శబ్దం. లైటుకూడా లేదు. సుందరం అనుకుంది. గబగబా క్రిందికివెళ్ళి తలుపుతెరిచింది.

వచ్చింది సుందరం. స్కూటర్స్టాండ్ వెయ్యబోయి తూలాడుగభాల్న. సుందరమే తమాయించుకొని ముందుకొస్తున్న సావిత్రిని కోపంగా చూసాడు. సుందరం కళ్ళు ఎర్రగా



శ్రీ మోదు రాజేశ్వరరావు

శ్రీ మోదు రాజేశ్వరరావు 'సమాధానం' కథానిక రచయిత. జననం, చదువు, షిప్యార్డులో చిరుద్యోగం అన్నీ విశాఖపట్టణంలోనే. జన్మదాతలు శ్రీ మోదు గురుమూర్తి, సత్యవతులు. తనను పరిచయం చేసుకుంటూ:

"వివిధ సాహిత్య ప్రక్రియలు చేస్తున్నప్పటికీ, కార్టూన్లు, చిత్రాలు గియ్యడం అంటే చాలా యిష్టం! రాజా పేరుతో కార్టూన్లు నా విప్లవాన్ని చెబుతాయి! నాకు ఎన్ని బహుమతులు లభించినా...నావి ఎన్ని రచనలు ప్రచురించినా...ఈ బహుమతి నేనెప్పటికీ మరువను, ఎందుకంటే నా రచనలన్నింటిలోను ఎక్కువ (కార్టూన్లు, కవితలు) ఈ ఆంధ్ర సచిత్ర వార పత్రికలోనే వచ్చాయి కనుక. అందుకే నేనెప్పటికీ వీరికి కృతజ్ఞుణ్ని! "అక్షర లక్షలు", "అక్షరోదయం" నా కవితా సంపుటాలు" అంటున్నారు.

పున్నాయి. మాట్లాడకుండా ఆమెను, తమె రాకను గమనించకుండా లోపలికి వెళ్ళిపో యాడు తూలుతు. సావిత్రి తలుపేసింది. లోనికివస్తూనే "ఏవండీ భోజనంచెయ్యరా?"

"ఉ........"

"భోజనం."

"నాకు భోజనం అక్కర్లేదు. ఎక్కడ పిల్లలెక్కడే...చెప్పు."

"పిల్లలు నిద్రపోయారండి. మీరు భోజ నంచెయ్యండి."

"నేన్తిన్నాననన్నా వినిపించలే."

"ఇలాఅయితే ఎలాఅండి... మీరు యిలా వున్నపుడు కనీసం....."

"ఇలావున్నానా..... ఎలాగే" అంటూ సావిత్రి జుట్టుపట్టుకొని - "ఇలాఅంటె తాగా ననా నీ వుద్దేశ్యం....స్కౌండ్రల్ - ఫూల్" అంటూ గట్టిగాకొట్టాడు. సావిత్రి దూరంగా వెళ్ళిపడిపోయింది.

కళ్ళనుండి నీళ్ళు నదులుగాపారాయి. అక్కడేవున్న టీపాయ్అంచు నుదుటికి తగిలి రక్తం చిమ్మింది.

"నన్ను నన్ను - తాగుబోతు అంటావా?"

"లేదండి అన్లేదు.... మీరు నామాట విని పడుకోండి ప్లీజ్ - పిల్లలు లేచిపోతే భయపడతారండి" అంటూ పిల్లలుపడుకున్న గది వైపు చూసింది. అంతే కొయ్యబారిపో యింది పాపం సావిత్రి. అప్పటికే పెదపాప, చినపాప నిద్రలోంచి లేచి గుమ్మంపట్టుకొని ఏడుస్తున్నారు.

ఇదంతాపట్టని సుందరం బెడ్రూంలోకి వెళ్ళి మంచంమీద వాలాడు. సావిత్రి తల కితగిలిన దెబ్బయినా చూసుకోకుండా పిల్లల్ని పడుకోబెట్టడానికి వెళ్ళింది వాళ్ళగదిలోకి.

సుందరం కేకలేస్తున్నాడు "సావిత్రి.... సావిత్రి కమ్హియర్."

సావిత్రి పరిగెట్టింది. "ఏంకావాలండి?"

సమాధానం

సుందరం కాళ్ళదగ్గర నిలబడి అడిగింది.

"నువ్వే సావిత్రి కమ్." అంటూ మంచంమీద పడుకోమన్నాడు. సావిత్రి ఆయ నపక్కకు చేరింది.

ఆతనిచేతులు ఎలుగుబంటి చేతుల్లాగా ఆమెను ఆవహించుకున్నాయి. ఆమెను చిత్ర హింసలుచేస్తున్నా పాపం ఆ కంపును భరిస్తు సావిత్రి శవంగా మారి కళ్ళను నీళ్ళతో నింపు కుంది. ఓ గంటదాకా ఆ మృగవాంఛకు బలైంది సావిత్రి. ఆ తర్వాత పాపం లేచిచూసేసరికి సుందరం నిద్రపోతున్నాడు. సావిత్రి మంచంమీదనుండి లేచి పిల్లలద గ్గరకు వెళ్ళింది. కుళ్ళికుళ్ళి ఏడుస్తూ ఆ రాత్రి గడిపింది.

* * * * * * *

"సావిత్రి.... సావిత్రి...." ఇలాంటి పిలుపు పెళ్ళైనకొత్తలో వింది. మళ్ళీ యిదే వినడం సుందరం నోటివెంట. ఆ పిలుపులో ఎంతో అభిమానం కనిపించి ఆనందంతో పరు గులుతీస్తూవచ్చింది. "ఏవండీ పిల్చారా?"

"సావిత్రి రాత్రి జరిగిందాన్ని మర్చిపో తానని మాటివ్వు... నో నో నన్ను క్షమిం చానని అను సావిత్రి."

"అబ్బెబ్బె అవేం మాటలండి. నేను మిమ్మల్నిక్షమించడం ఏవిటండి....రండిరండి స్నానంచేసి కాఫీ తీసుకుందురుగాని" సావిత్రి పొంగిపోతూ అంది.

"నువ్వు క్షమించానంటేనే నేనన్నీచే సేది."

"అయ్యో క్షమించాను."

"ఓ.కే..." అంటూ సుందరం బాత్రూంవైపు పరిగెట్టాడు.

సుందరంలో పాత సుందరాన్ని చూసింది సావిత్రి. ఎంతో సంతోషంకల్గింది ఆమెకు. పిల్లలుకూడా చదువులు ఆపేసి ఆమెవైపు అలా చూస్తూవుండిపోయారు.

"సావిత్రి నే రెడీ. కాఫీ ఏది?"

"అపుడే స్నానం అయిపోయిందా! భలే వారే. ఉండండి తెస్తాను." అంటూ వంట గదివేపు పరుగుతీసింది.

"ఒరే మీరు బాగా చదువుకోవాలి. చదు వుకుంటె మీకన్నీ కొంటాను. ఓ.కే."

"ఇదిగోండి" సావిత్రి కాఫీ అందించింది.

కాఫీ తాగుతూ "సావిత్రి ఓసారిలా రా" అంటూ లేచి వరండాలోకి తీసుకువెళ్ళాడు.

"ఏంటండీ విశేషం?"

"ఏంలేదు. నీకో విషయం చెప్పాలి."

"ఏమిటది?"

"మన సంసారం గడవడం చాలాకష్టం గావుంది కదూ. అందుకు మన ఆర్థికపరి స్థితేనని నీక్కూడా తెల్సుననుకుంటాను."

"అయితే నన్ను మళ్ళీ ఉద్యోగం చూసు కోమంటారా?" సావిత్రి ఆత్రం.

"అబ్బెబ్బె. అదంత సులువుగా దొరు కుతుందా.... దొరికినా ఏ మూడొం దలో - నాలుగొందలో యిచ్చే ఉద్యోగం వస్తుంది. పైగా నా డియర్ని కష్టపెడ తానా?" అంటూ బుగ్గగిల్లాడు.

"అయితే ఏవంటారు?"

"అబ్బే ఏంలేదు. మా ఆఫీసులో సరోజ అని ఒకామెవుంది. ఆమెకు ఎవరూలేరు. తనొక్కత్తెవుంది. ఆమెకు నెలకు మూడువేలు జీతం... ఆమెను మన ఇంటికి తెచ్చుకుంటె ఎలావుంటుందంటావ్?"

సావిత్రి నిశ్చేష్టురాలైంది. పాతాళానికి విసిరేసినట్టనిపించింది. హృదయాన్ని ఎవరో పిండుతున్నట్టనిపించింది. కళ్ళవెంబడి నీళ్ళు ఏరులైపారాయి. "ఏవండీ.... మీరు..... మీరు...."


"ఎస్. నేనే. నాకుతెలుసు ఈ విష యంలో నీ నోట మాట రాదని."

"ఏవిటి మాట్లాడుతున్నారో ఒళ్ళుతెలిసే అంటున్నారా?" సావిత్రి గర్జించింది.

పరిస్థితిని గమనించిన సుందరం ఆమె పీకమీద తన రెండుచేతులు వేసి "డియర్ సావిత్రి.... ఇది నా తుది నిర్ణయం. అరిచినా లాభంలేదు. సాయంత్రం ఆమెను....నో.... మంచిరోజుకాదు. రేపే ఆమెను తీసుకొస్తాను. బైదిబై... ఈ సాయంత్రానికి నీకు టైంయి చ్చాను. వస్తాను" విసురుగా పారిపోయాడు స్కూటర్మీద.

వదిలిన మెడను రెండుచేతులతోను పట్టు కుని కుమిలిపోయింది సావిత్రి. పిల్లల రాకను గమనించి "పదండి పదండర్రా స్కూలుకి" అంది మెల్లగా.

* * * * * * *



యువతా! కవితా!!

కళామయం జీవనం

యంత్రం కాదు మనిషి
కేవలం కాలంతో
పరిగెత్తడానికి!
రుషి కాదు మనిషి
కేవలం తపస్సులో
గడపడానికి!
జీవితాన్ని కళల తేనీటిలో ముంచి
రసానందంలో తన్మయించే
రసపిపాసి మనిషి!
కళ వెన్నెలైతే
మనిషి చంద్రుడు!
కళ కోకిల గానమైతే
మనిషి వసంతం!
మానవతా సౌధానికి
కళే పునాది!
కళ ఉప్పొంగిన
తరంగమైతే
మనిషి ఓ సముద్రం
మనిషి ఓ పుష్పం
కళ పరిమళం!

-దిట్టకవి

మృత్యువు

సుఖాల
తీరాల నుండి
దూరం చేస్తుంది!
అయితేనేం?
కష్టాల
కంటకాల నుండి
కడ తేర్చుతుంది!!

-వాసాల నరసయ్య

కొలబద్ద

తల్లి ఒడినిదాటి
వీధిబడిలో వాలాను
కుడిపాదం పెట్టమంటూ
"కులమేది?"
'ఓం నమః' అంటూ
"మతమేదీ?"
"శివాయః" దిద్దిస్తూ

"షెడ్యూల్డా? ఫార్వర్డా?"
కురిపించారు ప్రశ్నల వర్షం!
ఆ వయసులో అర్థం కానిది
జీవన ప్రయాణంలో తెలుసుకున్నది
ఆ ప్రశ్నల యొక్క ప్రాముఖ్యం
తెలివి తెచ్చిన గోల్డ్ మెడల్
తాకట్టుకు కూడా పనికిరాదంటే
తహసిల్దారిచ్చే కులపత్రం
తరతరాలకు తిండిపెడ్తానంటోంది

అందుకే
చదువుకు కొలబద్ద
కాదిక "జ్ఞానం"
పుట్టిన "కులం"!

–శింగరాజు శ్రీనివాసరావు

వార్తలు కరువయాయి

పిల్లి జాగిలాన్ని కరచి
కండ ఎక్కపీకిందంటే
......అది వార్త!

ఎలుకలన్నీ కలిసి
గండుపిల్లిని రక్కి చంపాయంటే
......అది వార్త!

తనను మింగటానికి తెరచిన
కొండచిలువ నోట్లోకి
కప్పకత్తి విసిరిందంటే
......అది వార్త!

తన గూట్లో కోకిల పెట్టిన
గ్రుడ్లని పొదగకుండా
కాకి కాలితో తన్నేసిందంటే
......అది వార్త!

పేరుకే అన్నీ వార్తాపత్రికలు కాని
వాటిలో వాస్తవానికి వార్తలుండవు
చేవచచ్చిన జనంలో చైతన్యం లేనిదే
వార్తలెలా పుడతాయి?

-పుట్రేవు రాఘవేంద్రరావు

ప్రే(దో)మ

దోమ
కుడితే
బోదకాలు!
ప్రేమ
కుడితే
జీవితానికి
తిలోదకాలు!!

–కవిబాబు

సాయంత్రం ఆరైంది. సుందరం స్కూటర్ జర్రున ఇంటిముందాగింది.

పిల్లలు గుమ్మంలో ఆడుకుంటున్నారు. స్టాండ్ వేసి ఇంట్లోకివెళ్ళాడు. పెదపాప మెల్లగా వెనకాలేవెళ్ళి "డాడీ మమ్మీ లేదు."

"లేదా! ఏం ఎక్కడికెళ్ళింది?"

"తాతయ్యవాళ్లింటికి."

"ఇప్పుడొచ్చేస్తానందా?"

"ఏమో. అదిగో టేబిల్ మీద ఏదో లెటర్ పెట్టింది. మిమ్మల్ని తీసుకోమంది." అంటూ మళ్ళీ వీధిలోకి పారిపోయింది పెద పాప. సుందరం ఆతృతగా ఉత్తరం అందు కున్నాడు.

"డియర్ సుందరం! అందమైన మన ఆరేళ్ళ కాపురం చాలా ఆనందంగా ముగు స్తుంది. అందుకు నీవు తీసుకున్న నిర్ణయం చాలా చక్కటి ముగింపునిస్తుంది. కేవలం డబ్బుకోసం మీ రంతటి నిర్ణయం తీసుకో వడం, అదీ నేను కష్టపడకుండా సంసారం సాగేందుకు మీ ఆలోచన అభినందనీయం. కానీ నీ నిర్ణయం అవునో కాదో అంటె ఒప్పు కోవాలో మానాలో నే నాలోచించుకోవడానికి మీరీ సాయంత్రం గడువిచ్చారు. అంతకులోపే నాకు మరో మంచి ఆలోచనతట్టింది. ఆ ఆలోచనకూడా మన సంసారం పండువెన్నెల్లో మంచుతల్పంలాగా సాగేందు కుపకరిస్తుంది. నీవాసించినట్టే నేనుమాత్రం కష్టపడకుండా ఆదాయంవచ్చే అద్భుతమైన ఐడియా...... ఏంలేదు. మన కాలనీలో ఓ మేజరు న్నాడు. ఆయనకి నెలకి దాదాపు ఐదారువేలు వొస్తుంది. మనం ఆయన్ని మనింటికి తెచ్చు కుంటె ఎలావుంటుంది? నేను రమ్మంటె కాదనడు. పిలవమంటారా? అదే తెచ్చు కుందాం....పాపం ఆయనకీ ఎవరూలేరు..... పైగా మీరు తీసుకురాబోయే సరోజ ఆదాయం కేవలం మూడువేలు - మరాయనకు ఐదారు వేలు... ఆలోచించండి....ఏ విషయం మా యింటికివచ్చి చెప్పండి.

మీ సావిత్రి"

సుందరం కళ్ళు బైర్లుకమ్మాయి. లోకం పచ్చగాకనిపించింది. రెండుచెంపలమీదా సావిత్రి తన రెండుచేతులతోను ఎడాపెడా కొడుతున్నట్టనిపించింది. అంతే ఆ ఉత్తరం క్రిందపారేసి స్కూటర్ దగ్గిరికి పరిగెట్టాడు.

"డాడీ మళ్ళీ ఎక్కడికి?" అడిగింది పెదపాప.

"ఆ....పాపా....మమ్మీని తీసుకొస్తాను... ఇపుడేవస్తాను." స్కూటర్ ఎక్కుతూ పాపకి సమాధానంచెప్పాడు.

పిల్లలు "మమ్మీనా?
కమ్ సూన్ డాడీ" అని అరిచారు.

సుందరం కళ్ళనీళ్ళు గమ్మున పైకి వచ్చాయి.

అంతే! సావిత్రి పుట్టింటివైపు స్కూటర్ పరుగుతీసింది అప్రయత్నంగా.

○

ప్రశ్నావళి

-కె. రామలక్ష్మి

వి.నిర్మలా ప్రియదర్శిని, పోరుమామిళ్ల.

స్త్రీకి కావలసింది బాహ్య సౌందర్యమా? అంతర్ సౌందర్యమా?

✻ ఏం? రెండూ కొంచెం కొంచెం... వుంటే బాగుంటుందేమో కదూ?

డి.అశోక్ వెంకటి, మెట్‌పల్లి.

ఈ మధ్య కాలంలో మీరు చదివిన మంచి పుస్తకం పేరు చెప్పండి?

✻ ఏ భాషలో?! చదివి పారేసే వలు నవలలు చదివామని చెప్పడంలో అందం లేదయ్యా!

వి.వి.రామం, ఖర్గపూర్.

కామి కాని వాడు మోక్ష కామి కాడు అంటారే 'కామం' తప్పకదా?

✻ కామం కూడ నిప్పు నిరూ లాంటిది మనకి లొంగి వుండాలి బానిసలా అంతేగాని అజమాయిషీ చెలాయించకూడదు యజమానిలా....మానవ మనుగడ చూశాకే కదా మనిషి మోక్షం గురించి ఆలోచించకలడు?

బల్లెం వేణు మాధవ్, ఉప్పల్

నేటి హీరోయిన్లు వేస్తున్న బికిని డ్రస్సులపై మీ అభిప్రాయం తెలుసుకోవాలని వుంది. ఇలాంటి సన్నివేశాలున్న సీన్లలో థియేటర్లో స్త్రీలు ఎంతో యిబ్బందికి గురి అవుతున్నారని నిర్మాతలకి తెలుసా?

* అందుచేతే మహిళా చిత్రం మహిళలు మెచ్చిన చిత్రం అని నిర్లజ్జగా పబ్లిసిటీ యివ్వడం......అయినా కసాయివాడు కత్తిపదును చూస్తాడు తప్ప మేక మెడ నొప్పి తలుస్తాడటండీ మీ పిచ్చిగాని!

మగవాడి ప్రేమకు విలువ తగ్గింది నేటి సమాజంలో. ఇది దేనివల్ల?

*అతని అత్యాశ వల్ల.

సాహిత్య ప్రపంచంలో కూడ సినిమాగాలి వీయడం పట్ల మీ వ్యక్తిగత అభిప్రాయం?

*పూర్వం కథ-నవల కొన్నా-సినిమాకని దాంతో కుస్తీపట్లు పట్టేవారు. ఇప్పుడా బెడద తప్పింది. షాట్ డివిజన్‌తో సహా సీరియల్స్-రడీ! అంతకన్న నిర్మాతకేం కావాలి.

లక్ష్మి, తోగుమ్మి

శ్రీమతి కెరాగారూ 'మీ నవల యింత చెత్తగా వుంది నీచంగా వుందేమిటి' అని ఒక రచయితను ప్రశ్నిస్తే పాఠకుల నీచమైన అభిరుచిని అనుసరించే కథ రాయడం జరిగింది అంటూ తప్పించుకుంటాడేం? ఆయనగారు కథరాయకపోతే పాఠకుల అభిరుచి సమస్యే ఉండదుకదా?

* ఇది మరీ బాగుంది-ఒకరు కాకుంటే యింకొకరు రాస్తారు! జయమాలిని కాదంటే సిల్కు. ఆమె కాదంటే-నైలెక్సు. రచనా రంగం అలాగే తయారైంది-మీరు రాసింది చూస్తాంటే...... మంది మెచ్చిందే అభిరుచి అని యీనాడు నిర్ణయం చేశారు. అంచేత 'మంద' చేత 'ఆహా' 'ఓహో' అభిప్రాయ లేఖల ఉప్పెన కురిపిస్తూ-అది నిజం అని నమ్మించాలని చూస్తున్నారంతే. తెలివైన పాఠకుడు కళ్లతో చదవడమేకాదు-చెవులతో వింటూ కూడ వుంటాడు.

సోదరీ సోదరీ అంటూనే చెంగులాగే సాహస వీరులపై మీ అభిప్రాయం?

* పిరికి సన్నాసులని!

బి.వి.లక్ష్మి, విశాఖపట్నం

ఇల్లు-వాకిలి-ఎలా నిర్వచిస్తారు మీరు?

*సింపుల్. ఎదిగేప్పుడు-ఎప్పుడు వదలి పారిపోదామా అనిపించేదీ, వయస్సు మళ్లాక-ఎప్పుడు వచ్చి పడదామా అనిపించేదే-కొంపల్లె.

పోలోజు వెంకటాచారి, బోడుప్పల్.

స్త్రీకి స్త్రీయే శత్రువంటారు కదా. మరి అలాంటప్పుడు స్త్రీల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయండీ?

* పురుషులే వాటినీ పరిష్కరిస్తారని-నమ్మమని స్త్రీకి స్త్రీయే శత్రువన్న మాటకి అర్థం.

అప్పు యిచ్చువాడు- వైద్యుడు అంటారు కదా- ఇదెంతవరకు సమంజసం?

* నిజమే- అప్పిచ్చేవాడుంటే- ఈ రోజుల్లో ధైర్యంగా వైద్యం చేయించుకోవచ్చు!!

నేటి సాహిత్యం గురించి కొద్దిగా చెప్పండి?

* అసలు చెప్పడానికే లేనప్పుడు కొద్దిగా ఏం చెప్పనుసార్. ఈ రోజుల్లో సాహిత్యం లేదు. కథలు/కవితలు/వ్యాసాలు/విమర్శలు-చాలా వున్నాయి... వారపత్రికల దయవల్ల.


వి.వి. నరసింహారావు, హైదరాబాద్.

మీకింకా ఎవరూ డాక్టరేట్ ఇవ్వలేదేం?

* ఇస్తారిస్తారు. అలా తొందరపడిపోతే ఎలా?!

మీరు రచనా వ్యాసంగం కాకుండా ఇంకేమైనా పని చేస్తారా?

* ప్రస్తుతానికి ఇదొక్కటే వ్యాపకం! ఇంకిప్పుడు కొత్త పని వేట ప్రారంభించడానికి వయసులేదు! ○



హలో! డాక్టర్ నేనేం చెయ్యాలి?



డా. కొత్త రవీంద్రబాబు

శివప్రసాద్, నల్గొండ.

1. నాకు 18 సంవత్సరములు. ఒక బీజం కిందకు ఉంది.

2. బరువు పెరగాలి.

3. తొడలపై నరాలు ఉబ్బివుంటే మెడికల్ ఫిట్‌నెస్ లేనట్లా?

4. మెడికల్ ఫిట్‌నెస్ ఉండా లంటే రక్త మూత్ర పరీక్షల రిపోర్టులు ఎలా ఉండాలి? వివరించండి.

5. తెల్లవెంట్రుకలు నల్లబడటానికి నూనెలు, మందులు ఉన్నాయా?

6. తొందరగా ఆయాసం రాకుండా, బాగా చదివితే చిక్కిపోకుండా వుండాలి. కండపుష్టి రావాలి.

7. ఎండాకాలం ఎలా ఉండాలి? వ్యాయామం వలన చెమటలు వస్తున్నాయి. ప్రత్యేక జాగ్రత్తలేమైనా తీసుకోవాలా ?

1. ఒక బీజం కిందకు ఉండటం సహజమే. మందులవసరం లేదు.

2. బరువు పెరగాలంటే కొవ్వు, మాంసకృత్తులు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తినాలి. పప్పుదినుసులు, పాలు, పళ్లు, గుడ్లు ఎక్కువగా తినాలి. హారాబోలిన్ రోజు కోబిళ్ల చొప్పున నెలరోజులు వాడిచూడండి.

3. తొడలపై నరాలు ఉబ్బిఉండటం వేరికోస్‌వాన్స్‌కు ఆపరేషన్ చేయించుకోవచ్చు - డాక్టరుగారు సలహా యిస్తే - అప్పుడు మెడికల్ ఫిట్‌నెస్‌కు లోపం ఉండదు.

4. మెడికల్ ఫిట్‌నెస్ ఉండాలంటే రక్త, మూత్ర పరీక్షల రిపోర్టులెలా ఉండాలి. ఏ ఉద్యోగానికి అప్లై చేశారో రాయలేదు. ఉద్యోగాన్ని బట్టి పరీక్షలుంటాయి. వివరాలు రాయటం కుదరదు. అందుబాటులోని డాక్టరుగారిని కనుక్కోండి. (వివరాలు రాస్తే ఒక పెద్ద వ్యాసమవుతుంది.)

5. జుట్టు నల్లబడటం ఎలాగన్నారు - అన్నిటికన్నా సులభసాధ్యమైంది జుట్టుకు రంగువేసుకోవటమే. కరివేపాకు, నువ్వుల నూనె, మిరియాలు రాస్తే నల్లబడే విషయం నాకు తెలియదు.

6. పుష్టిగల ఆహారం తీసుకున్నందువలన కండపుష్టి కలిగి పనిచేస్తే ఆయాసం రాదు. బాగా చదివినందువలన ఎవరూ చిక్కిపోరు !

7. ఎండలో వ్యాయామం చేయవద్దు. మజ్జిగ, నిమ్మరసం, ఉప్పు వేసుకొని తాగండి. చల్లటివేళ వ్యాయామం చేస్తే వడదెబ్బ తగలదు.

కె. వి. రావు, హైద్రాబాద్.

వయసు 20 సంవత్సరాలు. స్త్రీతో కలిశాక అంగంమీద పుండు పడింది. కలుస్తున్నప్పుడు రక్తం కారుతున్నది.

వి. డి. ఉందేమో డాక్టరుగారికి చూపించుకోండి. వి. డి. లేకపోతే సుంతీ ఆపరేషన్ చేయించుకున్నందువల్ల ప్రయోజనం ఉండవచ్చు.

కె. వి. రమణ, అమీర్‌పేట.

రతి సమయంలో పురుషాంగంపై చర్మం వెనక్కు వెల్లి రక్తం కారుతుంది.

సుంతీ చేయించుకున్నందువలన ప్రయోజనం ఉంటుంది.

జి. శివ, గుడివాడ.

అంగం చివర చర్మం కప్పి ఉంది. సుంతీ అంటే భయం. త్వరగా చేయించుకోవాలా?

నిర్భయంగా సుంతీ చేయించుకోండి. ఎంత త్వరగా చేయించుకుంటే అంత మంచిది.

మల్లికార్జునరావు, అనంతపురం.

అంగం పెద్దదవటానికి ఇంజక్షన్లు చెప్పండి.

అంగం పెద్దదవటానికి ఇంజక్షన్లు లే అనవసరం. డాక్టరుగారికి చూపించుకో లోపం లేదంటే నిశ్చింతగా ఉండండి. డబ తగలేసుకోవద్దు.

గోవర్ధన్, గుంతకల్.

వంటిమీద తెల్లమచ్చలు, చార తరచు వస్తున్నాయి.

గ్రిస్‌వాడి రోజుకొకటి చొప్పున వాడండి. డెర్మోక్వినాల్ ఆయింట్‌మెం ప్రతిరోజూ రాత్రి పడుకోబోయేటప్పుడు మ లమీద రాయండి.

పింకీ, విజయవాడ.

వివాహం కాలేదు. ప్రతిరో ఫస్ట్‌నైట్ గురించి ఆలోచిస్తుంటాన ఏమైనా నష్టమా?

చదువుకు, లేదా వృత్తికి లేదా మీ వ్య గత సంబంధాలకు హాని కలకపోతే మీ ఆ చనల వలన నష్టం ఏం లేదు.

జి. రాజకుమార్.

ఏస్కాజిన్ దొరకలేదు.

జెబెక్స్ బిళ్ల రోజుకొకటి భోజనానంత రెండు మూడు నెలలు వాడండి.

కె. ఆర్. శ్యామల, హైద్రాబాద్.

31 సంవత్సరాలు. జుట్టు ఊ తున్నది. ఆహారం తినగానే విరోచనా వుతవి. పీరియడ్స్ సరిగా రావు.

జింకోఫెర్ గొట్టం రాత్రి భోజనానంత రెండు నెలలు వాడండి. పీరియడ్స్ సరి రాకపోవడానికి హార్మోన్లు లోపం ఉందేమో విపులంగా పరీక్షలు చేయించుకోండి.

భోజనానికి ముందు మ్యుకెయిన్ నీ కలుపకుండా రోజూ రెండుమార్లు నెలపా వాడితే విరోచనాలు తగ్గవచ్చు.

ప్రతాప్‌వర్మ, రాజమండ్రి.

వేశ్యతో కలిశాక చీము కారుతు విపరీతమైన మంట.

నోరిలెట్ 400 మిల్లీగ్రాముల బిళ్ల రెండొకేసారి వేసుకోండి. గనేరియా వ ఉంటుంది.

సరళ, తెనాలి.

రతిలో తృప్తి లేదు. తర్వా తెలుపు అవుతుంది.

ఇద్దరూ డాక్టరుకు చూపించుకోండి.

ఎస్.ఎం. బాషా, మచిలీపట్నం.

ఎక్కువసార్లుకాఫీ తాగుతాను.


రోజుకొకటి రెండుమార్ల కన్నా కాఫీ త వద్దు. అతి సర్వత్ర వర్జయేత్.

ప్రతిరోజు ఫస్ట్‌నైట్ గురించి ఆలోచిస్తుంటాను! ఏమైనా నష్టమా?



సీరియల్

సూపర్ హీరో



మన్నెం శారద

(గత సంచిక తరువాయి)

తెల్లారే సరికి ఏబిడ్స్‌లోని జె. ఆర్. వీడియో లైబ్రరీ తుత్తునియలుగా మారిపోయింది. క్యాసెట్లన్నీ నడి రోడ్డుమీద భస్మమై పోయేయి.

కరుణాకర్‌కి కొద్దిపాటి పరిచయమున్న మనుషుల్ని కూడ సారాబట్టీలో కట్టేసి తుక్కుగా కొట్టించేడు వెంకటేష్. అయినా కరుణాకర్ జాడ ఎవరూ చెప్పలేకపోయేరు.

ఈ విషయంలో జానకి రామయ్యపై కూడ ఔదార్యాన్ని చూపించలేకపోయేడు వెంకటేష్.

భారీ ఎత్తున గూండాలతో కరుణాకర్ ఇంటిమీద కూడ దండెత్తేడు.

"నా కొడుకు చేసింది తప్పే! కాని ఇందులో నా బాధ్యత ఏమీ లేదు. మీ చెల్లెల్ని కూడ చూసెరగను. వాడింత పని చేయబోతున్నాడని సూక్ష్మంగానైనా నేను తెలుసుకొనివుంటే మిమ్మల్ని హెచ్చరించేవాడిని. నే చేసింది ఒకటే తప్పు. అది వాణ్ణి కనడం. అందుకుగానూ మీరేం చేసినా పడతాను" అన్నాడా వృద్ధుడు.

ఆ మాటలు వెంకటేష్‌లో రగులుతోన్న కోపాన్ని చల్లార్చలేకపోయినయి. కసి పట్టలేక ఇల్లంతా చిందర వందర చేసేసేడు. చివరికి చెల్లెలి జాడ దొరకలేదన్న ఉక్రోషంతో ముసలాయన నెత్తిమీద మోది బయటికి వచ్చేడు.

ఇక అతని దృష్టి ఒకే ఒకరిపై లగ్నమై వుంది.

అతను వెంటనే తన ముఠాతో కార్లలో విజయేంద్ర ఇంటి వైపు బయల్దేరేడు.

సరిగ్గా అదే సమయానికి కమీషనర్ ఆఫ్ పోలీస్ కరంచంద్ గాంధీ ప్రత్యేక ఉత్తర్వుల ప్రకారం పోలీసు వ్యాన్‌లో దమయంతిని తీసుకొని ఇద్దరు కానిస్టేబుల్స్ ఆమె ఇంటి దగ్గర కొచ్చేరు. అప్పటికే బాగా తెల్లారింది. పాల ప్యాకెట్లులతో పాటు న్యూస్ పేపర్లు కూడ ఇళ్లిళ్లు చేరుతున్నాయి. అప్పటికే ప్రముఖ సినిమా నటి దమయంతి వ్యభిచారం నేరంపై అరెస్టయిన వార్తని అన్ని పేపర్లూ బాక్స్ కట్టి ప్రముఖంగా ప్రచురించేయి. కొన్ని పత్రికలు ఫొటోలు కూడ వేసేయి. రాష్ట్రమంతటా ఆ వార్త దావానలంలా పాకిపోయింది. ఇక ఆమె ఇల్లున్న ప్రాంతంలో హడావుడి చెప్ప వీలులేని దయ్యింది.

అందరూ వీధిలో కొచ్చి చెవులు బాహాటంగానే కొరుక్కోవడం ప్రారంభించేరు.

ప్రతి మనిషిలోనూ అంతో ఇంతో శాడిజం వుంటుంది. ఎటొచ్చీ దాని పరిమాణాన్ని బట్టి అతను మనిషో రాక్షసుడిగానో వ్యవహరింప బడుతాడు.

ఎవరి జోలికీ రాకపోయినా ఒక్కర్తిగా వుంటూ, ఎవరి దయా ధర్మాలపై ఆధారపడకుండా తమ్ముళ్లని చెల్లెళ్లని మగాడిలా పోషించుకొంటూ బ్రతికే దమయంతి అంటే అకారణంగానే చాలమంది మగవాళ్ళకి కోపం! అర గంట అర గంటకి అది కావాలనో ఇది కావాలనో పక్కిళ్లలోకి దూరి ఇంటింటి సంగతుల్ని అభూత కల్పనలు చేసి ప్రచారం చేసే అమ్మలక్కలకి తమతో చేరని దమయంతిపట్ల అదోలాంటి చిన్న చూపు. పైగా ఆమె సినిమా నటి! ఆమె పేరు ప్రఖ్యాతుల్ని చూసి ఓర్వలేని ఆడవాళ్ళు ఆమెకి లేని మహత్తరమైన శీలం తమకే వుందని నమ్మి, ఘురిసిపోతుంటే, ఎవరికో దక్కి తమకి దక్కడం లేదనే అక్కసుతో మగవాళ్ళు ఆమెను ఆడిపోసుకొనేవారు.

వారందరి మనసుల్ని సంతృప్తి పరిచే విధంగా దమయంతి ఘోరంగా పరాభవింపబడి నడి రోడ్డుమీద నిలబడి పోయింది.

కానిస్టేబుల్స్ దమయంతి రెక్కలు పుచ్చుకొని రోడ్డుమీద వదిలేసి తమ పని అయిపోయినట్టు వెళ్లిపోయేరు.

అంతకు పది నిముషాల క్రితమే పేపర్ చూసిన పి. ఏ. ప్రసాద్ మనసులో ఎంతగానో ఆనందపడి ఆ భాగం ప్రత్యేకంగా చూడగానే కళ్లపడేట్టు టీపాయ్‌మీద పెట్టేడు.

దమయంతిని వదిలేసేరని రాయుడు చెప్పగానే విజయేంద్ర హుటాహుటిన దమయంతి ఇంటికి బయల్దేరబోతూ "ఈ రోజు నా షూటింగ్సన్నీ కాన్సిలని చెప్పండి" అంటూ టీపాయ్‌కేసి చూశాడు.

బాక్స్ కట్టిన దమయంతి వార్త చూడగానే విజయేంద్ర కసితో పళ్ళు నూరేడు. బాధ్యతతో కూడుకున్న పేపర్లు - నిజానిజాల్ని ప్రజలకి తెలియజేసి ఎడ్యుకేట్ చేయాల్సిన పేపర్లు... తమ బాధ్యత విస్మరించి ఒక అమాయకురాలైన స్త్రీని ఎంతగా అల్లరి చేస్తున్నాయి. ఒకవేళ దమయంతి నిజంగా తప్పు చేసినా ఆ తప్పులో సగ భాగమైన, సమ భాగమైన పురుషుణ్ణి నీతిమంతుడిగా వదిలేసి ఆమె నొక్కదాన్నే అల్లరి చేయడం పురుషాధిక్యత కాదా! ఇదెలాంటి న్యాయం!

అతనికి వెంటనే దమయంతి గుర్తొచ్చింది.

'ఇంత అల్లరి జరిగేక.. ఆమె సహించలేక...'

ఆ... ఆలోచన రాగానే అతను కారు తీసి అతి వేగంగా ఆమె ఇంటి వైపు డ్రైవ్ చేసేడు.

సరిగ్గా కారు ఆ వీధి మలుపు తిరుగుతుండగా వెంకటేష్ వాళ్ళ కార్లు మూడు విజయేంద్ర ఇంటి ముందాగేయి.

ఇంతవరకూ సాగినకథ -: 15 కాంట్రాక్టరు గోపాలరావుతో వివాహమై మనస్పర్థలు కారణంగా విడిపోయిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నిఖిలేశ్వరి అనతి కాలంలోనే బిజీ హీరో అయిన తన కొడుకు విజయేంద్ర విజయావకాశాలను చూసి మురిసిపోతుంటుంది. సుధీర్-దమయంతితో పెండ్లి విషయం మాట్లాడేందుకు లాడ్జికి రమ్మంటాడు. అక్కడ దమయంతిని పోలీసులు వ్యభిచార నేరం క్రింద అరెస్టు చేస్తారు. పోలీస్ కమీషనర్ గాంధీ కూతురు పీయూష విజయేంద్రని కలుసుకోకుండా యింట్లో బంధిస్తాడు. రాజన్న కూతురి పెళ్లి క్యాసెట్స్ గాంధీకి యిస్తాడు. విజయేంద్ర దమయంతి విడుదల విషయంలో సహాయం చేయమని గాంధీని వేడుకుంటాడు. రాయుడు గాంధీ మనసు విరిచేస్తాడు.

వెంకటేష్ గేట్ దగ్గర వున్న ఘూర్ఖాని ఒక్క తోపు తోసి "మీ హీరో వున్నాడా?" అన్నాడు కఠినంగా.

అతన్ని, అతని వెనుక వున్న మనుషుల్ని చూడగానే పి. ఏ. ప్రసాద్ బెదరిపోయి "ఎందుకు?" అన్నాడు మెల్లిగా.

"ఎందుకో [illegible] [illegible]" అంటూ చురుసుగా లోనికెళ్ళేడు వెంకటేష్.

వెంకటేష్ మనుషులు ప్రసాద్‌ని కొట్టబోతుండగా అతను చేతులు జోడించేసి "నన్ను కొట్టకండి సర్! ఆయన దమయంతి యింటి కెళ్ళేరు" అని చెప్పేసేడు.

అప్పుడే స్నానం చేసి పూజ ముగించి హాల్లోకొచ్చిన నిఖిలేశ్వరి హాల్లో మ్రానులా నిలబడ్డ వెంకటేష్‌ని చూసి "ఎవరు కావాలి" అంది.

"నీ కొడుకు యింట్లో లేడా?"

అతను అడిగే తీరుకి ఆమె మొహం ఎర్రబడింది.

"కొంచెం మర్యాదగా మాట్లాడటం నేర్చుకోండి. మీ రెవరో కూడ మాకు తెలీదు" అంది నిఖిలేశ్వరి కోపంగా.

"తెలియకుండానే నా చెల్లెలి పెళ్ళి దగ్గరుండి మీ ఎవ్వరూ వేయించేది?" అన్నాడు వెంకటేష్ వెటకారంగా.

"మీ చెల్లెలి పెళ్ళా? మీ రెవరి గురించి మాట్లాడుతున్నారూ?" అనడిగింది నిఖిలేశ్వరి అయోమయంగా చూస్తూ.

"తెలియకుండానే దగ్గరుండి పెళ్ళి చేయించేవా? ఇంతవరకూ నీ కొడుకే నటుడనుకొన్నాను. కాని నువ్వు కూడ..."

"షటప్!" అంది నిఖిలేశ్వరి ఉగ్రురాలయిపోతూ.

వెంకటేష్ నిఖిలేశ్వరి వైపు తీవ్రంగా చూసి "ఆడదానివని ఊరుకొంటున్నాను. లేకపోతే ఈపాటికి ఖైమా అయిపోయేదానివి. ఇంతకీ నీ కొడుకు జాడ చెప్పు!"

"బాస్! వాడు దమయంతి ఇంటి కెళ్ళేడట. రండి" అన్నాడు వెంకటేష్ అనుచరులు లోనికొచ్చి.

వెంకటేష్ పళ్ళు కొరుకుతూ "సరే! అప్పుడే అయిపోలేదు" అంటూ నిఖిలేశ్వరి వైపు కసింవేలా చూసి వాళ్ళని అనుసరించేడు.

* * * * * *

విజయేంద్ర దమయంతి ఇల్లు చేరేసరికి ఆ ఇంటి ముందు జనం మూగేరు. దమయంతి తమ్ముళ్ళు, చెల్లెళ్ళు గోలగా ఏడుస్తున్నారు. విజయేంద్ర గబగబా జనాన్ని త్రోసుకొంటూ లోనికెళ్ళేడు.

అప్పటికే గణేశన్ దమయంతి బెడ్‌రూమ్ తలుపులు బాదుతున్నాడు.

"అడడ! దమ్మయంతీ! ఇదెన్నా పని! తలుపులుదా తెరువు". అని వేడుకొంటున్నాడు.



హీరో సుమన్‌తో సూపర్ హీరో రచయిత్రి మన్నెం

ప్ర: ఈ సినిమారంగంలో ఇన్నాళ్ల తర్వాత కూడ మీ స్థానం భద్రంగా వుందని మీకున్న సినిమాలు చెబుతున్నాయి. ఇది చాల విచిత్రం. దీనికి కారణం ఏమిటని మీరు భావిస్తున్నారు?

జ: సింపుల్ రీజన్. పబ్లిక్‌లో బాగా రిజిస్టరయ్యేను. నన్ను ఎక్కువగా అల్లరి చేయడంతో జనం అనుమానించేరు. దీనిలో ఏదో బ్యాక్ గ్రవుండ్ వుందని గ్రహించేరు. సుమన్ అనే పదం ప్రేక్షకుల్లో ముద్రపడిపోయింది. నా అభిమానుల్లో, నిర్మాతలలో నాకున్న గుడ్ విల్ పోలేదు. నేను రిలీజ్ కాగానే అన్ని ఆఫర్స్ వచ్చేయంటే నా మంచితనం మాత్రమే. నన్నొకసారి బుక్ చేసుకొన్న నిర్మాతలు తిరిగి నన్నే హీరోగా కోరుకోవడం నా అదృష్టం. నా గ్యాప్ నా కోసమే మిగిలి వుంది. దాన్ని తిరిగి నేను పట్టుకోగల్గేను.

భయం వుందా!

ప్ర: ఈ సినిమారంగంలో ఎత్తుకు ఎదగాలని, ఎదిగాక ఎప్పుడు ప్రతి క్షణం పడిపోతామో అని భయపడుతుంటారు. అలాంటి భయం మీకు వుందా?

జ: ముందునుండి నెంబర్ వన్

[గత సంచిక తరువాయి]

అవ్వాలని నా కెప్పుడూ లేదు. మంచి ఆర్టిస్టును కావాలన్నదే నా ఆకాంక్ష. ఈ నెంబర్ వన్ స్థిరమైనది కాదు. పబ్లిక్ సదభిప్రాయమే స్థిరమైనది. మనం బాగా నటిస్తే సబ్జెక్టు వీక్ అయినా మన నటన గురించి చెడు అభిప్రాయం ప్రేక్షకులకి కల్గదు. ఒక రోజు తిరిగి నార్మల్ ఛెయిర్‌లో కూర్చోవాలంటే చాల బాధగా వుంటుంది. అందుచేత ఆ స్థానం గురించి నాకు ఆశలేదు.

ప్ర: తెలుగువారి గురించి మీకెలాంటి అభిప్రాయం వుంది?

జ: నేను తెలుగు వారికి చాల దగ్గరయిపోయేను. ప్రేమించడం వీరి నుండి నేర్చుకోవాలి. వీరి అభిమాన రీత్యా ఇక్కడ సెటిలవ్వడానికి క్కూడా నా కభ్యంతరం లేదు.

ప్ర: మీరు చాలా చక్కగా తెలుగు మాట్లాడగల్గుతున్నారు. వాయిస్ కూడ బాగుంది. ఎందుకని ఇంకా డబ్బింగ్ మీద ఆధారపడుతున్నారు?

జ: నాకింకా పూర్తిగా గురి కుదరలేదు. కొన్ని పదాలు స్పష్టంగా పలకడం లేదేమోనని అనుమానం. నాకు నమ్మకం ఏర్పడగానే నేనే మాట్లాడుతాను.

ప్ర: ఆంధ్రసచిత్ర వారపత్రిక మీద మీ అభిప్రాయం చెబుతారా?

జ: ఇటీజ్ నీట్ మాగజైన్. ఫామిలీలో అందరూ చదువుకొనే రీతిలో తీర్చిదిద్దేరు. హౌస్ కీపింగ్, ఫారిన్ మేటర్ - అన్నిటిని కవర్ చేస్తున్నట్లుగా గ్రహించేను. ఆంధ్రపత్రికకు, పాఠకులకి నా శుభాకాంక్షలు.

ప్ర:మీరు కష్ట కాలంలో వున్నప్పుడు మిమ్మల్ని సపోర్టు చేసిన వ్యక్తులెవరు?

జ: చాలమంది చేసేరు. ముఖ్యంగా నా అభిమానులు, నన్నెంతగానో సపోర్టు చేసేరు. నేను మధురైలో ఉన్నప్పుడు అక్కడికి వచ్చి, చెంగల్పట్‌లో వున్నప్పుడు చెంగల్పట్ వచ్చి వారి సహకారం తెలియబరిచి మెంటల్‌గా హెల్ప్ చేసేరు. నా కోసం పూజలు చేసేరు.

ఇద్దరు కిలాడీలు

ప్ర: మీరు తెలుగు తెరమీదకి రావడానికి కారకులెవ్వరు?

జ: నన్ను మొదట శ్రీ తమ్మా

"ఏం జరిగింది గణేశన్‌గారూ!" అన్నాడు విజయేంద్ర కంగారుగా.

గణేశన్ విజయేంద్ర వైపు పేలవంగా చూసి "ఏమని చెబుదున్ విజయేంద్రా! లోనికి పోయి తలుపులు బిడాయించింది. ఏమిదా చేస్తోందో ఏమో!" అన్నాడు బాధగా.

విజయేంద్ర ఒక్క క్షణం తలుపులకేసి చూసి పిడికిలి బిగించి బలంగా గుద్దేడు.

వెంటనే గడియ వూడి తలుపులు తెరచుకొన్నాయి.

దమయంతి మంచమ్మీద కూర్చొని వుంది. మంచం పక్కన ఖాళీ వాలియం టాబ్లెట్ల సీసా పడివుంది. ఆమె ఏం చేసిందో క్షణాల మీద అర్థమయిపోయింది విజయేంద్రకి.

"ఎంత పని చేసేవ్ దమయంతీ!" అన్నాడు బాధగా.

ఆమె పేలవంగా అతని వైపు చూసి "పోయింది. ఏ ఆత్మ గౌరవం కోసం... ఇన్ని.... రోజులూ ప్రాకులాడేనో ఆ గౌరవం బూడిదయిపోయింది.

సూపర్ హీరో

నన్ను... మానసికంగా చంపేసేడు... సుధీర్! నా చేతులతో.... నా ప్రాణం తీసుకొనే దారి చూపించడం కోసం... ఇంత.... అన్యాయం...."

ఆమె ఏడుస్తూ విజయేంద్ర ఒడిలో తలదాచుకొంది.

"ఇంకా కూర్చున్నావేంటి విజయేంద్రా! వెంటనే ఆసుపత్రికిదా పోదాం!" అన్నాడు గణేశన్. కంగారుపెడుతూ.

"వద్దు గణేశన్‌గారూ! నన్ను బ్రతికించొద్దు. నేనీ అవమానాన్ని భరించి బ్రతకలేను. దయ... చేసి... ఆ ప్రయత్నం.... మానుకోండి. మీరు... నా తండ్రి లాంటి వారు. నా తమ్ముళ్ళని.... చెల్లెళ్ళని...."

విజయేంద్ర తక్కున ఆమెను ఎత్తుకొని బయటికి తీసుకొచ్చి కారులో పడుకోబెట్టేడు. గణేశన్ విజయేంద్ర కారెక్కేరు. విజయేంద్ర తనే స్వయంగా డ్రైవ్ చేస్తూ కారుని దగ్గర్లో వున్న ఒక నర్సింగ్‌హోంకి తీసుకెళ్లేడు.

"ఇది ఆత్మహత్య కేసు. మేము టేకప్ చెయ్యం. గవర్నమెంటు ఆస్పత్రికి తీసుకెళ్ళండి" అన్నాడా డాక్టర్.

విజయేంద్ర గత్యంతరం లేక ఆమెను గవర్నమెంటు ఆస్పత్రికి తీసుకెళ్ళేడు. అక్కడ ఎడ్మిట్ చేసుకోడానికే గంటపైన పట్టింది.

ఆమెను ఎమర్జన్సీ వార్డులోకి తీసుకెళ్ళేరు.

"టాబ్లెట్స్ మింగి ఎంతసేపయింది?" అనడిగేడు డాక్టరు.

"ఒక గంటా, గంటన్నర! ఆమెకు పూర్తిగా స్పృహ కూడ పోలేదు డాక్టరుగారూ! మీరు వెంటనే ట్రీట్ చేస్తే ఆమె బ్రతుకుతుంది" అన్నాడు విజయేంద్ర గబగబా.

డాక్టరు తల పంకించి ఆమె పల్స్ చూశాడు.

అప్పుడప్పుడే ఆమెకి కళ్ళు మూతలు పడుతున్నాయి. ఆమె కళ్ళు బలవంతాన తెరచి

శారద ఆంధ్రసచిత్ర వారపత్రిక కోసం



ఇంటర్వ్యూ!

రెడ్డి భరద్వాజగారు ఇద్దరు కిలాడీల్లో బుక్ చేసేరు. ఆ తర్వాత రాఘవ గారు తరంగిణిలో బుక్ చేసేరు. కాని తరంగిణి ముందు విడుదలయింది. ఆ కారణంగా ఆ ఇద్దరూ కారకులే.

ప్ర: మీరింతవరకూ ధరించని, ధరించా లనుకొంటున్న పాత్ర ఏదైనా వుందా?

జ: హిస్టారికల్, మైథలాజికల్ చేయాలని వుంది. ప్రస్తుతం అవి అవు టాఫ్ ఫ్యాషన్ అయినప్పటికి ఫుల్ లెన్త్ కేరక్టర్ వస్తే చేయాలని వుంది.

ప్ర: మీరు కరాటేలో బ్లాక్ బెల్ట్ హోల్డర్ కదా! ఇండియన్ స్క్రీన్ మీద మార్షల్ ఆర్ట్స్‌ని పూర్తిగా ఎక్స్‌ప్లాయిట్ చేసే చిత్రంలో నటించాలని అనుకుంటు న్నారా?

జ: ఇంతవరకూ స్క్రీన్ మీద ఎవరూ 100% మార్షల్ ఆర్ట్స్‌ని ఎక్స్‌ప్లా యిట్ చేయలేదు. అంతా సినిమా టి క్‌గా చూపిస్తున్నారు. కరాటే నిజానికి ఫారిన్ స్టఫ్ కాదు. ఇండియన్ స్టఫ్‌ని కొద్దిగామార్చి వాళ్లదిగా చేసుకున్నారు. ఆ థీమ్ మీద నిర్మాతకి ఇంట్రెస్ట్ వుండి తీస్తే తప్పక చేస్తాను.

ప్ర: మీ జీవితమే అనేక మలుపులున్న హిస్టరి మరియు మిస్టరి. దాన్ని తెరమీద కెక్కించే ప్రయత్నంచేసి ప్రేక్షకులకి నిజాని జాలు తెలియజేసే ప్రయత్నం ఎందుకు చేయ కూడదు?

జ: ఆ ఉద్దేశ్యం నాకుంది.

ప్ర: టోటల్‌గా దక్షిణాది భాషల్లో ఏ చిత్రాలు బాగుంటాయని అనుకుంటున్నారు?

జ: కమర్షియల్‌గా సౌత్‌లో తెలుగు పిక్చర్స్ ఖర్చుతో కూడుకున్నవి. రియ లి స్టిక్‌గా మలయాళం సినిమాలు ముందం జలో వున్నాయి. తమిళం అటూ ఇటూగా వున్నాయి. తెలుగువారు స్పెండ్ చేసినంత మలయాళం వారు స్పెండ్ చేయడం లేదు. మలయా ళీలు తీసినంత నేచురల్‌గా తెలుగువారు తీయడం లేదు.

[ముగింపు పై వారం]



విజయేంద్రని దగ్గరికి రమ్మని పిలిచింది.

అతను దగ్గరగా వెళ్ళేడు.

"నేను నీ... చేతికి... రాఖీ... కట్టే...ను. గుర్తుందా? అది... అది... ఊరికే కాదు విజయ్! నువ్వు... నా సోదరుడివిగా.... నా తమ్ముళ్ళ... చెల్లెళ్ళ... బాధ్యత... స్వీకరించగలవా!... చెప్పు... విజయ్! చెప్పు!"

విజయేంద్ర ఆమె చేతిలో చెయ్యి వేస్తూ "నువ్వూరికే కంగారు పడకు. నీవు తప్పక బ్రతుకుతావు!" అన్నాడు.

ఆమె కళ్ళు మళ్ళీ మూత పడిపోయేయి.

స్టమక్ వాష్ ఇవ్వడానికని ఆమెని లోనికి తీసుకెళ్ళేరు. విజయేంద్ర పిచ్చిపట్టిన వాడిలా కారిడార్‌లోకి వచ్చి నిలబడ్డాడు. అతని పక్కనే గణేశన్ దుఃఖ భారంతో నిలబడి వున్నాడు. అంతలోకే జర్నలిస్టు శ్యామసుందర్ కూడ వచ్చి నిన్న తను చూసిన సంగతులు చిన్నగా వాళ్ళిద్దరికీ చెప్పి "ఇదంతా ప్లాన్ ప్రకారం జరిగింది సర్! సుధీర్ ఆ వ్యక్తితో మాట్లాడి వెళ్ళిపోవడం చూశాను" అన్నాడు.

గణేశన్ ఉగ్రుడయి పోతూ "వాడి విషయందా ఇప్పుడుదా తేలుస్తాను" అంటూ ఫోను దగ్గర కెళ్ళి సుధీర్ ఇంటికి డయల్ చేసి "సుధీర్ కావాలి! ఒరు నిముషం!" అన్నాడు.

"లేరు. ఆయన మద్రాసు వెళ్ళి రెండు రోజులయింది" అన్న రిప్లయ్ విని అతను హతాశుడయి విజయేంద్ర వైపు చూసి "సిటీలోనే లేడంట. మద్రాసు పోయి పూర్తి రెణ్ణాళ్ళయిందట" అన్నాడు.

"అబద్ధం! నిన్న రాత్రి నేను కళ్ళారా చూశాను" అన్నాడు శ్యామసుందర్ గట్టిగా.

"నీ కళ్ళవరికి కావాలి శ్యామ్! అతనంతా ప్రిపేర్‌గా వుండి వుంటాడు. అతని పేరుతో రెండ్రోజుల క్రితమే మరొకరు మద్రాసు వెళ్ళి వుండవచ్చు కదా!" అన్నాడు విజయేంద్ర. బదులుగా నిస్సహాయంగా తల పంకించేడు శ్యామసుందర్.

సరిగ్గా అప్పుడే లోపల డాక్టరుకి ఫోనొచ్చింది.

"దమయంతిని ట్రీట్ చేస్తున్నది నువ్వేనా?"

"అవును."

"ఆ కేస్ టేకప్ చెయ్యకు"

"వ్వాట్?" నొసలు చిట్లించి అడిగేడు డాక్టరు కోపంగా.

"అదంతే! కాదని చేసేవా, ఇంటికొచ్చేసరికి నీ పెళ్ళాం వుండదు. కాన్వెంటు కెళ్ళిన నీ కొడుకు తిరిగిరాడు. దారిలో నీకు ఏక్సిడెంటవుతుంది. వీటన్నిటికీ సాక్ష్యాలుకాని, కేసులు కానీ వుండవు. 'ఏడ్చేవులే' అని నువ్వు దమయంతిని ట్రీట్ చేస్తే నువ్వు కొండని ఢీ కొంటున్నావని, నీ తల పచ్చడవుతుందని మాత్రమే తెలుసుకో!"

డాక్టరు తేరుకొనే లోపునే అతను తిరిగి "ఈ సంగతి రెండో మనిషికి తెలీకూడదు. దమయంతిని బ్రతికిస్తున్నట్లే నటించు" అన్నాడు. అవతల ఫోను కట్టయింది.

డాక్టరు దిగ్భ్రమగా నిలబడిపోయేడు.

★ ★ ★ ★

రజని కరుణాకర్ వైపు తీవ్రంగా చూసింది.

"ఏంటి డార్లింగ్! అంత కోపం!" అన్నాడు కరుణాకర్ ఆమె గడ్డం పుచ్చుకొని.

ఆమె అతని చెయ్యి విదిలించికొట్టి "మా డేడీ ఆస్తి ఇవ్వకపోతే నువ్వు నన్నొదిలేస్తావా?" అనడిగింది కోపంగా.

కరుణాకర్ భళ్ళున నవ్వి "అలా అనకపోతే మీ డేడీ దిగి రాడు కదా!" అన్నాడు.

రజని హేళనగా నవ్వి "అక్కడే నువ్వు బోల్తా పడ్డావు. మా డేడీని చాల తక్కువగా ఊహించుకొన్నావు. పర్యవసానం తొందర్లోనే చూస్తావు!" అంది.

"అంటే?"

"మా డేడీకి నేనంటే చాల ఇష్టం. అందుకోసం ఆయన లొంగుతాడన్నది కూడ వాస్తవమే. కాని బొత్తిగా ఆస్తి ఇవ్వకపోతే నన్ను వదిలేస్తానని బెదరించేవే.... అక్కడే నీ ఆట కట్టయి పోయింది. ఈ పాటికి నీ కోసం మా నాన్న గూండాలు ఊరంతా గాలిస్తుంటారు. వాళ్ళకి మనం దొరికిపోవడం ఖాయం." అంది రజని.

"నువ్వు మరీ భయ పెట్టేస్తున్నావు" అన్నాడు కరుణాకర్ భయం నటిస్తూ.

"లేదు. నిజం చెబుతున్నాను. నువ్వు అడుగేసింది ప్రాము పడగ మీద. కాటు కోసం ఎదురు చూడటమే మన పని!" అంది రజని.

"నీకు... నీకు... మరి భయం వేయడం లేదా?" ఆశ్చర్యంగా అడిగేడు కరుణాకర్.

రజని నిర్లిప్తంగా నవ్వింది. "భయం లేదు, కాని బాధ పడుతున్నాను. నీ ప్రేమ నిజమనుకొని నేను ఎన్నో మెట్లు దిగి క్రిందకి వచ్చేను. కాని... కేవలం నువ్వు నన్ను డబ్బు కోసం పెళ్ళి చేసుకొన్నావని తెలిసేక.... నా మనసు విరిగిపోయింది. ఇప్పుడేం జరిగినా నాకు భయం లేదు. అందుకు అన్నివిధాల సిద్ధపడే వుంది నా మనసు" అంది.

కరుణాకర్ అమాంతం రజని కాళ్ళ మీద పడ్డాడు.

"ఛ! ఏంటిది?" అంటూ రజని కాళ్ళు విదిలించింది.

"ఏదో అలవాటుగా మీ నాన్నతో కూడ జోక్ చేసేసేను. నన్ను నువ్వే రక్షించాలి" అన్నాడు కరుణాకర్ ఏడుపు గొంతుతో.

రజని అతని వైపు ఆశ్చర్యంగా చూసి "నేనేం చెయ్యగలను!" అంది.

"పద, వెంటనే మీ ఇంటి కెళ్ళి, మీ నాన్న కాళ్ళ మీద పడిపోదాం.

నీ మీద ప్రేమకొద్దీ అయినా మీ నాన్న మనకి అపకారం తల పెట్టడు గాక పెట్టడు" అన్నాడు కరుణాకర్ ధీమాగా.

రజని అతని తెలివితేటలకి కాస్త ఆశ్చర్యపోయింది. ఆమెకి కూడ అంతకు మించిన గత్యంతరం తోచలేదు. వెంటనే సరేనన్నట్లు తలూపింది. ఇద్దరూ ఆ ఇంట్లోంచి బయటికి వచ్చి టాక్సీ ఎక్కేరు.

టాక్సీ మరో అరగంటలో రాజన్న భవనం ముందాగింది.

రజనిని ముందుగా టాక్సీ దిగమని హెచ్చరించేడు కరుణాకర్. రజని భయంగా టాక్సీ దిగింది. వెనుక కరుణాకర్ కారు దిగేడు.

ఇద్దరూ భయంగా లోనికెళ్ళేరు.

రాజన్న సోఫాలోనే కళ్ళు మూసుకొని కూర్చున్నాడు.

కరుణాకర్ రజనిని మోచేత్తో పొడిచేడు.

రజని పరుగున వెళ్ళి తండ్రి కాళ్ళకి చుట్టేసుకొంది. ఆ వెంటనే కరుణాకర్ కాళ్ళ మీద పడిపోయేడు.

రాజన్న ఉలిక్కిపడి కళ్ళు తెరిచేడు.

"మమ్మల్ని క్షమించండి. పొరబాటు చేసేం" అంది రజని కన్నీళ్ళతో.

రాజన్న ఎర్రబారిన కళ్ళతో రజని పక్కనున్న కరుణాకర్ వైపు చూసి రౌద్రంగా లేచి నిలబడ్డాడు.

ఆ వెంటనే డ్రాయర్‌లో వున్న రివాల్వర్ తీసేడు.

పరిస్థితి గ్రహించిన రజని పరుగున ముందుకొచ్చి కరుణాకర్‌కి అడ్డంగా నిలబడి "నన్ను కూడ చంపండి డేడీ! అతను లేకుండా నేను బ్రతుకలేను" అంది ఏడుస్తూ.

ఆ గొడవకి రాజన్న భార్య ఇంట్లోంచి హాల్లోకొచ్చింది.

వెంటనే పరుగున రాజన్న కాళ్ళకి చుట్టుకొని "వాళ్ళనేం చేయకండి. జరిగిపోయిందేదో జరిగిపోయింది. ఈ ఇంటి నింకా రచ్చకెక్కించవద్దు. దాన్ని చంపి మనమేం బావుకుంటాం!" అంటూ ప్రాధేయపడింది.

"నాది తప్పయి పోయింది మామయ్యగారూ! నన్ను మీరు చంపండి. అదే నాకు తగిన శిక్ష!" అంటూ ముందుకొచ్చి నిలబడ్డాడు.

రాజన్న ఛీత్కారంగా తల తిప్పుకొని "ఈ దరిద్రాన్ని లోపలకి తీసుకెళ్ళు" అన్నాడు భార్య వైపు చూస్తూ.

ఆమె ముందుకొచ్చి రజని భుజాల మీద చేతులేసి "పద!" అంది. ఆ వెనుకే 'బ్రతుకు జీవుడా' అన్నట్లు వెంబడించి లోనికి కదిలేడు కరుణాకర్.

25

"జె. ఆర్. వీడియో లైబ్రరీ పూర్తిగా ధ్వంసం చేయబడింది. అక్కడ ఈ కేసెట్స్ దొరికేయి" అంటూ మఫ్టీలో వున్న సి. ఐ. డి. ఆఫీసరు వాటిని గాంధీకి ఎదురుగా టేబుల్ మీద పెట్టేడు.

గాంధీ తల పంకించి "కరుణాకర్ ఆచూకీ తెలియలేదా?" అన్నాడు.

"ఇంకా లేదు సార్! ఆ పని మీదనే వున్నాం. అయితే ఈ లోపున రాజన్నగారి అబ్బాయి వెంకటేష్ రంగంలో దిగి కరుణాకర్ మనుషులున్న వాళ్ళందర్నీ సారా బట్టీలో పెట్టి చావగొట్టేడు. అతను సినిమా హీరో విజయేంద్ర ఇంటి మీదక్కూడ వెళ్ళేడని తెలిసింది. విజయేంద్ర దమయంతిని తీసుకొని గవర్నమెంటు ఆస్పత్రిలో వున్నాడు. వెంకటేష్ అక్కడిక్కూడ ఫాలో అయ్యేడట! ఏ క్షణమన్నా గొడవ జరిగే పరిస్థితి వుంది."


గాంధీ వెంటనే ఎలర్టయి "దమయంతి చావు బ్రతుకుల్లో వుంది. స్టేట్‌లో అత్యధిక ఫాలోయింగ్ వున్న హీరోని పబ్లిగ్గా హాస్పిటల్లో చెయ్యి చేసుకొంటే చాల పెద్ద గొడవవుతుంది. అతన్ని వెంటనే వెనక్కి రప్పించండి. మీరు వెంటనే వెళ్ళి వెంకటేష్‌కి నచ్చ చెప్పి వెనక్కి తీసుకురండి" అన్నాడు సి. ఐ. డి. ఆఫీసరుతో.

ఆఫీసరు సెల్యూట్ చేసి వెనుతిరిగేడు.

గాంధీ అవిశ్రాంతంగా అటూ ఇటూ తిరుగుతూండగా ఫోను మోగింది.

గాంధీ రిసీవర్ అందుకున్నాడు.

"హలో! నేను రాజన్నని మాట్లాడుతున్నాను. నా కూతురు అల్లుడు ఇంటికి వచ్చేసేరు. జరిగిందేదో జరిగిపోయింది. దీన్నింక రాద్ధాంతం చేసుకోదలచుకోలేదు. నిన్ను శ్రమ పెట్టేను. క్షమించు" అన్నాడు రాజన్న. గాంధీకి చాల



అంజాద్ ఆగ్రహం



'షోలే' చిత్రంలో గుర్తింపు పొందిన అంజాద్‌ఖాన్ తర్వాత్తర్వాత వచ్చిన చిత్రాల్లో అంతగా గుర్తింపు పొందలేక పోయాడు. చిన్న చిన్న చిత్రాల్లో నటించడం మొదలెట్టాడు. ఇటీవల ఒక చిత్రం షూటింగ్ సందర్భంగా మహిళా జర్నలిస్టు ఒకరిపై విరుచుకు పడ్డాడట. ఈ పఠాన్‌కు ఆగ్రహం రావటానికి కారణం మంచి చిత్రాల్లో ఎందుకు నటించడం లేదని అడిగిందట. అంతే అంజాద్ ఉగ్రుడై పోయాడు. మంచి చిత్రాలకు ఆఫర్లు రావటం లేదు కాబోలు...నిర్మాతల మీద కోపం తెచ్చుకోరాదా!

నిరుత్సాహ మనిపించింది.

అయినా ఓర్పుగా 'ఇట్సాల్‌రైట్' అన్నాడు.

"రేపు రిసెప్షన్ ఏర్పాటు చేయాలనుకుంటున్నాను. నువ్వు ఫ్యామిలీతో తప్పకుండా రావాలి!" అంటూ ఆహ్వానించేడు రాజన్న.

గాంధీ "షూర్" అని ఫోను పెట్టేసేడు.

ఒక ప్లాను ప్రకారం విజయేంద్రని ఉచ్చులో బిగించాలని అతను చేస్తున్న ప్రయత్నం సడలడంతో అతను కొంత నిరుత్సాహ పడ్డాడు.

కింగ్‌మేకర్ రాజన్న కూతురు వివాహం దగ్గరుండి ఒక పనికిమాలిన వాడితో చేయించిన నేరానికి రాజన్న విజయేంద్రని ఒక పట్టాన వదలడని ఆ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని అతన్ని దేశవ్యాప్తంగా నేరస్థుడిగా బోనెక్కించి శిక్షింపజేయాలని అతను కన్న కలలు వ్యర్థమయినట్లనిపించిందతనికి.

అతను దీర్ఘాలోచనలో వుండగా ఫోను మళ్ళీ రింగయింది.

అతను రిసీవర్ ఎత్తి "హలో!" అన్నాడు.

"నేను హోం మినిష్టరు రాయుణ్ణి మాట్లాడుతూంట!"

"నమస్కారం సర్!"

"దానికేం గాని, ఈ రాత్రికి దమయంతి చస్తుంది. విజయేంద్రని ఈ లోపున నువ్వు తప్పించాలి. లేకపోతే పెద్ద అల్లరవ్వుద్ది"

"అంటే సర్?" ప్రశ్నార్థకంగా అడిగేడు గాంధీ.

"అంటే అని నన్నడిగితే నువ్వేం పోలీసాఫీసరువి. ప్రాణాలు అవసరం లేదులే! వాణ్ణి తప్పించు. అంతే" అంటూ రాయుడు ఫోను పెట్టేసేడు.

గాంధీ మనసులో అనేక ప్లాన్లు రీళ్ళలా తిరిగి పోయేయి.

అతను వెంటనే ఫుల్ యూనీఫారంలో కమీషనర్ కార్యాలయానికి బయల్దేరేడు.

* * * * *

నిఖిలేశ్వరి మనసు మనసులో లేదు.

తన ఒక్కగానొక్క కొడుకు ఏదో చిక్కుల్లో ఇరుక్కోబోతున్నాడని మనసు కీడును శంకిస్తోంది. మరో పక్క తమకి ఎంతగానో తెలిసిన దమయంతి చేయని పాపం మీద పడి చావు బ్రతుకుల్లో కొట్టుకొంటోంది. ఆ అమ్మాయి కేదైనా అనుకోనిది జరిగితే ఆమె చెల్లెళ్ళకి, తమ్ముళ్ళకి ఎవరు దిక్కవుతారు!

ఆమె కిటికీ దగ్గర నిలబడి ఆలోచిస్తుండగా గేటులోకి విజయేంద్ర కారు దూసుకొచ్చింది.

ఆమె హడావుడిగా పోర్టికో దగ్గరకి పరిగెత్తుకొచ్చి "ఎలా వుంది విజయ్!" అనడిగింది కంగారుగా.

విజయేంద్ర కారు దిగి "ఇంకా అప్పుడే ఏం చెప్పలేమంటున్నారు డాక్టర్లు! ఒక పక్క పోలీసులు. ఎంత రహస్యంగా దాద్దామన్నా అల్లరి కాక తప్పలేదు. అంతా గందరగోళంగా తయారయ్యింది" అన్నాడు లోనికొస్తూ.

ఎన్నో రోజులుగా నిద్రాహారాలు లేనట్లుగా నలిగిపోయి వున్న కొడుకు మొహం చూడగానే నిఖిలేశ్వరి మనసు విలవిలలాడింది. ఆమె చప్పున ఫ్రిజ్ తెరచి పైనాపిల్ జ్యూస్ తెచ్చి కొడుక్కిచ్చి "తాగు బాబూ!" అంది.

విజయేంద్ర వస్తోన్న కన్నీళ్ళని బలవంతంగా ఆపుకొంటూ "వద్దమ్మా" అన్నాడు బాధగా.

"అలా అన్నీ మానేసి ఏం చేస్తావ్ విజయ్! కొద్దిగా తాగు!" అందామె బలవంతంగా గ్లాసు కొడుకు నోటి దగ్గర వుంచి.

"అమ్మా!" అన్నాడు విజయేంద్ర ఆవేదనగా.

నిఖిల కొడుకువైపు అనునయంగా చూసి "ఏంటిబాబూ!" అంది.

"దమయంతికి ఏమైనా అయితే ఆ పిల్లలు..." అన్నాడు తల్లివైపు చూస్తూ.

"ఏం జరగకూడదనే దేవుణ్ణి ప్రార్థిద్దాం. ఒకవేళ జరగరానిదే జరిగితే మనం లేమా విజయ్!" అంది నిఖిల ఓదార్పుగా.

విజయ్ సంభ్రమంగా తల్లి చేతులు పుచ్చుకొన్నాడు.

"నిజంగానామ్మా" అన్నాడు సంతోషంగా.

"నేనెప్పుడయినా అబద్ధాలు చెప్పేనా! నువ్వెళ్ళి స్నానం చేసిరా భోజనం వడ్డిస్తాను" అంది నిఖిల.

"నాకిప్పుడేం వద్దమ్మా! స్నానంచేసి ఆ పిల్లలకి కారియర్ పట్టుకెళ్తాను. నేను తిరిగి హాస్పిటల్‌కి వెళ్తేగాని గణేశన్‌గారు ఇంటికి వెళ్ళరు!" అన్నాడు విజయేంద్ర బాత్రూం వైపు నడుస్తూ.

ఆమె తల పంకించింది.

"అమ్మా!" అన్నాడు విజయేంద్ర బాత్రూం దగ్గర నిలబడి.

ఆమె తలెత్తి ఏమిటన్నట్లు చూసింది.

"పీయూష కాని వచ్చిందా?"

"లేదు బాబూ! మూడ్రోజులుగా ఫోనుకూడ లేదు" అంది నిఖిల.

విజయేంద్ర మౌనంగా బాత్రూంలోకి వెళ్ళి తలుపేసుకొన్నాడు.

నిఖిలేశ్వరి కారియర్ సర్దుతూండగా ఏ. ఏ. అరుపులు వినిపించి ఆమె తలెత్తి చూసింది.

ఎదురుగా అరడజనుమంది పోలీసులు. ఇన్స్‌పెక్టర్ అతన్ని తోసుకొని లోపలికొస్తూ కనిపించేరు.

ఆమె గిన్నెలు వదిలేసి ముందుకొస్తూ "ఏమిటిది? ఎవరుకావాలి?" అంది.

ఇన్స్‌పెక్టర్ ముందుకొచ్చి "మీ ఇంట్లో బాంబుపెట్టినట్లు ఫోనొచ్చిందమ్మా! ఇల్లు సోదా చెయ్యాలి" అన్నాడు.

ఆమె నిరుత్తరాలవుతూ "బాంబా?" అంది.

పోలీసులు గబగబా ఇల్లంతా వెదకసాగేరు.

విజయేంద్ర బెడ్‌రూమ్‌లో కెళ్ళిన ఇద్దరు కానిస్టేబుల్స్ మంచం మీద పరుపుల్ని లాగేసి "ఇవి దొరికేయిసర్!" అంటూ రెండు వీడియో కాసెట్స్ ఇన్స్‌పెక్టర్‌కిచ్చేడు.

ఇంతలో విజయేంద్ర బాత్రూంలో నుండి బయటకొచ్చి పరిస్థితి చూసి స్థాణువై నిలబడి పోయేడు.

"మీరొకసారి మాతో స్టేషన్‌కి రావాలి" అన్నాడు ఇన్స్‌పెక్టరు విజయేంద్రతో.

"ఎందుకు?"

"పెద్ద పనేంలేదు. మేం జాగ్రత్తగా మీ ఇల్లు సోదాచేసినట్లు స్టేట్‌మెంటు ఇచ్చి వచ్చేయడమే!" అన్నాడు ఇన్స్‌పెక్టర్.

"భోంచేసి వెళ్ళు విజయ్?" అని నిఖిల బ్రతిమలాడుతున్నా "ఇప్పుడే వచ్చేస్తానమ్మా!" అని విజయేంద్ర బట్టలు మార్చుకొని వాళ్ళతో బయల్దేరేడు.

నిఖిలేశ్వరి దిగులుగా వెళ్తోన్న కొడుకు వైపు చూస్తూ అలానే నిలబడి పోయింది.


(ఇంకా వుంది)


పారిశ్రామిక ప్రగతికి బంగారుసోపానం

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా చాలా వెనుక బడిన దేశం. ఆంధ్రదేశంలో గత మూడు దశాబ్దాలుగా పారిశ్రామిక రంగంలో ఉన్నతికి రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని తంటాలు పడ్డా యివాళ భారీ మధ్యతరహా పరిశ్రమల సంఖ్య కనీసం మూడు వందల సంఖ్య కూడా అందుకోలేదు. పారిశ్రామిక శ్రామికుల కండబలం ప్రశస్తి ప్రక్కనపెట్టి చూసినా అంగబలం సంఖ్యారూపంలో అయిదులక్షలు కూడా అందుకోలేదు. అటువంటి చోట కేంద్ర రంగంలో భారీ పరిశ్రమలు తగుమాత్రంగానైనా, అందుకు అనువైన విశాఖపట్టణం, హైద్రాబాద్ వంటి నగరాల ప్రాంతంలో నెలకొల్పబడాలని కేవలం తెలుగువారే కాదు కేంద్ర ప్రభుత్వంలో కొలువుతీరిన ఆంధ్రేతరులు సైతం కోరుకోవడం అవసరం. ఈ నేపథ్యంలో విశాఖ ఉక్కు కర్మాగారంలో జ్వాజ్వల్యమానంగా మండుతూ వున్న 'గోదావరి' (బ్లాస్ట్‌ఫర్నేస్)ని మనమంతా వుద్దేలంగా అవలోకించి కళ్లకద్దుకోవాలి.

సాలీనా ముప్పై లక్షల టన్నులు ఉక్కును వుత్పత్తి చేయగల సత్తా వున్న యీ ఉక్కు ఫ్యాక్టరీ తెలుగువాడు కన్న మధురస్వప్నం అనుకోవడం యీ ఉక్కు ఫ్యాక్టరీని సాధించిన "ఉక్కు గుండెల అమరజీవుల" త్యాగనిరతిని కించపరచడమే అవుతుంది. పాతిక సంవత్సరాలు పట్టిన పట్టు విడవకుండా పోరాడి "విశాఖ ఉక్కు తెలుగువాడి హక్కు" అన్న నినాదాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చిన వుద్యమకారులెందరినో, వారిని నడిపించిన ఉద్యమ నాయకులందరినీ, మనం యివాళ తలుచుకొని నివాళులర్పించనిదే- విశాఖ ఉక్కు జాతికి అంకితం కాదు. ప్రధానమంత్రి హోదాలో శ్రీ వి.పి. సింగ్ లాంఛనప్రాయంగా యీ ఉక్కు కర్మాగారాన్ని అంకితం చేసిన సందర్భంలో యీ ఉక్కు కర్మాగార నిర్మాణానికి 1966లో వుద్యమసారథ్యం వహించిన శ్రీ తెన్నేటి విశ్వనాథం గారిని- ఆ సంవత్సరం అక్టోబర్‌లో శ్రీ టి. అమృతరావుగారి నిరాహారదీక్ష సమిధగా బడబానలమై చెలరేగిన ఉద్యమాన్ని యివాళ మనం సంస్మరించాలి. ఈ ఉక్కు కర్మాగార నిర్మాణానికి తమ అండదండలు, సాంకేతిక నైపుణ్యం అందించిన సోవియట్ రష్యా విశాల హృదయం, ఔదార్యం తెలుగువాడు సదాకీర్తిస్తూనే వున్నాడు. 1964లో భారత ప్రభుత్వ అభ్యర్థనపై వచ్చి; విశాఖపట్టణం ప్రాంతాన్ని కూలంకషంగా పరిశీలించి- అప్పటికే పరిశ్రమల "పుట్ట"గా వున్న విశాఖపట్టణం రేవు పట్టణ ప్రాంతమే ఉక్కు కర్మాగారానికి కూడా అనువైన స్థలమని నిర్ధారణ చేసిన అమెరికన్, బ్రిటిష్ నిపుణుల బృందాన్ని బహుశా అందరూ మర్చిపోయుంటారు. కానీ అసలు విత్తనం నాటింది వారు. ఉక్కు విగ్రహాలు, కనబడ్డ ప్రతీ ఉక్కు నిర్మాణం కూడా ఉక్కు ఫ్యాక్టరీ కోసం జరిగిన ఉద్యమ యజ్ఞంలో సమిధలుగా చేసి విజయవాడ, విశాఖపట్నం మున్నగు నగరాలన్నింటా హింసాయుత ఆగ్రహాన్ని ప్రదర్శించిన విద్యార్థులు, యువకులు పోలీసుకాల్పులు లెక్కచేయక

విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు





జూలై 12న ప్రయోగింపబడ్డ సమాచార సాటిలైట్ ఇన్‌సాట్-1-డి.

"ఏ ముంబాయీ బాబూ......!"

పేరేదైతేనేం? అనుకోడం కష్టం. మద్రాసు రేడియోలో మీరు పొరపాటున కూడా ఆకాశవాణి అని వినరు. మౌంట్ రోడ్డుని అన్నాశాలై అనే అంటారు వాళ్లు. 'పేరు' మార్చటం అంత తేలికయిన పని కాదు. బ్రిటిష్ దొరలు పేర్లు మార్చలేదు. ఉన్న పేర్లని ఉచ్ఛారణా ధోరణి లతో అపభ్రంశం చేశారు. అంతే. కొకొనాడా, బెజవాడ, వైజాగపటామ్, చిక్కోల్, కల్‌కట్టా లాంటివి వెంటనే అందరికీ తట్టే ఉదాహరణలు! అలాంటి అపభ్రంశాలలో బొంబాయి పేరు ఒకటి. ముంబాదేవీ పట్నం అది. అంచేత దాని పేరు "ముంబయి" అంతే కాని బొంబాయి కాదు.

బొంబాయి కిరసనాయిలు డబ్బాలో వుంటుంది. బొంబాయిలో టాంగావ క్కండి-టాక్సీ ఎక్కండి మీరు టాంగావాలాని టాక్సీ డ్రయివర్‌ని కదపండి-చాలా ఆవేశంగా "ముంబాయీ" అని పేరు మార్చకపోతే రక్తం చిందిస్తామంటూ కబుర్లు చెబుతాడు-"బోలే-భం! భం! బొంబే" అంటూ పాప్ సాంగ్స్ ఎక్కడ ఎన్ని వినిపించినా సామాన్యులు, పాటక జనులు "మరాఠీలు" అయిన వారంతా "ముంబాయి" అనే అనమంటారు. శివసేనకి అక్కడ లభించిన పాప్యులారిటీలో యీ ఉద్యమ ప్రభావం కూడా వుంది!

కొంచెం కష్టమేకాని బొంబాయిని ముంబాయీగా మార్చడం మరీ కష్టం కాదు.

అందుకనే లోక్‌సభ స్పీకర్ హిందీలో బాంబేని "ముంబయీ" అనే వ్యవహరించ మంటూ ఒక ఆదేశం జారీ చేశారు. అసలు 1950 నాటి రాజ్యాంగ ప్రతిలో యీ "రాష్ట్రం" పేరు ముంబయీ రాజ్య అనే వున్నదట! దాని యింగ్లీష్ తర్జుమాలోనే పొరపాటు జరిగింది అని స్పీకర్ భావించి-యిక మీదట-లోక్‌సభ రికార్డులలో "ముంబయీ"కే చోటు తప్ప బొంబాయి అన్న మాటకి చోటు లేదు పొమ్మన్నారు-ఈ మార్పుకి క్రెడిట్ ఒక బి.జె.పి., ఎం.పీ.ది. ఆయన పేరు శ్రీ రామ్ నాయక్. ఇక కొంచెం రోజుల్లో బొంబాయి రైల్వే స్టేషన్ మీద ముంబయీ పేరు-బొంబాయి రేడియోలో "ఏ ఆకాశవాణీ ముంబయీ" హై అన్న ప్రకటన మనం చూడొచ్చును- వినొచ్చును.

మున్ముందుకు వురికిన నాటి దృశ్యాలు కొంతమందికైనా జ్ఞాపకానికి రాకమానవు. ప్రజలకు భయపడి యెట్టకేలకు 1971 జనవరి 20వ తేదీనాడు అప్పటి ప్రధాని "శ్రీమతి ఇందిరాగాంధీ" శంకుస్థాపన చేసినా 1982 ఫిబ్రవరి దాకా యీ ప్రాజెక్టు దిక్కుమాలిన ప్రాజెక్టుగానే వుండిపోయింది. ఆటు తర్వాత ఎనిమిది సంవత్సరాల కాలంలో యీ ఫ్యాక్టరీ తొలి ఉత్పత్తి దశను అందుకున్నందుకు, అందుకు "రాత్రింబవళ్లు శ్రమించిన" కార్మికులందరికీ కూడా అరుణాభినందనలు అందాలి.

ఆదిలో యీ ఫ్యాక్టరీ కోసం కట్టిన వ్యయం అంచనా యిప్పటికి రెట్టింపయ్యింది! దానికి కారణం వేరే చెప్పక్కరలేదు. నిర్మాణంలో తొలిదశ 1988 డిశంబర్ నాటికే పూర్తి కావాలనుకొన్నారు. కాలేదు. దానికి చాలా కారణాలున్నాయి. వాటిల్లో ఒకటి, దీనికి అవసరమైన నీటి సదుపాయాన్ని కల్పిస్తానన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుకున్నంత చురుగ్గా పనిచేయలేకపోయిందన్న ఆరోపణ వున్నది. విశాఖ ఉక్కుకి డెబ్బైకోట్ల రూపాయల కేంద్ర ఋణ సహాయంతో సూటయాభై మూడు కిలో మీటర్ల పొడవునా "యేలేరు" రిజర్వాయర్ నుండి గంగాభవానీని అవతరింపచేయవలసి వుండగా, ఆ కార్యక్రమం సకాలానికి పూర్తి కాలేదు! అయితే ప్రత్యామ్నాయంగా 'శారదా'నది, 'తాండవ'నది, భుగభుగ మండుతున్న 'గోదావరి' బ్లాస్ట్ ఫర్నేస్ నెత్తిమీదకి సిత్యాభిషేక అవసరానికి జలాలను అందిస్తున్నాయి! "యేలేరు" కాలువ త్వరగా పూర్తవుతుందని ఇక్కడ తయారయిన ఉక్కు కర్మాగారానికి అవసరమయిన కోరాపుట్-రాయగడ రైల్వేలైను కూడా వర్షాలు పడే వేళకి పూర్తవుతుందని ఆశిస్తున్నాను.

పదిహేను వేల మంది సిబ్బందికి ఉపాధి కల్పించగల ఈ ప్రాజెక్ట్‌లో యిప్పటికే సుమారు పన్నెండువేల మంది పనిచేస్తున్నారు. మనందరి ఆనందం పరోక్షమయినది. వారి ఆనందం ప్రత్యక్షమయినది. "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అని శ్రీ వి.పి. సింగ్‌గారు చిలుకపలుకులతో వక్కాణించారు. అయితే ఇక్కడ ఉత్పత్తి అయ్యే ఉక్కు తెలుగువాడు ఒక్కడే "భోం చేయడు". యావద్భారతదేశమూ దీనికి వారసులే. అందుకనే అనధికార హోదాలో తెలుగువాడు నిర్మల హృదయంతో యీ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని, భారత జాతి యావత్తుకి అంకితం చేసిన రోజు మే 3వ తేదీ. 'మే 3' మన పారిశ్రామికరంగాభివృద్ధిలో ఒక మరువురాని రోజు.

-విరాజీ

ధర్మవీరం

వేగుచుక్కతో నిద్రలేవడం, వేకువ ఝామిల్లో నిత్యకర్మలాచరించడం, తొలి సంధ్యలో దైవప్రార్థన చేసుకోవటం, ఆ తర్వాత తొలికిరణాలు వీస్తున్న వేళ మేడమీద బాల్కనీలో ఈజీ ఛైర్ వేసుకుని శుచిగా కూర్చోవడం, అప్పటికి పేపరొస్తే దాని పన్లో పడటం కృష్ణమోహన్ గారి నిత్యకృత్యం!

ప్రకృతి చక్రాల్లో ఒకటికొకటి జరిగి రిథమ్ తప్పవచ్చుగాక. కానీ కృష్ణమోహన్‌గారి ఆచారవ్యవహారాల్లో ఒక్కటంటే ఒక్కటీ తారుమారయ్యే అవకాశాలు మాత్రం వుండవు. అదీ పొద్దు పడమటికి వాలే వయసొచ్చినా, 'సూపరిండెంటెంట్ ఆఫ్ ఇంజనీర్' అనే వున్నతమైన పదవిలో వున్నా ఆయనలో వుండే విశిష్టత.

కానీ ఈ రోజు మాత్రం ఆయన ఆచారాలకు తద్భిన్నంగా ఆటంకం కలిగింది. ఉదయం లేచీ లేవంగానే ఒక చేదువార్త విన్నారాయన. తన ఒక్కగా నొక్క కొడుకు కారణంగా ఒక అమాయకుడు చనిపోయాడని తెలిసింది. విషయం తెలుసుకున్నప్పటినుంచి సంబంధించిన విషయాలు చాలా సేకరించారు. ఎంత తెలుసుకున్నా, ఎంత విశ్లేషించినా మనఃసాక్షి తప్పు ఎక్కడో చెపుతూనే వుంది. ఆ తప్పుకు పరిష్కారమేమిటన్న మీమాంస ఈ ప్రభాతం మొత్తం నలిగిపోయారు.

తర్వాత కొడుకు గదివైపు కదిలారాయన, చాలా కోపంతో! ఆ యింట్లో విషాదమేఘాలలుముకున్నట్టు తయారైంది వాతావరణం.

వి. చంద్రశేఖర

"శైలేష్!" పులికేకలాగ ఆ గదిలో అలలుగా ప్రతిధ్వనించింది కృష్ణమోహన్‌గారికేక.

శైలేష్ అదిరిపోయాడు. ప్రశాంతవదనుడైన నాన్న గొంతులో అంత కోపం యింతకుముందెన్నడూ చూచి వుండలేదు అతను.

అసలు నాన్న తన గదిలోకి రావడమే అరుదు. పలకరింపు కూడా ముభావంగానే. సాధారణంగా డైనింగ్ టేబుల్ ముందు కూర్చున్నప్పుడు మాత్రం "ఏరా" అని ముసిగా నవ్వుతారంతే. అటువంటి నాన్న....

కాలేజీకి వెళ్దామని డ్రెస్ చేసుకుంటున్న శైలేష్ డోర్ వద్ద నిలబడిన కృష్ణమోహన్ వద్దకొచ్చి, "ఏంటి నాన్నా! ఏమయ్యింది?"



అన్నాడు ప్రశాంతంగా.

అంత కూల్‌నెస్ ఎక్స్‌పెక్ట్ చేసి వుండ లేదేమో నిర్లిప్తంగా నవ్వారు కృష్ణమోహన్ "ఏమి తెలియదట్రా నీకు? ఒక అమాయకుడి ప్రాణాన్ని బలి తీసుకున్నానన్న చిన్న దోషభావం కూడా కలగడం లేదట్రా? పైగా ఏమి ఎరగనట్టు ఆ అమాయకపు నాటకము ఒకటి."

శైలేష్ ఆశ్చర్యపోయాడు. ఆ మాటల్ని ఆకళింపు చేసుకునేసరికి కొన్ని క్షణాలు పట్టాయ్. కొద్దిగా అర్థమయ్యేసరికి బిగుసుకుపోయాడు. పైగా ఆయనలోని ఉద్విగ్నత భయపెట్టింది. అంతకు మించి తనని హంతకునిగా ట్రీట్ చేసి మాట్లాడుతున్న తీరు వింతగా అన్పించింది.

"ఏంటి.... ఏంటి నాన్న మీరంటోంది? నాకేమి అర్థంకావటంలేదు. మీరే సంఘటనను ప్రస్తావిస్తున్నారో అతకంటె తెలియటం లేదు." శైలేష్ అన్నాడు.

"ఏమి తెలియదూ? నీకేమి తెలియదూ? కరుణాకర్ సూసైడ్ చేసుకున్న విషయం కూడా తెలియదూ?" సూటిగా ప్రశ్నించాడు కృష్ణమోహన్.

"కరుణాకర్? అంటే... మా జూనియర్. అతను, అతను ఆత్మహత్య చేసుకున్నాడా? ఎప్పుడూ?"

ప్రశ్నలకు ఎదురు ప్రశ్నలే సమాధానలయ్యేసరికి నవ్వేడు కృష్ణమోహన్. ఈసారి ఆ నవ్వులో నిర్లిప్తత కూడా దొర్లలేదు. భావరాహిత్యమైన నవ్వు!

"అదేరా మీ గొప్పతనము. యిటువంటి విషయాలు మీ దృష్టికి త్వరగా చేరవు. చేరినా అంతగా పట్టించుకోరు. అతను నిన్న సాయంత్రమే ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ రోజు పేపర్లో కూడ వచ్చింది న్యూస్?"

"నిన్నటి వరకు తమతో వుండి, తమలో కలిసిపోయినట్టున్నవాడు, మా జూనియర్ స్టూడెంట్ కరుణాకర్ ఆత్మహత్య చేసుకున్నాడా" నమ్మలేకపోతున్నాడు శైలేష్. నిన్న సాయంత్రం చీకటి పడేవరకు యిటువంటి విషయమెక్కడా దొర్లలేదు. తమ ఫ్రెండ్ సర్కిల్‌లో చర్చనీయాంశం కాలేదు. ఈ రోజు ఉదయం తను యింకా కాలేజీకైనా బయల్దేరలేదు. యిదేమిటి? ఈ దుర్వార్త..." శైలేష్ పరిపరివిధాలా పోతున్నాడు.

శైలేష్ యిక వుండబట్టలేక గబగబా వెళ్లి పేపరందుకుని న్యూస్ కోసం వెదికాడు. ఓ చోట మూలవారగా యిలా వుంది.

ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

వరంగల్, సెప్టెంబర్ 6 : కాజీపేట జంక్షన్ 'ఇ' క్యాబిన్‌డౌన్‌లో బలార్షా సెక్షన్ రైలుపట్టాలపై తలపెట్టి ఒక యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. అతన్ని కరుణాకర్ (19)గా గుర్తించారు. అతను స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవలే బి.టెక్ మొదటి సంవత్సరం కోర్సులో జాయిన్ అయ్యినట్టు తెలిసింది. అయితే కాలేజీలో తీవ్రమైన రాగింగ్ వుండటంతో తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డట్టు తెలుస్తోంది. యిదంతా చాలా చిత్రంగా జరిగినట్టు తెలుస్తోంది. శైలేష్ అనబడే సీనియర్ విద్యార్థి, అతని మిత్ర బృందం మొదట అతన్ని హాస్టల్‌లోని ఓ రూమ్‌కి బలవంతంగా తీసుకెళ్ళారు. పాటలు పాడించటం, మిమిక్రీ చేయించటం, బూతు మాటలు పలికించటం, ఆపై ఒంటిపై బట్ట ఊడదీసి గంతులేయించటం చేయించారు. విధిలేక అన్నీ చేయాల్సివచ్చింది. తర్వాత అతని చిరునామా అడిగారు. తను స్థానికున్నేనని, అయితే యింతకు ముందు రెసిడెన్షియల్ స్కూళ్లల్లో, కాలేజీలో చదవడం వల్ల యిక్కడ వుండలేదని చెప్పాడు. ప్రస్తుతం తను వుంటోన్న వీధిపేరు చెప్పగానే అతన్ని ఎగతాళి చేయటం ప్రారంభించారు ఆ అల్లరిమూక. కారణం ఆ వీధిలో వ్యభిచారాలు ప్రబలంగా జరగటం మూలాన. ఈ సంఘటన అతనిపై చాలా ప్రభావం చూపించి వుంటుంది. అందుకే తన కుటుంబం గురించి చాలా తెల్సుకున్నాడు. అతని విచారణలో తన గార్డియన్ అయిన అక్క వేశ్య అని తెలిసిపోయింది. తనని యిక్కడ కాకుండా చదువుల కోసం దూరప్రదేశాలు ఎందుకు పంపించేదో అర్థమయ్యిది. యిది అతనిలో ఓ ద్వేషభావం, కసి ఉద్భవించేలా చేసింది- వాటిని ఎటూ తేల్చుకోలేక చివరకు ఆత్మహత్యచేసుకున్నట్టు తెలిసింది. తన ఒకే ఒక్క ఆశయం.... తన తమ్మునికి గొప్ప చదువులు చెప్పించాలన్నది. అది కూడ నెరవేరకపోవడంతో, అతని అక్క కూడా గార్డినల్ టాబ్లెట్లు వేసుకుంది. ప్రస్తుతం చావు బ్రతుకుల మధ్య హాస్పిటల్‌లో వుంది-

యిలా సాగింది ఆ వార్త.

శైలేష్ చదవటం పూర్తిచేశాడు. "యిందులో మా తప్పేం వుంది నాన్న. కాలేజీలో రాగింగ్ చాలా సర్వసాధారణమైన విషయం. ఏ మూల చూసిన ప్రస్తుతం అదే సందడి. అయినా అతని జీవితాన్ని గురించి, గతాన్ని గురించి ఒకలాంటి న్యూనతాభావంతో వున్నాడతను. పైగా ఆ సందర్భంగా తెల్సుకున్న నిజాన్ని జీర్ణించుకోలేకపోయాడు. ఏ మాత్రం నిగ్రహించుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడంటే అది అతని మనోదౌర్బల్యాన్ని తెలియచేస్తుంది. అంతే కానీ యిందులో మా తప్పేదో ఉన్నట్టు అలా నాపై కేక లేస్తావేమిటి?" శైలేష్ గొంతులో చాలా అసహనం తొంగిచూసింది- చిరాకుగా అటుయిటూ కదలటం మొదలెట్టాడు.

"నీలో శాడిజమ్ వుండి వుండాలి. అదే నిజం కాకపోతే నిన్నటి వరకు మీతో కల్సివున్నవాడు జూనియర్ అయితేనేం, ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడంటే కనీసం సానుభూతి అయినా వుండకపోవునా? అయినా నీ



అపరిపక్వ ఆలోచన్లను ప్రశ్నిస్తే నా పెంపకాన్నే ప్రశ్నించినట్లవుతుంది, వదిలెయ్. కాని నీ 'సమర్థింపు' వుంది చూశావూ అది మాత్రం చాలా హేయమైనది. వ్యక్తిగా నీ పతనమూ అదే. అయితే ఒకటి మాత్రం గుర్తుంచు కోరా... అతని గతంపై లేనిపోని భయాందో ళనలు రేపారు కదూ. అప్పుడే మీరు అతని ఆత్మహత్య భావనకు అంకురార్పణ చేశారు."

"అయితే ఏమిటి? నేను నీ కొడుకు నన్న విషయం మర్చిపోయి నన్ను నేరస్తున్ని చేస్తున్నారు. మీ ధోరణి నాకేమి అర్థం కావటం లేదు"-

"కొడుకు. హు... ఆ ఒక్క భావమే నాలో యింత సంఘర్షణ కలుగజేసింది. నీకు మంచి చదువు చెప్పించడానికి డబ్బుకు ఏ యిబ్బంది రాకుండా చూశాను. అయితే అదొక్కటే నేనాశించలేదు. సాంఘిక న్యాయం గురించి సదవగాహన పెంచుకుం టావని సోషల్ ఇవ్ బాలన్సు ఎదుర్కొనే స్పష్టమైన విధానగతిని ఎంచుకుంటావని ఆశ పడ్డాను. అందుకే తగినంత స్వేచ్ఛనిచ్చాను. ఆ స్వేచ్ఛను యిలా దుర్వినియోగపరుస్తా వని మాత్రం కలలో కూడ ఉహించలేదు. నీ ఈ విపరీతాన్ని చూస్తువుంటే నాలో పరిపూర్ణ వ్యక్తిత్వమన్న దానికి మచ్చ ఏర్పడు తుంది. అందుకే అడుగుతున్నాను. కనీసం సాంఘిక న్యాయం గురించైనా ఆలోచించి తప్పు మనఃసాక్షిగా ఒప్పుకో- మధనపడు- అది చాలు నాకు. ఆపై చట్టం దృష్ట్యా ఎన్ని సవాళ్ళైన రానీ గాక, రాకపోనీయ్ గాక,- ఆ విషయంలో నీకు నా పూర్తి సహకారం వుంటుంది."

కృష్ణమోహన్‌గారి మాటలు వింటున్న కొద్దీ శైలేష్‌లో అసహనం అంతకం తకు పెరుగుతూంది. ఏమిటి ఈ మనిషి?

ఈ తరహా మనస్తత్వమూ? ఏదైన యిబ్బం దుల్లో యిరుక్కుంటే కొడుకు కోసం, పరువు కోసం చేసిన తప్పునయినా ఒప్పుచేసే తండ్రు లను చూశానుగానీ యిదేమిటి? ఈయన చేయని తప్పుకే ఏద యాదృచ్ఛికంగా జరిగిన సంఘటనకీ లంకెవేసి తప్పు ఒప్పుకోమంటారు. నాన్న ఎంతో మంచివారూ అనుకున్నాను. కొంపదీసి మెంటల్ షాక్ గానీ, స్క్రూ్రిలూ జ్‌గానీ కాదు గదా?!

"చూడండి, మీ లాంటి విశిష్ట వ్యక్తిత్వం, పరిపూర్ణ ఆలోచనా సరళి నాకు లేదు. నా ఆలోచనా పరిధి మేరకు ఆ సంఘ టనలో నా తప్పేమి లేదు. ఆ సాయంత్రం మేము రాగ్ చేసినా చేయకపోయినా నిజం నిప్పులు ఎప్పుడయినా కక్కేది- అప్పుడయినా అతను ఆత్మహత్యచేసుకునేవాడు. అందుకే అంటున్నాను. యిది అతని మనో దౌర్బ ల్యానికి సంబంధించినది. నాకు ఏ సంబంధం లేదు." శైలేష్ విసురుగా అన్నాడు.

నీ సమర్థన నీది- దాన్ని నేను సంజాయి షీగా కోరలేదు. సాంఘిక న్యాయం గురించి ఆలోచించమంటున్నాను. అతనిలో ఓ బల హీనతని యిప్పటి సాంఘిక అసమానతల దృష్ట్యా ఎక్స్‌ప్లాయిట్ చేశారు. అందుకే అతను స్యూసైడ్ కమిట్ చేశాడు. ఆ స్థానంలో నువ్వున్నా అలాగే చేసేవాడివి."

"మీ కాకి గోలేమిటో అర్థంకాదు- ఆ స్థానంలో నేనెందుకుంటాను? నేను సూప ర్నెంట్ ఆఫ్ యింజనీర్ కొడుకుని- వాడె వడో ముష్టివెధవ. అయినా ఈ వాదనంతా నాకనవసరం. నేను మీ నుంచి ఏ సహాయం ఆశించను. సరా?" అంటూ శైలేష్ విసవిసా గుమ్మం వైపు వెళ్ళిపోయాడు.

శైలేష్‌లో అంత అసహనం భరించలేకపో యాడు కృష్ణమోహన్. యిక యిలా లాభం లేదనుకున్నారు ఆయన.

"ఆగు" గర్జించారు కృష్ణమోహన్. ఆ గర్జనకి గదిలోని ప్రతి వస్తువు కంపించి నట్ట య్యింది. శైలేష్ రెండడుగులు వేసాడో లేదో టక్కున ఆగిపోయాడు. ఆ మరుక్షణం నిశ్శబ్దం రాజ్యమేలింది.

అంతసేపు తండ్రి కొడుకుల వాదనలు విన్న జానకమ్మ మాత్రం భయ విహ్వలురా లైంది. ఏదో జరగబోయే కీడును శంకించింది ఆమె మనసు. భర్తలో అంత మొండి తనమూ, రౌద్ర రూపం చూడటం అదే ప్రథమం. సంఘంలో ఆయనకు గౌరవ ప్రతి ష్టలు, పేరు 'రాశులు' పోసుక్కునున్నాయని మాత్రం తెలుసు. తను నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రాణాల నివ్వటానికైనా సిద్ధమే. సాంఘిక సమానతకై దీక్ష నల్పడం ఆయన ధ్యేయం. అందుకే ప్రతి చిన్న విషయానికి పెద్దగా స్పందిస్తారాయన.

కృష్ణమోహన్ గర్జనకు భయపడి భర్తకు అడ్డొచ్చింది జానకమ్మ తను ఏదో ఒకటి చేయాలన్నట్టు. "ఏమండీ? ఏమిటిదంతా?" లీలగా ఆమె గొంతులో శోకం ప్రతిధ్వనిం చింది.

"నువ్వు అడ్డు తప్పుకో జానకీ" అన్నారు కృష్ణమోహన్. అడుగు లేసుకుంటూ శైలేష్ వద్దకొచ్చి అన్నాడు "ఈ సంఘటన నీకు అన వసరంగానే తోచవచ్చు. కానీ నాకవసరం."

"ఎందుచేత?"

"ఎందుకంటె... ఓ ఇరవై సంవత్సరా లకు పూర్వం నీ పుట్టుకలో కొన్ని సంఘ టనలు జరిగి వుండకపోతే నువ్వు సరిగ్గా యిప్పటి కరుణాకర్ స్థానంలోనే వుండేవాడివి కనుక."

"ఏమిటి మీరంటోంది?"

"నువ్వు నా కొడుకువి కాదని."

శైలేష్ సర్రున వెనుదిరిగాడు తండ్రికేసి ఆ మాట వింటూనే. కృష్ణమోహన్ అవు నన్నట్టు తలవూపారు.

జానకమ్మ చెవులు మూసుకుంది వినలేను ఈ విపరీతమన్నట్టు.

గాలివానలేదు. పిడుగుపాటు లేదు- ఉరు ములు, మెరుపులు అసలేలేవు. కానీ ఆ నిశ్శబ్ద, నీరవ, గాంభీర్య వాతావరణానికి అంత కన్నా వేరే ఏం కావాలి యింకా?!

ముందు కొద్ది క్షణాలు ఏమి అన్పించ లేదు. తర్వాత శైలేష్‌లో అలజడి ప్రారం భమైంది- యిలాంటిది అని చెప్పుకోవటానికి వీలులేని సంఘర్షణ, మనసుని మలిమి వేసే లాంటి బాధ, వ్యధ మొదలయ్యాయి. 'అన్ని

మనోవికారాలకి ఈ జనన మరణాలే కారణాలు' అనే తాత్త్వికుల మాట నిజమన్పించింది- కన్న తండ్రి సాక్షాత్తు చెట్టంత కొడుకుని పట్టుకుని నువ్వు నా కొడుకువి కాదంటే జుగుప్స కల్గుతోంది- ఒకలాంటి కసి, ద్వేషం కూడా. తర్వాత మరో క్షణానికి 'యిది నిజం కాదేమో' అన్న భావన జనించింది. చస్తూ కూడ ఆశపడటం మానవనైజం.

శైలేష్ నెమ్మదిగా తల్లి దగ్గరికెళ్ళాడు. "ఏమిటమ్మా నాన్న అంటోంది? నువ్వైనా చెప్పమ్మా- నాన్న ఆవేశంలో అంటున్నారని, యిదంత నిజం కాదని- చెప్పమ్మా, ప్లీజ్! నేను నీ కొడుకునే కదమ్మా"- శైలేష్ గొంత గద్గదమైంది.

ఎంత జాలీగా తిరిగిన మనిషయినా, ఎంత గాంభీర్యమైన మనిషయినా చాలా సున్నితమైన చోట దెబ్బతీస్తే యిలాగే ప్రవర్తిస్తారని కృష్ణమోహన్‌కి తెలుసు. ఆదుర్దాతో కూడిన మాటలు... కళ్లల్లో తడివూరే దైన్యత కనపరుస్తారు- శైలేష్‌లో ఈ మార్పు చూడటానికే కృష్ణమోహన్ దెబ్బకొట్టారు. ఆయనకు బాగా తెలుసు 'మధ్యలో మామూలు విషయాలు వదిలేసి 'ఏమిటి పుట్టుక, ఏమిటి చావు?' అని ఆలోచిస్తే జీవితానికి ఏ విశిష్టత ఉండదని'!

"నేను నీకు తండ్రిని కాదురా అంటే మీ అమ్మకు నువ్వు కొడుకువెట్లా అవుతావురా! ? తను గొడ్రాలే. అసలు కథ నేను చెపుతాను. నాతోరా" అంటూ కృష్ణమోహన్ చరచరా కారుగారేజ్ వైపు వెళ్లారు. వెనకే భారమైన అడుగులతో శైలేష్!

వారిద్దరూ కారులో బయల్దేరి బయటికెళ్లడం జానకమ్మ చూస్తూనే వుంది. కానీ ఏం చేస్తుంది? భర్త మాటను గౌరవించటం మాత్రమే నేర్చుకున్న యిల్లాలు. పైగా మొదటిసారిగా ఉత్పన్నమైన ఈ తరహా వాదనలను, మాటలను వింటూ, ఆ అపసవ్యతను సరిగా అర్థం చేసుకోలేక సతమతమవుతూ నోటమాటరాని స్థితిలో వుంది. కళ్లల్లో నీళ్ల మాత్రమే అన్నింటికి సమాధానం!

* * * * * *

"నీ తల్లి పారిజాతం- కరుణాకర్ అక్క!" చెప్పారు కృష్ణమోహన్.

ఒక్క మంచు మాత్రమే గడ్డకట్టదు. బలమైన ఒత్తిడిని మనసుపై ప్రసరింపజేసేటట్లయితే మనిషి కూడ గడ్డ కట్టుకుపోతాడు. ఒత్తిడి మరీ బలమైనదైతే ఆ ఘనీభవస్థానం నుంచి ఎప్పుడు కోలుకుంటాడో తెలియదు. కొంత కాలానికి రికవరీ సాధ్యమయ్యేదయితే మనసుపొరల్లో కదలిక మొదలవుతుంది,. హిమవన్నగం కరిగినట్టు. ఆ చర్య కనుగుణంగా మనిషి మార్పు తథ్యం!

శైలేష్ గడ్డ కట్టుకుపోయాడు. ఒకటే భంగిమ. అందులో మార్పులేదు. తన ఇంద్రియాలు పనిచేస్తున్నాయో లేదో కూడా తెలియటం లేదతనికి.

కారు డ్రైవ్ చేస్తూ విషయం చెపుతున్నారు కృష్ణమోహన్. బయట వర్షం జోరుగా కురుస్తోంది- రోడ్డుపై వర్షపునీరు చారలుగా ప్రక్కలకు ప్రవహిస్తోంది. విండ్ స్క్రీన్‌పై చినుకులు పడి మసగ్గా తయారవుతోందది- వైపర్ సరిగా పనిచేయటం లేదు.

"ఒక్కగానొక్క కూతుర్ని పడుపు వృత్తిలోకి దించకూడదని చాలా ప్రయత్నించింది పారిజాతం తల్లి. కాని ఈవిషనాగుల మధ్య సహజీవనం లాంటి వృత్తి అది. ఎప్పుడో ఒకప్పుడు కాటు తప్పదు కదా!"

"... ...."

"అప్పట్లో రాఘవులని ఒక వ్యక్తి వుండేవాడు. అతనే పారిజాతం అమ్మని ఉంచుకున్నాడని అంటారు. అతనికే పారిజాతం పుట్టిందని కూడా చెప్పుకుంటారు. వయసు వచ్చేవరకు కూతుర్ని బాగానే పెంచింది. ఆ తర్వాతనే ఏ నీడ పడకుండా పెంచడానికి చాలా కష్టపడాల్సివచ్చింది. పారిజాతంపై మనసు పెంచుకుని వచ్చిన వారందరికీ దాదాపు చెప్పులతో సమాధానం చెప్పేది- అందకుండా పోయినప్పుడు, దాచిపెట్టినా కొద్దీ కోరిక మరింత బలవంతమై వేళ్లూనుకుంటుందేమో! ఒక రాత్రి నలుగురు దుండగులు పారిజాతాన్ని రేప్ చేశారు. ఫలితంగా ఆమె గర్భవతి అయ్యింది."

సీటుకు తలజారగిలివేసి కళ్లు మూసుకున్నాడు శైలేష్. వర్షపు చినుకులు అతని ముఖంపై పడి జారుతున్నాయ్. అతని భంగిమను బట్టి అతను చెప్పేదంతా వింటున్నాడో లేదో చెప్పటం కష్టమే.


కాని కృష్ణమోహన్ యిదేదీ పట్టించుకోకుండా చెప్పుకుపోతున్నారు.

"యిక, పారిజాతం నాకు ఎలా ఎదురయ్యిందో చెపుతాను"-

కృష్ణమోహన్ చెప్పుకుపోతున్నారు... అది యిలా సాగింది.

* * *

20 సంవత్సరాలకు పూర్వం. శ్రావణ మాసం.



సినీతారల బరువు

సినీ పరిశ్రమలో చాకుల్లాంటి క్రొ అమ్మాయిల రాకతో కొత్త, పాతల మ పోటీ విపరీతంగా పెరిగిపోతోంది. పోటీలో నిలద్రొక్కుకోవాలంటే శరీరా అదుపులో పెట్టక తప్పదని ఫరాహ్, అ తాసింగ్ శరీర బరువును బాగా తగ్గించ రట. అమృతా సింగ్ అయితే క్రొత్త మధ్య బరువు త్రగ్గటం తప్పనిసరి అని గట్టుకుని మరీ అందరికీ చెపుతోందట. చిన్న సినీపరిశ్రమలో ఒక బరువు తగ్గ కాదు అన్నిటికన్నా ముందు అదృ కలసిరావాలని ఓ చెణుకు విసిరారు.

ఆ యేడు అప్పుడే కొత్త చినుకులు పడుతున్నాయ్. శ్రావణ మేఘాలు... ఎప్పుడు కదిలినా నీళ్లే! అలాగే లంకంత కృష్ణమోహన్ బంగళాలో కూడ రెండు శ్రావణ మేఘాలున్నాయ్. ఎప్పుడు కదిలించినా కన్నీళ్లే!

"ఏమండీ" జానకి పిలిచింది.

"ఊ" బదులిచ్చారు కృష్ణమోహన్.

రాత్రి భోజనాలయ్యాక మేడపైన వరండాలో లైట్ వేసుకుని ఈజీ చైర్‌లో కూర్చున్నాడు ఆయన. బయట సన్ననిజల్లులు తుంపరగా ముసురుకొడుతోంది. సూదుల్లా జారుతోన్న గుండ్రని చినుకులు నేలపై పడి, తమ వేగానికి ఏదో అడ్డుపడినట్టయి తిరిగి కొంత పైకి లేచి మళ్లీ చాలా వైశాల్యాన్ని ఆక్రమించుకోవాలని క్రిందపడటం... అంతా గమని

న్నారు ఆయన.

నేలపై పడేది ఒక చినుకు. నాలుగైదిం తో కలసి చిన్న ప్రవాహిక అవుతుంది, సహ నం లాగన్నమాట! తర్వాత వాగులుగా, దులుగా ప్రవహించి సముద్రంలో కలుస్తుంది. క్కటే లక్ష్యం, సాగర సంగమము! అలాగే నిషికి కూడా. కానీ మధ్యలో బంధా ని, అనుబంధాలనీ, విలువలని కొన్నింటిని ర్పించుకుని....

తన ఆలోచన్లలో తానువున్న కృష్ణమో న్ జానకి రాకను ఆమె పిలుపుతో తప్ప మనించలేదు. ఆమె వచ్చి కుర్చీ ప్రక్కనే లపై కూర్చుంది.

ఇద్దరూ ఒక్కటే విషయం మాట్లాడాల కున్నప్పుడు మౌనమే పుడుతుంది కాబోలు!

కొంతకాలం మౌనం తర్వాత జానకి ంది- "యింకెంత కాలం ఈ యిల్లు ఏ ందడికి నోచుకోకుండా వుంటుంది."

ఆమె ప్రశ్నలోని ఆంతర్యం అర్థమవు తూనే వుంది. కానీ అందుకు తనేం చేయ లడు? ప్రశ్నించుకున్నాడు ఆయన.

"ఏమండీ? మీరు మరో పెళ్లి చేసుకో కూడదు?" అభ్యర్థన మించి మరో భావం లేదు జానకిలో. ఉరుములు, మెరుపులు లేని డుగుపడింది.

"ఏమిటి జానకీ, ఏమిటి నువ్వం టోంది?"

"తప్పేమిటి అంటున్నాను? ఈ యిల్లు పిల్లపాపలతో కలకల్లాడాలనీ..."

"చాల్లే, కాస్త మౌనంగా వుంటావా? మీ ఆడాళ్లకు పిల్లపాపలు.... యింతకంటె మంచి ఆలోచన మరొకటి ఏదీ వుండదా? అయినా... యినా దేవతలాంటి నిన్ను వదిలి మరో పెళ్లి... అసలా ఆలోచన ఎలా వచ్చింది నీకు?" కృష్ణమోహన్‌లో ఒక లాంటి జీర, ఆకలింపు కాలేని విషయం నుంచి ఉద్భవించిన బాధకు సంకేతం.

"నేను ఎంత కాలమిలా మీతో...."

కృష్ణమోహన్ అడ్డుపడి సున్నితంగా ఆమె నోరు మూసాడు. ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని తలని మెత్తగా స్పృశించాడు.

"అందుకే డాక్టరు దగ్గరకు పరీక్షలని, అవని, యివని వెళ్లడం నాకు ఇష్టముండదు అన్నాను. వాళ్లు రకరకాలుగా చెపుతారు. యుటెరస్ లేదని, ఉంటే రెండు, మూడు న్నాయని, సగమే వుందని! అవన్నీ పట్టించు కోకూడదు. ఈ సృష్టిలో ఏదీ అసంభవం కాదు. క్షణానికో మలుపు.... అదే మనిషి జీవితానికున్న ప్రత్యేకత."

ఊరడిస్తున్నాడుగానీ ఆయనకు తెలుసు జానకికి యిక ప్రెగ్నెంట్ అయ్యే అవకాశం లేదని. కానీ జానకి లాంటి అమృతమూర్తి దొరుకుతుందని నమ్మకం లేదు.

ధర్మవీర

"చూడు జానకీ, నువ్వు ఓ జీవిత సత్యాన్ని అర్థం చేసుకోవడంలేదు. పిల్లలు, వంశోద్ధారకులు వుండాలనీ ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ అది ఎప్పుడు నిజ మంటే ..... ఆ పిల్లలు పువ్వుల్లా పెరిగి పెద్దయి ఉన్నత శిఖరాలను అందుకుని మహ నీయులైనప్పుడు. ఏదో మొక్కుబడిగా పెరిగిన పిల్లలు వయసు మీరినాకొద్దీ రాక్షసులయితే ఏం ప్రయోజనం చెప్పు? అప్పుడు యింత కంటె నరకం అనుభవించాలి."

జానకి భర్త భుజంపై తలవాల్చి ఏడు స్తూనే వుంది. ఆమెకు తెల్సు, ఆయన విన రని, ఈ ప్రస్తావన తీసుకురావడం శుద్ధ దండ గని. యిటువుంటిదే సంఘటన యింతకు ముందెన్నిసార్లు జరగలేదని? అయినా. ...

"లే, జానకి! లే. లేచి కళ్లు తుడుచుకో. అనురాగ దాంపత్యంలో యిటువంటి రాగాలు పలుకకూడదు. మనం ఒకరికొకరం పిల్లలం కాదా ఏం? అన్ని ఆప్యాయతలు మనమే పంచుకుందాం" కృష్ణమోహన్ నవ్వటానికి ప్రయత్నించారు.

ముసురు యింకా అలాగే కురుస్తోంది. బయట నుంచి వచ్చే చల్లనిగాలి మెత్తగా స్పృశిస్తూ బాధాతప్త హృదయాలను ఊరడి స్తున్నట్టుంది.

కొద్ది క్షణాలు మౌనంగానే గడిచాయ్.

ఆ తర్వాతే ఒక అద్భుతం జరిగింది. ఆ దంపతుల జీవితంలో అది పెద్ద మలుపు!

ఉన్నట్టుండి, ఓ పసిబిడ్డ ఏడుపు విన్పిం చింది. ఎక్కడో దూరంగా... కానీ యిక్క డెక్కడో దగ్గరి పరిసరాల్లో....

అదే ఆ దంపతుల హృదయాల్లో వీణలు మ్రోగటం!

అదే ఆ యింట్లో ప్రశస్తమైన రాగాలాపన జరగటం!

కృష్ణమోహన్ గబగబా క్రిందకు పరు గెత్తాడు టార్చ్ అందుకుని. వెనుక జానకి ఆయాసపడుతూ ఆయనను అనుసరించింది.

క్రింద లాన్‌లో, చెట్ల పక్కన చూశాడు. ఏం లేదు. కానీ పసిపిల్లాడి ఏడుపు మాత్రం అంతకంతకు ఉధృతమవుతూనే వుంది. అపుడే పుట్టిన బిడ్డలాగ వుంది. కంఠంలో ఏడుపులో స్థాయి 'పిచ్' అలా గుంది.

ఆ ఏడుపు వస్తున్న దిశకేసి పరుగుతీ శాడు. బయట వీధిలోకెళ్ళాడు. ఆ వీధి అంతమయ్యేచోట, ఓ చోట చెత్తకుండి ప్రక్కన... గుబురుగా పెరిగిన పిచ్చి మొక్కల మధ్యన... ఆ ఏడ్పు అక్కడి నుంచే ఉద్భ వించింది!

అక్కడ ఎర్రటి పసిబిడ్డ. యింకా కళ్లయిన తెరవని పసిపిల్లాడు, ముసురులో తడుస్తూ. పండంటి బిడ్డడు.... తడారని అందం... అలేఖ్యతను వీడని అరవిరిసిన పుష్పం. కృష్ణమోహన్ ఏ మాత్రం ఆలస్యం చేయకుండ ఆ బిడ్డను తీసుకుని భుజంపై వేసుకున్నాడు. అలా ఎత్తుకునే సరికి పిల్ల వాడికి వెచ్చదనం తగిలి ఏడుపు ఆపేశాడు.

వెనుకగా వచ్చిన జానకి పిల్లవాన్ని అందు కుని ముద్దులతో ముంచెత్తింది. 'దేవుడనేవా డున్నాడు' మనస్ఫూర్తిగా నమ్మిందామె.

కృష్ణమోహన్ మాత్రం పాపను 'ఎవరు పడేశారు' అనుకుంటూ యింకాస్త ముందు కెళ్లి చూడటం ప్రారంభించాడు. అందుకు ఎక్కువగా కష్టపడనవసరం లేకుండా పోయింది.

హంతకుడు హత్య జరిగిన చోటుని చూడాలని ఎలా ఆరాటపడ్తాడో అంతకంటె ఎక్కువగా మాతృత్వపు మమకారాన్ని పడేసు కున్న చోటు చూడటానికి తల్లి ఆరాటపడు తుంది.

బిడ్డ ఏడుపు ఆగిపోగానే ముందుకెళ్లే ఆమె ఆగిపోయింది. వెను తిరిగి మళ్లీ అక్క డికే పరుగెత్తుకొచ్చింది. ఆమె పారిజాతం!

వర్షంలో తడుస్తున్న ముక్కుపచ్చలా రని అమ్మాయినే చూశాడు కృష్ణమోహన్. కళ్ళల్లో దైన్యం... ప్రపంచమెరుగని అమా యకత్వం....

పారిజాతం కృష్ణమోహన్ కేసి చూసి చేతులు జోడించింది. "నేను కుంతిని కాదు. డబ్బున్న మనిషిని కాదు. ఒంట్లో కోరిక నింపుకుని చేసిన అపచారం కాదు యిది. చేయని నేరానికి నేను శిక్ష అనుభవించాను. అలాగే ఏమి చేయని నేరానికి నా బిడ్డడు

ఆశ-దురాశ

పొంతికుంటే ఫీజు కట్టేవాడిని
పరీక్షరాస్తే పిలుపు వచ్చేదేమో!

ఏడొందలు ఏమి జీతము
ఏడాదికి యాభై పెంచితే బాగుండు!

బేసిక్ పెరిగితేసరా బోనస్ మాట
పీయఫ్‌లు ప్రివిలేజి లీవులూ లేవే!

అన్నీ వున్నా ఆఫీసరుకాలేదే
అయితే మాత్రం ఆందోళన లేదా!

ప్రైవేటుకదా ప్రభుత్వము కాదే
స్టేటుకంటే సెంట్రలైతే బెటరు!

బ్యాంకుకన్నా ఇన్కంటాక్స్‌రేటు
అంతులేదు ఆసామి ఆశకు!

ఆశ అందరినీ ముందుకు నడిపిస్తుంది
అన్నీ అమరాక దురాశ దుఃఖపెడుతుంది!

-చంద్ర

కూడ....." ఈ మాటలు చెప్పటానికి శబ్దాలు అవసరంలేదు. ఆమె నిలుచున్న తీరు వర్షిస్తున్న కళ్లు చాలు!

"శిక్ష ననుభవించవలసినవసరంలేదు" కృష్ణ మోహన్ అన్నాడు.

* * * *

కారు ముందుకు దూసుకెళ్తుంది బాగా ఉధృతమయిన వర్షాన్ని రెండుగా చీల్చుకుంటూ. ఏటవాలుగా పడ్తున్న జల్లులు శైలేష్‌ని తడిపేస్తున్నాయ్. అతని భంగిమలో మార్పేమి లేదు.

"యిదుగో, యివే పరిస్థితులు. యివే చినుకులు, యిదే వర్షం- అప్పటిలాగే యిప్పుడూ వర్షంలో తడిసిపోతున్నావు!"

"నీ తల్లి చెప్పినట్టు ఆమె కుంతికాదు. సూతవంశంలో పుట్టినవాడివి. అదృష్టం కొద్దీ రాజవంశం చేరావు! జానకమ్మ కొడుకువయ్యావు"

"... .... "

"మరి రెండేళ్లకనుకుంటాను. మరో మోసంలో చిక్కుకుని పారిజాతం తల్లి కూడా ప్రెగ్నెంట్ అయ్యింది. మరో మగబిడ్డని కని ఆవిడ కన్నుమూసింది. లేకపోతే పారిజాతం జీవితం యింకో తీరుగా వుండేది. తల్లిపోయిందన్న సానుభూతి చూపిస్తూ దగ్గరకు తీసిన రాఘవులు పారిజాతాన్ని రొంపిలోకి దించాడు. తమ్ముని పోషణభారం తనపై మోపుకుని దేవుడిపై భారం వేయక తప్పిందికాదు ఆవిడకు."

చెప్పేదంతా అయిపోయిందన్నట్టు శైలేష్‌కేసి చూశాడు కృష్ణమోహన్.


"యిప్పుడు చెప్పు. కరుణాకర్ ఆత్మహత్యకు బాధ్యులెవరవుతారో?"

"దయచేసి కారుని యింకాస్త తొందరగా పోనిస్తారా?" అడిగేడు శైలేష్. ఆశ్చర్యపోయాడు కృష్ణమోహన్.

అప్పటికి కారు హాస్పిటల్ గేట్ లోంచి రివ్వున దూసుకొచ్చి ఆగింది. కారు ఆగిన మరుక్షణం శైలేష్ డోర్ తెరుచుకుని బాణంలా లోపలికి పరుగెత్తాడు. ఎన్‌క్వైరీ వద్ద క్షణం ఆగాడో లేదో ఎమర్జెన్సీ వార్డులోకి మళ్లీ పరుగుతీశాడు. ఆ పరుగు పంతొమ్మిదో నెంబర్ బెడ్ వద్ద ఆగింది.

ఆ బెడ్‌పై పారిజాతం వుంది, వడలిపోయిన కాడలాగ. ముఖంలో వెలుగులేదు. స్పృహ కూడా లేనట్టుంది భారంగా కళ్లు మూసుకున్నాయి. ఒక బాటిల్ డెక్స్ట్రోస్ ... ఎక్కుతున్నాయి

ఆమెనలా చూసేసరికి శైలేష్‌కి ఒక్కసారిగా దుఃఖం ముంచుకొచ్చింది. కానీ ఏడవడం వల్ల ప్రయోజనం ఉండదనుకుని ఒక్కో అడుగువేస్తూ బెడ్ దగ్గరకు వచ్చారు. బెడ్‌పై తల్లి నిస్సహాయంగా పలవరిస్తుండటం చూసి



అసలు దేవరహస్యం!

బొంబాయిలోని ఓ పెద్ద స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మాదక ద్రవ్యాల నిరోధక ఉద్యమ సమావేశానికి గోవిందాకి పిలుపు రాగా అబ్బే! నాకెలా వీలవుతుంది. అమితాబ్‌బచ్చన్‌తో 'హమ్' సినిమా షూటింగ్ వుంది రాను పొమ్మన్నాడు. కానీ ఆఖరికి అమితాబే షూటింగ్ క్యాన్సిల్ చేసుకుని మరీ సమావేశానికి హాజరవుతున్నాడని తెలిసి తనూ హాజరయ్యాడు.

అసలు సంగతి ఏమిటంటే ఆర్గనైజర్స్ పంపిన వుత్తరం ఆంగ్లంలో వున్న మూలంగా దానిని గోవిందా అసలు చదవనే లేదట. అంటే ఆంగ్లంలో ప్రవేశం అంతంత మాత్రమే అనుకోవాలా?

చలించిపోయాడు. తర్వాత ఓ క్షణం కళ్లు మూసుకుని ఆలోచించాడు.

కళ్లు తెరిచి రెండు భుజాలపై చేతులు వేసి కుదుపుతూ "అక్కా, అక్కా!" అని పిలిచాడు శైలేష్. కొంతసేపటికి ఆమె బలవంతంగా కళ్లు తెరిచి చూసింది.

"నేనక్కా కరుణాకర్‌ని. నే వచ్చానక్కా. యిక ఎప్పటికి నిన్ను వదలివెళ్లిపోను."

పారిజాతం కళ్లల్లో చాలా సంతృప్తిని గమనించాడు శైలేష్. "దేవుడా! నా తల్లి నెలాగయినా రక్షించు" అనుకున్నాడు మనసులో.

అప్పటికి అక్కడికి వచ్చిన కృష్ణమోహన్ ఆ దృశ్యం చూసి చలించిపోయాడు. ఆనందం కంటె దుఃఖమైన భావమే ఎక్కువగా వుంది ఆయనకు. నిశ్చలత. ఒకలాంటి భావరాహిత్యం ఆయనలో. ఒక మంచి ఆలోచన, అలాగే ఒక చెడు ఆలోచన మనిషిని ఎక్కువగా బాధించదు. కానీ ఈ భావరాహిత్యం బాధిస్తుంది.

తాము పొందిన తృప్తి నుండి ఏదో మాట్లాడటానికి చేస్తున్న ప్రయత్నాలన్నీ వృధా అవుతున్నాయ్. అటు పారిజాతం అంతే. యిటు కృష్ణమోహన్ అంతే!

అందుకే ఏమీ మాట్లాడలేక మెల్లగా వెళ్లి శైలేష్ భుజంపై చెయ్యేశాడు కృష్ణమోహన్. అందులో అభినందన వుంది. శైలేష్ ఆయనకు అభిముఖంగా తిరిగి చేతులు జోడించాడు.

"యింతకాలం మీరు నన్ను కన్న కొడుకులా పెంచినందుకు కృతజ్ఞుణ్ని. మీ రుణం ఈ జన్మలో నేను తీర్చుకోలేనిది."

కృష్ణమోహన్ జోడించిన శైలేష్ చేతులను అందుకుని ఆప్యాయంగా నిమిరాడు.

"వద్దురా, అంత మాట అనకు"- అన్నా అనుకున్న మాట గొంతు దాటి రాలేదు అనంతమైన దుఃఖం. అదే మిగిలింది కృష్ణమోహన్‌కి.

* * * *

ఒంటరిగా వచ్చిన కృష్ణమోహన్‌ని చూసి ఆశ్చర్యపోయింది జానకి. "ఏమండీ, బాబు ఏడండీ?"

ఆ మాటనేసరికి తడితలను తడుచుకుంటున్న కృష్ణమోహన్‌లోఅంతర్మథనమే ఉధృతమై బాధగా మారింది. అది మరింత ఉధృతమై... మహోధృతమై దుఃఖంగా మారింది. కృష్ణమోహన్ చరచరా వెళ్ళి మేడపైన ఈజీ చైర్‌లో కూలబడ్డారు. కన్నీళ్లు వాగులే అయ్యాయి, బయట వర్షంలాగే.

జానకి పైకొచ్చి అడిగింది. "ఏమైందండీ, బాబునేమైనా అన్నారా?" ఆమె అనుమానం అంతకంతకు పెరిగి మహావృక్షమవ్వసాగింది.

"మోసం చేశాను జానకి, నిన్ను మోసం చేశాను."

"ఏమంటున్నారు?"

"అవును జానకి. నవమాసాలు మోసి కనిపెంచిన నీ కొడుకు- కాదు మనబ్బాయిని మనకు కాకుండ చేశాను. వాడు ఎవరు కన్నకొడుకో అని కట్టుకథలు కల్పించి చెప్పి మనకు దూరం చేశాను. వాడు.... వాడు యిప్పుడెంత మారిపోయాడో తెలుసా?"

జానకి హృదయం భగ్గుమంది. కనిపెంచిన మాతృమమకారాన్ని నట్టింట్లో నిలుపునా హత్యచేసినట్టు గిలగిల్లాడింది. యిదంత జరగడానికి ఒక చిన్న కథ... కల్పించి చెప్పిన కట్టుకథ సరిపోయిందా? యిక అణుబాంబులు, న్యూక్లియర్ వెపన్‌లూ ఎందుకు?

"నేను ముందు నుంచి చెవుతూనే ్నాను. నా మాట ఎప్పుడైన వింటేగా? ఘంలో గౌరవ ప్రతిష్ఠలున్నాయని మిమ్మల్ని రవంగా చూస్తు వస్తున్న నాకు... మీతో ాట్లాడాలంటేనే ఆమడ దూరం వెనక్కి గ్గే నాకు యింత ద్రోహం చేస్తారా? నా డుకును నాక్కాకుండ చేస్తారా? మాతృ ధాన్ని తెంపి శోకగ్రస్థురాల్ని చేసిన ఆ పం ఊరికేపోదు" ఆవేశంగా శాపనార్థాలు ట్టసాగింది జానకి.

అంతధాటిగా భర్త ఎదుట యింతకు ంది మాట్లాడి ఎరగదు జానకి. యిప్పుడు ాట్లాడిన ఆయన చేసేదేముంటుంది? తను కూడా దాదాపు అదే ఆలోచనల్లో న్నాడు, 'తప్పు చేశానా?' అని.

ఒక అంశాన్ని గురించి మనస్తాపం ందటం మొదలుపెడితే మొదట ఆవేశంలో క ఆలోచనలేని విచక్షణా రాహిత్యం... తర్వాత ఆలోచనతో కూడిన యధార్థం చరమవుతాయ్. అలాగే జానకి కూడ!

"ఏమండీ. వాడిప్పుడెక్కడున్నాడు?"

"పారిజాతం- అదే స్యూసైడ్ చేసుకున్న రుణాకర్ అక్క వద్ద. హాస్పిటల్‌లో."

మరికొన్ని క్షణాలు ఆలోచనలో పడింది నకి. ఆలోచించిన కొద్దీ ఆవేశపు విషబీజాలు

ధర్మవీర

కరిగిపోవడం... అనుమానపు మంచుతెరలు తొలగిపోవటం జరిగాయి.

"ఏమండీ, నన్ను మన్నించండి! ఆవేశంలో ఏదో ఏదో అన్నాను. అయినా యిందులో మీ తప్పేం వుంది? మీకు తోచి మీ పరిధిలో మంచే చేశారు. ఈ ఆక్షరాస్యత స్వార్థాన్ని పెంచుతోంది తప్ప మరొకటి కాదు. కరుణాకర్ తన అక్క గురించి నిజం తెలిసినందుకు అవమానంగా భావించి ఆత్మహత్య చేసుకున్నాడు. అది తెలియక చదువు పూర్తయి ఒక పొజిషన్ కొచ్చిన తర్వాత నిజం తెలిస్తే అపుడు అక్కను ఆదరించేవాడా? అలా జరక్కపోతే పారిజాతం యింకో నాలుగేళ్లకయినా ఆత్మహతి చేసుకునుండేది. ఎలాగు ఆ చావు తప్పనప్పుడు ఆమెకో తోడు కోసం మన శైలేష్ నుంచడం మంచిదేగా. వాన్ని అంతలా మార్పించారు ఎంతనయం? న్యాయం రోజు రోజుకు విడిపడుతోంది. చట్టపరమైన న్యాయం, సామాజిక న్యాయం, వ్యక్తిగత న్యాయమనీ యిలా విడిపోతున్నాయ్. యిందులో ఏది కళంకప్రాయమైనా ఫర్వాలేదు గానీ వ్యక్తిగత న్యాయం చావకూడదు. అదే మానవత్వం. ఆ పని మీరు చేశారు. అందుకు మిమ్మల్ని అభినందించాలి".

"జానకిలో అంత విశ్లేషణాత్మక శక్తి ఎక్కడ్నుంచి వచ్చింది?" ఆశ్చర్యపోవడం కృష్ణమోహన్ వంతయ్యింది- ఆమెను అలాగే చూస్తుండిపోయాడు.

అంతలో తిరిగి ఆమే అంది- "వాడు ఎక్కుడుంటే ఏం? సుఖంగా వుండటం కావాలి. రేపు పెద్ద చదువు చదివి మనల్ని విడిచి దూరంగా వెళ్లాల్సి వచ్చినప్పుడు అంతే జరిగేది. అపుడు మనకు మనమే పిల్లాపాపలమై అన్యోన్యంగా వుండక పోదుమా? ఆప్యాయత అంతా మనమే పంచుకోకపోదుమా?"

ఆ చివరి వాక్యం తను శైలేష్‌కి చెప్పిన కథలో వాడటం గుర్తొచ్చింది. "వద్దు జానకి. నువ్వింకేం మాట్లాడకు. నేను వాళ్లని తీసుకురావడానికి ప్రయత్నిస్తాను" అంటూ కృష్ణమోహన్ క్రిందికి పరుగెత్తాడు గేరేజ్ వేపు.

తర్వాత కొద్దిసేపటికి కారు తీసుకుని బయటకి వేగంగా వెళ్లారాయన. వెళ్తున్న ఆయన్ని చూసి జానకి మనసులో అనుకుంది "ఎంతైన మీరు ధర్మవీరులు సుమండీ" అని. ●





అడ్వొకేట్: **బి.భాస్కరరావు** ఎం.ఎ.,ఎల్.ఎల్.బి.

బి. ఎ. బి. ఎ. అప్పలాచార్యులు, వెంకటాపురం (కృష్ణాజిల్లా)

ప్రశ్న: నేను పేరు మార్చుకొనాలి. నేను రెండవ సంవత్సరం ఇంటర్ మీడియట్ చదువుతున్నాను. నా పేరు మార్చుకొనడానికి సాధ్యపడుతుందా? నా మార్కుల లిస్టు మీద కూడా మార్చుటకు వీలుపడుతుందా? పూర్తి వివరాలు తెలియజెయ్యవలిసినని ప్రార్థించుచున్నాను.

జవాబు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు 8 డిశెంబర్ 1977 తేదీ గల 819 జి. ఓ. లో పేరు మార్చుకోవడానికి ఉత్తర్వులు జారీ చేశారు. అందులో ఇచ్చిన ప్రకారం ఒక దరఖాస్తును కలక్టర్‌కు (జిల్లా మేజిస్ట్రేట్) పంపించాలి. కలక్టర్ దర్యాప్తు జరిపించి రెండవ ఎనెక్సర్‌లో ఇచ్చిన ప్రకారం భారతదేశ పౌరునిగా గుర్తించి ఒక లేఖ జారీ చేస్తారు. ఆ లేఖను జత చేస్తూ పేరు మార్చుటకు ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ డైరెక్టర్‌కు దరఖాస్తు పంపుకోవాలి. ప్రచురణ ఖర్చులు కట్టిన తర్వాత ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రైవేట్ ప్రకటన ప్రచురిస్తారు.

ప్రభుత్వ ఉద్యోగి అయితే 24 ఏప్రిల్ 1985 తేదీగల 182 జి. ఓ. ప్రకారం 5 రూపాయల స్టేంప్ పేపరు మీద పేరు మార్చుకున్నట్లు జి. ఓ. లో ఇచ్చిన ప్రకారం ఒక పత్రం ప్రభుత్వానికి పంపుకోవాలి. ఇద్దరు సాక్షులు దానిపై సంతకాలు చెయ్యాలి. ఈ పత్రం రిజిస్ట్రేషన్ చెయ్యానవసరం లేదు. ఆ తర్వాత ఒక ప్రఖ్యాత న్యూస్ పేపర్‌లోను, మరియు ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లోను ప్రచురించాలి. ఈ ఖర్చులు ప్రభుత్వ ఉద్యోగి భరించాలి. ఆ తర్వాత ప్రభుత్వ రికార్డులో పేరు మార్చడం జరుగుతుంది. పై విధంగా చదువు మీరు పూర్తి చేసుకొన్న తర్వాత పేరు మార్చుకొనడానికి చర్య తీసుకొనండి.

ఎస్. భాను, విజయనగరం-2

ప్రశ్న:– నాకు 1987 మేనెలలో వివాహం జరిగింది. నాకు ఈ వివాహం ఇష్టంలేదు. 15 రోజులు మాత్రం అత్తవారింట్లో వున్నాను. ఆ తర్వాత ఇప్పటివరకు అత్తవారింటికి వెళ్లలేదు. నా భర్తకు విడాకులు నోటీసు పంపాను. కాని అక్కడ ఎవ్వరూ లేనట్లు నోటీసు తిరిగివచ్చింది. ఇప్పుడు నేను వెంటనే వివాహం చేసుకోవాలంటే ఏమి చేయాలి. దయచేసి తెలుపవలెను.

జవాబు:–మీ భర్తకు ఉద్యోగం లేనట్లున్నది. ఉంటే బదిలీ మీద వెళ్లిపోయినా వివరాలు మీరు తెలుసుకోవచ్చును. వ్యాపారంగాని, వ్యవసాయం గాని వున్నా గ్రామంలో ఉంటారు. మీరు వెళ్లవచ్చును. లేదా ఎవరినైనా పెద్ద మనుష్యులను పంపవచ్చును. ఆ గ్రామం పేరు మీరు వ్రాయలేదు. ఏమైనా మీ గురించి కూడా మీ భర్త పట్టించుకున్నట్లు లేదు. మరొక వివాహం చేసుకున్నాడేమో మీకు తెలియదు. మీ వివాహంలో కట్న కానుకలు ఇచ్చిన వివరాలు వ్రాయలేదు. మీ వివాహం హిందూ వివాహ చట్టం (1955) ప్రకారం జరిగినదీ లేనిదీ వ్రాయలేదు. మీ బంధువులు ఎందుకు పట్టించుకోలేదో వ్రాయలేదు. భారతీయ శిక్షాస్మృతిలోని 494 సెక్షన్ ప్రకారం ఏడు సంవత్సరాల వరకు భార్య లేదా భర్త జాడ తెలియక పోయినప్పుడు మరొక వివాహం చేసుకున్నప్పటికీ నేరముకాదు. నోటీసు మీకు తిరిగి వచ్చినది గనుక కోర్టు విడాకులు పిటిషన్ పెట్టం విడాకులు మంజూరు అయిన తర్వా మీరు వివాహం చేసుకొనవచ్చును. లే 1994 వరకు ఆగాలి.

గొట్టపు దుర్గారావు, గోపాలపుర (పశ్చిమగోదావరి జిల్లా)

ప్రశ్న: నా పెర్మిషన్ లేకుండా మా ఇంటిని వ్యక్తి ఫోటో తీశారు. వారి మీద ఏ విధమైన కేసు పెట్టవచ్చును?

జవాబు: పోలీసు వారి తెలియపర్చండి. వారు తగిన చర తీసుకుంటారు.

ఐ. రవీందర్, కాజీపేట.

ప్రశ్న: మేము పేదవారము. ఒక ఇల్లు కూ లేదు. మా కుల పెద్దమనిషి 5 రూపాయల పత్రమ మీద 110 గజముల స్థలము మాకు 11 రూపాయలకు విక్రయించారు. 4-6-1984 తేదీ వ్రాసి యిచ్చారు. కాని రిజిస్ట్రేషన్ చెయ్యలేద ప్రక్క ఇంటివారు ఈ స్థలము మాది అంటున్నారు సాక్షుల సంతకాలలో గొడవ చేసి పెద్దమని సంతకం కూడా ఉన్నది. దయచేసి ఈ సమస్యక పరిష్కారం తెలియజేయగలరు.

జవాబు: ఇంటి స్థలం మీకు అమ్మి వేసినట్లు వ్రాయించిన పత్రం రిజిస్ట్రేషన్ చెయ్యించండి. మీరు ఆ స్థలంలో ఇల్లు కట్టుకొని నివసించినట్లు లేదు. కనుక రిజిస్ట్రేషన్ చెయ్యించండి. అంతవరకు మీకు హక్కు లేదు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

న్యాయ చట్టం-ప్రశ్నలు జవాబులు

ప్రశ్న: ....

పేరు: ....

పూర్తి చిరునామా: ....

....

సీరియల్

హాట్ లిప్స్



జి.వి.అమరేశ్వరరావు

(గత సంచిక తరువాయి)

మోహినితో రెండున్నర గంటల సేపు గడిపిన తర్వాత కాళీప్రసాద్ రిలీఫ్‌గా ఓ సిగరెట్ ముట్టించి రెండు దమ్ములు లాగాడు.

మోహిని వేళనగా అడిగింది.

"అయితే మూడో ప్రయత్నం కూడా ఫెయిలయ్యిందన్న మాట."

అర నిమిషం గడిచిన తర్వాత ఆమె ప్రశ్నకు సమాధానం చెప్పాడు.

"షాండిలియర్ ప్లాన్ కురియన్‌ది, మారుతి బ్రేకులు ఫెయిలయ్యే పథకం ఎర్రతేలు అమలు చేశాడు. ఇక గ్యాస్ సిలిండర్ పేలిపోయే ప్లాను నల్లముత్తు చెప్పాడు. ఈ ముగ్గురు వెధవలు చెప్పిన పథకం ఒక్కటి కూడా పారలేదు. ఇక నేనే ఒక మంచి ఉపాయం ఆలోచిస్తాను."

"మీది పాదరసం బుర్ర. మీ ప్లానుకు తిరుగుండదు."

మోహిని అతడిని పొగుడుతూ అన్నది.

"నా బుర్రలో ఉన్నది పాదరసం కాదు."

"మరి?"

"పచ్చ భాస్వరం."

మోహిని అలాగా అన్నట్లు తల ఊపింది. కాళీప్రసాద్ కనక స్వయంగా రంగంలోకి దిగితే దానికి తిరుగుండదని మోహినికి తెలుసు.

సిగరెట్ పొగ రింగు రింగులుగా వదుల్తూ తీవ్రంగా ఆలోచించ సాగారు కాళీప్రసాద్.

పది నిమిషాలు గడిచాయి.

అతడి పెదవులమీద ఒక క్రూరమైన దరహాసం ప్రత్యక్ష మయింది. అతడిలో ఒక పథకం రూపుదిద్దుకున్న విషయం మోహిని గ్రహించింది.

"ఇది లీక్‌ప్రూవ్ ఐడియా..." కాళీప్రసాద్ ఏదో చెప్పబోయాడు.

సరిగ్గా ఆ సమయంలో ఫోన్ మోగింది.

రిసీవర్ చెవికి ఆనించుకున్న కాళీప్రసాద్‌కు అవతలి వైపు నుంచి కింగ్ కోబ్రా కంఠస్వరం వినపడింది

వెంటనే ఎలర్ట్ అయిపోయాడు కాళీప్రసాద్. బంగారం స్మగ్లింగ్, మాదకద్రవ్యాల తయారీ-సరఫరా, ఆయుధాల రవాణా మొదలయిన నేరాలు చేసే అండర్ వరల్డ్ ఆర్గనైజేషన్స్ కింగ్ కోబ్రా కనుసన్నల్లో నడుస్తాయి. నేర ప్రవృత్తితో సంబంధం ఉన్న మనుషులు, సంస్థలు కింగ్ కోబ్రా ఆజ్ఞలకు లోబడి మసలుకోవాలి.

భారతదేశపు మాఫియా ప్రపంచానికి కింగ్ కోబ్రా చక్రవర్తిలాంటి వాడయితే కాళీప్రసాద్ అనేకమంది సామంత రాజుల్లో ఒకడు.

కింగ్ కోబ్రాను కాళీప్రసాద్ ఇంతవరకూ ప్రత్యక్షంగా చూడలేదు. కేవలం మధ్యవర్తుల ద్వారా అండర్ వరల్డ్ ఆర్గనైజేషన్‌లో మెంబర్‌గా చేరాడు.

"మిస్టర్ కాళీప్రసాద్"

"యస్ సర్!"

"నువ్వు పంపిన హెరాయిన్ అందింది. సరుకు జెన్యూన్‌గానే ఉంది. నీకు ఇవ్వాల్సిన పేమెంట పదిలక్షలూ మా మనిషి మీకు అందజేస్తాడు".

కాళీప్రసాద్ వినయంగా అడిగాడు.

"మా మనిషిని ఎక్కడికి పంపించమంటారు సర్"

"నీకు బందమైసమ్మ గుడి తెలుసా?"

"తెలీదు సార్"

"అయితే నా సెక్రెటరీ చెప్తాడు విను."

కింగ్ కోబ్రా సెక్రెటరీ బ్లాక్ జాకాల్ బందమైసమ్మ గుడి గుర్తులు చెప్పసాగాడు.

"కుతుబ్‌షాహీ సమాధులకు పడమర దిశగా ఒక మట్టి రోడ్డుంది. ఆ రోడ్డు మీద రెండు కిలో మీటర్ల దూరం ప్రయాణించిన తర్వాత ఎత్తయిన రాతి గుట్ట కనబడుతుంది. ఆ గుట్ట మీద ఉంది శ్వేత భేతాళుడి గుడి, ఆ గుడికి తూర్పు దిశగా పావు కిలో మీటరు దూరం వెడితే ఓ చెరువు మధ్య కాలభైరవుడి విగ్రహం కనపడుతుంది. ఆ విగ్రహానికి ఉత్తర దిశగా అర్ధ కిలో మీటరు దూరంలో ఉంటుంది బందమైసమ్మ గుడి".

బ్లాక్ జాకాల్ చెప్పిన మాటలు శ్రద్ధగా విన్నాడు కాళీప్రసాద్.

"ఏం! ఇప్పుడు నువ్వు మా సెక్రటరి చెప్పిన గుర్తులు విన్నావ్ కదా?"

"విన్నాను సర్... మీ సెక్రటరీ కింగ్ కోబ్రా చెప్పిన ప్రతి ఒక్క అక్షరమూ నాకు గుర్తుంది".

"మిస్టర్ కాళీప్రసాద్ నేను ఫోన్ చేసిన ప్రతిసారి నీకు గుర్తు చేయాల్సి వస్తోంది. నా పేరు కింగ్‌కోబ్రా మా సెక్రటరి పేరు బ్లాక్ జాకాల్.... మైండిట్"

ఆ మాట వింటూనే

"సారీ కింగ్ కోబ్రాగారూ" అన్నాడు కాళీప్రసాద్.

"ఓకే! ఇపుడు నీకు బందమైసమ్మ గుడి ఎక్కడుందో తెలిసింది కదా! ఆ గుడి దగ్గరికి మా మనిషి ఎల్లో డెవిల్ రేపు సాయంత్రం ఏడింటికి వస్తాడు. వాడికి ఒక కన్ను ఉండదు. అపుడెపుడో ఫైటింగ్‌లో చితికిపోయింది. కుడి చెంప మీద కత్తి గాటు, ఎడమ చెంపమీద పులిపిరికాయ. వీటికితోడు పిల్లి గడ్డం ఉంటాయి. వాడి చేతిలో ఎర్రరంగు సూట్‌కేస్ ఒకటి ఉంటుంది. ఆ సూట్‌కేస్ మీద మా సంస్థ ఎంబ్లమ్ రెండు తోకల తెయ్యం స్టిక్కర్ అతికించి ఉంటుంది. వాడు అక్కడకు వచ్చి మీ

ఇంతవరకూ సాగినకథ -: 6 మారు పేర్లతో మోసాలకు అలవాటుపడి వచ్చినదాంట్లో సమానంగా పంచుకుంటూ కాలం గడుపుతుంటారు శివాజీ-రజని. అసలు భార్య పార్వతిని స్వర్గానికి పంపి తనను భార్యగా స్వీకరిస్తానని ఉంపుడుకత్తె మోహినికి మాట ఇచ్చిన బిజినెస్ మాగ్నెట్ కాళీప్రసాద్ ప్రయత్నాలు విఫలమవుతాయి. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం వజ్రాల నెక్లెస్ పెట్టుకొని ఫ్యాషన్ షోలో పాల్గొన్న రజని శివాజీతో కలిసి పరారీ అవుతుంది. ఆ నెక్లెస్ అమ్మగా వచ్చిన సొమ్మును యిద్దరూ సమంగా పంచుకుంటారు. పార్వతిని చంపేందుకు నల్లముత్తు-కాళీప్రసాద్‌కు మరో ప్లాన్ చెప్తాడు. ఆ ప్లాను ఫలించలేదు. శివాజీ రజనీ ఆకలి తీర్చుకునే మార్గానికై అన్వేషిస్తూ వుంటారు.

మనిషిని కలిసి ఏడూ మూడు ఎంత అని అడుగుతాడు".

"వెంటనే మా మనిషి పదీ అని చెప్తాడు".

"పటప్! మధ్యలో డిస్టర్బ్ చేయకు. మా పిల్లి గడ్డం మనిషి వచ్చి మీ మనిషిని ఏడూ మూడూ ఎంత అని అడగ్గానే మీవాడు పదిహేను అని చెప్పాలి. అప్పుడు మాత్రమే సూట్‌కేస్ అందుతుంది. అందులో నీకు రావాల్సిన పదిలక్షలూ ఉంటాయ్ గుర్తుందా?"

"గుర్తుంది సర్"

వెంటనే అటు వైపు నుండి ఫోన్ పెట్టేసిన శబ్దం వినపడింది.

కాశీప్రసాద్ ముందు గదిలోకి నడిచాడు. అక్కడ మందు బాటిల్స్ ఖతం చేస్తున్న కురియన్, ఎర్రతేలు, నల్లముత్తు కాశీప్రసాద్‌ను చూడగానే ఎలర్టయిపోయి చేతులు కట్టుకుని నిలబడ్డారు. కాశీప్రసాద్ వాళ్ళ ముగ్గుర్నీ ఉద్దేశించి అడిగాడు.

"మీలో ఎవరికన్నా బండమైసమ్మ గుడి ఎక్కడుందో తెలుసా?"

ముగ్గురూ తలలు అడ్డంగా ఊపారు.

కాశీప్రసాద్ చెప్పసాగాడు.

"కుతుబ్‌షాహి సమాధులకు పడమర దిశగా ఒక మట్టి రోడ్డుంది. ఆ రోడ్డు మీద రెండు కిలో మీటర్ల దూరం ప్రయాణించిన తర్వాత ఎత్తయిన రాతి గుట్ట కనపడుతుంది. ఆ గుట్టమీద ఉన్నది శ్వేత భేతాళుడి గుడి, ఆ గుడికి తూర్పు దిశగా పావు కిలో మీటరు దూరం వెడితే ఓ చెరువు తగుల్తుంది. ఆ చెరువు మధ్య కాలభైరవుడి విగ్రహం ఉంటుంది. ఆ విగ్రహానికి ఉత్తర దిశగా వెడితే"....

"పెద్ద శ్మశానం ఉంటుందా? బాస్. ఉత్తర దిశగా ఉండేది శ్మశానమేగా బాస్!" నల్లముత్తుకు అనుమానం వచ్చింది.

"కాదు! కాలభైరవుడి విగ్రహానికి ఉత్తర దిశగా అర్ధ కిలో మీటరు దూరంలో ఉంటుంది బండమైసమ్మ గుడి. అక్కడ కింగ్ కోబ్రా మనిషి ఎ[illegible] డెవిల్ వచ్చి డబ్బు అందజేస్తాడు".

"ఎందుకయినా మంచిది మనం ముందుగా వె[illegible] ఆ బండమైసమ్మ గుడి ఎక్కడ ఉందో చూసే[illegible] బాగుంటుందేమో"

కురియన్ ఆలోచన అందరికీ నచ్చింది.

మరుక్షణం ఆ నలుగుర్నీ ఎక్కించుకున్న ఫియ[illegible] కుతుబ్‌షాహి సమాధుల వైపు పరుగుతీసింది.

* * * * *

దక్కన్ ఇంటర్నేషన్స్ గోల్డ్‌డస్ట్ రెస్టారెంట్‌లో కార్నర్ టేబుల్ దగ్గిర కూర్చుంది రజని.

పావు గంట తర్వాత వచ్చిన బేరర్‌కు ఆర్[illegible] చెప్పింది.

"అర డజను రోటీ, రెండు ప్లేట్లు జింజర్ చికె[illegible] రెండు ప్లేట్లు చికెన్ సిక్స్‌టీ ఫైవ్, ఒక చికెన్ సూ[illegible] ఒక చికెన్ ఫ్రై, రెండు బాయిల్డ్ రైస్ పత్రా.... ఇవిక[illegible] డజను చపాతీ, రెండు లార్జి జింజర్ చికెన్, అ[illegible]



టన్ కబాబ్, రెండు తందూరి చికెన్, ఒక చికెన్ ంచూరియా, రెండు ప్లేట్లు చికెన్ నూడిల్స్, ండు చికెన్ ఫ్రై పార్శిల్ చేయించి పట్రా''

రజని చెప్పడం పూర్తి చేసిన తర్వాత బేరర్ నోరు రచుకుని ఆమె వంక వింతగా చూశాడు.

''ఊ! త్వరగా వెళ్ళు. అవతల ఢిల్లీ ఫ్లైట్ టైమ్ యిపోతోంది''.

రజని గుడ్లు ఉరిమింది.

''అలాగే మేడం'' అంటూ బేరర్ కిచెన్ వైపు పిలాడు.

''చూడబోతే 'కోడి' అనే పక్షి జాతిని భూమ్మీద తకనిచ్చేట్టు లేదు'' అని కాస్త పెద్దగానే నుకున్న బేరర్ స్వగతం గాలిలో ప్రయాణిస్తూ చ్చి రజని చెవులకు సోకింది. అయినా ఆమె ట్టించుకోకుండా టేబుల్ మీదికి రాబోతున్న వేడి డి చికెన్ పదార్థాల కోసం ఆవురావురుమంటూ దురు చూడసాగింది.

కొద్ది నిమిషాల తర్వాత ప్లేట్లు నిండుగా రజని చెప్పిన పదార్థాలు టేబుల్ మీద ప్రత్యక్షం అయ్యాయి. మరో రెండు నిమిషాల తర్వాత బేరర్ అతి పెద్ద పార్శిల్ తెచ్చి ఆమెకు ఇచ్చాడు. ఆమె ఏట్ట చివరి చికెన్ ముక్క నములుతుండగా ప్రత్యక్షం అయ్యాడు శివాజీ.

అతడు నేరుగా వెళ్ళి టేబుల్ మీద ఉన్న రజని హ్యాండ్ బ్యాగూ, చికెన్ వంటకాలు ఉన్న పార్శిల్ ఔరక పుచ్చుకుని పరిగెత్తి పారిపోయాడు.

అతడు గుమ్మం దగ్గరికి చేరుకోగానే రజని అరిచింది.

''దొంగ... దొంగ పారిపోతున్నాడు పట్టుకోండి.... పట్టుకోండి....''

మరుక్షణం రెస్టారెంట్‌లో కూర్చుని వున్న కష్టమర్లు రేచుకుక్కల్లా అరుస్తూ శివాజీని వెంబడించసాగారు. రోడ్డు ప్రక్కగా ఆపి వున్న పోలీస్ పెట్రోల్ వ్యాన్ జనం కేకలు పెడుతూ పరిగెట్టడంతో ఒక్కసారిగా ప్రాణం వచ్చిన దానిలా కదిలి కర్ణ కఠోరంగా సైరన్ మోగించుకుంటూ శివాజీ పారిపోయిన దిశగా దౌడుతీయసాగింది.

పోలీస్ పెట్రోల్‌వ్యాన్ సైరన్ వింటూనే శివాజీ ఎలర్ట్ అయ్యాడు.

ఎక్కడ లేని సత్తువా కాళ్ళలోకి తెచ్చుకుని పరుగు తీయసాగాడు.

హొటల్లోకి వెళ్ళబోయే ముందు లేని పోలీస్‌వ్యాన్ హఠాత్తుగా ఎక్కడ్నించి ఊడిపడిందో శివాజీకి అర్థంకాలేదు.

ఈ మధ్య పోలీసులు కూడా ఎలర్ట్‌గా ఉంటున్నారు అనుకుంటూ వేగం పెంచాడు.

అలా ముప్పావు గంటసేపు పరుగుతీసిన తర్వాత రొప్పుతూ ఆగిపోయాడు శివాజీ. ఇక అతడు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు.

కనుచూపు మేరలో పోలీస్ జీపు కనుపించకపోవడంతో రిలీఫ్‌గా కళ్ళు మూసుకున్నాడు. ఆయాసం తగ్గిన తర్వాత పార్శిల్ విప్పదీశాడు.

చపాతీ, జింజర్ చికెన్, మటన్ కబాబ్ తందూరీ చికెన్, చికెన్ మంచూరియా, చికెన్ సిక్స్టీ ఫైవ్, చికెన్ ఫ్రై మొదలయినవి చూడగానే అతడి నోరూరింది. ముందుగా తందూరీ చికెన్ పైకి తీసి పళ్ళతో పీకుతూ తినసాగాడు. పదార్థాలన్నీ అరగంటలో ఫినిష్ చేసిన శివాజీ బ్రేవ్‌మని త్రేన్చాడు.

అతడి దృష్టి ప్రక్కనే ఉన్న నీటికొలనుపై బడింది. వెంటనే అతడి నాలుక దాహంతో పిడచకట్టుకుపోసాగింది. నీటికొలను వైపు అడుగులు వేయబోయిన శివాజీ ఠక్కున ఆగిపోయాడు.

కాస్త దూరంలో దూసుకు వచ్చి ఆగిన ఫియట్ కారు వంక అనుమానంగా చూశాడు. కార్లోంచి దిగి దిక్కులు చూస్తూ వస్తున్న కాశీప్రసాద్, కురియన్ ఎర్రతేలు, నల్లముత్తుల్ని చూడగానే అతడు తను కూర్చున్న ప్రదేశంలోనే మరింత ఒదిగి దాక్కున్నాడు.

కాశీప్రసాద్ శివాజీ దాక్కున్న ప్రదేశానికి దాదాపు 'గజం దూరంలోకి వచ్చి చెప్పసాగాడు. అతడు చెపుతున్న మాటలు శివాజీకి స్పష్టంగా వినపడసాగాయి.

''కింగ్ కోబ్రా చెప్పిన బంతస్తునస్పు ప్రదేశ ఇదే.''

కింగ్ కోబ్రా పేరు వింటూనే శివాజీ ఉలిక్కిపడ్డాడు. అతడికి కింగ్ కోబ్రా గురించి తెలుసు.

కాశీప్రసాద్ చెప్పడం కొనసాగించాడు.

''కింగ్ కోబ్రా మనిషి ఎల్లో డెవిల్ రెపు సాయంత్రం ఏడుగంటలకి ఇక్కడికి వస్తాడు''.

కురియన్‌కు అనుమానం వచ్చింది.

''కింగ్ కోబ్రా మనిషి ఎల్లో డెవిల్ ఎలా ఉంటాడు బాస్''.

''ఆ విషయానికే వస్తున్నా! ఎల్లో డెవిల్‌కి ఒక కన్ను ఉండదు. వాడు ఒంటి కంటి మనిషి. వాడి కన్ను అపుడెపుడో ఫైటింగ్‌లో చితికిపోయింది. కుడి చెంప మీద కత్తిగాటు, ఎడమచెంప మీద పులిపిరికాయ ఉంటాయి. వీటికితోడు వాడిని తేలికగా గుర్తించేందుకు వీలుగా పిల్లి గడ్డం కూడా ఉంటుంది. ఎల్లో డెవిల్ ఎర్రరంగు సూట్‌కేస్ పట్టుకుని ఉంటాడు. ఆ సూట్‌కేస్ మీద కింగ్ కోబ్రా మాఫియా ముఠా చిహ్నం రెండు తోకల దెయ్యం స్టిక్కర్ అతికించి ఉంటుంది. ఆ సూట్‌కేస్‌లో పది లక్షల రూపాయలు ఉంటాయి....''

పది లక్షలు అనే మాట వినగానే బండరాళ్ళ మధ్య దాక్కుని వింటున్న శివాజీ ఒళ్ళు ఒక్కసారిగా ఝల్లుమంది. అతడి గుండె రెండు క్షణాలసేపు ఆగి తిరిగి కొట్టుకోసాగింది.

కాశీప్రసాద్ చెప్పడం కొనసాగించాడు.

''వాడు రాగానే ఏడూ మూడూ ఎంత అని అడుగుతాడు. అపుడు మీరు పదిహేను అనాలి. ఇపుడు చెప్పండి రేపు మీలో ఎవరు ఇక్కడికి వచ్చి సూట్‌కేస్ తీసుకుంటారు''.

ఎర్రతేలు గొంతు పెగుల్చుకుని చెప్పాడు.

''రేపు అదే సమయానికి నల్లముత్తు పెళ్ళిచూపులు బాస్''.

''అయితే నీకేం పని''.

''అతడి తరపున పెళ్ళి పెద్దగా కట్నం వివరాలు మాట్లాడడానికి నేనే వెడుతున్నాను బాస్''.

''అలాగే! ఇంతకూ పెళ్ళికూతురు ఎవరు?''

''బేగంబజార్ రౌడీ కత్తుల రత్తయ్య మూడో పెళ్ళాం రెండో కూతురు బాస్''.

''అయితే రేపు సాయంత్రం ఏడు గంటలకు కురియన్ ఇక్కడికి వచ్చి సూట్‌కేస్ కలెక్ట్ చేసుకుంటాడు. ఏం కురియన్ ఏమంటావ్?''

''ఎందుకయినా మంచిది ఓ అరగంట ముందే ఇక్కడికి వస్తాను బాస్'' కురియన్ చెప్పాడు.

కాశీప్రసాద్ సరే అన్నట్టు తల ఊపాడు.

తర్వాత ఆ నలుగురూ ఫియట్ వైపు సాగిపోయారు. ఫియట్ నాలుగు కిలో మీటర్లు దూరం వెళ్ళిన తర్వాత తాను దాక్కున్న రాతి బండల

వస్త్రధారణపై కోర్టు తీర్పు

ఎవరి మత సంప్రదాయాల ప్రకారం వాళ్ళు దుస్తులు ధరిస్తుండటం ఆనవాయితీగా వస్తున్నదే. దానికి అభ్యంతరం చెప్పటం వాళ్ళ సంప్రదాయాన్ని అవమానించినట్లే అవుతుంది. వీటిని పట్టించుకోకుండా ఒక శిక్కు పాఠశాల అధికారులు బురఖా వేసుకొచ్చిన ఒక మహమ్మదీయ బాలికను ఆ పాఠశాల నుంచి బహిష్కరిస్తే ఆ బాలిక కోర్టుకెళ్ళి విజయం సాధించిందట.

ఈ సంఘటన నైరోబీలో జరిగింది. అక్కడి ఒక ఖల్సా బాలబాలికల పాఠశాలలో చదివే ఒక ముస్లింబాలిక బురఖా వేసుకొచ్చిందని ఆ పాఠశాల అధికారులు వెళ్ళగొట్టారట. ఈ విషయమై ఆ బాలిక హైకోర్టులో కేసుపెట్టగా, తన మత సంప్రదాయానుసారం దుస్తులు వేసుకొచ్చే హక్కు ఆ బాలికకున్నదని, పాఠశాలలో తిరిగి ఆ బాలికను చేర్చుకోవాలని, ఈ కేసుకయిన ఖర్చులు ఆ పాఠశాలే భరించాలని హైకోర్టు తీర్పుయిచ్చింది.

చాటు నుంచి ఇవతలకు వచ్చాడు శివాజీ.

* * * * *

శివాజీ రజనిని కలిసి తన ఆలోచన చెప్పాడు.

"వద్దు. వెళ్ళొద్దు. నువ్వు చెపుతున్న విషయం తల్చుకుంటే నాకు చాలా భయంగా ఉంది"

రజని గుండెల మీద చేతులు వేసుకుంటూ అన్నది.

శివాజీ నిర్లక్ష్యంగా నవ్వి అన్నాడు.

"ఒకటి అరాకాదు.... పది లక్షలు. అంత డబ్బు ఈ జన్మలో సంపాదించలేం. అంతేకాదు. నేను మా తాతయ్యకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి మంచి అవకాశం. ఈ పది లక్షలూ సంపాదిస్తే మేం పోగొట్టుకున్న ఆస్తి కొంతవరకన్నా తిరిగి రాబట్టుకోవచ్చు...."

"అది కాదు" రజని ఏదో చెప్పబోయింది.

"ఇక నువ్వు అడ్డు చెప్పావంటే నేను చచ్చిపోయినంత ఒట్టే...."

ఇక రజని తన మాట తప్పక వింటుందని శివాజీకి తెలుసు.

శివాజీ ఒట్టు వేయడంతో రజని అయిష్టంగా ముఖం పెట్టి అన్నది.

"సరే! నీ ఇష్టం".

* * * * *

బండమైసమ్మగుడి–

అది చాలా పురాతనమైన గుడి. ఎపుడో పాత కాలంలో కట్టిన ఆ గుడి ప్రహరీగోడ పూర్తిగా కూలిపోయింది. ధ్వజస్తంభం సగానికి విరిగిపోయింది. గర్భగుడి గోపురం ఒక ప్రక్కకు ఒరిగిపోయి ఉండడమే కాక గోపురం మీద అనేకరకాల పిచ్చి మొక్కలు మొలిచాయి. బండమైసమ్మ జాతర జరిగే రోజు తప్ప మిగిలిన దినాల్లో ఆ గుడి ఛాయలకు ఎవరూ వెళ్లరు. గుడి ముందున్న వధ్య శిల మీద బలి ఇచ్చిన జంతువుల రక్తం అట్టలు కట్టి నల్లగా కనబడుతోంది. చెల్లాచెదురుగా పడి ఉన్న జంతువుల అస్థిపంజరాల్నుంచి దుర్వాసన వెలువడుతోంది. ఎదురుగా ఉన్న మర్రిచెట్టు కొమ్మకు అరడజను దున్నపోతు తలలు వేలాడుతున్నాయి.

అసలు సమయానికి అరగంట ముందే అక్కడకు చేరుకుంటా అంటూ కాశీప్రసాద్‌తో కురియన్ చెప్పిన మాటలు శివాజీకి గుర్తుకు వచ్చాయి.

చలిగాలి మృత్యుదేవతలా ఈల వేసుకుంటూ చెవి ప్రక్కగా దూసుకుపోయింది. మర్రిచెట్టు కొమ్మకు వేలాడుతున్న దున్నపోతు తలలు ఊగాయి. శివాజీకి అవి తనను చూసి నవ్వుతున్నట్టుగా అనిపించింది. తాడు తెగడంతో వాటిల్లో ఒక తల దబ్బున శబ్దం చేస్తూ నేల మీద పడింది.

దూరంగా శ్మశానంలో శవం కాల్తోంది. ఎక్కడో నక్క కూసింది. తీతువు అరిచింది. ఆకాశం ఉరిమింది. అతి పెద్ద వర్షపు చినుకు ఒకటి శివాజీ మణికట్టు మీద పడింది. చీకట్లు మరింత దట్టమయ్యాయి.

అసహనంగా నిలబడి ఉన్న శివాజీ దూరంగా కారు వస్తున్న శబ్దం వినబడడంతో ఎలర్టయ్యాడు. అది ఫియట్ కారు శబ్దం అని గ్రహించాడు. వెంటనే నల్లరంగు మంకీ క్యాపు తీసి తొడుక్కుని ముఖం కనిపించకుండా దాన్ని ఎడ్జెస్ట్ చేసుకున్నాడు.

ఫియట్ ఆగిన శబ్దం వినగానే ఒక పెద్ద బండరాయి చాటుకు తప్పుకున్నాడు.

కురియన్ తన కుడికాలు పైకి లేపి వేగంగా క్రిందికి దించాడు. ఖచ్చితంగా రెండు తొడల మధ్య తగిలింది బలమైన దెబ్బ. శివాజీ పట్టువిడివడింది. కురియన్ పెద్దగా వికటాట్టహాసం చేసి ఓ పెద్ద బండరాయిని పైకి లేపాడు.

దాన్నే కనక విసిరితే శివాజీ తల పచ్చడయిపోవడం ఖాయం. వెంటనే అతడు నేల మీద పడి ఉన్న దున్నపోతు కపాలాన్ని చేతులోకి తీసుకుని కురియన్ ముఖం మీదికి విసిరేశాడు. చేతిలోని బండరాయిని జారవిడుస్తూ వెల్లకిలాపడిపోయాడు కురియన్. అతడి తల వధ్య శిలకు తగలడం స్పృహ కోల్పోవడం క్షణాల్లో జరిగిపోయాయి.

ఇక శివాజీ ఒక్క సెకను కాలం కూడా వృధా చేయదల్చుకోలేదు. అతడు కురియన్ శరీరాన్ని ఒక పెద్దరాయి పక్కకు జరిపాడు.

మరో రెండు గంటల్దాకా కురియన్‌కు స్పృహ రాదని శివాజీకి తెలుసు.

'హిందీ'లో గిరిజ



మణిరత్నం పుణ్యమా అని 'గీతాంజలి' చిత్రంతో పరిచయమైన గిరిజకు హిందీ చిత్రాల్లో ఆఫర్లు వస్తున్నాయట. 'గీతాంజలి' చిత్రం తెలుగు, తమిళ భాషల్లో హిట్ అయి మళయాళంలో డబ్బింగ్‌కు నోచుకుంది. ఈ చిత్రంతో పేరు సంపాదించిన గిరిజకు హిందీ ఛాన్సు తగిలింది. మన్సూర్‌ఖాన్ చిత్రంలో నటించబోతున్న గిరిజ సరసన అమీర్‌ఖాన్ హీరోగా నటిస్తున్నాడు. గిరిజ హిందీ చిత్ర రంగంలో కూడా విజయం సాధించిందంటే మాధురీదీక్షిత్ సహా కొత్తగా వచ్చే హీరోయిన్లు యింటి దారి పట్టాల్సిందే నంటున్నారు చిత్ర రంగంలోని వాళ్ళు! మరి తన ప్రతిభను ఏ మాత్రం నిరూపించుకుంటుందో వేచి చూడాల్సిందే!

బండమైసమ్మ గుడి ధ్వజస్తంభం దగ్గిరకు వచ్చి నిలబడ్డాడు కురియన్.

శివాజీ చిరుతపులిలా నిశ్శబ్దంగా, వేగంగా కదిలాడు. ఏమయిందో తెలుసుకునే లోపే కురియన్ మెడ మీద బలమైన కరాటే దెబ్బ పడింది. మరొకడయితే ఆ దెబ్బకు అక్కడికక్కడ కూలిపోయే వాడే. కాని కురియన్ నిలదొక్కుకున్నాడు. అంతేకాదు శివాజీ మీద ఎదురు దెబ్బ తీశాడు.

క్షణంలో రియాక్టయిన ప్రత్యర్థి తన గుండెల మీద ఒక బలమయిన ఫ్లయింగ్ కిక్ ఇవ్వడంతో శివాజీ వెల్లకిలాపడిపోయాడు. అతడు క్రిందికి జారిపోతూనే చేతులు రెండూ భూమి మీద ఆన్చి తలక్రిందులుగా పైకి లేచి కాళ్లతో కురియన్ కంఠాన్ని మెలివేశాడు.

అడకత్తెరలో పోక చెక్కలా గిలగిలలాడాడు కురియన్.

రెండే రెండు క్షణాలు గడిచాయి.

మరో పావుగంట తర్వాత దూరంగా ఓ కారు తాలూకు హెడ్‌లైట్స్ కనిపించాయి.


శివాజీ టెన్షన్ తగ్గించుకోవడానికి గుప్పిళ్ళు గట్టిగా మూశాడు. పావు నిమిషం తర్వాత నలుపురంగు అంబాసిడర్ కారు ఒకటి వచ్చి బండమైసమ్మ గుడి ముందు ఆగింది.

బరువయిన సూట్‌కేస్ పట్టుకుని ఎల్లోడెవిల్ క్రిందికి దిగాడు.

అదే సమయంలో –

కాశీప్రసాద్ ఆఫీస్ రూంలో టెలిఫోన్ మోగింది. రిసీవర్ చెవి వద్ద పెట్టుకున్న కాశీప్రసాద్ అవతల వ్యక్తి చెపుతున్న విషయం విన్నాడు. వెంటనే అతడి భృకుటి ముడివడింది.

టెలిఫోన్‌లో అవతల్నుంచి సాంబశివరావు మాట్లాడడం అయిపోయింది. సాంబశివరావు టెలిఫోన్స్‌లో పని చేస్తాడు. కాశీప్రసాద్‌తో అతడికి కొంచెం పరిచయం ఉంది. అతడు చెప్పిన విషయం



విన్న కాశీప్రసాద్ కోపంగా అరిచాడు.

"అయితే ఇపుడు మా ఫోన్‌ను అబ్జర్వేషన్‌లో పెట్టడానికి వీలు లేదన్న మాట."

సాంబశివరావు ఏమాత్రం కోపం ప్రదర్శించకుండా చెప్పాడు.

"అవును సర్! మీరేకాదు ఎవరి ఫోనయినా సరే అబ్జర్వేషన్‌లో పెట్టాలంటే ముందుగా టెలిఫోన్ తాలూకు ఓనర్ ఒక అప్లికేషన్ ఫారం ఇవ్వాలి. అలా వ్రాత పూర్వకంగా ఇచ్చినప్పుడే అబ్జర్వేషన్‌లో ఉంచడం సాధ్యం అవుతుంది. ఇదే విషయం మీకు ముందే చెప్పాను. అడగమన్నారు కనక మా జి. యం.తో మాట్లాడి కన్‌ఫర్మ్ చేసుకున్నాను. మీరు అప్లికేషన్ ఇవ్వక తప్పదు."

"ఎవరో తీవ్రవాదులట. నా బిల్డింగ్‌ని పేల్చేస్తారట నన్నూ, మా ఆవిడను చంపేస్తారుట. కోటి రూపాయలిస్తే మమ్మల్ని చంపకుండా వదిలి పెడతారట. గంటకోసారి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు."

కాశీప్రసాద్ భయం నటిస్తూ చెప్పాడు.

"అందుకనే మీరు మా జి. యం. లోకనాథంగారిని కలవండి. మీ పేరు ఆయన వినే ఉంటారు. కనక మీ ఫోన్ వెంటనే అబ్జర్వేషన్‌లో ఉంచమని ఆర్డర్ జారీ చేస్తారు..."

"సరే"

"ఇక ఉంటాను సర్"

అవతల్నుంచి ఫోన్ క్రేడిల్ చేసిన చప్పుడు వినపడింది.

* * * * *

ఒకటీ అరా కాదు... పది లక్షలు. అంటే వెయ్యి వేల రూపాయలు. అవి కొన్ని క్షణాల్లో తన స్వంతం కాబోతున్నాయి. తన కలలో సగం నిజం కాబోతోంది. మిగిలిన సగం నిజం కావాలంటే మరో పది లక్షలు సంపాదించాలి.

ఆలోచిస్తున్న శివాజీ ముందుకు వచ్చి నిలబడ్డాడు ఎల్లో డెవిల్. దూరంగా వెడుతున్న ఓ లారీ హెడ్ లైట్ల కాంతి అతడిమీద ఒక్క క్షణకాలం

హిట్ లిస్ట్

పడింది. ఎల్లో డెవిల్ అచ్చం నిన్న కాశీప్రసాద్ చెప్పినట్లే ఉన్నాడు. గుడ్డి కన్ను, కుడి చెంపమీద కత్తి గాటు, ఎడమ చెంపమీద పులిపిరికాయ. పిల్లి గడ్డం. చేతిలో బరువైన ఎర్ర రంగు సూట్‌కేస్. దానిమీద రెండు తోకల దయ్యపు స్టిక్కర్. కాని మనిషి మాత్రం రెండున్నర అడుగుల ఎత్తుకు మించి లేదు.

ఎల్లో డెవిల్ మరుగుజ్జు.

"ఏడూ మూడు ఎంత?" బొంగురుగా ఉంది ఎల్లో డెవిల్ కంఠం.

ఎక్కడో నక్క ఊళ వేసింది. ఇలకోడి కీచుకంఠంతో రాగం తీస్తోంది. ఒక్క మిణుగురు పురుగు చెవి ప్రక్కగా దూసుకు పోయింది.

"పదిహేను..." తడీమని చెప్పాడు శివాజీ.

మరుక్షణం ఎల్లో డెవిల్ సూట్‌కేస్ శివాజీకి అందించి చీకట్లో కలిసిపోయాడు.

* * * * * *

కాశీప్రసాద్ కొట్టిన దెబ్బకు కురియన్ వెల్లకిలా పడిపోయాడు. అతడి తల నేలకు తగిలి కళ్ళ ముందు నక్షత్రాలు మెరిశాయి. దెబ్బ తగిలినచోట క్షణాల్లో బొప్పి కట్టింది.

"దొంగనా కొడ కా... ఒకటి... రెండు కాదురా! పది లక్షలు. నీలాంటి వెధవల్ని బతకనీయకూడదు."

కాశీప్రసాద్ చేతిలో రివాల్వర్ ప్రత్యక్షం అయింది.

"వద్దు బాస్. నన్ను చంపవద్దు బాస్"

కురియన్ గుండెలు పగిలేలా ఏడుస్తూ, కాశీప్రసాద్‌కు కాళ్ళకు చుట్టుకు పోయాడు.

"వద్దు బాస్. వాడిని ఒదిలేయండి బాస్. పోయిన పది లక్షలూ వెదికే బాధ్యత మాది బాస్" నల్లముత్తు చెప్పాడు.

"అవును బాస్ కురియన్‌ని చంపవద్దు బాస్ - అతడిని చంపదల్చుకుంటే మమ్మల్ని కూడా చంపి పారేయండి బాస్" షర్ట్ బటన్స్ ఊడదీసి ఛాతీ విరుచుకుని రెండు అడుగులు ముందుకు వేసి చెప్పాడు ఎర్రతేలు.

అయినా కాశీప్రసాద్ లక్ష్యపెట్టలేదు. రివాల్వర్ కురియన్ ఛాతీకి గురి చేశాడు. ట్రిగ్గర్ నొక్కబోతున్న సమయంలో ఎర్రతేలు, నల్లముత్తు ఒకేసారి జేబుల్లోంచి చురకత్తులు పైకి తీసి వాళ్ళ కంఠాలకు ఆన్చుకున్నారు.

"మేం ఒకే కంచంలో తిని, ఒకే మంచంలో పడుకోకపోయినా మా ముగ్గురిదీ ఒకే ప్రాణం బాస్. మీరు ట్రిగ్గర్ నొక్కిన మరుక్షణం మా తలలు తెగి నేల రాలతై... ఆ తర్వాత మీ ఇష్టం."

ఆ మాటలతో కాశీప్రసాద్ చెయ్యి వెనక్కు తీసుకున్నాడు. "వాడెవడో అక్కడ దాక్కుని మన మాటలు విని ఆ డబ్బులు ఎగరేసుకు పోయాడు. వాడిని ఏ కండ కా కండ చీల్చి కుక్కలకు ఆహారంగా చేసే బాధ్యత మా ముగ్గురిదీ బాస్!"

ఆ మాటతో కాశీప్రసాద్ కాస్త శాంతించాడు. అతడిలో కోపపు వెల్లువ తగ్గుముఖం పట్టింది.

"అయితే మీరు నేను చెప్పింది జాగ్రత్తగా వినండి. మరి కాసేపట్లో నేను టెలిఫోన్స్ జి. యం. ని కలుస్తాను. ఈ రోజు సాయంత్రం నుంచి నన్ను మా ఆవిడను తీవ్రవాదులు బెదిరించడం మొదలుపెట్టాలి"

"మేం ఆ పనిలోనే ఉంటాం బాస్"

ఎర్రతేలు, నల్లముత్తు, కురియన్ బయటకు నడిచారు.

మరో గంట తర్వాత కాశీప్రసాద్ టెలిఫోన్స్ జనరల్ మేనేజర్ లోకనాథాన్ని కలిశాడు.

లోకనాథం కాశీప్రసాద్ గురించి విని ఉన్నాడు. దాంతో ఆయన కాశీప్రసాద్‌తో చాలా వినయంగా మాట్లాడాడు. కాశీప్రసాద్ చెప్పసాగాడు.

"ఒక వారం రోజుల్నుంచి మా ఇంటికి బెదిరింపు ఫోన్లు వస్తున్నాయి. నన్నూ మా ఆవిడనూ చంపేస్తాం అని ఫోన్ చేసిన మనుషులు బెదిరిస్తున్నారు. వాళ్ళెవరో తీవ్రవాదులట. కోటి రూపాయలిస్తే మమ్మల్ని ప్రాణాలతో ఉండనిస్తారట. అసలు ముందు ఇది ఆటకాయితనమో, నిజమో తెల్సుకోవాలి. మా టెలిఫోన్‌ను అబ్జర్వేషన్‌లో పెడితే మాకు వచ్చిన ఫోన్ ఎక్కడ్నుంచి వచ్చిందో తెలుసుకోవచ్చు కదా?"

లోకనాథం తల ఊపి అన్నాడు.

"ఈ మధ్య అలాంటి బెదిరింపు ఫోన్లు నగరంలో ప్రముఖులకే కాదు. బస్ డిపోలకూ, రైల్వేస్టేషన్స్‌కూ, ఎయిర్‌పోర్టులకూ వస్తున్నాయి. గత సంవత్సరంలో మన దేశంలో దాదాపు రెండు వేల బెదిరింపు టెలిఫోన్ల వల్ల విమానాలు ఆలస్యంగా నడిచాయి. మూడు వందల రైళ్ళు లేటయ్యాయి. రైల్వేస్టేషన్స్‌లో, విమానాశ్రయాల్లో విమానాల్లో బాంబు పెట్టాం అని ఫోన్లు రావడమే అందుకు కారణం. ఇందులో తొంభై శాతానికి పైగా ఫోన్లు కేవలం ఆకతాయితనంతో చేసినవని తర్వాత జరిగిన దర్యాప్తులో వెల్లడయ్యింది. ఎందుకయినా

మంచిది మనం మన జాగ్రత్తలో ఉంచడం మంచిదికదా. మీ ఫోన్‌ను అబ్జర్వేషన్‌లో పెడదాం. ముందు మీరు ఒక అప్లికేషన్ పూర్తి చేసి ఇవ్వండి"

లోకనాథం బెల్ కొట్టాడు.

లోపలికి వచ్చిన అటెండర్‌తో తనకు కావలసిన అప్లికేషన్ తెప్పించాడు. దాన్ని ఆయనే స్వయంగా పూర్తి చేసి కాశీప్రసాద్ చేత సంతకం పెట్టించాడు.

"రేపట్నుంచి మీ టెలిఫోన్ అబ్జర్వేషన్‌లో ఉంటుంది. మీరు ఇక్కడ మరో విషయం గుర్తుంచుకోవాలి. మీకు వచ్చే బెదిరింపు కాల్స్‌తోపాటు మామూలు కాల్స్ కూడా మా ఆఫీస్‌లో రికార్డు అవుతాయి. దాంతోపాటు మీకు వచ్చిన టెలిఫోన్ ఏం నెంబర్నుంచి వచ్చిందో కూడా మాకు తెలిసిపోతుంది. మీరు ఫోన్ అబ్జర్వేషన్‌లో ఉంచనక్కర్లేదనుకున్నపుడు మరొక అప్లికేషన్ ఇవ్వవలసి ఉంటుంది."

కాశీప్రసాద్ సరేనన్నట్టు తలపంకించి లేచి నిలబడ్డాడు.

* * * * *

శివాజీ ఇంటికి చేరుకున్నాడు. అతడి తల్లిదండ్రులు శివాజీ చేతిలో ఉన్న ఎర్రరంగు సూట్‌కేస్ గురించి ప్రశ్నించలేదు. అతడు అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నాడనీ, తాము ఎంత చెప్పినా వినడనీ వాళ్ళకు తెలుసు.

తల్లి తండ్రి చెల్లెలు నిద్రపోయాక శివాజీ సూట్‌కేస్ తెరిచి చూచాడు. అన్నీ వంద రూపాయల

ఆగగూడదు!

కలంలో
సిరా
అయిపోయిందని
సిరాబుడ్డి
కోసం
వెదికాడొకతను !
కలం
క్షణం కూడా
ఆగగూడదని
పంటితో
ఒంటిని
గాటు
పెట్టుకున్నాడొకతను!

-కోరుకొండ సత్యానంద్

నోట్ల కట్టలు ఒక్కటి తప్ప. అది అయిదు వందల రూపాయల నోట్ల కట్ట.

శివాజీ వాటిని లెక్క పెట్టాడు. మొత్తం పదిలక్షలు. అతడు రెండు క్షణాలు ఆలోచించాడు. ఓ ఐడియా రాగానే అటక మీద పడివున్న పాత ట్రంకు పెట్టెను కిందికి దింపాడు. నోట్ల కట్టలు ఆ ట్రంకు పెట్టెలో పడేసి మూత వేశాడు. తర్వాత గునపం తీసుకుని దొడ్లోకి వెళ్ళి తవ్వసాగాడు. ట్రంకు పెట్టె పెట్టే ఆ గొయ్యి తవ్వడానికి గంట సమయం పట్టింది. ట్రంకుపెట్టె గోతిలో పూడ్చి మట్టి కప్పేశాడు. ఎవరూ గుర్తు పట్టకుండా ఉండేందుకు పూలకుండీలు తాను తవ్విన చోట పెట్టాడు. తను చేసిన పనిలో ఎక్కడా లోపం లేదని నిర్ధారించుకున్న తర్వాత లోపలకి నడిచాడు.

అతడి దృష్టి ఎర్రరంగు సూట్‌కేస్ మీద పడింది. అది తన దగ్గరుండడం ప్రమాదకరం.

శివాజీ సూట్‌కేస్‌తో బయటకు నడిచాడు. రోడ్డు ప్రక్క గుట్టగా వేసి వున్న కంకరరాళ్ళతో సూట్‌కేస్ నింపి మూతవేశాడు.


శివాజీ ఇంటి వెనక ఒక విశాలమైన అతి పెద్ద మురుగుకాలువ ప్రవహిస్తోంది. జీవనదిలాంటి ఆ కాలువ ఎండిపోవడం అతడు పుట్టాక చూడలేదు.

చీకటి దట్టంగా అలుముకుంది. ఆ ప్రాంతంలో కనీసం ఒక్క వీధి లైటు కూడా వెలగటంలేదు. తనను ఎవరూ గమనించడం లేదని నిశ్చయించుకున్న తర్వాత శివాజీ సూట్‌కేస్ మురుగుకాలువలోకి విసిరి వేయబోయి ఆగాడు. సూట్‌కేస్ నీళ్లలో పడగానే పెద్ద శబ్దం రావచ్చు.

శివాజీ మరో వంద గజాలు ముందుకు వెళ్ళి బ్రిడ్జి మీద నిలబడ్డాడు. వంతెనను దాదాపు ఆనుకుంటూ ప్రవహిస్తోంది మురుగుకాలవ.

శివాజీ నిశ్శబ్దంగా సూట్‌కేస్ నీటిలోకి వదిలేశాడు. అతడు చూస్తుండగానే అది మునిగి అదృశ్యం అయిపోయింది.

(ఇంకా వుంది)



అప్పటివరకు భర్త రాకకోసం ఎదురు చూస్తూ హాల్లోనే కూర్చున్న ప్రజ్ఞ గోడగడియారం తన కర్తవ్యాన్ని నిర్వ హిస్తూ ఏడు గంటలు కొట్టగానే సన్నగా నిట్టూర్చింది.

ఇలాంటి తియ్యని కలలు మధ్యతరగతి ప్రజలకు ఎక్కు వగా వస్తాయంటారు. ఇది కలేనా కావచ్చును. లేదా ఆశ అయినా కావచ్చును.



"ఈ రోజుకు సిన్మాకెళ్ళే అవకాశం చేజారిపోయింది. ఉదయం ఆఫీసుకెళ్లేట ప్పుడు పిక్చరు ప్రోగ్రాం ఉందన్న విషయం మరీ మరీ భర్తకు గుర్తు చేసింది. అయినా రాలేదంటే నిజంగా ఈ మగాళ్ళు....." ప్రజ్ఞలో ఎదురుచూపులు కోపంగా రూపాం తరం చెందేవేళ, గడియారం మరో అర్ధ గంట ముందుక్కొలిచాక అదిగో అప్పుడు ఇంటికొచ్చేడు శ్రీహర్ష.

లోపలికొస్తూనే "సారీ డియర్" అని మాత్రం అనలేదు. హుస్సురని నిట్టూ రుస్తూ సోఫాలో కూర్చుబోతుంటే ప్రజ్ఞ విసురుగా లేచి లోపలికి వెళ్లిపోయింది. మరొకప్పుడయితే ఆమెకు బాగా కోపం వచ్చిందని తెలియగానే "ఓ గాడ్ సేవ్ మి" అని రెండు చేతులెత్తి ప్రార్థించేవాడేమో గాని ఇప్పుడవేవీ పట్టించుకునే మూడ్‌లో లేడు.

ఈరోజు అతడి మనసంతా సంతో షంతో నిండిపోయింది. కళ్లు మూసినా తెరిచినా తానంతకు ముందే చూసొచ్చిన రెండు పోర్షన్ల బోడి డాబాయిల్లే కళ్లలో కన్పిస్తోంది. ఇంటి ముందు కాంపస్ నానుకుని వీరసైనికుల్లా పెరిగిన నాలుగు అశోక వృక్షాలు, దక్షిణంవైపు ఏపుగా ఎది గిన కొబ్బరి, అరటిచెట్లు, ఉత్తరంవైపు మొక్కలు పెంచుకోటానికి అనువుగా మిగి ల్చిన కొద్దిపాటి ఖాళీ జాగా అంతా సిన్మా రీలులా కళ్లముందు కదుల్తోంది. అన్ని సౌకర్యాలతో ఉన్న అంత అందమైన ఇల్లు



చాలా తక్కువలో లభించబోతుందంటే నమ్మబుద్ధికావడంలేదు.

అయినా చచ్చినట్టు నమ్మి తీరాల్సిందే. స్వయంగా ఇల్లు అమ్మదల్చుకున్న యజమాని కేశవరావుగారే రేటు విషయం తనతో చెప్పేక నమ్మకుండా ఎలా ఉండేది.

"సారీ డియర్. ఈవేళ ఆఫీసులో పనెక్కువగా ఉంది. అందుకే నిన్ను పిక్చరుకు తీసికెళ్లలేకపోయాను. రేపు తప్పకుండా వెడదాం. మాఫ్‌కీజీయే" అని తన వెనకే వచ్చి బతిమాలాడి, అవసరమయితే రెండు చేతులు జోడించి ప్రసన్నంచేసుకునే భర్త లోపలికి వచ్చే జాడే కన్పించకపోడంతో మళ్లీ విసురుగా గుమ్మం వరకు వచ్చి హాల్లోకి తొంగిచూసింది ప్రజ్ఞ.

సోఫాలో డ్రీమ్స్‌లో తేలిపోతున్నట్టు కూర్చున్న భర్తను చూడగానే దండతాడిత అయ్యింది. వచ్చినంత వేగంగానే వెళ్లిపోబోతుంటే "ప్రజ్ఞా డియర్ నీకో గుడ్ న్యూస్ నా మాట విన్పించుకోకుండా వెళ్ళేవో గోల్డెన్ ఛాన్స్ మిస్సయ్యావన్న మాటే" ఇటు తిరక్కుండానే అన్నాడు.

"మీరు నాకేం చెప్పక్కర్లేదు.ఉదయం ఆఫీసుకువెళ్లేముందు మీతో ఏం చెప్పానో గుర్తుందా" అడిగింది సీరియస్‌గా.

"నువ్వు చెప్పింది మర్చిపోయే సాహసం ఈ భార్యావ్రతునికి ఉందా డియర్. నీ మాట తుచతప్పకుండా ఐదింటికే బయల్దేరి వస్తుంటే ఓ ఫ్రెండ్ కన్పించి "అమ్మకానికి ఇల్లు ఇందిరా కాలనీవైపు రెడీగా ఉందట

దెయ్యాలకథలపోటీలో సాధారణప్రచురణకు ఎంపికైన కథ

చూస్తావా" అన్నాడు. అంతే సిన్మాకంటే ఇల్లు చూడ్డం ముఖ్యంగదా అని అతగాడితో వెళ్లాను.

ఇల్లు మాటెత్తగానే ప్రజ్ఞలో కోపం మంచులా కరిగిపోయింది. ఒక అంగలో వచ్చి భర్త ప్రక్కనే కూర్చుని "ఇల్లు చూశారా? ఎలా ఉంది? ఎన్ని గదులున్నాయి? డాబాయిల్లా, పెంకుటిల్లా? ఇంటి ముందయినా, వెనకయినా పూలమొక్కలు పెంచటానికి ఖాళీ జాగా ఉందా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది.

"ఆపు డియర్. ఊపిరి సలుపనివ్వకుండా అన్ని ప్రశ్నలు ఒకే సారడిగితే ఎలా. ముచ్చటగా రెండు పోర్షన్లుగా, నాలుగ్గదుల్తో కట్టిన డాబా ఇల్లు. స్లాబ్ వేశారుగాని మెట్లు కట్టించలేదు. మనమే కట్టించుకోవాలి. ఇంటి ముందర ఖాళీ స్థలం ఉంది. అన్ని ఫెసిలిటీస్ ఉన్నాయి. ఒక్కముక్కలో చెప్పాలంటే మనం సొంతిల్లు ఎలా ఉండాలని ప్లాన్ చేసుకుని కలలు కనేవాళ్లమో ఆ కలల రూపంలో ఉందా ఇల్లు" చెప్పాడు శ్రీహర్ష.

"ఇంతకీ రేటెంతో చెప్పలేదు."

"డెబ్బయి అయిదువేలు చెప్పాడు. మనం కాదూ కూడదంటే ఏభయి, అరవయి మధ్య బేరం సెటిలవ్వొచ్చు" అన్నాడు శ్రీహర్ష.

"మీరు నాతో జోక్ చేస్తున్నారా?" ప్రజ్ఞ తీవ్రంగా అంది.

"జోక్ కాదు ప్రజ్ఞా నేను చెప్పేది నిజమే."

"నాలుగ్గదులున్న డాబా ఇల్లు, అందులోను అన్ని సౌకర్యాలతో ఉన్నది ఈ పట్టణంలో, ఎవరండీ బాబు మీకంత చవగ్గా అమ్మేసే అమాయకుడు" ఎగతాళిగా అంది.

"నేనూ నీలాగే ఆశ్చర్యపోయాను ప్రజ్ఞా. ఈ ఏరియాలో ఎంత తక్కువలో చూసినా అటువంటి ఇల్లు కొనాలంటే లక్షకు పైనే అవుతుంది. అంత చవగ్గా ఎందుకు అమ్మేస్తున్నారో నాకు అర్థం కాలేదు" అన్నాడు సాలోచనగా.

"అర్థం కాకపోటానికి ఇదేం అతర్జాతీయ సమస్యకాదు లెండి. అది అచ్చిరాని కొంపో, దయ్యాల కొంపో అయ్యుంటుంది" ఇట్టే తేల్చేసింది.ఇలాంటి సమయాల్లోనే ఆడవారి బుర్రకు హాట్సాఫ్ చెయ్యాలనిపిస్తుంది శ్రీహర్షకు.

"దయ్యాల కొంపయితే పరవాలేదు గాని, అచ్చిరాని కొంపయితే కాస్త ఆలోచించాలి" అన్న భర్త మాటలకు చురచుర చూసి "దయ్యాల్తో సహవాసమంటే మీకు

ఇష్టమైన స్వీటు తిన్నంత అనుభూతి కలుగుతున్నట్టుందే" అంది వ్యంగ్యంగా.

"అదికాదు ప్రజ్ఞా నా అభిప్రాయ మేమిటంటే అన్ని దయ్యాలు మనుషులకు అపకారం చేయవు. కొన్ని ఉపకారం చేసేవి ఉంటాయి, కొన్ని చిలిపి దయ్యాలు ఉంటాయి. నిజంగా ఆ ఇల్లు దయ్యాలుండేదే అనుకో అప్పుడు దయ్యాల గురించి మనకు తెలియని విషయాలెన్నో తెలుసుకునే అవకాశం ఉంటుంది గదా" అన్నాడు.

"ఏమో బాబు. దయ్యాల మధ్య కాపురమంటే మీకు థ్రిల్లింగుగా ఉందేమో గాని నాకా మాటలు తల్చుకుంటేనే గుండె దడ మొదలవుతుంది. ఆ దయ్యాల్తో కష్టాలు పడేకంటే అద్దె ఇంటితో పాట్లే ఎన్నో రెట్లు నయం. ఆ ఇంటికో నమస్కారం" అంటూ ప్రజ్ఞ వెళ్ళిపోబోతుంటే ఆమె చెయ్యిపట్టుకుని ఆపేస్తూ "అలా మధ్యలో వెళ్లిపోకు. ఒకసారి నువ్వు కూడా ఆ ఇల్లు చూస్తే బావుంటుంది. అంతగా నీకిష్టం లేదంటే కొనడం మానేద్దాం" అన్నాడు.

"సరే. రేపు ఓ పూట సి.యల్. పెట్టండి ఇద్దరం వెళ్లి చూద్దాం" అంది.

"ఓ.కే." హుషారుగా ఈలవేశాడు శ్రీహర్ష.

* * * * * *

ఇల్లు చూశాక ప్రజ్ఞ భయాలన్నీ ఓ మూలకు నెట్టేసింది. తమకు అందుబాటులో తామూహించుకున్న రీతిలో ముద్దుగా ఉన్న ఆ ఇల్లు చూశాక దానికి వంకపెట్టాలనిపించలేదు. అయినా అనుమానం తీరక "ఈ ఇల్లు మీరు ఎందుకు అమ్మెయ్యాలనుకుంటున్నారు?" అని అడిగింది కేశవరావుని.

"మా ఇంట్లో సభ్యులెక్కువ. ఈ ఇల్లు సరిపోక శాంతినగర్‌వైపు పెద్ద ఇల్లు అమ్మకానికొస్తే అగ్రిమెంటు రాసుకోటం జరిగింది. ఈ ఇల్లు అమ్మేసి ఆ ఇల్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్న అభిప్రాయంతో దీన్ని అమ్మకానికి పెట్టాం" చెప్పేడు.

ఇక ఆలోచిస్తూ ఆలకించడం మంచిదికాదనిపించింది. ఓ రెండు వేలు అడ్వాన్సిచ్చి అగ్రిమెంటు రాయించేసుకున్నాడు శ్రీహర్ష. "రెండు నెలల్లో రిజిస్ట్రేషన్ జరిగిపోవాలని" కేశవరావు మరీ మరీ చెప్పాడు.



మాధురి చిందులు

'రామ్ లఖన్' చిత్రంలో నటించిన మాధురీ దీక్షిత్ తనను 'సౌదాగర్'లో బుక్ చేసుకో లేదని సుభాష్‌ఘయ్ మీద చిందులు తొక్కుతోందట. ఇటీవల ఒక విందులో కలుసుకున్నప్పుడు ఈ విషయాన్ని ఘయ్ చెవిలో వూదింది మాధురి. క్రొత్త వాళ్ళకు నేను అవకాశం యివ్వకపోతే ఎవరిస్తారు? అని వూరుకుంటే బాగుండేది. రామ్‌లఖన్‌లో మాధురిని బుక్ చేస్తుంటే పాతవాళ్ళు మాకు అవకాశం యివ్వరేంటి అని అడిగారని కూడా అన్నాడట. అంతే మాధురికి ఒళ్ళు మండిపోయి చిందులు తొక్కిందట.

ఉన్న బ్యాంకు బాలెన్సుకు తోడు ఆఫీసులో అన్ని రకాల లోన్స్ పెట్టి ఇంకా కొంత ఎమౌంటు తక్కువొస్తే భార్య నగలు తాకట్టు పెట్టి రెండు నెలల్లో ఇల్లు తనదనిపించుకున్నాడు శ్రీహర్ష.

గృహప్రవేశం ఆడంబరంగా జరిపించాలని ప్రజ్ఞపట్టుబట్టింది. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా అతడికిష్టంలేకపోయినా భార్య ముచ్చటను తోసిపుచ్చలేకపోయాడు. ఆ ముచ్చట తీర్చటం కోసం మామగారి ముందు ఐదువేలకు చేయి చాచాల్సొచ్చింది.

ఇంటికి పింక్ కలర్ డిస్టెంపరు, కిటికీలకు, గుమ్మాలకు లైట్ కలర్లో రంగులు వేయించాడు. మంచి ముహూర్తం చూపించి అట్టహాసంగా గృహప్రవేశం చేశాడు శ్రీహర్ష. వనిలో వనిగా సత్యనారాయణ వ్రతం జరిపించడం మర్చిపోలేదు.

మధ్యాహ్నం విందు భోజనం, అనంతరం కొంతమంది బంధువులకు ముఖ్య స్నేహితులను వీడ్కోలు పలికాక భార్యాభర్తలిరువురు హుస్సురని నిట్టూర్చుతూ గదిలో ఫేన్ కిందకు చేరారు.

"ఈ శుభ కార్యం కాస్తా ఎలా గట్టెక్కుతుందోనని భయపడ్డానుగాని చాలా చక్కగా జరిగింది" ప్రజ్ఞ సంతృప్తిగా అంది.

"నిజమేగాని ఈ గృహప్రవేశం మాటెలా ఉన్నా నా పని మాత్రం అయిపోయింది. జేబులు ఖాళీయే. ఒంట్లో ఓపికా ఖాళీయే" నీరసంగా గోడకు చేరబడిపోయాడు శ్రీహర్ష.

"అటువంటి ఇబ్బందులన్నీ లేకుండా ఓ ఇంటి యజమాని ఎలా అవుతామనుకున్నారు. సొంత ఇల్లు లభించిందన్న తృప్తి ముందు ఆ సాధక బాధకాలన్నీ అల్పమైనవే" అంది ప్రజ్ఞ.

ఇంతలోనే ప్రజ్ఞ తమ్ముడు మధు అక్కడికొస్తూ "బావగారూ అద్దె ఇంటి నుండి సామాను మొత్తం వేన్‌లో వేయించి తీసుకొచ్చేశాను. ఇల్లు ఖాళీ చేసి ఇంటిగలవారికి అప్పగించేశాం. వేన్‌లో సామాను ఎక్కడ పెట్టించమంటారు?" అడిగాడు.

"పక్కనున్న రెండు గదులు ఖాళీయేగా. ఆ గదుల్లో పెట్టించు. ఇక ఈ రోజుకు సామాను సర్దుకునే ఓపిక మా ఇద్దరికీ లేదు. రేపు చూసుకుందాం" అన్నాడు శ్రీహర్ష.

"అలాగే" అంటూ మధు బయటకెళ్లి పనివాళ్లచేత సామాను మోయించి పక్కనున్న గదుల్లో పెట్టించాడు.

వెళ్లిపోగా మిగిలిన బంధువులు, ప్రజ్ఞ, శ్రీహర్షలు ఉన్నరెండు ఖాళీ గదుల్లోనే పక్కలు పరుచుకుని సర్దుకు పడుకున్నారు.

గృహప్రవేశ వేడుక పుణ్యమా అని వారం రోజులుగా సరయిన నిద్రలేకపోవడం, ఆ రోజంతా పనితో కలిగిన అలసటవల్ల పడకమీద వాలగానే చల్లగా నిద్రాదేవి తన కౌగిట్లోకి తీసుకుంది.

ఉదయం నిద్రలేచాక స్నానాదికాలు ముగించి "ప్రజ్ఞ వంటపని తర్వాత చూసుకోవచ్చు. ఏ సామాను ఎక్కడ సర్దించాలో నువ్వు డైరెక్షన్ ఇస్తే మధు నేను కలిసి సర్దేస్తాం. రేపు మళ్లీ ఆఫీసుకు వెడితే ఇంటి గురించి పట్టించుకునే తీరికుండదు" అన్నాడు శ్రీహర్ష.

"నిజమే. వదండి వస్తున్నా" అంటూ వంటింటి పని వాళ్ల అమ్మకు అప్పగించి పక్కగదివైపొచ్చి తలుపుగడియ తీసి తెరిచి చూసిన ప్రజ్ఞ కెవ్వు మంది. ఆమె కేక వింటూనే మధు, శ్రీహర్షలు "ఏం జరిగిందంటూ" అక్కడకు పరుగెత్తుకొచ్చేరు.

గది సర్ది ఉన్న తీరు చూసి ముగ్గురూ షాక్ తిన్నారు. "మధూ నిన్న నువ్వు సామాను గదిలో సర్దించేశావా?" అనుమానం తీరక అడిగాడు శ్రీహర్ష.

ఓ పక్కగా జరిపినట్టున్న మంచం, దానిమీద పరుపు, పరిచిన బెడ్‌షీటు, దక్షిణంవైపు గోడకు చేర్చిన రెండు బీరువాలు, ఓ మూలగా పెట్టిన టి.వి. స్టాండ్, దానిమీద టి.వి., మరో వైపు గోడకు చేర్చిన సోఫా ఇవన్నీ చూసి మధు తెల్లబోతూనే "సర్దించలేదండీ. అక్కడెలా ప్యాక్ చేసి తెచ్చామో అలాగే పెట్టించాను" జరిగింది ఊహించే ప్రయత్నం చేస్తూ అన్నాడు.

ఇంకా అనుమానం తీరక రెండో గది వైపు వెళ్లారు. ఆ గదిలోనూ అంతే. గది మధ్యలో అడ్డదిడ్డంగా పెట్టించిన డైనింగ్ టేబుల్, కుర్చీలు, ఓ పక్కకు నీట్‌గా జరిపి ఉన్నాయి. టేబుల్ ప్రక్కనే స్టూలు మీద వాటర్ ఫిల్టర్, మరో వైపు చిన్న బల్ల మీద మిక్సర్ పెట్టి ఉన్నాయి. కప్ బోర్డులో గాజు సామాను, పింగాణీ సామాను, లెమన్ సెట్ అన్నీ నీట్‌గా సర్ది ఉన్నాయి.

"ఏమిటండీ ఇదంతా మాయలా గుందే" భయంగా భర్త వెనక్కు చేరుతూ అంది ప్రజ్ఞ.

"అవును బావగారూ చూస్తుంటే ఇదంతా ఇంద్రజాలంలా ఉంది. ఏదో అను

మంచి మిత్రులు

మానంగా కూడా ఉంది" మధు కూడా అక్కమాటను బలపరిచాడు.

"మాయాలేదు మంత్రం లేదు. రాత్రి మనం నిద్రపోయాక మీనాన్న, మానాన్న పెద్దతనం వల్ల నిద్రపట్టక "పిల్లలు అలిసిపోయారు. ఈపాటి సాయమన్నా చేయకపోతే ఎలా" అని కూడ బలుక్కుని ఇవన్నీ చక్కగా సర్ది ఉంటారు. ఆ విధంగా మనకు శ్రమలేకుండా చేశారు అంటూ సర్ది చెప్పి ఇద్దర్నీ బయటకు లాక్కొచ్చాడు శ్రీహర్ష.

ప్రజ్ఞ భర్త చెప్పింది నిజమో కాదో తండ్రినిగాని, మామగారినిగాని అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయలేదు. వాళ్లు "మేం కాదంటే"బయల్దేరే మెంటల్ టార్చర్‌ను తట్టుకోటం కష్టం కాబట్టి మవునంగా ఊరుకుంది.

రెండురోజులుండి బంధువులంతా ఎవరింటికి వారు ప్రయాణమయ్యారు. మధు నయినా ఓ వారం రోజులుండమని ప్రాధేయపడింది ప్రజ్ఞ. "తనకేదో ఇంటర్వ్యూ ఉందని, ఉండడానికి కుదరదని" చెప్పి మధు కూడా తల్లి దండ్రులతో పాటు వెళ్లిపోయాడు.

అంతా వెళ్ళిపోయాక దిగులుగా అనిపించింది ప్రజ్ఞకు. భర్త ఉదయం ఆఫీసుకు వెళ్తున్నప్పుడు "నాకు ఒంటరిగా ఇంట్లో ఉండాలంటే భయంగా ఉందండీ" అంది దిగులుగా.

"భయం దేనికి. అయినా కొత్త కాబట్టి అలాగే ఉంటుంది. నాల్రోజులు పోతే అలవాటయిపోతుంది. అంతగా నీకు ఒంటరిగా దిగులుగా ఉంటే నేనొచ్చే వరకు బయటవరండాలో కుర్చీ వేసుక్కూర్చో" అని సలహా ఇచ్చాడు.

ప్రజ్ఞ మవునంగా తలూపింది.

* * * * * * *

పక్క గదిలో ఏదో చప్పుడవడంతో హఠాత్తుగా మెలకువొచ్చింది ప్రజ్ఞకు. లేచి వొచ్చేక్కాడా ఆ శబ్దాలు వినిపిస్తూనే ఉన్నాయి. గుండెలు దడదడలాడాయి. లేచే సాహసం లేనట్టు కళ్లు గట్టిగా మూసుకొని భర్తను హత్తుకుపోయినట్టు పడుకుంది.

చెవులు మాత్రం తమ కర్తవ్యాన్ని ఆపలేదు. డైనింగ్ రూమ్‌లో ఎవరో కుర్చీ జరుపుతున్న చప్పుడు స్పష్టంగా వినిపిస్తోంది.

రు. 1000/-ల బహుమతులు గెలవండి!



ద్రౌపది వ్యాసరచన పోటీ

వ్యాసాలలో ఉత్తమమైన వాటికి 1) బ్రీఫ్‌కేసు 2) చిన్నకామెరా 3) గోడగడియారం 4) ట్రాన్సిస్టర్ రేడియో, మరికొన్ని చిన్న బహుమతులు ఉంటాయి!

ప్రయాగ రామకృష్ణ సీరియల్ 'ద్రౌపది' వ్యాసరచన పోటీ-1 (9-2-'90, 16-2-'90 సంచికలలో), వ్యాసరచన పోటీ-2 (23-2-'90, 2-3-'90 సంచికలలో) ప్రకటించిన విధముగా నాలుగు ప్రశ్నలు చదివి వెంటనే ఏ రెండు ప్రశ్నలకైనా జవాబు వ్రాసి కూపన్ నెంబర్-1 కూపన్ నెంబర్-2 రెండు జత చేసి ద్రౌపది వ్యాసరచన పోటీ, ఎడిటర్ , ఆంధ్రసచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3కి **5-7-'90** తేదీ లోపల చేరేలా పంపండి. ఇతర వివరాలకు **6-4-'90** సంచిక తిరగేయండి.

బహుమతుల సమర్పణ, నాగేశ్వరి పబ్లికేషన్స్, విజయవాడ-2 వారు-

ఎడిటర్

ఇక ఉండబట్టలేక భర్తను నిద్రలేపింది.

"ఏమిటి ఏదన్నా కలొచ్చిందా?" అడిగాడు మత్తుగా ఆవలిస్తూ.

"హుశ్! నెమ్మది. డైనింగ్ రూమ్‌లో నుండి ఏదో చప్పుడు విన్పిస్తోంది జాగర్తగా వినండి" అంది గుసగుసగా.

ఆ దెబ్బతో శ్రీహర్ష మత్తొదిలిపోయింది. ఆ చప్పుడు అతడికీ విన్పించింది. నెమ్మదిగా పడకమీద నుండి లేవబోతుంటే చెయ్యి పట్టి ఆపేసి "ఎక్కడికి?" అంది ప్రజ్ఞ.

"వెళ్లి చూస్తాను"

"అమ్మో వద్దు" బెదిరిపోతూ అంది.

"పరవాలేదు ప్రతిదానికీ భయపడకూడదు" అంటూ పిల్లిలా అడుగులేసుకుంటూ వెళ్లి ఓరగా వేసి ఉన్న తలుపు సందులో నుండి గదిలోకి తొంగి చూశాడు.

ఆ గదిలో అవసరంలేక దూరంగా పెట్టిన రెండు కుర్చీలు డైనింగ్ టేబుల్ దగ్గరగా లాగినట్టున్నాయి. లోపల ఎవరో అటుఇటు తిరుగుతున్నట్టు అడుగుల చప్పుళ్లు. సామాను కదుపుతున్నట్టు వింత వింత శబ్దాలు విన్పిస్తున్నాయి.

అంతలోనే చల్లగా తన్నెవరో తాకుతూ పక్కనుండే వెళ్లినట్టయింది. ఒక్కసారి ఒళ్లు జలదరించింది. మెల్లగా వెనక్కు వచ్చి భార్య పక్కనే పడకమీద వాలాడు.

"అంతసేపు నిలబడి చూశారు ఏదన్నా కన్పించిందా?" అడిగింది కుతూహలంగా ప్రజ్ఞ.

"ఏమీ కన్పించలేదుగాని నువ్వు భయపడినంతా అయ్యింది. మనకీ ఇంట్లో మన క్షేమాన్ని కోరే మంచిమిత్రులు మనకు తోడుగా ఉన్నారు" అన్నాడు కాస్త బిగ్గరగానే.

"అంటే..."నాలుక తడారిపోయింది ప్రజ్ఞకు.

"అనవసరంగా భయపడకు. వాటి జోలికి మనం వెళ్ళనంతవరకు అవి మననేమీ చేయవు. రెండు గదుల్లో సామాను పొందిగ్గా సర్దిన రోజే తెల్సిందిగా అవి ఉపకారం చేసేవేగాని కీడు తలపెట్టేవి కావని" అన్నాడు.

"అలా అని ఈ దయ్యాల కొంపలోనే కాపురం చేద్దామంటారా?" తీవ్రంగా అడిగింది.

"హుశ్! అలా ఆవేశం తెచ్చుకోకు. మన మిత్రులకు కోపం రాగలదు. ఇంత రాత్రివేళ మనిద్దరికీ వాదులాటెందుగ్గాని

మంచి మిత్రులు

హాయిగా నిద్రపో. ఉదయం మాట్లాడుకుందాం" అంటూ ఆమెకు అభిముఖంగా తిరిగిపోయాడు.

"హాయిగా నిద్రపోయే అదృష్టముందా మనబతుక్కి" సన్నగా గొణిగింది ప్రజ్ఞ.

మధ్యమధ్యలో ఆ చప్పుళ్ళు విన్పిస్తుండగానే ఎప్పటికో నిద్రలోకి జారింది ప్రజ్ఞ.

* * * * *

సాయంత్రం భర్త ఆఫీసునుండి రాగానే "మనకీ ఇల్లు అమ్మిన కేశవరావుని కలుసుకొన్నారా? అతడేమన్నాడు?" ప్రజ్ఞ ఆతృతగా అడిగింది.

"ఏమంటాడు ఈ ఇంట్లో దయ్యాలున్నాయన్న విషయం వాళ్లకూ తెలుసట. అది తెలిశాకే అద్దె ఇంటికి మకాం మార్చి ఈ ఇల్లు బేరం పెట్టేడట."

"ఎంత మోసం! ఈ దయ్యాల కొంపను అంటగట్టడానికి మనలాంటి అమాయకులే దొరికారా" ఎర్రబడ్డ కళ్లతో ఆవేశంగా అంది.

"ఆమాటకు అతడేమన్నాడోతెలుసా? చవగ్గా ఇల్లు అమ్ముతున్నప్పుడే మీరాలోచించాల్సింది మేష్టారూ. ఇందులో నా తప్పేముంది. నాలాగే మీరూ ఇల్లు అమ్మే ప్రయత్నం చేయండి ఎవరో ఒకరు దొరక్కపోరు అని ఓ ఉచిత సలహా కూడా ఇచ్చాడు" చెప్పేడు శ్రీహర్ష.

"అంతకు మించి చేసేదేముంది. ఓ పదివేలు తక్కువకయినా సరే ఇచ్చేసి పీడ వదుల్చుకుందాం. అంతవరకు నాకు మనశ్శాంతి లేదు" అంది ప్రజ్ఞ.

"అంత తేలిగ్గా ఈ పీడ వదుల్తుందనుకోను. మనలాంటి బుర్ర తక్కువ వాళ్లు మనకు దొరకద్దూ" అన్నాడు శ్రీహర్ష.

"ఇంతకీ ఈ దయ్యాలకథేమిటో అడిగి తెల్సుకున్నారా?" ప్రజ్ఞ కుతూహలంగా అడిగింది.

"తెల్సుకున్నాను. పాపం! అదొక విషాదగాథ. మనలాగే సొంత కొంప ఏర్పాటు చేసుకోవాలన్న ఉబలాటంతో ఓ చిరుద్యోగి ఎంతో కష్టపడి ఈ ఇల్లు కట్టించుకున్నాడట. ఆడంబరంగా గృహప్రవేశమూ చేశాడట. పట్టుమని పదినెల్లు గడిచాయోలేదో ఓ దుర్ముహూర్తానా భార్యాభర్తలు, ఇద్దరు బిడ్డల్తో కలిసి డైనింగ్ రూమ్‌లో భోజనాలు చేస్తుండగా పిడుగు పడి స్పాట్‌లో నలుగురూ పోయారట. పోయిన ఇంటి యజమాని తమ్ముడు నలుగురికీ అంత్యక్రియలు జరిపి ఈ ఇంటిని కేశవరావుకి అమ్మేసి కేష్ తీసుకుని వెళ్లిపోయాడట. జీవితం మీద, కట్టుకున్న ఇంటి మీదా మమకారం తీరని ఆ నాలుగు ప్రాణులూ ఈ ఇంటిని వదల్లేక ఇక్కడే మకాం పెట్టేశాయని చెప్పేడు."

"అయ్యో! వాళ్లింత దారుణంగా పోయారండీ. దురదృష్టవంతులు" జాలిగా అంది.


"సరే గాని ఈ విషయాలెక్కడా అనకు. ఈ కథ ప్రచారంలోకి వచ్చిందంటే మనం డెబ్భయి వేలకు నీళ్లొదులుకుని ఈ కొంపను మన దయ్యం మిత్రులకే వదిలేసి అద్దె ఇంటికి పోవాల్సొస్తుంది" హెచ్చరించాడు.

"అలాగేలెండి. అన్నట్టు టీ తెస్తానుండండి. బట్టలుక్కూడా సబ్బు పెట్టాను. ఉతికి ఆరబెట్టాలి" అంటూ ప్రజ్ఞ లోపలికెళ్ళింది.

సరిగ్గా అప్పుడే శ్రీహర్ష కొలీగ్ శ్యామలరావు ఆదరాబాదరాగా వచ్చాడు. "ఏమిటిలా వచ్చేవు?" అడిగాడు శ్రీహర్ష.

"హర్షా! శాంతికి నొప్పులొస్తుంటే ఇప్పుడే హాస్పిటల్లో ఎడ్మిట్ చేసి ఇలా వచ్చేను. శాంతి దగ్గర ఎవరూలేరు, మా అత్తగారు రేపు సాయంత్రానిక్కాని రారు. శ్రమ అనుకోకుండా చెల్లాయినో సారి సాయంగా పంపించవూ" అన్నాడు ప్రాధేయతగా.

"దానికింత బతిమాలాలా. పద మేమి



రాజ్ కపూర్ భూతం?

రాజ్ కపూర్ స్టూడియోలోని ప్రముఖ రాజ్ కపూర్ కాటేజ్‌లో రాజ్ కపూర్ దెయ్యమై నడుస్తూ, మాట్లాడుతూ, సంచరిస్తూ వుంటాడని రణధీర్ బట్టబయలు చేయడంతో ఆ స్టూడియోలో నైట్ షిఫ్ట్‌లు బంద్ అయ్యాయట. ఇలా చెప్పడం మానుకోమని ఈ జోకర్ సుపుత్రుడు జోకర్‌కి ఎవరైనా చెప్తారా?

ద్దరం వస్తాం" అంటూ భార్యను పిల్చి విషయం చెప్పాడు.

ప్రజ్ఞ ఎక్కడి వక్కడే వదిలి ఇంటికి తాళాలు పెట్టి ఆ ఇద్దరి వెంట బయల్దే రింది.

మొదటి కాన్పు కావడం వల్ల శాంతికి డెలివరీ కావటానికి చాలా సమయం పట్టింది. ఎప్పుడో తెల్లవారు ఝామున నాలుగింటికి డెలివరీ వచ్చింది. బాబు పుట్టాడు. అప్పటివరకూ శ్యామలరావుకి, శాంతికి తోడుగా భార్యాభర్తలిరువురూ హాస్పిటల్లోనే ఉన్నారు.

తెలతెలవారుతుండగా "మళ్లీ పదింటికల్లా హాస్పిటల్‌కు వస్తామని" చెప్పి భార్యాభర్తలిరువురూ రిక్షాలో ఇంటికి బయల్దేరారు.

ఇంటితాళం తీస్తుండగా బట్టలు ఉతికి ఆరబెట్టాలన్న విషయం గుర్తొచ్చి ప్రజ్ఞకు నీరసం వచ్చింది.

"పోనీ ఓ గంట రెస్టు తీసుకుని ఆ తరువాత బట్టల పని చూడు. ఈ పూటకు హోటల్ నుండి కారియర్ తెచ్చుకుందాంలే" నిద్రలేమి వల్ల ఒడలిన పువ్వులా ఉన్న భార్యవైపు సానుభూతిగా చూస్తూ అన్నాడు.

తలుపులు తెరిచి వంటింటివైపు వెళ్లిన ప్రజ్ఞ షాక్ తిన్నట్టు నిలబడిపోయింది.

ఏం జరిగిందోనని వచ్చి చూసిన శ్రీహర్ష కూడా ఆమెలాగే తెల్లబోయాడు

నబ్బుపెట్టి వదిలేసి వెళ్లిన బట్టలన్నీ చక్కగా ఉతికి, నీటిలో ఝాడించి తాడు మీద ఆరబెట్టి ఉన్నాయి.

ముందుగా శ్రీహర్ష ఆ షాక్‌నుండి తేరుకుని "ఇది మన మిత్రుల పనే అయ్యుంటుంది" అన్నాడు.

"పాపం! మన కష్టసుఖాలను అవీ పంచుకోవాలని తహతహలాడుతున్నట్టున్నాయండీ. వాటి మంచితనాన్ని ఇలా ఉపయోగించుకున్నందుకు, వాటిని శ్రమపెట్టినందుకు నేను నిజంగా సిగ్గుపడుతున్నాను" అంది ప్రజ్ఞ నొచ్చుకుంటూ.

"పోనీలే. ఇంకెప్పుడూ శ్రమపడే అవకాశాన్ని మన మిత్రులకివ్వకుండా జాగ్రత్తపడదాం. ఇవన్నీ బయట ఎండలో ఆరబెడతాను. నువ్వు కాస్త కాఫీ కలిపి ఇవ్వు" అంటూ శ్రీహర్ష ఆ పనిలో పడ్డాడు.

* * * * * * * *

మూర్తి కథను చెప్పటం ఆపి గ్లాసులో మిగిలిన విస్కీని గొంతులో పోసుకున్నాడు.

కుతూహలంగా అతడు చెప్పేది వింటున్న మిత్రబృందం ఉత్కంఠనాపుకోలేక "ఆ తర్వాతేమయింది? శ్రీహర్ష ఆ ఇంటినెలా వదిలించుకున్నాడు? ఆ ఇంటిని అమ్మేసి మరో ఇల్లు కొనుక్కున్నాడా?" అడిగారు.

మూర్తి సన్నగా నవ్వుతూ "శ్రీహర్ష ఆ ఇల్లు అమ్మలేదు" చెప్పాడు.

"అంటే... ఇంకా ఆ దయ్యాల కొంపలోనే కాపురం ఉంటున్నాడా?" పద్మనాభం ఆశ్చర్యంగా అడిగాడు.

"ఆ! పదిహేనేళ్లుగా ఆ భార్యాభర్తలకు ఆ ఇంటితోను, ఇంట్లో ఉండే అజ్ఞాత మిత్రులతోను బంధం బలపడిపోయింది. ప్రజ్ఞ తన ఇద్దరు పిల్లలకు ఆ ఇంట్లోనే జన్మనిచ్చింది. పెద్దవాడికప్పుడే పన్నెండేళ్లొచ్చాయి" చెప్పాడు మూర్తి.

"బాప్‌రే! వాళ్ల గుండె ధైర్యానికి మెచ్చుకోవచ్చు" అన్నాడు సుబ్బారావు.

"నిజమే. దయ్యాలున్నాయని తెలిసీ మీరీ ఇల్లెందుకు అమ్మెయ్యలేదని" నేనడిగితే ఆ భార్యాభర్తలిద్దరూ ఏమన్నారో తెలుసా? "అవి చేసే శబ్దాలకు, వింత ధ్వనులకు మా ఇంట్లో వాళ్లందరం అలవాటు పడిపోయాం. వాటిని తల్చుకుంటే మాకు జాలేస్తుంది తప్ప భయం అనిపించదు. వాటి స్వేచ్ఛకు అవరోధం కల్పించే పనులేమీ చెయ్యము. మా మధ్య పరస్పరం చక్కటి అవగాహన ఏర్పడిపోయింది. వాటికి మా మీద అభిమానం ఏర్పడిందనడానికి అనేక దృష్టాంతాలు ఎదురయ్యాయి. వాటిల్లో చిన్న సంఘటన చెప్తే అవి మాకెంత మేలు చేశాయో మీకే అర్థమవుతుంది. ఓ రాత్రి బంధువులింట్లో పెళ్లికి ఉండిపోవాల్సొచ్చింది. ఇదే అదునుగా ఓ ఘరానా దొంగ తాళం బద్దలు కొట్టి ఇంట్లోకి దూరబడి ఖరీదయిన సామాన్లన్నీ మూటకట్టేశాడు. కాని ఏం జరిగిందో తెలియదుగాని అవి పట్టుకెళ్లే సాహసం మాత్రం చెయ్యలేకపోయాడు. జరిగింది లీలగా మేము ఊహించగలిగాం. మా మిత్రులు ఆ దొంగకు తగిన గుణపాఠం చెప్పి ఉంటారు. అప్పుడే మొదటిసారి వాటి మంచితనం మీద మాకు కృతజ్ఞత ఏర్పడిపోయింది. ఆ విధంగా మా బంధం మరింత గట్టిపడింది అని వాళ్లిద్దరు చెప్పినప్పుడు నాకు ఆ అజ్ఞాత శక్తులమీద చాలా సానుభూతి, ప్రేమ కలిగాయి" అని ముగించాడు మూర్తి.

"అయితే మూర్తీ ఆ ఊరు మనం ఓసారి వెళ్లితీరాలి. ఆ దంపతుల్ని అభినందించాలి. ఆ ఇంట్లో తిరిగే మిత్రుల సందడి మనం స్వయంగా చూసి తెలుసుకోవాలి" అన్నాడు పద్మనాభం ఉత్సాహంగా.

"ఉద్దేశ్యం మంచిదే. ఆ ఇంట్లో గడపగలిగే గుండె నిబ్బరం నీకుందో లేదో ముందుగా పరీక్షించాలి" అన్న మూర్తి మాటలకు అందరూ ఘొల్లున నవ్వారు.



కిమీ మోజు!

కిమి కాట్‌కర్ సినిమా రంగానికి గుడ్‌బై చెప్పాలని నిర్ణయం తీసుకుందట. ప్రొడ్యూసర్లు ప్రతిక్రియ పోయారు. నిజానికి ఆమె నిర్ణయం విని ఎవరూ చింతించడంలేదు. సెట్స్‌కి ఆమెతో వచ్చే బంధుమిత్ర సపరివారానికి అంతం లేకుండా వుంది. ఆ ఆముదం అంతా ప్రొడ్యూసర్లకేగా!

ఇటీవల 'సుజానత్' సినిమాకై ప్రొడ్యూసర్ షశీరంజన్ కొన్ని షాట్స్ మహాబలేశ్వరం పంచాగ్నిలో తీయాల్సిరాగా కిమికి, ఆమె అమ్మ, అమ్మమ్మ, బాయ్‌ఫ్రెండ్‌ల వసతి కోసం ఏడు హోటల్‌రూములు బుక్ చేయాల్సి వచ్చింది.


ఆ సందర్భంలోనే కిమి షంతనూని పెళ్లాడబోతోందనే వదంతి వచ్చింది. పెళ్లంటూ జరిగితే ఆమె విచ్చలవిడితనానికి షంతనూ పగ్గాలు వేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. లేకుంటే తట్టుకోవద్దూ మానవుడు!

50 వేలమంది తిలకించిన "మహాభారత్" సంగ్రామం!

జియ్‌పూర్‌ని కురుక్షేత్రంగా మార్చి, కౌరవపాండవులచేత మహాభారత సంగ్రామం చేయించారు వి. ఆర్. చోప్రా. జయ్‌పూర్‌కి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న జర్నా గ్రామం దగ్గిరలో ఈ కురుక్షేత్ర యుద్ధానికి "సైట్" నిర్ణయం జరిగింది. అక్కడ కనుచూపు మేరలో ఎక్కడ చూసినా ఇసుకే. గ్రామాలేవీ లేవు. అందుచేత, ఇక్కడ హాయిగా యుద్ధం చేసుకోవచ్చు- అంటే మహాభారత సంగ్రామం షూటింగ్ తీసుకోవచ్చు- అని అనుకున్నారు చోప్రా మహానుభావుడు. కాని అయన్ని ప్రశాంతంగా ఉంచలేదు జనం. ఉండనీయలేదు. మరి అంతగా ప్రచారం పొందిన టి.వి. సీరియల్ అయె ఈ "మహాభారతం".... ఆ కారణంచేత, దూర దూర ప్రాంతాల నుంచి గూడా జనం తండోపతండాలుగా ఈ సీరియల్ సంగ్రామం షూటింగ్ చూడాలని వచ్చేరు. సుమారు 40-50 వేల వరకు ఉంటారు ఇలా చూడాలని వచ్చిన షూటింగ్ దర్శనప్రియులు! టి.వి. తెర చాలదని, ఇలా ప్రత్యక్షంగా చూడవచ్చారా ప్రేక్షకులు!

మొదట ఈ యుద్ధానికి సైనికుల సహాయం తీసుకోవాలనుకున్నారు చోప్రా. కానీ, అంత మంది దొరికే అవకాశం కనిపించలేదు. దీంతో, ఇలా జయ్‌పూర్ దగ్గిర గ్రామాల నుంచి, ఈ టి.వి. సీరియల్ చూడాలని వచ్చిన ప్రేక్షకుల నుంచి కొందరు యువకుల్ని ఎంచుకున్నారు ఈ యుద్ధంలో సైన్యానికి గాను. ఎంత







విచిత్రం! షూటింగ్ చూడాలని వచ్చి, నటించేయటం మరి ఆ యువకుల ఆనందానికి కారణం కాదా?

ఇలా వచ్చిన వారిలో కొందరు గ్రామీణులు కృష్ణున్ని చూసి, భావోద్రేకంతో ఏడవసాగారట. అలా అని ద్రోణాచార్యులు అంటున్నారు. అంతే కాదు తమ పిల్లల్ని అర్జునుడంతటివాడు కావాలని ఎత్తుకుని ఆశీర్వదించమని వారు ద్రోణాచార్యుని పాత్రధారుణ్ణి ప్రార్థించసాగారట. ఆహా! మహాభారతం గొప్పతనం కాదు- ఇండియాలోని మన ప్రియతమ "ఇడియట్ బాక్స్" గొప్పతనంఇది! ఎందుకొచ్చినవీ 35 ఎమ్.ఎమ్. అండ్ 70 ఎమ్.ఎమ్. తెరలు! ఒక టి.వి. బుల్లితెర చాలు మన జనం మతులు పోగొట్టాలన్నా బాగు జేయాలన్నా! ఔనా? ఇది నిజమే అనిపిస్తోంది మరి!

ఈ మహాభారత సంగ్రామంలో కురుక్షేత్ర రణభూమి షూటింగ్‌లో అర్జున్,మయూర్, నితిష్ భారద్వాజ్ తదాది నటులుకాక, 600 మంది ఎక్స్‌ట్రా కళాకారులు, 200 గుర్రాలు, అయిదు ఏనుగులు పాల్గొనటం జరిగింది. రెండువర్గాల సైన్యం తలపడటం అతిభయంకరంగా ఉంది. చక్రవ్యూహం ఛేదించే ప్రసంగం ఎంతో ఇంటరెస్టింగ్‌గా ఉంది. ఈ షూటింగ్‌కి నాలుగు కెమేరాలు ఉపయోగించారు. 43 కేసెట్లు ఉపయోగించారు. ఈ మహాభారత్ సంగ్రామ దృశ్యాలని డైరెక్టర్ మందూర్ అలీ హృద్యమంగా చిత్రీకరించారు.

-సుంకర భాస్కరరావు



పోవయ్యా! పోవయ్యా! ఉద్యోగికి దూర భూమిలేదు

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి- ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలే గాని బాధించకూడదు. రసభరితంగా వుండాలే గాని అశ్లీలం కొట్టవచ్చి నట్టుండరాదు. కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం. ప్రచురించిన వెంటికి రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.

5-7-'90 లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి!

టిట్ ఫర్ టాట్-51 ఫలితాలు

"ధర హెచ్చుట తగ్గుట కొరకే"

* రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

'అలా భ్రమపడతూనే మీ తాతగారూ, మా నాన్నగారూ కూడా పోయేరు బాబూ!"

-వి.ఎల్.కందుకూరి (పిఠాపురం)

* రు. 15 బహుమతి పొందిన రిపార్టీ:

"అ! మాశాంతెండి! రూపాయి పెంచి అర్ధరూపాయి తగ్గించడం!"

-జి. విజయలక్ష్మి (పెద్దవడ్లపూడి)

మరి కొన్ని వాగ్బాణాలు

'కరక్టే! నాలుగేళ్ల క్రితం యిస్తానన్న 'కట్నం'లో సగం యిచ్చేనంటున్నారు నాకు యివాళ!"

-జి.యు.యమ్. నాగేంద్రన్ (తను కు)

"ఆహో! జోక్ ఆఫ్ ది యియర్"

-పొన్నలూరి జానకిరామ్ (గుంటూరు)

"అందుకే త్వరగా నాకు పెళ్లి చేసేసెయ్ నాన్నోయ్!"


-కోమూరి పరమేశ్వర ప్రసాద్ (సికిందరాబాద్)

"కలియుగంలో యీ సామెతకు నూకలు చెల్లాయి బాబూ!"

-పానుగంటి వంశీ మోహన్ (నెల్లూరు)

అక్షింతల పేర్లు

పోలోజు వెంకటాచారి (హైదరాబాద్), పట్టపు శాంతిప్రియ (భీమవరం), గుబ్బల శ్రీను బాబు (పూనా), కె. శ్యామ్ ప్రసాద్‌రావు (హైదరాబాద్), సి. కృష్ణవేణి (హిందూపురం), తలారి బలరామ్ (మచిలీపట్నం), జి. సురేష్ కుమార్ (విజయవాడ), పి.టి. రాజశేఖర్ (రెడ్డిగూడెమ్), బి. శైలు (ఇచ్ఛాపురం), వెండేకంటి పద్మావతి (ధర్మవరం).



సీరియల్

వజ్రసంకల్ప సాతవాహన

(గత సంచిక తరువాయి)

సొరంగ మార్గం నుంచి బయటికొచ్చాక పింకీ పూర్తిగా అప్‌సెట్ అయిపోవడం వజ్రపాణి గమనించాడు.

ఆమె అన్యమనస్కంగా జీపులో కూర్చుంది. జీపులో ముందుకెళ్లిపోతుండగా వజ్రపాణి ఓ చేత్తో స్టీరింగ్ కంట్రోల్ చేస్తూ మరో చేత్తో బార్ మీదున్న ఆమె చెయ్యందుకున్నాడు.

"అయాం సారీ! నేనలా తొందరపడి వుండవలసింది కాదు. అదంతా మనసులో పెట్టుకోవద్దు" అన్నాడు.

పింకీ నవ్వడానికి ప్రయత్నించింది.

"దట్సాల్ రైట్!"

"నా మీద కోపం కలగలేదుగా?"

"లేదు"

వజ్రపాణి ఆమె చేతి మీద నుంచి చెయ్యి వెనక్కి తీసేసుకుని డ్రైవింగ్ మీద మనసు లగ్నం చేశాడు. మనసులో ఏమనుకున్నాడో ఏమో, ఆమెను మళ్లీ మాట్లాడించడానికి ప్రయత్నించలేదు. డైమండ్ ఫీల్డ్స్ గుండా జీప్ ముందుకు దూసుకుపోయింది.

వాళ్లిద్దరూ వెనక్కి వచ్చే సమయానికి పింకీ అప్‌సెట్ అయివుండడం ప్రభు గమనించాడు. వెంటనే ఆదుర్దాగా ఆమెనేదో అడగాలనుకుని ఒకడుగు ముందుకు వేసిన వాడల్లా తమున్న ప్రదేశాన్ని గుర్తుకు తెచ్చుకుని అతి ప్రయత్నం మీద తనని తాను ఆపుకున్నాడు. ఎవరూ చెప్పక్కర్లేకుండానే ఏం జరిగి వుంటుందో అతను అర్థం చేసుకున్నాడు. క్రోధంతో అతని దవడ బిగుసుకుంది.

"ఇక సంప్రదింపులు ప్రారంభిద్దామా యువరాణీ!" జీపు దిగుతూనే ఎంతో గౌరవం ప్రదర్శిస్తూ అన్నాడు వజ్రపాణి. అతను ప్రదర్శిస్తున్న గౌరవమంతా కేవలం పైపై నటనేనని పింకీకి తెలుసు. ఆమె చప్పున అతని మీద నుంచి చూపులు పక్కకు తిప్పుకుంది.

"ప్లీజ్! ఇప్పుడు నాకు మూడ్ లేదు. రెస్ట్ కావాలి!" అంది.

వజ్రపాణి ఆమె వైపు అదోలా చూస్తూ అభివాదం చేశాడు.

"మీ ఇష్టం యువరాణీ! హవేలీకి తిరిగి వెళ్దాం. మన సంప్రదింపులు రేపటికి వాయిదా వేద్దాం" అంటూ గట్టిగా చప్పట్లు చరిచాడు. వెంటనే అతని మనుషులు గుర్రాలతో హాజరైపోయారు.

పింకీ వెంటనే అంతకుముందు తనెక్కి వచ్చిన గుర్రం మీద ఎగిరి కూర్చుంది. ఆమె తర్వాత ఎవరికి వాళ్లు తమ తమ గుర్రా[illegible] మీద ఎక్కి కూర్చున్నారు. పింకీ చేతిలో[illegible] చాబుక్‌తో గుర్రాన్ని విసురుగా కొట్టింది. అంతే, ఆ మరుక్షణం ఆ గుర్రం కుప్పించి ముందుకు దూకి దౌడందుకుం[illegible].

"ఓ మైగాడ్! [illegible]" ప్రభు తన గుర్రాన్ని అదిలించాడు. అత[illegible] వెనకే మిగతా వాళ్ల గుర్రాలు పరుగందుకున్నాయి.

పింకీ గుర్రం వేగంగా గేలప్ చేస్తూ ముందుకు దూసుకుపోతోంది. మిగతా వాళ్లు ఎంత ప్రయత్నించినా ఆమె వేగాన్ని అందుకో లేకపోయారు. చూస్తుండగానే వంతెన వచ్చేసింది.

పింకీ వంతెన దగ్గర ఎంతమాత్రమూ ఆగలేదు. గుర్రాన్ని వంతెన మీదికి అదే వేగంతో పరిగెత్తించింది. మిగతా వాళ్ల గుర్రాలన్నీ వంతెన దగ్గరికొచ్చి ఆగిపోయాయి. ఈసారి వజ్రపాణి కంగారుపడ్డాడు.

"యువరాణీ! అంతవేగంగా వెళ్లొద్దు. ఆగండి" వెనకనుంచి అరిచాడు.

కానీ పింకీ అతని హెచ్చరిక వినిపించుకోలేదు. గుర్రం మీద శరవేగంగా ముందుకు అలాగే దూసుకెళ్లిపోయింది.

లోయ మీద వంతెన ప్రమాదకరంగా వూగుతోంది. అయినా ఆమె లెక్క చెయ్యలేదు. సరిగ్గా వంతెన మధ్యకొస్తూనే గుర్రం సడన్‌గా ఆగిపోయింది.

"గుడ్ హెవెన్స్! ఆ గుర్రం మళ్లీ బెదిరింది," దూరంగా వెనకనుంచి చూస్తున్న ప్రభు ఆందోళనగా అన్నాడు.

పింకీ చేతిలోని చాబుక్‌తో కసిగా గుర్రాన్ని బాదింది. ఆ మరుక్షణం గుర్రం రెండు కాళ్ల మీదా పైకిలేచి బిగ్గరగా సకిలించింది. పింకీ చాబుక్‌తో మరోసారి కొట్టింది. గుర్రం అదుపులోకి రాలేదు సరికదా భయంకరంగా సకిలిస్తూ అక్కడికక్కడే గుండ్రంగా తిరగసాగింది. వంతెన మరింతగా వూగిపోతోంది. పింకీ చాబుక్‌తో దాన్నలా బాదుతూనే వుంది.

టెన్షన్‌తో ఆదృశ్యం చూస్తున్న వాళ్లందరి గుండెలూ వేగంగా కొట్టుకోనారంభించాయి. ఏ క్షణంలోనైనా ఆ గుర్రం పింకీని వంతెన మీద నుంచి లోయలోకి విసిరికొట్టేలా వుంది.

ప్రభు ఇక చూడలేకపోయాడు. కుప్పించి తన గుర్రం మీద నుంచి కిందికి దూకెయ్యబోతూ ఆగిపోయాడు. ఆశ్చర్యంతో అతని కళ్లు హఠాత్తుగా పెద్దవయ్యాయి.

"లుక్! ఎగ్జైటింగ్‌గా అరిచాడు జూడా"

అందరూ నిశ్చేష్టులై చూస్తున్నారు.

అందరూ చూస్తుండగానే ఒక వజ్రకాయుడు వంతెన కిందనుంచి సర్కస్ చేస్తూ

ఇంతవరకూ సాగినకథ -: 33 విశ్వధరవర్మకు తండ్రి అనంతరం మిగిలిన బీడుభూమిలో దొరికిన అపురూప వజ్రాన్ని అతని దాయాది అయిన వజ్రపాణి చేజిక్కించుకుంటాడు. మణిపురం కొండల్లో వున్న వజ్రపాణి హవేలీలోకి యువరాణి జ్యోతిర్మయీదేవిగా ప్రభుతో కలిసి ప్రవేశించిన పింకీ సూర్యనేత్రం కోసం వెతుకుతుంటుంది. ప్రేమపాశంలో చిక్కుకోవద్దని శక్తిధర్‌ని హెచ్చరిస్తాడు విశ్వధరవర్మ. హవేలీలో ఆతిథ్యం పొందుతున్న యువరాణిని వజ్రపాణి మైలమ్మ వద్దకు తీసుకువెళ్తాడు. కాని ఆమె దర్శనం లభించదు. పింకీ వజ్రపాణి సామ్రాజ్యంలోని దిగుడుబావి చూసి గగుర్పాటు చెందింది. నక్షత్ర ధూళి చూసి మైమరచి వున్న పింకీపై వజ్రపాణి చేయివేస్తాడు. పింకీ మాటలతో గండం తప్పించుకుంటుంది.

పైకొచ్చి క్షణాల్లో వంతెన మీద ప్రత్యక్షమయ్యాడు. ఆ మరుక్షణం పింకీవైపు తారాజువ్వలా దూసుకపోనారంభించాడు.

"పులిరాజు!" ఉన్నట్టుండి అరిచాడు బైరాగి.

వజ్రపాణి అదిరిపడ్డాడు.

వాళ్లందరూ అలా నిశ్చేష్టులై చూస్తుండగానే శక్తిధర్ వంతెన మీద ప్రాణాలు సైతం లెక్కచెయ్యకుండా పరిగెత్తుతున్నాడు. తూగుటుయ్యాలలా వూగిపోతున్న ఆ వంతెన మీద ఏ మాత్రం బాలెన్స్ తప్పినా అగాధంలోకి పడిపోవడం ఖాయం.

పింకీ ఏం జరుగుతోందో అర్థం చేసుకునే లోపలే అతను ఎగిరి గుర్రం మీదికి దూకేశాడు. పింకీ చేతుల్లోంచి కళ్లేలు లాక్కుని ఒక చేత్తో ఆమెను పడిపోకుండా పట్టుకొని గుర్రాన్ని అదుపులోకి తేవడానికి ప్రయత్నించసాగాడు.

పింకీ కొద్ది క్షణాలు వుక్కిరిబిక్కిరైపోయింది. అంతలోనే తనని ఒడిసిపట్టుకున్న ఆ చేతి స్పర్శ ఆమె శరీరంలోని అణు వణువు గుర్తుపట్టగలిగింది. ఆ మరుక్షణం ఆశ్చర్యానందాలతో ఆమె మొహం వెలిగిపోయింది.

"శక్తిధర్!"

"యూఫూల్! ఇలా గుర్రం మీద వంతెన మీదికి రావల్సింది కాదు" పళ్ల బిగువున కోపంగా అన్నాడతను.

"నువ్వొచ్చేశావుగా శక్తిధర్! ఇక నా ప్రాణాలు పోయినా ఫర్వాలేదు" అంటూ ఆమె సంతోషంగా అతని చేతుల్లో ఒదిగిపోయింది.

అతను ఆమె కాంప్లిమెంట్ స్వీకరించగలిగే స్థితిలో లేదు. గుర్రం ఇంకా వంతెన





మధ్యలో గింగిరాలు తిరుగుతూనే వుంది. శక్తిధర్ పళ్లబిగువున దాన్ని అదుపులోకి తేవడానికి సర్వశక్తులూ వినియోగిస్తున్నాడు. క్షణాలు దొర్లిపోతున్నాయి. దూరం నుంచి అందరూ అతని వైపు నిశ్చేష్టులై చూస్తున్నారు. అతనెలా అక్కడ ప్రత్యక్షం కాగలిగాడో అందులో ఒక్కరికి కూడా అంతుపట్టడం లేదు.

క్షణాలు గడిచే కొద్దీ గుర్రం నెమ్మదిగా అతనికి లొంగిపోసాగింది. ఉన్నట్టుండి తుఫాను వెలిసినట్టయ్యింది. గుర్రం పూర్తిగా అదుపులోకొచ్చి ప్రశాంతంగా వంతెన మీద నిలబడింది.

శక్తిధర్ కొద్దిక్షణాలు ఆప్యాయంగా దాని మెడనిమిరి ముందు పోనిచ్చాడు. చూస్తుండగానే ఆ గుర్రం వంతెన దాటేసి అడివిలోకి దూసుకుంటూ వెళ్లి కళ్లకు కనిపించకుండా అదృశ్యమైపోయింది.

ఊహించని ఆ సంఘటనకు షాక్ తిన్న వాళ్లలా అది చూస్తున్న వాళ్లందరూ ఒకరి మొహాలొకరు చూసుకున్నారు.

ఆ తర్వాత నెమ్మదిగా ఆ గుర్రం అదృశ్యమైపోయిన దిశగా కళ్ళప్పగించి చూస్తుండిపోయారు.

వజ్రపాణి కాలుగాలిన పిల్లిలా తన హావేలీలో పచార్లు చేస్తున్నాడు. అతని ఎదురుగా ప్రభు, జూడా, డేవిడ్ కూర్చొని వున్నారు. ప్రభు కళ్ళలో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. వజ్రపాణి పచార్లు చేస్తూనే రిస్ట్ వాచ్ చూసుకుని కోపంగా కాలునేలకేసి కొట్టాడు.

"ఈ బైరాగి ఎంతకీ రాడేం?" తనలో తనే కోపంగా గొణుక్కున్నాడు.

అప్పటి వరకూ ఎంతో సహనంతో కూర్చున్న ప్రభు ఇక టెన్షన్ భరించలేక చటుక్కున లేచి కూర్చున్నాడు.

"ఆ పులిరాజు మా యువరాణిని ఎక్కడికి తీసుకెళ్లాడో తెలుసుకోవడం మీ వాళ్లకు చాతగాకపోతే అడివిలోకి నేను వెళ్తాను" అన్నాడు దూకుడుగా.

వజ్రపాణి అతనికేసి మొదట చిరాగ్గా చూసి కోపంగా ఏదో అనబోతూ తనని తాను అదుపులో పెట్టుకుంటూ సౌమ్యంగా అన్నాడు-

"మిస్టర్ ప్రభు! ఈ అడివిలో మా వాళ్ళేమీ చెయ్యలేకపోతే మీరూ ఏమీ చెయ్యలేరు. అంతేకాక ఈ ప్రాంతానికి మీరు పూర్తిగా కొత్త. యువరాణి నా అతిథి. ఆమె పట్ల మీకెంత బాధ్యత వుందో నాకం తకంటే రెట్టింపు బాధ్యత వుంది. ఆ విషయం మర్చిపోకండి. కూర్చోండి"

ప్రభు ఏదో అనబోతూ ఆగిపోయి నెమ్మదిగా తన కూర్చీలో కూర్చుండిపోయాడు. అతని మొహంలో ఆందోళన మాత్రం చెరిగిపోలేదు. వజ్రపాణి మళ్ళీ పచార్లు చెయ్యడం ప్రారంభించాడు. అంతలో బైరాగి అక్కడికి కుంటుకుంటూ రావడంతో ప్రభు తన కుర్చీలోంచి చివాల్న లేచి నిలబడ్డాడు. వజ్రపాణి ఒక్కంగలో బైరాగిని సమీపించాడు. బైరాగి అతన్ని చూస్తునే పెదవి విరిచాడు.

"లాభం లేదు బాస్! మనవాళ్ళు అడివంతా వెతికారు. పులిరాజు కానీ యువరాణి కానీ అయిపులేరు. వాళ్ళు అడివిలో లేరని తేలిపోయింది" అన్నాడు తలవంచుకుని.

వజ్రపాణి ఒక్కసారిగా కోపంతో వూగిపోయాడు.

"డామిట్! అడివిలో లేకపోతే ఎక్కడికెళ్ళారు? ఆకాశంలోకి ఎగిరిపోయారా? భూమిలో దాగిపోయారా? ఏమయ్యారు? గుర్రపుడెక్కల గుర్తులు కనిపించలేదా?" అరిచాడు.

"కనిపించాయి బాస్! వాటి ఆధారంగా మనవాళ్ళు చాలా దూరం వెళ్ళారు కూడా! కానీ...."

"ఊ, కానీ?"

"గుర్రం మాత్రం కనిపించింది. వాళ్ళ జాడలేదు"

వజ్రపాణి ఆశ్చర్యానికంతులేదు.

"గుర్రం మాత్రం దొరికిందా? మనుషులే మైపోయారు?"

"అదే తెలియలేదు బాస్! గూడేల్లో ప్రజలు చెబుతున్న కథ ప్రకారం పులిరాజు తన ఇష్టప్రకారం ప్రత్యక్షమౌతాడు, తన ఇష్టప్రకారం అదృశ్యమైపోతాడు."

"నాన్సెన్స్! ఇష్టప్రకారం ప్రత్యక్షం కావడానికీ, అదృశ్యం కావడానికీ వాడేమైనా దేవుడా? వంతెన మీద పరిగెడుతున్నప్పుడు వాడ్ని స్పష్టంగా చూశాను. వాడు మనిషే! అందులోసందేహం లేదు. వెతకండి వాడా అడివిలోనే ఎక్కడో యువరాణిని దాచి వుంటాడు. ఇంకా ఎక్కువ మంది మనుషుల్ని పంపించండి. అడివంతా వలవేసి గాలించండి" ఆజ్ఞాపించాడు వజ్రపాణి.

"నేను చెప్పే మాట కూడా కాస్తవింటారా?" మధ్యలో అన్నాడు ప్రభు. వజ్రపాణి గిరుక్కున అతనికేసి తిరిగి ప్రశ్నార్థకంగా చూశాడు.

ప్రభు గబగబా తన మనసులోని మాట చెప్పాడు-

"వాళ్ళని వెతకడం కోసం ఎక్కువ మంది అడివిలోకి వెళ్తే యువరాణికి ప్రమాదం జరగవచ్చు. ఎక్కువ మంది వెళ్తే ఆ పులిరాజుకి తనెవరో పట్టుకోవడానికొచ్చారన్న భయం కలుగుతుంది. ఆ భయంలో యువరాణికి హాని తలపెట్టవచ్చు."

వజ్రపాణి కొద్ది క్షణాలు ఆలోచించాడు.

"యుఆర్ రైట్! మీరు చెప్పింది నిజమే. అయితే మనమిప్పుడు ఏం చెయ్యా

లని మీ వుద్దేశం?" అడిగాడు.

"నా అభిప్రాయం ప్రకారం కొద్దిమంది మనుషుల్ని వెంట తీసుకుని మనమే అడివి లోకి వెళ్ళడం మంచిది."

బైరాగి లాభంలేదన్నట్టు తల అడ్డంగా వూపాడు.

"కొద్ది మంది వెళ్ళడం వల్ల లాభం వుండదు. అడివి చాలా పెద్దది. కొద్ది మందిమి మాత్రమే వెళ్తే అడివంతా తిరిగి గాలించడం అసాధ్యం"

వజ్రపాణి ఆగమన్నట్టుగా చెయ్యిపైకె త్తాడు.

"ప్రభు చెప్పిన మాట బావుంది. కొద్ది మంది వెళ్ళడమే మంచిది. అదీ మనమే వెళ్ళడం ఇంకా మంచిది. వాళ్ళిద్దరూ ఖచ్చితంగా ఎక్కడున్నారో తెలుసుకునేందుకు మార్గం వుంది" అన్నాడు.

ప్రభు ఆశగా చూశాడు.

వజ్రపాణి ఓసారి అందరి వైపూ చూసి తలవూపాడు.

"మీరు నాతో రండి," అంటూ చర చరా ముందుకు వెళ్ళిపోయాడు.

ప్రభు అతని వైపు వింతగా చూసి మారుమాట్లాడకుండా అనుసరించాడు.

*** *** *** *** ***

నగ్నదేవత మైలమ్మ ఆ హాల్లో ముగ్గువేసి తను మధ్యలో కూర్చుంది. వజ్రపాణి ఆమె ఎదురుగా నేల మీద కూర్చుని భక్తిగా చూస్తు న్నాడు. ప్రభు కళ్ళు మైలమ్మను సూటిగా చూడలేకపోతున్నాయి. ఆమెను చూస్తుంటే అతనికా రాత్రి ఆమె బొద్దింకను నమిలి మింగె య్యడం గుర్తుకొచ్చి వళ్ళు జలదరించింది.

కళ్ళు మూసుకుని తనలో తనే మంత్ర జపం చేస్తున్న మైలమ్మ హఠాత్తుగా కళ్ళు తెరిచింది.

"నీ ఇంటికి అతిథిగా వచ్చిన యువ రాణి ఇప్పుడు ఎక్కడుందో అంజనం వేసి చెప్పమంటావు, అంతేనా?"

వజ్రపాణి మహాభక్తితో ఆమెకు రెండు చేతులూ జోడించాడు.

"నగ్నదేవతా! నీకు సర్వమూ తెలుసు," అన్నాడు.

మైలమ్మ ఎడమ చేతిలో వున్న పుర్రె పైకెత్తి కుడిచేతిలో వున్న దండంతో దాని చుట్టూ తిప్పుతూ తనలో తనే ఏవో మంత్రాలు చదివి, "కంకాళరాజా! నా భక్తుడి కోరిక తీర్చు. యువరాణి ఎక్కడుందో చూపించు," కఠోరమైన కంఠస్వరంతో బిగ్గరగా ఆజ్ఞాపిం చింది. ఆ మరుక్షణం ఆమె కళ్ళు పెద్దవి కానారంభించాయి. ఆ పుర్రెలో తనకేమైనా కనిపిస్తుందేమోనని ప్రభు చూడ్డానికి ప్రయ త్నించాడు. అయితే అతనికేమీ కనిపించలేదు. ఆశ్చర్యంతో నగ్నదేవత మొహంలోకి చూస్తూ కూర్చున్నాడు. నగ్నదేవత మొహం క్షణ


వజ్రసంకల్పం

క్షణానికి గంభీరంగా మారిపోయి మరింత భయంకరంగా కనిపించసాగింది. వజ్రపాణి వళ్లంతా చెవులు చేసుకుని ఆమె చెప్ప బోయే మాటకోసం ఎదురు చూస్తున్నాడు. నగ్నదేవత చాలాసేపు అలా పుర్రెకేసే కళ్ళ ప్పగించి చూస్తూ వుండిపోయింది. నెమ్మదిగా ఆమె పెదవులు కదిలాయి.

"అడివికి ఉత్తరాన సూటిగా వెళ్తే పర్వత శిఖరాల మధ్య యువరాణి క్షేమంగా వుంది," వజ్రపాణికేసి చూస్తూ అందామె.

ప్రభు వజ్రపాణి ఏమంటాడోనని తనూ, అతనికేసి తిరిగాడు. వజ్రపాణి మొహంలో ఆశ్చర్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.

"కానీ, నగ్నదేవతా! ఆ పులిరాజు అంత దూరం యువరాణిని తీసుకెళ్ళగలిగాడంటే



నమ్మశక్యం కావడంలేదు. అడివిలోనె ఎక్క డైనా........"

మైలమ్మ హఠాత్తుగా మహోగ్రరూపం దాల్చి వజ్రపాణి కేసి చూసింది.

"నా మాటనే శంకిస్తున్నావురా? కంకా ళరాజు చెప్పింది కాదన్నావంటే అంధుడి వైపోతావ్. జాగ్రత్త! అడివికి ఉత్తర దిశగా సూటిగా వెళ్ళు. యువరాణి క్షేమంగా వుండ డమేకాదు. తనంతటతానే వచ్చి నిన్ను కలు సుకుంటుంది."

వజ్రపాణి తక్షణం ఆమెకూ ఆమె చేతిలో వున్న పుర్రెకూ రెండు చేతులూ జోడించి నమస్కరించాడు.

"క్షమించు నగ్నదేవతా! నువ్వు చెప్పి నట్టే చేస్తాను."

" వెళ్ళిరారా!" కంకాళరాజు చెప్పింది ఎన్నటికీ అబద్ధం కాదు. వెళ్లిరా!"

వజ్రపాణి మరోసారి ఆమెకు నమ స్కరించి లేచి నిలబడ్డాడు. అతనితోపాటు ప్రభు కూడా లేచి మైలమ్మకు నమస్క రిస్తూ ఆమె కళ్ళలోకి చూసి వులిక్కిపడ్డాడు. మైలమ్మ కళ్ళు ప్రత్యేకంగా అతన్నే భయం కరంగా చూస్తున్నాయి. ఆమె ఎందుకలా తనని కళ్ళప్పగించి చూస్తోందో అతనికి అర్థం కాలేదు. ఆ కళ్ళలోకి చూడ్డానికి భయం వేసింది. వళ్లంతా కంపరం పుట్టుకొచ్చింది.

ఆమె కళ్ళలోకి చూడలేక గిరుక్కున వెనక్కి తిరిగి ఆ హాల్లోంచి బయటికొచ్చే శాడు.

నగ్నదేవత పెదవులమీద భయంకరమైన నవ్వు తాండవించింది.

పింకీ నెమ్మదిగా కళ్ళు తెరిచి చూసింది. ఆకాశంలో నక్షత్రాలు మిలమిలా మెరుస్తు న్నాయి. వెన్నెల పిండారబోసినట్టుగా వుంది. దూరంగా ఎత్తైనకొండ శిఖరం చాటునుంచి చందమామ నెమ్మదిగా పైకొస్తున్నాడు.

పింకీ చటుక్కున లేచి కూర్చుంది. తనో బ్రహ్మాండమైన కొండరాయి మీద పడుకుని వుంది. తనెక్కడుందో, అసలక్కడికెలా రాగ లిగిందో ఆమెకు చప్పున గుర్తుకు రాలేదు. క్రమంగా అంతా గుర్తుకొచ్చింది. అంతా ఏదో కలలా వుంది. కలే అయితే తనిక్కడెందు కుంది? కానీ అదంతా నిజమేననుకోవడం మాత్రం ఎలా? ఆమె నెమ్మదిగా బండరాయి మీద వెనక్కి వాలిపోయి దూరంగా మబ్బు లతో దోబూచులాడుకుంటున్న చందమామని చూస్తూ జరిగిందంతా మరోసారి గుర్తుకు తెచ్చుకోసాగింది.

వజ్రపాణి తనకు నక్షత్రధూళి పడే ప్రదేశం చూపించడానికి సొరంగ మార్గం గుండా తీసుకెళ్లాడు. అక్కడ తనా నక్ష త్రధూళిని ఆశ్చర్యంతో చూస్తుండగానే వజ్ర పాణి చేతులు తన నడుమును చుట్టేశాయి. అతడి అనుచిత ప్రవర్తన గుర్తుకురాగానే ఆమె మొహం కోపంతో అప్పటికప్పుడే ఎర్రగా కంది పోయింది. వజ్రపాణి తనతో సవ్యంగా ప్రవర్తి స్తాడని ఆమె ఎప్పుడూ అనుకోలేదు. ఒకవేళ అతనలా ప్రవర్తిస్తే తప్పించుకోవడానికి ఏం చెయ్యాలో సవాలక్ష మార్గాలు ఆలోచించు కునే వచ్చింది. అయినా తీరా అతను తన అసహ్యాకరమైన నైజం బయటపెట్టే సమయా నికి అందరాడపిల్లల్లాగే పూర్తిగా అప్‌సెట్ అయిపోయింది.

అసలు స్త్రీ మనసెప్పుడూ అంతేనేమో! తనకు ఇష్టంలేనివాడి చెయ్యి మీదపడితే కాల నాగులా లేచి అలాగే బుసకొడుతుందేమో!

అలా అప్‌సెట్ అయిపోవడంతో తనేం చేస్తోందో తనకే అర్థంకాలేదు. గుర్రం మీదె క్కగానే చాబుక్‌తో బలంగా కొట్టింది. అంత

వేగంతో ఆ గుర్రాన్ని వంతెన మధ్యకు తీసుకెళ్లిపోవడం ఎంత ప్రమాదకరమో ఆ క్షణంలో తనకు గుర్తుకురాలేదు. సరిగ్గా వంతెన మధ్య కొచ్చేసరికి గుర్రం ఎదురు తిరిగింది. కొంచెం ఆలస్యం జరిగివుంటే ఏం జరిగేదో తలచుకుంటేనే ఆమెకు వళ్ళు గగుర్పొడిచింది. అంతెత్తుమంచి ఆ లోయలోకి- మైగాడ్! ఎముకలు కూడా మిగిలివుండేవికావు.

అంతలోకే అదెలా జరిగిపోయిందో అర్థమే కాలేదు- రెండు బలమైన చేతులు గుర్రాన్ని అదుపులో పెట్టడానికి పెనుగులాడుతున్న తన చుట్టూ బలంగా బిగుసుకున్నాయి. పరిచితమైన స్పర్శ. మణిపురానికి బయలుదేరేముందు అనుకోకుండా పరిచయమై తనను పూర్తిగా తనకు కాకుండా చేసిన మనోహరస్పర్శ. తనకు తెలీకుండానే ఆ చేతుల మధ్య వాలిపోయింది. ఆ బలమైన చేతులే గుర్రాన్ని అదుపులోకి తెచ్చాయి. హఠాత్తుగా తన మనసంతా తేలిగ్గా అయిపోయి తన రక్షణ భారమంతా ఆ చేతులకు అప్పగించేసి తను హాయిగా కళ్ళు మూసుకుంది. అతను తన శక్తిధరేనని చూడవవసరం లేకుండానే మనసు చెబుతోంది. అతని బలమైన చేతులు తన చేతుల్లోంచి కళ్ళేలు లాగేసుకుని గుర్రాన్ని ముందుకు పరిగెత్తించడం వరకే తనకు గుర్తుంది. ఆ తర్వాత ఏం జరిగిందో తనకు ఎంత మాత్రమూ తెలియదు. ఏం జరుగుతున్నదో తెలియనంత తన్మయత్వంలో పడిపోయింది. ఏ మనిషైనా అంతటి తన్మయత్వంలో పడిపోగలడా? తల్చుకుంటే తనకే ఆశ్చర్యంగా వుంది. ఆ తన్మయత్వంలోనే నిద్రపోయిందేమో తెలీదు. కళ్ళుతెరిచి చూసే వేళకు ఈ బండరాయి మీద పడుకొనివుంది. అసలు జరిగిందంతా నిజమని ఇప్పటికీ అనిపించడం లేదు.

అకస్మాత్తుగా ఆమె వులిక్కిపడింది.

అవును, నిజమెలా అవుతుంది? అసలు ఎలా సాధ్యం? ఎక్కడి శక్తిధర్ ఎక్కడి మణిపురం అడవులు?

అంటే...! అంటే....!

ఆమె హృదయం అకస్మాత్తుగా ఆక్రోశించడం ప్రారంభించింది. కలా...! అదంతా కలేనా...?

అయితే...! అయితే...!

ఆమె బండరాయి మీద చటుక్కున లేచినిలబడి భయం భయంగా తన చుట్టూ చూసింది. మానవమాత్రుడనే వాడెవరూ కనిపించలేదు. కొద్దిక్షణాల క్రితం ఎంతో అపురూపంగా అద్భుతంగా కనిపించిన అక్కడి వాతావరణమంతా ఇప్పుడు భరించలేనంత భయంకరంగా కనిపిస్తోంది.

ఉన్నట్టుండి ఆమె చిగురుటాకులా కంపించిపోయింది. ఆ క్షణంలో సామాన్యమైన ఆడపిల్లగా మారిపోయింది. ఇప్పుడామె ఎన్నెన్నో విపత్కర పరిస్థితుల్ని ధైర్యంగా ఎదిరించడానికి శిక్షణపొందిన అమ్మాయికాదు. ఒక అబల! ఒక బలహీనమైన ఆడపిల్ల! నట్టడివిలో దారితప్పిపోయిన లేడిపిల్ల! ఆమె కళ్ళు భయవిహ్వలంగా చలిస్తున్నాయి.

"శక్తిధర్!" ఒక్కసారిగా గొంతుచించుకుంటూ బిగ్గరగా పిలిచిందామె- కాదు, అరిచింది. ఆ కొండలమధ్య ఆమె అరుపు పలుమార్లు ప్రతిధ్వనించి ఆమెకే భయంగొలిపింది.

"శక్తిధర్!" మరోసారి....! మరోసారి...! మరోసారి...! అలా వెర్రిదాన్లా ఎలుగెత్తి పిలుస్తూనే వుంది.

ఆ రాత్రివేళ ఆమె పిలుపు ఆ ఏకాంత ప్రదేశంలో ఆ పర్వతసానువుల మధ్య భయంకరంగా ప్రతిధ్వనిస్తూనే వుంది. ఆకాశంలో నక్షత్రాలు నివ్వెరపోయి చూస్తున్నాయి. చందమామకు భయమేసి మబ్బుచాటున దాక్కుంది. అరిచి అరిచి ఆమె గుండె అవిసిపోయింది. ఆమె పిలుపుకు ఎవరూ సమాధానమివ్వలేదు. ఆ నిర్మానుష్య ప్రదేశం ఆమెను మినహాయించి నిర్మానుష్యమే అయిపోయింది.

పింకీకి హఠాత్తుగా కాళ్ళలో శక్తి సన్నగిల్లుతున్నట్టుగా అనిపించింది. ఆ భయంకర ప్రదేశంలో తానొక్కతే ఒంటరిగా వుందన్న ఆలోచన ఆమెకు చాలా భయం కలిగించింది. అది ఒంటరితనంవల్ల కలిగిన భయం కాదు. శక్తిధర్ తన పక్కనలేడన్న..., తను ఎలుగెత్తి పిలవగానే రాలేదన్న నిరాశలోంచి ఉద్భవించిన నిస్సహాయత్వం అది.

ఆమె క్రమంగా బండరాయిమీద కూలబడిపోయి బోర్లా పడుకుని చేతుల్లో మొహందాచుకుని ఏడవసాగింది. ఆకాశంలో నక్షత్రాలు ఇంకా నివ్వెరపోయి చూస్తూనే వున్నాయి. చందమామ నెమ్మదిగా మబ్బుచాటునుంచి బయటికొచ్చి నిస్సహాయంగా ఏడుస్తున్న పింకీకేసి జాలిగా చూసింది.

అకస్మాత్తుగా ఏదో అలికిడి!

ఎవరివో పాదాలు తనకేసి నడిచివస్తున్న భ్రాంతి... కాదుకాదు, భ్రాంతికాదు వాస్తవం!

ఆమె చప్పున చేతుల్లోంచి మొహంపైకెత్తి చూసింది.

ఎదురుగా ఒకవ్యక్తి నిటారుగా నిలబడి వున్నాడు. చందమామ అతని వజ్రకాయం వెనక దాగిపోవడంతో అతనిరూపం ఆమెకు స్పష్టంగా కనిపించలేదు.

ఆమె చప్పున లేచికూర్చుని ఆ వజ్రకాయుడికేసి నమ్మశక్యం కానట్టుగా చూసింది.

ఆమె గుండె లయతప్పి స్పందించసాగింది.

(ఇంకావుంది)

టైర్ల వల్ల కాలుష్యం

స్వచ్ఛమైన వాతావరణాన్ని కొన్ని రకాల వాయువులు కలుషితం చేస్తాయనటానికి నిదర్శనం ఉత్తర అమెరికా దేశాలే.

కెనడా, అమెరికా దేశాల్లో సర్వ సాధారణమై పోయిన అగ్నిప్రమాదాల్లో టైర్ల కంపెనీలు నష్టపోతున్నాయట. ఇటీవల కెనడాలో పాత టైర్లు నిల్వచేసే డిపోకు నిప్పంటుకుని భారీయెత్తున టైర్లు దగ్ధమయ్యాయి. దీనిమూలంగా వెలువడిన నల్లటివాయువులు వాతావరణంలో కలిసి నీటిని కూడా కలుషితం చేస్తున్నాయి. విమానాల ద్వారా అగ్నిమాపక దళాలు చేసిన ప్రయత్నం ఫలించలేదు సరికదా కొన్ని మాసాలు ఈ విధంగానే తగులబడుతుంటుందని అక్కడివారు చెప్తున్నారు. తగలబడటం జానే వుంది. దానివల్ల వెలువడిన లక్ష గ్యాలన్ల నల్లటి ఆయిల్ వరదగోదారిలా పారుతోందట. ఈ అగ్ని ప్రమాదాలకు అంతు లేకుండా పోతోంది. పాత టైర్లు కరిగించి కొత్త టైర్లు ఉత్పత్తి చేసే ప్రక్రియ ఒక్క అమెరికాకే తెలుసు. గోదారిలా పారుతున్న అయిల్‌ను అమెరికాకు పంపే అయిడియా కెనడాకు వచ్చి వుంటే బాగుండేది.

'తొలి' కార్టూన్ 'శ్రేష్ఠి'
రామారావు

తెలుగువారికి పత్రికాముఖంగా సుపరిచితుడైన తొలి కార్టూనిస్టు తలిసెట్టి రామారావు. ఆంధ్రపత్రిక ఉగాది సంచికలలో అసంఖ్యాకంగా వ్యంగ్య చిత్రాలు వేశాడాయన. మన ప్రబంధాల్లో మహాకవులు వర్ణించిన అతి లోక సుందరిని, వారి మాటల్లోనే చిత్రిస్తే ఎలా వుంటుందో ఓ కార్టూన్‌లో చూపించాడు.


చంద్రబింబంలా గుండ్రని మొహం, పెదాలకు బదులుగా దొండపళ్ళు, మెడ వుండాల్సిన చోట శంఖం, కళ్ళకు బదులు చేపలు... ఇలా వేసి కడుపుబ్బ నవ్వించే కార్టూన్ సృష్టించాడు. ఇందులో కేవలం హాస్యమే కాదు- ఆయా ప్రబంధ కవుల్ని ఆటలు పట్టించగల వ్యంగ్యమూ వుంది. తలిశెట్టి రామారావు విరివిగా కార్టూన్లు వేసింది 1930 ప్రాంతాల్లో.

తెలుగువారిలో తలిశెట్టి తర్వాత అంతకన్నా బాగా వ్యంగ్య చిత్రాలు వేసిన వారు విశ్వాత్ముల నరసింహమూర్తిగారు. వీరు కార్టూన్లే కాక కార్టూన్ కథలు- బొమ్మల కథలు కూడా వేశారు. అంతేకాదు... బొమ్మలు (ఇల్లస్ట్రేషన్స్) గీయడంలోనూ వీరు సిద్ధహస్తులే. ఆంధ్రపత్రిక వీక్లీలో పంచతంత్ర గాథల్ని బొమ్మల కథలుగా వేస్తున్న రోజుల్లో అకాల మృత్యువువాత పడ్డారు. తర్వాత ఆ బొమ్మల కథను 'బాపు'గారు పూర్తి చేశారు.

విదేశీయులకున్న 'సెన్సాఫ్ హ్యూమర్' భారతీయులకి లేదనీ, అందుకే ఇక్కడి కార్టూనిస్టులకి అంత ఆదరణా- ప్రాముఖ్యతా లేదనీ కొందరి వాదం.

కానీ, నిజానికి విభిన్న రాజకీయ పార్టీలూ-భాషలూ- జాతులూ- కులాలూ- మతాలూ- ఆచారాలూ- అవలక్షణాలూ అన్నీ వున్న మన సమాజం కార్టూనిస్టులకు పెద్ద ప్రయోగశాలలాంటిది.

అయినా సంఖ్యలో తప్ప స్థాయిలో సగర్వంగా చెప్పుకోగల దశ ఇంకా రాలేదు. మనకిప్పుడు కార్టూనిస్టుల్లో (పేర్లు పేర్కొనక పోవడమే సమంజసం) తమదైన శైలి- పరిణతి కలిగినవాళ్ళు, వేళ్ల మీద లెక్కించగల సంఖ్యలో నే వున్నారు.



(ఒక ఆంగ్ల చిత్రము ననుసరించి)
కొందరు చిత్రకళ విమర్శకుల తీరుతెన్నులను ధ్వనింపజేస్తున్న ఈ కార్టూన్ ఆంధ్రుల తొలి కార్టూనిస్ట్ శ్రీ తలిశెట్టి రామారావుగారు గీచినది.

- భాగవతుల సుబ్రహ్మణ్యం

ఆది కార్టూనిస్టు - తలిసెట్టి

చిలిపి కుంచెను పట్టి
శ్రీకారమును చుట్టి
నవ్వించె తలిశెట్టి
ఓ కూనలమ్మా!

ఆది కార్టూనిస్టు
అనుచు తలచుచు ఫస్టు
కీర్తించుటే బెస్టు
ఓ కూనలమ్మా!

హాస్య చిత్రములందు
అతడు చేసిన విందు
ఇంకనూ తినుచుందు
ఓ కూనలమ్మా!

తలిశెట్టి తొలిసెట్టి
దండ మతనికి పెట్టి
ఇంద రెక్కిరి ఉట్టి
ఓ కూనలమ్మా!

అతని పిమ్మట వారు
అహ! పంచుకుంటారు.
కీర్తి లో పలపేరు
ఓ కూనలమ్మా!

"యస్. బ్రహ్మ" యా "వ. పా"
గీయ ఒక్కొక్క తఫా
ప్రతి మనిషి ఖేవఫా
ఓ కూనలమ్మా!

గుర్తేన? "కే. యస్సు"
గుర్తుంది ఓ యస్సు
అతడో? ఒయాసిస్సు
ఓ కూనలమ్మా!

చేట్లాను ఊమెన్ను
శ్రీ భరుండ రవన్ను
తెలుగు ఫన్నీ మెన్ను
ఓ కూనలమ్మా!

అపుడు వచ్చిన బావు
హాస్య కళకే ప్రావు
నిజముగా కానోపు
ఓ కూనలమ్మా!

నాకు తెలిసిన వరకు
నవ్వు బొమ్మల సరుకు
ఇక మీదనూ దొరకు
ఓ కూనలమ్మా!

పెంజయినచో పువ్వు
రంజించితే నవ్వు
అనుభవించుమా నువ్వు
ఓ కూనలమ్మా!

- ఆరుద్ర

కానుగుచెట్టు




[illegible] దోసకాయ ఊరగాయ, గోగుకూర పచ్చడి, బఱ్ఱె పెరుగు, అంతే. అంతకంటే నక్కడ నేమి దొఱకును?

అవి పంచభక్ష్య పరమాన్నములు. ఇట్లను దినము వేళపాళ యనిలేక కొర్నిపాటి సుబ్బరాజు గారన్న ప్రదాన [illegible]ండిరి. అన్నము జొన్నయన్నము. విస్తరి బొడ్డు మేడియాకు విస్తరి. ఉప్పుఱాతియుప్పు. నీరు దిగుడుబావి [illegible]. ఇప్పటి మాటయా? దాదాపుగా నూఱేండ్ల క్రిందటి మాట.

[illegible] సంవత్సరములిట్లా బ్రాహ్మణు [illegible] పెంపర్చినాడు. మహానుభావుడు, నిర్గర్వుడు. నల్వురు మోయదగిన చొప్పమోపును తానే పొలము నుండి తలపై పెట్టుకుని తెచ్చి బఱ్ఱెలకు వేయును. వాని పాలు పాలికాపులచే పిదికింపక తానే పిదుకును. ఇంట నందఱకాతని భార్యయే వంట చేయును. వంటలక్కలు కాని నీళ్ల బ్రాహ్మణులుకాని వారికెవ్వరును లేరు. ఉంచుకొనవలసిన యావశ్యకతయు వారికి లేదు. తమ యింటి పని

కథల కాణాచి



పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు

అయ్యగారగా చిల్లపై సంతకములతో నప్పుల పాలు. ఇంతేకదా యిప్పటి సంసారముల సౌభాగ్యము! అతిథిపూజలేదు సరేకదా-పతివి స్తరిలో పచ్చడి మెతుకులయిన చేసిపెట్టిన దేది? వంట పొయ్యి వద్ద కూరుచుండ నెడల మొగము మెరుగు కరిగిపోవునప్పుడు మగని మొగాన నింక మొద్దులే కాని మఱి యేమున్నది? ప్రాసయతి మంజరీ ద్విప దలో నుండవచ్చునో లేదో తెలియునుగాని, పప్పుడికిన తరువాత నుప్పు వేయవలయునో- ఉడుకకముందు వేయవలయునో తెలియదు. ఉండలు, జిల్లేడు కాయలు కాకుండ అత్తెసరు వేయగల అమ్మగారు అన్నపూర్ణాదేవిగారు. వంట యింటిలోని ప్రాణాహుతులతోను బజా రులోని కారప్పూసతోను కాపురములెట్లో జరుగుచున్నవి. జరుగకమానునా? కాలచ క్రము నెవరడ్డగలరు? అయువుండగా నెవ రేమి చేయగలరు? మగల బ్రదుకులే యిట్లు దిగనాఱునప్పుడు మఱదుల బావల అత్తల బ్రదుఃకులడగవలయునా?

కాని యాహా! ఏమి దుర్గమ్మ! ధూపాటి సీమ నుండి వచ్చిన వాడొకడు. నల్లమల నుండి వచ్చినవాడొకడు. కోనసీమనుండి వచ్చిన వాడొకడు. పలనాటి సీమనుండి వచ్చినవా డొకడు. ఇట్లెందరో అతిధులైరాగా, వారి కందరకు బహుపరిశుభ్రముగా వండి, భర్తకు కుట్టి సిద్ధపరచియుంచిన యాకులలో వడ్డించి, వారు సంతుష్టిగ భుజించిన తరువాత తాను భుజించును. ఇట్లొక్క దినమా? ఒక్క మాసమా? ఒక సంవత్సరమా? ఆడుదాని పరిపూర్ణ సహాయ్యము లేకుండ బ్రహ్మదేవు డైన నన్న ప్రదానమాచరింపలేడు. అన్నప్రదాన పుణ్యమంతయు నంగనదే!

ఇక నీ యతిధులకు సాయంకాలమున మూడుగంటలగుట తోడనే- ఆనపగాయ దిన ములలో తంపటి వైచిన ఆనప గుగ్గిళ్లు-లే జొన్నకంకుల దినములలో నూచబియ్యము- మొక్కజొన్న పొత్తుల కాలములో మొక్క జొన్న పొత్తులు-ఇట్లు ఏయే కాలములో నేదివ చ్చునో- యది అల్పాహారముగ వారి యెదుట బెట్టి తాను చేగునపమంత గంటము చేతబు చ్చుకొని, తాటియాకులపై భాగవతమో హరి వంశమో మఱేదియో యాసుబ్బ రాజుగారు వ్రాసుకొనుచుండును. ఇట్లా తడెన్ని గ్రంధ ములో వ్రాసినాడు. కవీశ్వరు లాతనికి కన్నుల కట్టినట్లుందురు. తిక్కన సోమయాజి అర డుగుల పొడవగువాడని- గ్రద్దముక్కు కలవా డని- నడుముకట్టులో చురకత్తి కలవాడని-

నౌకరిచే చేయించుట వారు తప్పుగా భావించు చుండెడివారు. వచనాది కృత్యములును పై వారిచే కూలిపెట్టి చేయించిన యెడల నతిథి పూజాఫలము పరిపూర్ణముగ తమకు సిద్ధింప దేమోయని వారికి భయము. పాలు మాతిక లేక యొడలు దాచుకొనక భూత సంతుష్టి చేయుటయే పుణ్యకార్య మనినమ్మి వారట్లు చేసిరి.

మగనికి, తనకు తవ్వెడు బియ్యము కుత కుత లాడించుటకే యీ కాలపు కులకాంతల కోపిక లేదు. దొడ్డిలో దాసి, వీధి గుమ్మ ములో సేవకుడు. ఇంటిలో వంట లక్ష్మి- ఇంత పై బలగమున్న కానీ, ఆలుమగని కంటె ఎక్కువలేని యిద్దఱి కాపుర మీదినములలో గడ తేఱకుండ వున్నది. పంచపాళిలో నాఱ వైచిన బట్ట భటుని పాలు. పెరటిలో పాఱవైచిన తప్పెల దాసిపాలు. వడమటిం టిలోని పప్పునేయి సామాను బాపనక్క పాలు. అమ్మగారు పడుక టింటిలో ఔరంగ జేబు నవలను జదువుచు నావలింతలపాలు.

ఆంధ్రపత్రిక 1921, ఏప్రిల్ "ఉగాది"
సంచిక నుంచి

కాలిన ముొక్క_జీడిపప్పు రంగువాడని అతడా అతిథులతో చెప్పుచుండును. చేతిలోనున్న అనువ పప్పు ముందు కథలోనున్న కాలిన మొుక్క జీడిపప్పెక్కువ రుచింపకుండుటచే కాబోలు వారా మాటలను గణింపకుండెడి వారు. తిక్కన సోమయాజిగా రిట్లుండె నని మీకెట్లు తెలిసినదని ఆయన నెవ్వరూ అడగలేదు. అడిగిన యెడల కారణమాయ నకు మాత్రమేమి తెలియును? అట్లాయనకు దోచుటయే కారణము. పింగళి సూరన్నగా రికి ముందు దంతములలో నొకటి పొడుగని నొకటి పొట్టియని చెప్పను. ఆయనకు ఆలా గున కనబడుచుండగా నెవరు కాదనగలరు? ఒకనాడు తాను, తన భార్యయు పండుకొని యుండగా తాను "దురా! పోతరాజుగారెట్లుం దురని నీయభిప్రాయము"ని ఆమె నడిగెను. ఈ ప్రశ్న యామెకెందులకో బోధపడలేదు. "పొడుగుగాను సన్నముగానువుందురని నేనను కొందునని" ఆమె బదులు చెప్పెను. భర్త అడిగిన అడుగునుగాక! భార్యకీ ప్రత్యుత్తర మెందులకో అంతకంటె బోధపడదు. "ఆలా గున గాదుసుమీ. పొట్టిగానుండును. తగు మాత్రమైన బొజ్జ కలిగియుండును." అని భర్త బదులుచెప్పెను. ఔనని కాదని భార్య భర్త లట్లొక నిముషము సంభాషించుకొన్న మీదట భర్త- "నేనన్నమాటయే నిజమగునె డల- అదిగో- గోడబల్లమీద బెట్టిన మద్దెల యున్నదే, అది గణగణ మ్రోగును" అను సరికేదైన యెలుకదానిని కదల్చెనో మరేమైన జరిగెనో తెలియదు. కాని మద్దెల గణగణ మ్రోగెను. అంతనాతడు మహానందమునలేచి మద్దెలను క్రిందికి దింపి దానికి పూజలొ నర్చి, పోతరాజుగారి మద్దెలయని దానికి పేరిడి పోతరాజుగారి గజేంద్ర మోక్షాది గాథలలోని పద్యములన్నియు కీర్తనములుగా పాడుకొ నుచు మద్దెల వాయించుకొనుచుండెను. ఇది

కానుగు చెట్టు

జరిగి ఇరువదేండ్లు దాటినది. అల్పాహారకా లమునందీ కథ అతిథులకు ప్రతి దినమును చెప్పను. అట్లు కొంతసేపు చెప్పి-

క. "పలికెడిది భాగవతమట
పలికించెడివాడు రామభద్రుండట నే
బలికిన భవహరమగునట
పలికెద వేఱొండుగాథ పలుకగనేలా?"


అను పద్యమును చదివి "ఆహా! మహా నుభావుడు! ఎంత మృదులముగా-నెంత లలి తముగా- నెంత మనోహరముగా చెప్పినాడో! మా తండ్రి పోతరాజుగారిప్పుడెక్కడ నుండునో యని కన్నుల నీరు జలజల రాల్చుచుండును. ఊచబియ్యపు పదనుచే చొంగలు కార్చుచున్న భుక్తి ప్రియులకు పోతరాజుగారి కవిత్వమప్పుడు కావలయునా?

ఇట్లు కొంతకాలమత్యు చ్ఛ్రయముగా నా సంసారమునకు దినములు జరిగినవి. కాల మొుక్కరీతిగా గడచునా? వర్షములు వెనుక బడినవి. పంటలు తగ్గిపోయినవి. క్షామము తలసూపినది. అందువలన అతిథులు మఱింత వచ్చుచున్నారు. అందఱికి సంతుష్టిగా పెట్టు చునేయున్నాడు. అప్పులు చేసినాడు. పాటి పెరళ్ళమ్మినాడు. ఇల్లమ్మినాడు. ఇంటిలో పాత్రసామగ్రి నమ్మినాడు. కోటప్పకొండ మ్రొుక్కుతో సంబంధించిన తన యెడమ కాలి వెండికడియమమ్మినాడు. అమ్మగా మిగిలిన రెండుగేదెలు కూడ చచ్చిపోయినవి. ఇంటిలో నేమియులేదు. మిట్టమధ్యాహ్న మగుసరికి ద్దరతిథులు వచ్చినారు. ఇంటిలో అరసోలెడు గింజలు లేవు. అప్పుడు భార్య యొద్ద కాతడుపోయి యిప్పుడు వచ్చిన అతిథు లను పూజించుటెట్లు? - అని అడిగెను. పసుపు రాచిన దారమును మెడను గట్టుకొని మంగళసూత్రమిచ్చి "ఇది అమ్మి వారికి గావ లయు సామగ్రి తెండు, అమ్మాయి చల్ది అన్నము తినినది. మనమీదినమున భుజింపవ లదు. వారికి సాయంకాలము కాకుండ భోజ నముపెట్టి పిల్లను తీసికొని రాత్రి యెటకైన పోవుద" మని భార్య పలికెను. మంగళ సూత్ర మునకు రెండు వరాలు కాబోలు వచ్చినది. కొంత వ్యయపరచి ఆ అతిథులకు సంతుష్టిగా భోజనముపెట్టి శిష్టాన్నము కొంత సాయంకా లమున కూతురునకు పెట్టి, తాము తినక వారా రాత్రి యెవ్వరితోడను చెప్పకుండ వెడలి పోవ ప్రయత్నించిరి. కాని, యా యూరనున్న ఒక సంపన్నుడీ యంశమును కర్ణాకర్ణిగా విని ఆయన వద్ద కారాత్రి వచ్చి "సుబ్బరాజుగారూ! మీకు దుర్దినములు వచ్చినవి. దరిద్రతకంటె దుస్థితిలేదు. మిమ్ము నేను కనిపెట్టుదును. మీ రెక్కడికిని పోవలదని " చెప్పెను. "ఓ యబ్బ! దుష్టదినములు మాత్రము మమ్మేమి చేయగలవయ్యా? దరిద్రం పోతరాజుగారు పడ లేదా? ఆయనకంటె మే మెక్కువ వారమా? ధర్మబుద్ధిచే నొకరు నాకింత పెట్టగ నేను తినువాడనుగాను, పోతరాజుగారిని రక్షించిన యొంటిమెట్ట కోదండరామమూర్తి మమ్మేల రక్షింపకుండును? అడవులబట్టి పోవుదుము. నాయనా! పోతరాజుగారు "అడివి రక్షలేని అబలండు వర్ధిల్లు రక్షితుండు! మందిరమున చచ్చు"నని చెప్పినారు. మమ్మడ్డుపెట్టకుము. కాని నాదొక్క కోరిక యున్నది. యెవ్వ రైనా అతిథులు వచ్చునెడల నీవు వారిని చేతనగునంతవరకాదరించు చుండుము. అట్లు చేయునెడల పోతరాజుగారు సంతసింతురు అని చెప్పి యాతని పంపివైచి, ఇదివరకు తాను వ్రాసిన తాటాకు గ్రంథములన్నియు అటకమీద పదిలముగా దాచి, తాము వ్రాసిన పోతరాజు గారి భాగవతమును దేవతార్చనపు పెట్టెతో కూడా నంగవస్త్రమున చుట్టి తలపై బెట్టు కొని, పోతరాజుగారి మద్దెల వీపున గట్టుకొని, గంటము మొలలో పెట్టుకొని, కూతురునె త్తుకొని, భార్య చేయి పట్టుకొని-

కం. శ్రీకంఠ చాప ఖండన
పాకారి ప్రముఖ వినుత, భండనవిలస
త్కాకుత్స్థ వంశ మండన
రాకేందు యశో విశాల రామనృపాలా!
-అని పఠించుకొనుచు వెడలిపోయెను.

** ** ** ** **

అది మహమ్మదీయుల రాజ్యము. ఆ వూరి పేరేదో తెలియదు. జోడు గుఱ్ఱాల బండిమీద నబాబుగారు బయలుదేరి- "కాసు" తోట చూచి తిరుగనింటికి పోవుచున్నారు. ఆ దారిలో నొక బ్రాహ్మణుడు నిలువ బడి యున్నాడు. గుఱ్ఱపు బండి వచ్చుచు న్నది. "ఓయబ్బ! ఆపవయ్యా బండి! ఒకటే పరుగా?" అని బండివానికతడు కేకవైచెను. బండి ఆపక అతడు తోలుకొని పోవుచుండగా



నా బ్రాహ్మణుడు గుఱ్ఱపు కళ్లెములను పట్టుకొని బండినాపెను. గుఱ్ఱములు బెదురుచున్నవి. కాని వానిని కదలనీయకుండా నాతడు పట్టుకొని యున్నాడు. ముందు కొంతదూరం పోయిన తూరుపు సవాలు వెనుకకు దిరిగిరి. మరి కొందరు జనులు మూగిరి. నాబాబుగారు బండి దిగినారు. అతని యొద్దకాతడు వెళ్లి "మాయబ్బ! నీవేనటయ్యా! ఈ చుట్టుపట్ల పొలాలకంతకును రాజువు? సరే కాని, నాకేమైనా భత్యమేర్పాటుచేసి తాటాకు గ్రంధాలు వ్రాయింప రాదటయ్యా! నాకు జరుగుబాటుగను నుండును. నీకు ఖ్యాతిగాను నుండును. సుఖముగా కూరుచుండి వ్రాయుదును. నీ కచ్చేరిలోనికి నన్ను రానీయరని నిన్ను చూచుటకొరకు వచ్చినాను. ఎవరేమి చెప్పకొందురో వినవచ్చును. బండి నిమ్మళముగా దోలించుకొనరాదయ్యా" అని నబాబు గారితో ననియెను. బ్రతుకుతెరువు కొరకు ప్రభుని ప్రధమమున సందర్శించునప్పటి సంభాషణ మిట్లున్నది. పాపము! భటుత్వ మెరుగునా? ప్రభుత్వమెరుగునా? మన్నన యెరుగునా? మార్దవమెరుగునా? మర్యాద యెరుగునా? మాటతీరెరుగునా? అయ్యో! ఒట్టి జానపదుడు. రూపమున మోట. వస్త్రమున మోట, పలుకున మోట, వట్టి నిష్కల్మషుడు. అమాయకుడు. మనసున నొకటి, నోట నొకటి యున్నదా? శుద్ధ సత్యకాలపువాడు. ఋషి విగ్రహుడు. హరిహరీ! ఇప్పటి ఇంద్రజాల మహేంద్రజాల మహామహోపాధ్యాయులలోనివాడా? ఇప్పటి వారిలో కొందరు సత్యసంధులకు దక్క తరచుగా నెవ్వరినీ చూచినను నొసలు లెక్కింపు. నోరుగతింపు, మొగమెదుట నమస్కారములు, వెనుక తిరస్కారములు, పలుకు తేనెపట్టు, పిడికిలి కోతిపట్టు. పెదవిని మందహాసము, హృదయమున చంద్రహాసము, అతడిట్టివారిలో వాడా? తనకుపకారపు మాటయేదో యెరుగడు. మనసులో యేది సత్యమని తోచునో అది పైకి రావలసినదే! ఆ వచ్చుటలో నొకసాపులేదు. సంతనలేదు, నీటులేదు, మాటలేదు, ఒట్టి కర్రపడి కంకర రాతి పాకముతో రావలిసినదే! ఆతడనిన మాటలు వినినబాబుగారు కొంత నిశ్చేష్టితులై యూరకుండిరి. నాబాబుగారి వంటి వానిని సుబ్బరాజుగారెట్లు చూడలేదో, సుబ్బరాజుగారివంటి వానిని నాబాబుగారట్లు చూడలేదు. "మాయబ్బ! అదేమి చూపయ్యా!"

"కారే రాజులు రాజ్యముల్ గలుగవే-
గర్వోన్నతిం జెందరే
వారే రీ సిరిమూట కట్టుకొని పోవం
జాలరే
భూమిపై
చేరైనంగలదే శిబిప్రముఖులున్
బ్రీతిన్యశస్కాములై
యారే కోర్కులవారలన్ మరచిరే!
యిక్కాలమున్ భార్గవా!"

యని పోతరాజుగారు సెలవిచ్చిరయ్యా! అడుగక యుడుగక యఱువదేండ్ల కడిగినావయ్యా! నీ పొలాన్నియూ నాకూరకే యిచ్చినను నాకక్కరలేదు. ఏదో కొలువు చేయించుకోవయ్యా! ఎందులకింత యోజన? నీకిచ్చు భత్యము నాకేమియు నక్కఱలేదు. వింటివా? పూటకొక్క యతిధికన్నముపెట్టి మిగిలిన గంజితో నా కూతురును రక్షించుకొందును. నేను నా భార్యయు పస్తుండెదము. కాదేని కాయయో కసరో తిను చుందుము. మామాట కేమి?" అని బ్రాహ్మణుడు పలికెను. ఇంకను నబాబుగారు నిల్వ్రగుడ్లవైచుకొని చూచుచుండగా "నీతో నాకేమి పోవయ్యా రాజన్నప్పుడు పోతరాజుగారే రాజుగాని నీవెక్కడి రాజువయ్యా?"



యని యాతడు పోబోవుసరికి నబాబుగారు భటులకు కనుసన్నచేసిరో యేమోకాని నల్వురు భటులు సుబ్బరాజుగారిని సున్నములోని కెముక లేకుండా కొట్టిరి. సుబ్బరాజుగారు రామరామయనుచు నాదెబ్బలన్నియు నేమాత్రము తిరుగుబాటయిన లేకుండా కన్నయిన చిట్లించుకొనకుండా సహించెను. మఱియొక భటుడింతలో వచ్చి యాయన జన్నిదమును ద్రెంపబోవగ నాతని నెత్తిపై తన గంటము మొదటితో కొట్టెను. వాడు గిలగిలలాడుచు క్రిందపడిపోయెను. అంత సుబ్బరాజుగారు కారాగృహమందుంపబడిరి. నవాబుగారు తమ మహలునకు పోయిరి.

** ** ** **

స్ఫోటకపు వ్యాధులచే విషూచి వ్యాధులచే నా మహమ్మదీయ గ్రామమంతయు నిండియున్నది. జనులు కుప్పతిప్పలుగా చచ్చుచున్నారు. బండ్ల మీదవైచి శవములకు తీసికొని పోవుచున్నారు. సుబ్బరాజుగారి కారాగృహమునకొక్క నలువది బారల దూరములో నొక కానుగు చెట్టున్నది. అది వీధి ప్రక్కనున్నది దాని క్రిందనే దుర్గమ్మ యామె కూతురుతో నివసించుచున్నది. [illegible] కన్నము లేకపోయినను [illegible] పెండలమో తిని కాలక్షేపము చేయగలరు. కాని అయిదేండ్ల పిల్ల యట్లు బ్రదుకగలదా? ఆ పిల్లను సంరక్షించుట కామె యెచ్చటనైన దాస్యమున కొప్పకుని చేయవలయును గదా! ఎక్కడెక్కడ తిరిగినను పదుపాయమగు నౌకరి దొరకలేదు. తుదకొక్కయింట నెలకొక్కవరా జీతమున కొప్పకొని ఆయింటను స్ఫోటకము వ్యాధిచే బాధపడుచున్న యొక కాంత కుదయమునుండి సాయంకాలము వఱకుపచారము చేయుట కంగీకరించెను. మాస వేతనములో దీర్చుకొను పద్ధతి మీద నొక్క మాడ ముందుగా దీసికొని పిల్ల దానికి గావలయు సామగ్రి కొని కుండతో తెల్లవారక ముందే రవంత వండి, కూతురునకు బెట్టి దానిని తండ్రి కారాగార గృహము గుమ్మము వెలుపల విడిచి తాను సేవకు పోవుచుండును. ఇట్లు పదునైదు దినములు గడువకుండ నామె పిల్లకు జ్వరము వచ్చెను. పుచ్చుకున్న మూడకింకను రెండు దినముల సేవ బాకీ యున్నది. ఋణము తీర్చుకొనకుండ రాదనియు, ఉచితముగ నెవ్వరి సొమ్మును తీసికొన గూడదనియు నాజ్వరము తోడనే పిల్లను గారాగృహాంగణమున విడిచి సేవకు పోయి యాబాకీ తీర్చుకొని, యంతటినుండి రాజాలనని చెప్పెను. పిల్లకు స్ఫోటకము వచ్చినది. రెండేతాను లద్దు కట్టుకొని యా చెట్టు క్రిందనే వాని చాటున పిల్లను బెట్టుకొని కంటికి మంటికొక్క ధారగా నేడ్చుచుండును. తండ్రి, కారాగృహమందు భీష్మస్తవ రాజమును చదువుకొనుచుండును. ఇట్లుండగా పైట చాటున గుడ్డలలో పిల్లను పెట్టుకొని యెక్కనాడుద యమున దుర్గమ్మ కారాగృహము నొద్దకు వచ్చి పిల్లను తండ్రికి జూపి యేడ్చెను. ఉదయమయిదు గంటలకే యాపిల్ల మరణించెను. మృతి నొందిన తన కూతురును రోదనము చేయుచున్న భార్యను గాంచి, కన్నుల నుండి జారిన యిందుప గింజలంతటి రెండు బాష్పముల నట్టెత్రోచి వైచి- "ఓయబ్బ! ప్రపంచ మిట్టిదని యెవరెఱుగరు? తొందరపడకు. ఒంటిమెట్ట కోదండ రాముడిచ్చినాడు. ఆయనయే తీసికొన్నాడు, ఓయబ్బ! తన సొమ్ము తాను తీసికొనడేమి? పోతరాజు గారి మాట యందు నాకున్నట్లే నీకు ప్రమాణ బుద్ధియున్నది కావున చెప్పెదను.

"మచ్చిక వీరికెల్ల బహుమాత్రము-
చోద్యము! దేహి పుట్టుచుం

జిచ్చుచు నుండ జూచెదరు, చావక
మానెదు

వారి భంగివీ
చచ్చిన వారి కేడ్చెదరు చావున కొల్లక
దాగవచ్చునే?
మెచ్చుట బుట్టి నచ్చుటికి నేగుట
సైజము

ప్రాణికోటికిన్."

అందువలన నిప్పుడు మన యమ్మ వైకుం
ఠమున మన్నది. నేనెఱుగుదును, నాకు
రాత్రియే తెలిసినది!' అనెను. ఇంతలో
స్ఫోటకపు శవము నచ్చుటికి తీసికొని రాగూ
డదు. పోపోయని భటులామెను బెదిరించిరి.
ఆమె యేడ్చుచు "నాయనలారా! పోవుదును.
క్షమింపు"డని భర్త వంక తిరిగి ఎవ్వరికైన
నొకటంక మిచ్చిన గాని యీ పిల్లకు తరువాతి
కర్మము జరుగదు. నా యొద్ద నేమియు లేదు.
నేనే తీసికొనిపోయి నా చేతులతోనే యీ
పని చేయవలయునా?" అని గోలున నేడ్చుచు
తటాలున బోయెను. ఆమె యేడ్పు చూచి
భర్త గుండెలే కావు-బ్రహ్మాండ గోళమంతయు
గడగడ వణికి నట్లయ్యెను. నిజమైన యాపద
వచ్చినప్పుడు-అందులో మహా పతివ్రత కాపద-
ఆయాపద కన్న కడుపుతో చేరినప్పుడు- పునా
దులతో చెల్లగిల్లునట్లు- ప్రకృతి కంపించుననగా
నాశ్చర్యమేమి? అంత సుబ్బరాజుగారు-

"లావొక్కింతయులేదు,ధైర్యము విలో
లంబయ్యె-
బ్రాణంబులున్
ఠావుల్దప్పెను. మూర్ఛవచ్చె తనువున్
డస్సెన్
శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితఃపరం బెఱుగ మన్నిం
పందగుం దీనునిన్

కానుగ చెట్టు

['సాక్షి' పానుగంటి లక్ష్మీనరసింహా
రావుగారి యితర రచనల గొప్పతనాన్ని
మ్రింగివేసింది అంటారు విజ్ఞులు. కాని
వారెంతటి కథకులో అంతటి నాటక
రచయితలు! శ్రీ పానుగంటి వారి
లాంటి రచయితలు ఎప్పటికోగాని మళ్లీ
జన్మించరు. 1921లో వారు రాసిన
యీ కథ శిల్పంలో భాషలో గొప్పది.
మన కంట తడి పెట్టిస్తుంది - ఆలో
చింపజేసుంది - వర్ధమాన రచయితలకు
యిది ఒజ్జబంతి.] - ఎడిటర్

రావే యీశ్వర! కావవే వరద! సంరం
క్షించు
భద్రాత్మకా!"

యను పద్యమును జదువుకొని కొంత
శాంతపడి రామనామస్మరణ మొనర్చుచుం
డెను.

** ** ** **


సుబ్బరాజుగారి గంటపు దెబ్బతిని భటు
డిఱువది దినములు బాధపడి మరణించెను.
ఖూనీ, నేరము చేసినందులకు సుబ్బరాజుగా
రిని నబాబుగారింక శిక్షింపవలసి యున్నది.
విచారణ కొక్క దినమున నాయనను నవాబు
గారి కచ్చేరికి దీనికొని పోవుట కేర్పా
టయినది. వకీళ్లు కావలయునా? దస్తా
వేజులు కావలయునా? సాక్ష్యము కావల
యునా? నబాబు గారి యెదుటనే కాదా
నేరము జరిగినది. భీష్మైకాదశీ దినమున విచా
రణ జరుగనైయున్నది. ఆ యుదయము
ననే దేకుకొనుచు నాతని భార్య కారాగృహ
మునొద్దకు వచ్చి భర్తను గాంచి "నాకీ యుద
యమున నుండి వాంతులు భేదులగు చున్నవి.
నాతనుపీ సాయంకాలము వఱకు నిల్చునని
తోపదు. నడువలేక యిట్లు దేకుకొనుచు
వచ్చితిని. సర్వదా యనుగ్రహాయి ంవవఃే
యును." అనిలో మేట బడిన గొంతుతో
బలికెను. భార్యను గాంచి భర్త కొయ్య
బారెను. ఒక్క నిమునమునకు ప్రజ్ఞ గాంచి
చూచునరికి తన పాదముల నాయనశలా కల
నుండి యావలకు లాగి వానిని గన్నులందు
జేర్చుకొని-శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః-
యని భార్య యనుచున్నది. భర్తకు కంటి
వెంట నీటి చుక్కలేదు. భార్య కంతకంటే
లేదు. అతి శుష్కమైన వస్తువున కయిన
రసమున్నది. అతినీచమైన కార్యమునకైన
రసమున్నది. అగ్నిజ్వాలలకైన రసమున్నది.
కాని యతి దుఃఖమున రసములేదు. "మీ
పాద సన్నిధిని నాకు మరణింపవలయునని
యున్నది. కాని యీ వ్యాధి గల నన్నిక్కడ
కొంతసేపు నుండనీయరు. భటులు పొమ్మన
కుండనే స్వామీ వెడలిపోదును. నమస్కా
రము" అని యామె దేకుకొనుచు పోయెను.
ఆమె యేమనుకొనుచు పోయెనో యాయన
యేమనుకొనుచు గొట్టులో నుండెనో వారికే
తెలియదగినది. అంత-

కం. కలడందురు దీనుల యెడ
గలడందురుపరమయోగిగణములపాలన్.
గలడందు రన్ని దిశలను
గలడు కలండ నెడి వాడు కలడో లేడో.

యని చదువుకొనుచు నిట్లు కలిగిన సందే
హమును వెంటనే పరహరించుకొని -

కం. నీ పాద కమల సేవయు
నీ పాదార్చకులతోడి నెమ్మని తాంత
శ్రీపాద కమల సేవయు
దాపస మందార నాకు దయ సేయగదే.

యని ధ్యానించు కొనుచుండెను. ఇంతలో
విచారణ కొరకాయనను గచ్చేరికి తీసికొని
పోవు భటులు వచ్చిరి. వారాయనను దీసికొని
పోవుచుండగ "ఆ కానుగు చెట్టు క్రింద నన్నొ
కసారి నిలుపవయ్యా! నా భార్యను చూచి
వత్తు"నని వారిలో నొక్కని నాతడు కోరెను.
వారంగీకరింపక చెట్టు ప్రక్కనుండియే యాతని
దీసికొని పోవుచుండ దుర్గా! దుర్గా! యని
సింహగర్జనమున పిలిచెను. పలుకలేదు. ఆమె
మరణించెనని నిశ్చయపఱచుకొని కోదండ
రామ ప్రభూ యని యొక్క కేక వైచి "ఓ
కానుగు చెట్టా! నా దుర్గను, నా బిడ్డను
నేను పోషించుకొనలేని దినములలో నీవే నీడ
నిచ్చి వారిని పోషించితివి. దిక్కుమాలిన
దైన నా భార్య కళేబరము ప్రక్క నుండియే
దానిని జూడకుండ నేను బోవుచున్నాను. నీ



వట్టి దానవుకావు. నీవింక నామె యొద్దనే కనిపెట్టుకుని యున్నావు. నీవే నా కంటే ధన్యత కలదానవు. నీ కుత్తర జన్మమున మహోత్కృష్టమగు జన్మము సిద్ధించునుగాక!" యని నడచుచునే చెట్టును దీవించి కచ్చేరికి పోయెను. కచ్చేరిలో విచారణ యేమున్నది? "నీవు మా భటుని గంటముతో కొట్టి చంపితివి. నీకు మరణ శిక్ష యేల విధింపగూడదో చెప్పకొందువా?" యని నబాబు గారాయన నడిగిరి. "ఓ యబ్బ! గంటపు దెబ్బకే చచ్చి పోయినాడయ్యా! గట్టిగా కొట్టనే లేదయ్యా! మా యబ్బ! ఎన్ని గ్రంథములు వ్రాసిన గంటమయ్యా! ముందు జన్మమున వాడు మంచి కవియై పుట్టును. ఈడను మంచి మేలు పొందుటకే యాడకు పోయినాడని నమ్మవయ్యా! మఱి నన్నేదో చెప్పమంటి వెందుకు? నన్నడుగుటెందుకు? నీ యిష్టము వచ్చినట్లు చేసికోవయ్యా! అడిగి యడిగి నీవే మాత్రము చేయగలవయ్యా? ఫో ఫో" యని కచ్చేరీ నుండి పోవుటకు ప్రయత్నింప భటులాయనను బట్టుకొనిరి. ఇంత గర్వి. ఇంత పొగరుబోతు, నింత దుర్మార్గుడు లేడని యచ్చటి వారందరను కొనిరి. ప్రజల యభిప్రాయముల సౌష్ఠవము, సౌభాగ్యమునిది. ఈ యంశము నందేకాదు, అన్ని యంశము లందు గూడ నిట్టిదే, - అతని తల నఱుక వల యునని నబాబుగారు భటుల కాజ్ఞాపించెను. "ఓ యబ్బ! ఇంతే కద! ఈ మాత్రానికి నన్నీడకు పిలిపించుటెందుకయ్యా" యని యా బ్రాహ్మణుడు పలికెను. భటులా తనని వధ్య స్థానమునకు కొనిపోయిరి. తలారి కత్తి చేతబట్టుకొని యాతని మొగము గాంచి గడగడ వడకి నేనీ పనిని చేయజాలనని కత్తి నావల పాఱవైచెను. ఏల నఱుకలేవని నబాబుగారాతని నడుగ "అతని రూపము నాకేమో భయంకరముగా నున్నది. నా చేతులాడకున్న" వని యాతడు నబాబు గారి పాదములపై బడెను. "నీ వాతనిని నఱుకకుండ నెడల నిన్ను ముందు నఱికింతునని నబాబు గారాతని బెదిరించిరి. అంత నాతడేమి చేయగలడు? గడ గడ వడకుచు సుబ్బరాజుగారి కంఠమున బిస్మిల్లా యని కత్తి విసరెను. కంఠము తెగ లేదు. మఱియొక్కసారి చొరవ తెచ్చుకొని వైచెను. తెగలేదు. "ఓ యబ్బ! నీవలన గాదయ్యా! భాగవతము తలమీద నుండగా తల తెగుననియే యనుకొంటివయ్యా! నీ బొంద పడ! ఎక్కడనో యడవి మృగము లవలె నున్నావు. విను. నీవేమియు కష్టపడకుఁ. వెనుకకు విఱిచి కట్టిన నా చేతులు విప్పవయ్యా. భాగవతము తలమీది నుండి దింపుదును. తరువాత సులువుగా సుఖముగా నఱుకుదువు గాని ఎందు కింత యోజన" అని సుబ్బరాజుగారు పలికిరి. చేతులు విప్ప మని నబాబుగారు భటునకు సంజ్ఞ చేసిరి.

అంత సుబ్బరాజుగారు, కొర్నిపాడు ప్రయాణమునుండి యా నిమిషము వరకు తలమీదనే కట్టుకొని యుంచిన భాగవతమును దీసి, కన్నుల కద్దుకొని దూరముగా నుంచి దానికి ప్రదక్షిణ మొనర్చి సాష్టాంగ మాచరించి లేచి కోదండ రామ ప్రభూ! యని బ్రహ్మాండ కటాహ మదఱు నట్లొక్క కేక వైచి చాప చుట్టగా క్రిందబడి ప్రాణములు విడిచెను. కత్తితో భటుడింక నఱుకుట యెందుకు? అత డెట్లు మరణించెనో? యని యందఱ కాశ్చర్యముగా యున్నది. పరీక్షించి చూడగా నాతని నోటి నుండి రక్తమొలికినది. పిడుగు పడి నట్లు కోదండ రామప్రభూ యని యాతడు వైచిన కేకతో గొంతులోని రక్తనాళము తెగి యా రక్తపు చుక్కలు వాయు ద్వారమున బోవుటచే నూపిరి యాడక నిముసములో మరణ మాతనికి సిద్ధించినదని యటనున్న వైద్యుడు శాస్త్రీయ సమాధానమును చెప్పె, తన పాండిత్య మందఱకు తెలిసినదో లేదో యని యటు నిటు చూచెను. పరమాత్ముని యాజ్ఞ యయినది కావున ప్రాణములు దేహమును వదలిపోయినవని చెప్పగ నందఱకును దెలిసిన మాట.

సుబ్బరాజుగారు మరణించి రను మాట చెవిని బడగనే కన్నుల కేదైన కనబడెనో కడుపులో నేమైన గుబులు పుట్టెనో కాని గడ గడ వడకి బోరున నవాబు గారేడ్చిరి. వారి కంటె ముందుగానే కాబోలు వారి భటు లేడ్చిరి. అచ్చటి ప్రజలందఱు కంటె ముందుగా గాబోలు నేడ్చిరి. అందఱేడ్చు చున్నారు. ఎందుల కేడ్చు చున్నారో యెవ్వరు నెఱుంగరు? ఏది? ఆ సమయమున నెవ్వరికైన మతులున్నవా? చైతన్యములున్నవా? గోలుమన్న రోదనము తప్ప నంతకంటె నేమియు లేదు. అంతయు తీఱి: తరవాత నేడ్చిన లాభమేమి? సుబ్బరాజుగారి కథ విన్న వారికే కన్నులు చెమ్మ గిల్లవలసి యుండగ నాయన కథను జూచిన వారికి కడుపు చెఱువయ్యెననగ నాశ్చర్యమేమి? నవాబుగారేమో రామభక్తు డైనాడట. అగు గాక. రామ భక్తులెందఱు లేరు. వారిలో నాత డొకడు. సదా కోటి జంగాలలో నొక బోడి లింగము లెక్క యేమి? ఆర్యావర్త దేశమున నా రామచంద్రమూర్తి మహోత్కృ మెఱుంగని నరుడెవ్వడు? నరుని వఱ కెందుకు? కోతి నడుగు - కొండ ముచ్చు నడుగు - కాకి నడుగు - గ్రద్ద నడుగు. అంత వరకు గూడ నెందులకు? చెట్టు నడుగు - పుట్ట నడుగు - ఱాతి నడుగు - అప్ప నడుగు - దేశ మంతటను రామ నామము శత కోటి జిహ్వాలతో మారు మ్రోగు చున్నది. రాముడు లేని చోటేది? రాముని గూర్చి యొకా నొక డిట్లు పలికినాడు.

సీ.వీధి పురాణంపు వేదికపై నీవు,
పారాయణపు బీటపైని నీవు
దృశ్య ప్రబంధపు దెరల సందున నీవు,
మృతి వార్త శ్రుతిబడ్డ యెడను నీవు
గొల్ల సుద్దుల ఱేకు డొల్లలందున నీవు,
యక్ష గానపు జిందులందు నీవు
చండాలు భుజముపై మొండితంబుర నీవు,
తోలు బొమ్మల సంతగోల నీవు,
పడక గదుల గోడల నీవు భక్తహృదయ
రసనలను నీవు మాయవరతను నీవు -
సృష్టి నీమయమో? నీవు సృష్టిమయమొ?
యెట్లయిన నేమి? రామ! రక్షింపుమయ్య! ●


రిషీ రోషం



చాందినీ చిత్రం విజయవంతం కావటంలో తన హస్తం కూడా వున్నదంటున్న యాష్‌చోప్రా మీద రిషికపూర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడట.

తన తదుపరి చిత్రం 'లంహే'లో శ్రీదేవినే హీరోయిన్‌గా బుక్ చేశాడు గాని రిషికపూర్‌కి బదులుగా అనిల్‌కపూర్‌ని బుక్ చేయటం రిషి ఆగ్రహానికి మరింత ఆజ్యం పోసినట్లయ్యింది.

అయినప్పటికీ 'లంహే' చిత్ర ముహూర్తానికి రిషి హాజరయ్యాడట. రిషి ఆగ్రహాన్ని తగ్గించేందుకు యాష్‌చోప్రా వచ్చే సినిమాలో మళ్లీ నీకే ఛాన్సు యిస్తా, బాధపడవద్దని ఓదార్చాడట భుజం తట్టి.



లవ్ గేమ్



చల్లా సుబ్రహ్మణ్యం

(గత సంచిక తరువాయి)

నవ్య వేగంగా వెళ్లి ఆ కాయితాన్ని తీసి చదివింది.

"నవ్యా......."

ఈ రోజు జరిగిన సంఘటనలో నేను నిర్దోషినని నిన్ను నమ్మించలేనని తెలుసు నాకు. కనీసం అలా చెప్పే అవకాశం కూడా నాకివ్వవు నువ్వు. అందుకే ఈ ఉత్తరం రాస్తున్నాను. నేను నీ ముందు నిర్దోషిగా నిరూపించుకుని నిలబడే రోజు ఇంకెంతో దూరం లేదు. ప్లీజ్ అప్పటి వరకైనా-నా మీద సానుభూతి చూపించమనీ-నన్నర్థం చేసుకోమని అడగను. నా మీద నీకున్న ద్వేషాన్ని అలాగే ఉండనీ-కానీ-ఆద్వేషం పగలా మార్చుకుని-నీ జీవితాన్ని నాశనం చేసుకోవద్దు. ఏది ఏమయినా కొద్ది రోజుల్లో నా నిజాయితీని నేను నిరూపించుకుంటాను.

ఈ రాత్రి నా ముఖం చూస్తే-కోపంతో నీకు నిద్రపట్టదు. అందుకే మేడ మీద గదిలో పడుకుంటున్నాను-గుడ్ నైట్-

-స్వాగత్

కసిగా నలిపి మూలకు విసిరింది ఆ కాయితాన్ని.

సరిగ్గా అప్పుడు చూసిందామె-

నేల మీద టేబుల్ కింద నలిపి ఉండలా చుట్టిన మరో నీలి రంగు కాయితాన్ని. తటాలున అందుకుని-విప్పి చూసింది.

నలిగిన ఆ కాయితం మీద హడావుడిగా రాసినట్టు రెండే రెండు వాక్యాలు.

"రాత్రికి మేడ మీద గదిలో వెయిట్ చేస్తుంటాను. ప్లీజ్ తప్పకుండా వస్తావు కదూ- నీతో అర్జంటుగా మాట్లాడాలి-పద్మిని-"

ఒక్క క్షణం ఆమెకు తనేం చదివిందో అర్థం కాలేదు. పేపర్ మీదున్న అక్షరాల్ని ఆమె మెదడు రిసీవ్ చేసుకోవడానికి కొన్ని క్షణాలు పట్టింది.

ఆమె చేతులు సన్నగా వణుకుతున్నాయి. ఆమె నుదుటి మీద స్వేదం ధారలు కడుతోంది. పెదవులు కంపిస్తున్నాయి. కళ్లలో ఎరుపు జీర కనిపిస్తోంది.

అంతే-

ఈరాత్రి ఆ పద్మిని అనే దానితో గడపడానికి-తానో పెద్ద ఆదర్శ పురుషుడిలా తన కోసం త్యాగం చేసే త్యాగమూర్తిలా-ఉత్తరం రాసి పెట్టి-తనకు ఏ అనుమానం రాకుండా జాగ్రత్తపడి-మేడ మీద గదిలో దానితో కులుకుతున్నాడన్న మాట.

టాంక్ బండ్ మీద జరిగిన సన్నివేశానికి-

అతనింకా పశ్చాత్తాపంతో కుమిలిపోతూ తనను ఫేస్ చేయడానికి గిల్టీగా ఫీలయ్యి అలా తప్పుకున్నాడనుకుని అపార్థం చేసుకుందితను.

యస్-

అతని విషయంలో-అతని వ్యక్తిత్వాన్ని అంచనా వేయడంలో తానెప్పుడూ-తప్పులు చేస్తూనే వుంది.

లేకపోతే-టాంక్ బండ్ మీద కార్లో అతని జోకుల్ని తనెలా ఎంజాయ్ చేయగలిగింది?

ఆమె క్షణం కూడా ఆలస్యం చేయలేదు.

ఆ గదికి వెనుక వేపున్న తలుపు తీసింది. చీకటిగా వుంది. లైట్ వేయబోయి ఓ క్షణం ఆలోచించి ఆ ప్రయత్నం మానుకుని చీకట్లో లీలగా కనిపిస్తున్న మెట్లను చూసి-

నెమ్మదిగా నడుస్తూ తన అడుగుల చప్పుడు ఏ మాత్రం వినిపించకుండా జాగ్రత్త పడుతూ......

ఒక్కో మెట్టూ ఎక్కసాగింది.

సగం మెట్లెక్కాక-మేడ మీద గది-సగం కనిపిస్తోంది. వెంటిలేటర్ లోంచి లైటు వెలుగు కనిపిస్తోంది. తలుపులు తెరిచి వున్నాయి. ఊపిరి బిగబట్టి-అలాగే నడుస్తూ-గది ముందు తలుపు పక్కగా నిలబడింది.

లోపల్నుంచి మాటలు వినిపిస్తున్నాయి.

"అయితే నన్నేం చేయమంటావ్?" కర్కశంగా వినిపిస్తున్న స్వాగత్ కంఠం. రెండు క్షణాల నిశ్శబ్దం తర్వాత వినిపించిందామె కంఠం.

"అది కూడా నేనే చెప్పాలా స్వాగత్-నువ్వేం చేయాలో నేను చెప్పడానికేనా నన్నిలా అన్యాయం చేశావ్?"

"హాల్-ఎవర్నీ నేను అన్యాయం చేయలేదు. మరోసారి ఆ మాటంటే నేనేం చేస్తానో నాకే తెలీదు-"

"ఏం చేస్తావ్? చంపేస్తావా?" ఆమె కంఠంలో ఏదుపు జీర.

"ఆ మాత్రం భయం నా మీద ఉన్నం

ఇంతవరకూ సాగినకథ - 14: కొత్తగా పెళ్లయిన స్వాగత్‌కు భార్య నవ్య నుంచి ఊహించని వ్యతిరేకత ఎదురౌతుంది. తన స్నేహితురాలు శ్రీమతి సహాయంతో స్వాగత్‌ను విడిపించాలనుకుంటుంది నవ్య. శైలజతో స్వాగత్‌కు సంబంధం లేదని తెలుసుకున్న నవ్య ఇంటికి పార్టీకి వచ్చిన ఆఫీస్ స్టాఫ్ ముందు భర్తను అవమానించేందుకు విఫలయత్నం చేస్తుంది. నవ్యను తన దారికి తెచ్చుకునే విషయంలో మేనమామ భాగ్యరాజ్-స్వాగత్‌కు సహకరిస్తాడు. శ్రీమతి, నవ్య డిటెక్టివ్ కె.డి. రావుని కలుసుకుంటారు. భాగ్యరాజ్, భార్గవి నవ్యల ముందే ఓ యువతి స్వాగత్‌తో చనువుగా ప్రవర్తిస్తుంది. స్వాగత్‌తో గొడవ పెట్టుకోవద్దని నవ్యని హెచ్చరిస్తారు భాగ్యరాజ్, భార్గవి.

దుకు థాంక్స్-పోతే జీవితమన్న తర్వాత ఎన్నో మజిలీలు. ఆ మజిలీలలో ఎందరో వ్యక్తులు పరిచయమవుతారు. కొందరితో ఆ పరిచయం కొంత కాలం నడిస్తే మరికొందరితో మరికొంత కాలం సాగుతుంది. అంత మాత్రాన ఆ వ్యక్తుల్ని-పరిచయాల్ని-జీవితాంతం గుర్తుపెట్టుకోవాలంటే ఏ మనిషికైనా అది అసాధ్యమవుతుంది."

"అంటే ఆ మజిలీల్లో పరిచయమైన వ్యక్తిగానే తప్ప నాకింకేం ప్రాధాన్యత లేదా స్వాగత్?" ఆమె ఏడుస్తోంది.

చిన్నగా నవ్వి సిగరెట్ వెలిగించిన శబ్దం.

"ఎందుకివ్వాలి పద్మినీ-నీలో ఏం ప్రత్యేకత ఉందని గుర్తుపెట్టుకోవాలి-ఏవో మజిలీలో నాకు పరిచయమయ్యావు-ఆ పరిచయాన్ని చాలా అందంగా ఆనందంగా ఉపయోగించుకున్నాం. దట్సాల్-"

"అంటే నీ సుఖం కోసం నన్ను నాశనం చేస్తావా?"

"ఏం నువ్వు సుఖపడలేదా?"

"స్వా......గ.......త్....."

"స్టాప్ దవాల్ ఐసే-ఈ 'మెలో డ్రామా'లంటే అసహ్యం నాకు. మెటీరియలిస్టిగ్గా మాట్లాడితే-మనిద్దరి జీవితాల్లో మన పరిచయం ఓ జ్ఞాపకం అంతే-ఆ జ్ఞాపకానికి ప్రతిఫలంగా నీ కడుపులో పెరుగుతున్న నా జ్ఞాపకానికి నేనెందుకు బాధ్యత వహించాలి?" హేళనగా అంటున్నాడు స్వాగత్-

నవ్య పిడికిళ్లు బిగుసుకున్నాయి.

ఆవేశంతో-అసహ్యంతో ఆమె అణు వణు వూ వణికిపోసాగింది.

"ఎందుకంటే-నా బిడ్డకు తండ్రివి నీవు గనుక-" ఆవేశంతో అరిచింది-

"అరవకు-అసలు ఇలా అందరి కళ్లుగప్పి-నా ఇంట్లోకి రావడం-నవ్వు చేసిన



మొదటి తప్పు. ఎప్పుడో ఇద్దరం కలిసి చేసిన ఓ తప్పుకు నన్ను బాధ్యత వహించమనడం రెండో తప్పు-"

"అయితే ఏవిటి నువ్వనేది?"

"నాకు పెళ్లయింది పద్మినీ-నీ బిడ్డకు నేనే తండ్రినంటున్నావు గనుక ఇప్పుడేం చేయాలో చెప్పమంటున్నాను......."

"నా బిడ్డకు నువ్వే తండ్రివని లోకానికి చెప్పు. నీ బిడ్డను నీ చేతుల్లో పెడతాను. ప్లీజ్ స్వాగత్-వాడిని అనాధను చేయకు. ఆ తర్వాత నా జీవితం ఏమైనా ఫర్వాలేదు. నీ ఇంట్లో పని మనిషిగానైనా వాణ్ణి పెట్టుకుని-వాడి జీవితానికి ఏదో ఆధారం చూపించు. అంతే అంతేగానీ...."

ఆవేశంతో ఓ క్షణమాగి అంది.

"నా కొడుకును తండ్రెవరో తెలీని ఓ.....దౌర్భాగ్యుడిగా చేయకు. ఇదే నేను నిన్ను కోరుకునే ఆఖరి కోరిక."

ఆమె కుమిలిపోతోంది. ఆమె ఏడుపు నవ్య గుండెను తాకి-కదిపి-కుదిపి......

పెద్దగా నవ్వాడు స్వాగత్..

"ఇది సినిమా కాదు పద్మినీ-అయినా నీకో నిజం తెలీదు. ఏ బాంధవ్యాన్నీ సంవత్సరం మించి కొనసాగించడం నాకు అసాధ్యం. అది భార్యకావొచ్చు-ప్రేయసి కావొచ్చు. లేదా ఉంపుడుగత్తె కావొచ్చు. ఛేంజ్...ఐ వాంట్ ఛేంజ్ ఇన్ ఎవ్రీ మిని టాఫ్ మై లైఫ్- సో-దేశంలో అనాధాశ్రమాలు చాలా వున్నాయి. డోంట్ వర్రీ-"

ఒక్క ఉదుటున వెళ్లి అతని చెంపలు ఎడాపెడా వాయించాలన్న ఆవేశాన్ని అతి కష్టం మీద నిగ్రహించుకుంది నవ్య.

గది లోపల ఆమె ఏడుస్తోంది.

అప్పుడొచ్చింది నవ్య కా ఆలోచన.

యస్-

టాంక్ బండ్ మీద సన్నివేశాన్ని చూసిన తర్వాత కూడా ఇంకా ఏవో నీతి బోధలు చేసి- నీతి సూత్రాలు వల్లించారు భాగ్యరాజ్ దంపతులు.

ఇప్పుడు ఈ క్షణంలో వారిని పిలుచుకొచ్చి అతని నిజస్వరూపం ఏమిటో చూపిస్తే తన పని చాలా సులువవుతుంది-

ఆమె క్షణం కూడా ఆలస్యం చేయలేదు.

వేగంగా మెట్లు దిగి హాల్లోకొచ్చింది.

అదృష్టం!!

భాగ్యరాజ్ పేపర్ చదువుతున్నాడు. భార్గవి ఏదో ఛేజ్ నవల చదువుకుంటోంది. తలెత్తి చూసిన భార్గవి-నవ్యను చూసి ఆశ్చర్యంగా-

"ఏవిటమ్మా-ఏమైంది?" అంది-

భాగ్యరాజ్ పేపర్ చప్పున మడిచి ఆమెను ఆశ్చర్యంగా చూశాడు.

"మీరు.....ప్లీజ్ రండి......" చప్పున కన్నీళ్లు తుడుచుకుంటూ-

"మీరోసారి మేడ మీదకు రండి-" అంది నవ్య.

"వాట్ హేపెన్డ్ బేబీ-ఎనీథింగ్ రాంగ్?" చివాలున లేచి నవ్యతల నిమురుతూ అడిగాడు భాగ్యరాజ్.

"ప్లీజ్ అంకుల్...ఒక్కసారి మేడ మీదికి రారూ?" బ్రతిమాలుతూ అంది.

అయోమయంగా ముఖాలు చూసుకుంటూ-నవ్య వెంట మేడ మెట్లు ఎక్కసాగారు భార్గవి-భాగ్యరాజ్.

ముందుగా నడుస్తున్న నవ్య టెన్షన్‌తో వణికిపోతోంది. ఈ రాక్షసుణ్ణి తన జీవితంలోంచి శాశ్వతంగా వదిలించుకోడానికి ఇది అమూల్యమైన అవకాశం. ఒకే రోజు కాకతాళీయంగా జరిగిన ఈ రెండు సన్నివేశాల్తో అతను దోషిగా నిర్ధారింపబడతాడు.

ఓసారి వెనక్కు తిరిగి చూసింది.

భాగ్యరాజ్-అతని వెనుక భార్గవి.

వేగంగా-మెరుపు వేగంగా-ఒక్క ఉదుటున వెళ్లి ఆ గది తలుపులు బలంగా నెట్టింది నవ్య.

ఆమె చేతిగాజులు పగిలి-ముక్కలై నేల రాలాయి.

ఆమె ఉన్మాదంతో-లాక్ తిప్పింది.

'క్లిక్' మన్న శబ్దంతో తలుపు తెరుచుకుంది.

చీకటి-!!

హతాశురాలైంది నవ్య.

లైట్ వేసింది. వెలుతురు గదంతా పరుచుకుంది.

అసలా గదిలో-

ఇంతకు ముందు కాదు-కొన్ని నెలలుగా మనుషులెవరూ లేనట్టు-దుమ్మూ-ధూళి కలిసిన వాసన-

"ఏమైంది బేబీ?" ఆశ్చర్యంగా అడిగాడు భాగ్యరాజ్.

కలలో మనిషిలా చూస్తూ అంది నవ్య.

"ఈ గదిలో-ఇప్పుడే-కొన్ని క్షణాల క్రితం-అతను మరో అమ్మాయితో..." ఉద్వేగంతో ఆగిపోయిందామె.

"రిలాక్స్ బేబీ-రిలాక్స్-రెండు స్లీపింగ్ పిల్స్ వేసుకుని పడుకో. హాయిగా నిద్రపడుతుంది." సానుభూతిగా ఆమె భుజం తట్టి అంది భార్గవి. పిచ్చిదానిలా చూసింది నవ్య.

ఇదెలా సాధ్యం?

తన కళ్లతో గదిలోలైట్ వెలగడం చూసింది. తన చెవుల్తో లోపల జరిగిన సంభాషణ వింది.

"భార్గవీ-అమ్మాయిని జాగ్రత్తగా కిందికి తీసుకురా"-అన్నాడు భాగ్యరాజ్. భార్గవి ఆమెను పొదవిపట్టుకుని మెట్లు దింపుతుండగా-

భాగ్యరాజ్ తలుపేసి లాక్ చేశాడు.

"మైగాడ్-ఎక్కడికెళ్ళారు మీరంతా?"

అప్పుడే బెడ్ రూంలోంచి బయటకొచ్చి అడుగుతున్న స్వాగత్‌ను ఏ భావమూలేని కళ్ళతో నిర్జీవ ప్రతిమలా-చూసింది నవ్య.

"ఏంలేదు-అమ్మాయి కొంచెం మెంటల్‌గా టెన్షన్ ఫీలయి..." చెప్పబోతున్న భార్గవి మాటల్ని మధ్యలో తుంచేస్తూ-

"నో......" అరిచింది నవ్య.

"నో......నన్ను నమ్మించాలని ప్రయత్నించకు మిస్టర్ స్వాగత్! నువ్వు పద్మినీ కలిసి మేడ మీద గదిలో మాట్లాడుకున్న ప్రతి మాట నేను విన్నాను. నా కళ్లు కప్పడానికి నువ్వు మేడ మీద గదిలో పడుకుంటానని రాసిన ఉత్తరం-అంతకుముందే నీ ప్రియురాలు నీ కోసం మేడ మీద వెయిట్ చేస్తానంటూ రాసిన ఉత్తరం రెండూ నేను చదివాను-" ఆవేశంగా అంది నవ్య.

"నవ్యా....." దిగ్భ్రాంతితో చూశాడు.

స్వయంవరం

త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రుడు 'స్వయంవరం'లో సీతను చేపట్టిన విషయం మనకు తెలుసు. కాని ఈ యుగంలో... అందునా పాశ్చాత్య దేశంలో కూడా ఆ పద్ధతినే యిప్పుడు అనుసరించారంటే ఆశ్చర్యంగానే వుంటుందికదూ!

బ్రిటన్‌లో ఈ స్వయంవరం తంతు యిటీవల చోటు చేసుకుంది. ఐదుగురు ఆడసంతానానికి జన్మనిచ్చిన దంపతుల్లో భర్త కాలం చేయటంతో పిల్లలభారం నెత్తినపడిన ఆ ఇల్లాలు ఎలాగో వారిని పెంచి పెద్ద చేసింది కాని వాళ్ల పెళ్లిళ్లు ఆమెకు మరింత భారమైపోయింది. పెళ్లీడుకొచ్చిన నల్గురు పిల్లల పెళ్లిళ్లు ఎలా చెయ్యాలా అన్న ఆలోచన ఆమెను విపరీతంగా బాధించిందట. ఒకనాడామె పత్రికలో ప్రకటన యిచ్చింది.

ప్రకటన చూసి మేం చేసుకుంటామంటే మేం చేసుకుంటామని ఎంతోమంది క్యూలో నిలబడ్డారట. కాని చాలా మందిని వధువులు తిరస్కరించారు. ఆఖరికి స్వయంవరంలో నలుగురిని ఎంచుకుని తల్లికి భారం తగ్గించారు.



గ్రేట్ "గ్రేటా"

శాశ్వత మిత్ర

ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకుల ప్రశంసలు పొందిన ప్రఖ్యాత అందాల హాలీవుడ్ నటి గ్రేటా గార్బో యిటీవల కన్ను మూసింది. ఈమె వయసు 84 సంవత్సరాలు. 1922 లో 'పీటర్ ది ట్రాప్' అనే చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేసిన గార్బోకు 1926 లో హాలీవుడ్ చిత్రాల్లో నటించే అవకాశం లభించింది. 'ది టొరెంట్' ఆమె నటించిన తొలి హాలీవుడ్ చిత్రం. హాలీవుడ్ సినీ ప్రపంచంలో సంచలనం కలుగజేస్తూ 1941 లో ఆ సినీ రంగానికి గుడ్‌బై కొట్టి అప్పటి నుంచి ఒంటరిగానే జీవితం గడుపుతూ వస్తోంది. ఈ శతాబ్దపు అద్భుత నటీమణుల్లో అరుదైన వ్యక్తిగా గుర్తింపబడిన గార్బో ఆస్కార్ అవార్డు సాధించలేకపోయినా చెప్పుకోదగిన నటిగా ఆమె ప్రత్యేక ఆస్కార్ అవార్డును తీసుకున్నది. అన్నా క్రిస్టీ, గ్రాండ్ హోటల్, క్వీన్ క్రిస్టినా, అన్నా కెరినినా, కామిలీ చిత్రాలు ఆమెకు మంచిపేరు ప్రఖ్యాతులు గడించి పెట్టాయి. "నన్ను ఒంటరిగా వదిలేయండి" అన్నదామె నినాదం– ఏకాంత జీవితం గడిపి 85వ ఏట ఆమె కీర్తిశేషురాలైంది.

"ఉత్తరాలేవిటి? పద్మిని ఎవరు? అసలు నేను నీకు ఉత్తరం రాయడమేంటి?" అప్పుడు చూసింది నవ్య అతన్ని-

ప్రపంచంలోని తిరస్కారాన్ని-అసహ్యాన్ని-అసూయనూ-ద్వేషాన్ని- రంగరించి-

ఆమె చూసిన ఆ చూపుకు ఉలిక్కిపడ్డాడు స్వాగత్.

ఆమె మాట్లాడలేదు.

నవ్వింది!!

"ఇట్సాల్ రైట్-ఒరేయ్-అమ్మాయిని జాగ్రత్తగా చూసుకో. రెండు స్లీపింగ్ పిల్స్ ఇవ్వు-రేపు నిద్రలేచాక ఏ టెన్షనూ ఉండదు-" అన్నాడు భాగ్యరాజ్.

"అసలేమయింది మావయ్యా-నిద్రపట్టక అలా తోటలోకి వెళ్లి-వచ్చేసరికి-మీరు మేడ దిగుతూ కన్పించారు...."

"నథింగ్....ఏం లేదు......అమ్మాయినేం అడగకు. కమాన్ భార్గవీ-"

మరుక్షణం వాళ్లిద్దరూ వెళ్లిపోయారు.

ఒక్క క్షణం అతన్ని చూసిన నవ్య-

"యూ బార్బేరియస్ స్కౌండ్రల్-గోటు హెల్ విత్ యువర్ బ్లడీ మెలో డ్రామా" అనేసి వెళ్ళి బెడ్ మీద పడి హృదయ విదారకంగా రోదిస్తున్న ఆమెను అయోమయంగా చూశాడు స్వాగత్.

*** *** *** *** ***

"సర్...."

ఏదో ఆలోచిస్తున్న స్వాగత్ ఉలిక్కిపడి చూశాడు.

నందిని-వినయంగా ఫైల్ ముందు పెట్టింది.

"శైలజ ఏమైంది?" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఈరోజు రాలేదు సర్...."

ఉదయం నుంచి అతనికి ఐదోసారి చెప్పిందామె ఆ విషయం. ఎప్పుడూ చలాకీగా-సరదాగా జోక్స్ వేస్తూ నవ్వించే బాస్ ఈ రోజు మూడీగా ఏదో ఆలోచిస్తూ కూర్చోడం ఆమెకే కాదు స్టాఫందరికీ ఆశ్చర్యంగానే వుంది.

"ఐసీ....."

ఫైల్ మీద సంతకం పెట్టి ఆమెకిచ్చాడు. నందిని వెళ్ళిపోయింది.

అతను తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

ఒకదానికొకటి పొంతన లేకుండా-లింక్ కలవకుండా ఎటెటో సాగిపోతున్నాయి ఆలోచన్లు. శైలజ రాలేదు.

ఉలిక్కిపడ్డాడతను.

అవును. తనీ విషయం ఎందుకాలోచించలేదు? ఐదేళ్ల సర్వీస్‌లో ఏనాడూ లీవ్ లెటర్ లేకుండా ఆఫీస్ మానలేదామె. కనీసం ఫోన్ చేసయినా చెపుంది. అలాంటిదిగోల్లు ఫోన్ లేదు లీవ్ లెటరూ లేదు. ఆమె ఇంటికి ఫోన్ చేశాడు.

నాలుగు ఇళ్లకి అది కామన్ ఫోన్-చాలా ఎమర్జన్సీ అయితే తప్ప అతనా నంబర్‌కి ఫోన్ చేయడు.

ఎంగేజ్-

ఐదు నిముషాలు వరుసగా ట్రై చేశాడు-

ఎంగేజ్-ఎంగేజ్

ఎక్స్చేంజ్‌కి ఫోన్ చేసి అడిగాడు.

ఫాల్టీ అని చెప్పారు.

ఇంటర్ కమ్‌లో నందినిని అడిగాడు.

"మిస్ నందినీ-శైలజ మీకేమైనా ఇన్‌ఫాం చేసిందా?"

"ఏ విషయం సర్?"

"అదే ఆఫీస్‌కి రాని విషయం."

"నోసర్-చేయలేదు-"

ఇంటర్ కమ్ పెట్టి నుదుటి మీద కారుతున్న చెమటను అద్దుకుని ఓ క్షణం ఆలోచించాడు.

"నేను బయటకెళ్తున్నాను. ఏమైనా ఫోన్ కాల్స్ వస్తే మెసేజ్ నోట్ చేసుకోండి. అర్జెంట్ ఫైల్సుంటే సాయంత్రం ఇంటికి పంపించండి" ఆమె వినయంగా "యస్ సర్" అంది.

కిందికొచ్చి కారెక్కి వేగంగా వెళ్తున్న అతనికి-

తన కారుకు నాలుగు గజాలవతల-స్టాండేసిన హీరోహోండా మీద కూర్చుని సిగరెట్ కాలుస్తున్న ఓ వ్యక్తి గమనిస్తున్న విషయం అతనికి తెలీదు.

*** *** *** *** ***

"హలో...."

"యస్... ఎవరు ?"

"నవ్య గారేనా?"

"అవును..."

"నేనంటే..." చిరాగ్గా అడిగింది నవ్య.

"కరటదమనకరావ్‌ని -"

"ఎవరూ" విసుగ్గా అంది.

"అదేమాడమ్ కె.డి.రావ్-డిటెక్టివ్"

నవ్య ఎలర్టయి ఆతృతగా అడిగింది.

"మీరా? ఏమిటి? ఏమైనా ఇన్‌ఫర్మేషన్ దొరికిందా?"

"నా సంగతి మీకు తెలీదు మేడం - కె.డి. రావ్ తల్చుకుంటే సాధించితీర్తాడు. పైగా ఆడపడుచుల్ని గౌరవించడం..."

"ప్లీజ్ అసలు విషయం చెప్పండి -" చిరాగ్గా అంది.

"మీరు చెప్పిన స్వాగత్ అనే వ్యక్తి హోటల్ పారడైజ్‌లో రూం నెంబర్ 302లో ఉన్నాడు."

"అయితే ఏవిటి?" కోపాన్ని నిగ్రహించుకుంటూ అడిగింది.

"అతన్తోపాటు -" కుక్కర్ విజిల్ విని పించింది.

"ఊ... అతన్తోపాటు?" కోపంగా అడిగింది.

"అతని సెక్రటరీ శైలజకూడావుంది-"

"మైగాడ్- ఎంతసేపయిందివాళ్లొచ్చి-"

"ఓ పదిహేను నిముషాలవుతోంది మేడం. శైలజ ఈరోజు ఆఫీస్‌కు రాలేదు. వాళ్లిద్దరూ ఎక్కడ కలుసుకున్నారో తెలీదుగానీ - ఇంతకుముందే హోటల్లో రూం బుక్ చేసుకుని లోపలికెళ్లారు."

కుని ఆ హోటల్ దగ్గరకు రండి" కంగారుగా అంది.

ప్రెషర్ కుక్కర్ విజిల్ వినిపించింది.

"ఎందుకలా నవ్వుతారు?" అసహనంగా అంది.

"నేనిప్పుడు ఆ హోటల్ దగ్గర్నుంచే మాట్లాడుతున్నాను మ్యాడమ్. నా దగ్గర కెమెరా టేప్‌రికార్డర్ - ఆరంగుళాల బటన్ నైఫ్ - కూడా వున్నాయి. రివాల్వర్ నా అసిస్టెంట్ రాణీ తీసుకెళ్లింది - తెలుసుగా సీటీలో నేనే..."

"తెలుసు తెలుసు - అయితే మీరక్కడే వుండండి - నేను పదినిముషాల్లో వచ్చేస్తాను."

"అలాగే మ్యాడమ్. హోటల్ రిసెప్షన్ ముందు ఎరుపు రంగు సోఫాలో కూర్చుని వుంటాను. నా తెల్లషర్టు జేబులో నీలిరంగు కాయితం బయటకి కనిపిస్తుంటుంది. దాన్ని బట్టి మీరు నన్ను చాలా తేలిగ్గా గుర్తుపట్టొచ్చు-"

"హెల్-మీరు నాకు తెలుసు - నన్ను కుడా మీరు చూశారు."

"ఓ - అయాంసారీ అయితే వెంటనే వచ్చేయండి" ఫోన్ పెట్టేశాడతను.

నవ్య ఉత్కంఠతతో వణికిపోతోంది.

తనింతకాలం ఎదురుచూసిన క్షణాలు వచ్చేశాయి. ఈరోజుతో స్వాగత్ పీడ తనకు శాశ్వతంగా దూరమవుతుంది -

ఆమె వెంటనే శ్రీమతికి ఫోన్‌చేసి విషయం చెప్పింది.

"మై గుడ్ నెస్ - ఇప్పుడెలా ?" కంగారుగా అంది శ్రీమతి.

"ఎందుకలా కంగారుపడతావ్. నువ్వు వెంటనే బయల్దేరి హోటల్ పారడైజ్‌కు వచ్చెయ్ - లేదా నేనే నీదగ్గరకొస్తాను - ఇద్దరం కలిసి వెళ్దాం..." అంది నవ్య.

"అదికాదే బాబూ - మద్రాస్ నుంచి మొగుడొచ్చాడు."

"వాట్ - మద్రాస్‌లో పెళ్లి చేసుకున్నావా నువ్వు?" అరిచింది నవ్య.

లవ్ గేమ్

"షటప్! మొగుడంటే - మా మేనేజింగ్ డైరెక్టర్. ఇన్స్‌పెక్షన్ కొచ్చారు. నువ్ నమ్ముతావో లేదో గానీ - ఉదయం నుంచి ఓ కప్పు కాఫీ కూడా తాగలేదు నేను - ప్లీజ్.. ఈ ఒక్కసారికి వదిలెయ్-"

"అయితే నన్నేం చేయమంటావ్?"

"నువ్వు క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే హోటల్‌కెళ్లు. వాళ్లిద్దర్నీ రెడ్ హ్యాండెడ్‌గా ఫొటో తీయి. ఏం కంగారుపడకు- బీ బ్రేవ్-"

"అలాగే మన ఆపరేషన్ సక్సెస్ అయ్యాక నీకు ఫోన్ చేస్తాను..." అని ఫోన్ పెట్టి - దుర్గను పిలిచి బయటికెళ్తున్నానని చెప్పి హాల్లో కొచ్చింది.

"హలో బేబీ - ఎక్కడికి బయల్దేరావ్?" భాగ్యరాజ్ అడిగాడు.

అప్పుడే బయటినుంచి వచ్చారు భాగ్యరాజ్ - భార్గవి.

నవ్యకు చెప్పలేనంత అసహనంగా ఉంది.

ఈ విషయం వాళ్లకు చెబితే - ఎంతైనా మేనల్లుడు - అతన్ని రక్షించుకునే ప్రయత్నం చేయొచ్చు. లేదా - అదంతా వట్టిదేనని తన ప్రయాణాన్ని ఆపొచ్చు. అదీకాకపోతే - తన మీద డిటెక్టివ్‌ని పెట్టిన విషయం స్వాగత్‌కి చెప్పొచ్చు.

సో- ఈ విషయం వాళ్లకి చెప్పకపోవడమే మంచిది.

"శ్రీ...శ్రీమతి అర్జెంట్‌గా రమ్మని ఫోన్ చేసింది. వెళ్తున్నాను" అంది నవ్య.

"ఏవిటట అంత అర్జెంట్ - ఆ అమ్మాయికి ఆఫీస్ లేదా?" భార్గవి అడిగింది.

"ఉంది. ఏవో కొత్త డిజైన్ నగలు వచ్చాయట చూడ్డానికి రమ్మంది-" కంగారును కప్పిపుచ్చుకుంటూ అంది.

"వెధవ నగలు -ఎప్పుడయినా చూడొచ్చు. నువ్వలా కూర్చోమ్మా, నీతో మాట్లాడాలి" అంటూ సోఫాలో కూర్చున్నాడు భాగ్యరాజ్. నవ్య కేంచేయాలో అర్థం కాలేదు.

ఒక్క నిముషం ముందు బయల్దేరివుంటే తనకీగండం గడిచేది. కనీసం రెండు నిముషాలు ముందుగానా కె.డి. రావ్ దగ్గర్నుంచి ఫోనొచ్చి వుండినా బావుండేది...

"అదికాదు నవ్యా - నీకు తెలుసు. మగాడన్న తర్వాత ఇలాంటి వ్యవహారాలు మామూలే. కాకపోతే కొందరివి బయటబడతాయి. మరి కొందరివి రహస్యంగా మిగిలిపోతాయి. నాకు తెలుసు. నిన్న టాంక్ బండ్ మీద జరిగిన సన్నివేశం నిన్ను బాగా కుంగదీసిందని. కానీ - అవతలవాడి పరిస్థితి కూడా ఆలోచించు. రాత్రి వాడు భోజనం చేయలేదు. ఉదయం కూడా ఏమీ తినకుండా వెళ్లాడు. ఎవరితోనూ మాట్లాడలేకపోతున్నాడు. కనీసం తలెత్తి చూసే ధైర్యం కూడా చేయలేకపోతున్నాడు. ఇదంతా ఏవిటి? పశ్చాత్తాపం కాదూ? అంతగా కుంగిపోతున్న వాణ్ణి - నీ పంతం మరింత రెచ్చగొట్టడం మంచిది కాదమ్మా..."

అతను చెప్పేది ఒక్క అక్షరం కూడా ఆమె చెవికి సోకడంలేదు. ఆమె మనస్సంతా హోటల్ ప్యారడైజ్ రూం నెంబర్ 302 మీదే వుంది. వాళ్లిద్దరూ అక్కడినుంచి వెళ్లిపోతే...

తనకోసం చూసి చూసి - కె.డి. రావ్ కూడా కెమెరాతో సహా వెళ్లిపోతే - ఇంత గొప్ప అవకాశం తన కొచ్చినప్పుడు వినియోగించుకోలేని తన అసమర్థతమీద తనకే అసహ్యం వేసిందామెకు.

"ఏమంటావ్ నవ్యా..." భుజం పట్టుకుని అడుగుతోంది భార్గవి. ఉలిక్కిపడి కంగారుగా అంది.

"అలాగే - అలాగే-"

"అలా నువ్వు మొండిగా కూర్చుంటే అతని మనస్సు విరిగి ఇంటికన్నా గుడి పదిలమనుకుని - అటే అంకితమైపోతాడు. ఎంత చదువుకున్నా - ఏమైనా మనం ఆడవాళ్లం

నవ్యా.! అది మర్చిపోకూడదు."

తన భుజంమీద చెయ్యేసి ఆప్యాయంగా చెబుతోన్న భార్గవిని చూసి ఆమె భరించలేని ఉద్వేగాన్ని అనుభవిస్తోంది.

"మీరింకేమీ చెప్పకండి నా తప్పు తెలుసుకున్నాను. అతను రాగానే పాదాలమీద పడి క్షమాపణ వేడుకుంటాను." అని చెప్పి బయటకు పరుగెత్తాలనిపించింది.

"అలాగే" అంది నెమ్మదిగా తలూపుతూ-

"ఇప్పుడు అలాగేనని తలూపుతావ్ - తీరా వాడొచ్చేసరికి అపరకాళివైపోతావ్-" నిష్ఠూరంగా అంది భార్గవి.

నవ్య బలవంతాన నవ్వి అంది.

"సారీ - అలా చేయను-"

"వెరీగుడ్-ఆ మాటమీద నిలబడవమ్మా-పంతాలు పట్టింపులకు పోయి జీవితాల్ని నాశనం చేసుకోవడం వివేకవంతులు చేయాల్సిన పనికాదు. ఎంతకాదన్నా-వాడు నీ మెడలో అగ్నిసాక్షిగా తాళికట్టిన భర్త. ప్రతి మనిషికీ ఓ బలహీనతుంటుందమ్మా- అది మన మంచితనంతో సరిదిద్దాలేగానీ - రెచ్చిపోతే ప్రయోజనం ఏముంటుంది?" అన్నాడు ప్రేమగా భాగ్యరాజ్- ఆమె అన్యమనస్కంగా వుండడం చూసి అన్నాడు భాగ్యరాజ్-

"వెళ్లమ్మా- మీ ఫ్రెండ్ దగ్గరకెళ్తానన్నావుగా-పాపం వెయిట్ చేస్తుందేమో"

అంతే- సంధించి వదిలిన బాణంలా బయటికొచ్చింది నవ్య.

రోడ్డుమీద అటూ ఇటూ చూసింది. కనుచూపు మేరలో ఎక్కడా ఆటో కనిపించలేదు.

క్షణమాలస్యం చేయకుండా వేగంగా నడుస్తోంది.

ఆమెలో ఉత్కంఠత క్రమంగా దుఃఖంగా పరిణమిస్తోంది.

వెళ్లాలి! వెళ్లాలి!

త్వరగా వెళ్లాలి!!

కసితీరా నడుస్తోంది - దూరంగా వినిపించిన ఆటోచప్పుడుకు క్షణం ఆగి వెనక్కి తిరిగి చూసింది. చెయ్యెత్తి ఆపింది- వేగంగావస్తున్న ఆటో వేగం తగ్గింది. చివాలున ఎక్కబోతున్న ఆమెను చూసి నవ్వుతూ అన్నాడు ఆటో డ్రైవర్.

"సారీ మేడం-ఈరోజు ఆటోలు తిరగవు. స్ట్రైక్ చేస్తున్నాం" హతాశురాలైంది నవ్య.

"ప్లీజ్ చాలా అర్జెంట్‌గా వెళ్లాలి-" దాదాపు ఏడుస్తున్నట్లు అడిగింది.

"సారీ- యూనియన్ వాళ్లు చూస్తే గొడవలవుతాయి-" వేగంగా వెళ్లిపోయింది ఆటో.



ఇటీవల హనుమాన్ జంక్షన్ సమీపంలోని కొయ్యూరులో ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో జీర్ణోద్ధరణ పొందిన చంద్రశేఖరస్వామి ఆలయంలో శివలింగానికి ప్రాణ ప్రతిష్ఠ గావిస్తున్న శ్రీ చంద్రశేఖరరావు, వారి కుటుంబ సభ్యులు. ఆంధ్రపత్రిక మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వామరాజు చక్రపాణి కూడా చిత్రంలో వున్నారు.

ఆమెకెలా వెళ్లాలో తోచలేదు. దిక్కులు చూస్తూ నిలబడింది.

ఆమెలో దుఃఖం ఎగిసిపడుతోంది.

రిక్షాలో వెళ్తే? తల విదిలించింది. సమయం సరిపోదు చాలా ఆలస్యమవుతుంది. టాక్సీ అయినా దొరుకుతుందేమోనని చూసింది. ఎక్కడా కనిపించలేదు.

ఆమెలో పట్టుదల పెరిగింది.

ఎలాగైనా - ఎలాగైనా తాను వెళ్లితీరాలి. అతని అక్రమ ప్రవర్తనను ఋజువుల్తోసహా కోర్టులో నిరూపించాలి. ఒక్కో క్షణం గడిచిపోతుంటే - అతన్నుంచి తాను విడిపోయే శుభముహూర్తం ఒక్క క్షణం వెనక్కి జరుగుతున్నట్టు విలవిల్లాడిపోతోంది.

పట్టుదలగా నడుస్తోందామె.

ఇంతలో - హఠాత్తుగా తన పక్కనే ఆగిన కారుని చూసి ఉలిక్కిపడింది. స్టీరింగ్ దగ్గర కూర్చున్న ముప్పై ఏళ్ల స్త్రీ నవ్వుతూ అడిగింది.

"ఎక్కడికెళ్లాలి-రండి డ్రాప్ చేస్తాను."

క్షణం కూడా ఆలోచించకుండా కారులో కూర్చుంది నవ్య.

ఆ స్త్రీ ఆటోవాళ్ళని తెగతిడుతోంది. సామాన్య ప్రజలు ఈ సమ్మెలవల్ల ఎంత నష్టానికీ - ఇబ్బందికీ గురవుతారో వివరిస్తోంది. ఐదు నిముషాల్లో హోటల్ పారడైజ్ వద్ద ఆగింది కారు.

కారుదిగి థ్యాంక్స్ చెప్పి చకచకా వేగంతో లోపలికెళ్లిందామె. రిసెప్షన్ ఎదురుగా ఎర్రరంగు సోఫాలో కూర్చుని తల వెనక్కివాల్చి నిద్రపోతున్నాడు కె.డి.రావ్.

ఆమెకు కోపం లేచొచ్చింది.

అతని భుజం పట్టుకుని కుదిపి అడిగింది.

"వాళ్లున్నారా?"

అతను ఉలిక్కిపడిలేచి ఆమెను చూసి అన్నాడు.

"డిటెక్టివ్‌కు ప్రతిక్షణం అమూల్యమైంది మ్యాడమ్-మీరిలా ఎన్నిక్షణాలు నాకు వేస్ట్‌చేశారో ఆలోచించండి."

అలా సోఫాలో నిద్రపోతూ క్షణాలు వేస్ట్ చేయడం డిటెక్టివ్ లక్షణం కాబోలు. చిరాగ్గా అనుకుని అడిగింది.

"ఏమైంది-వాళ్లున్నారా?"

"ఉన్నారు, ప్రతిక్షణం రెప్పవేయకుండా అబ్జర్వ్‌చేస్తున్నాను" అన్నాడతను మిడిగుడ్లు పెద్దవిచేసి.

"అయితే వెళ్దాంపదండి" కంగారుగా అందామె.


అతనులేచి నిలబడ్డాడు. బద్ధకంగా వళ్లు విరుచుకుని-భయంకరంగా ఆవలించి-

"పదండి-వెళ్దాం" అన్నాడు.

(ఇంకావుంది)

పాము పగ

కాకాని కమల



(గత సంచిక తరువాయి)

"ఒరే వీరిగా! ఇప్పుడేందిరా దారి?" అన్నాడు జావకారిపోతూ భూషణం.

"ఏ వుంది దొరా! మన జాగరతలో మనం వుండాలి. పాం పగబడితే అది దాని పగ తీర్చుకోందే పాలు కూడా ముట్టదు. ఏ మూల వున్నా ఆ మనిషిని వెదికి మరీ కాటువేస్తుంది. అందులోనూ నల్లతాచు. ఈ పగబట్టిన పాముల కతలు మనం ఎన్ని ఇనలేదు?పాము కాటుకి గుర్రై నురగలు కక్కుకుని సచ్చిపోయిన వాళ్ళని ఎందర్ని చూడలేదు?"

"అంతేనంటావురా?"

"మీకు తెల్వందేముంది? అంతే దొరా"

"మరయితే ఏందిరా దారి?"

"ముందు మనం ఇంటికి పోయి శానా జాగర్తగా వుండాల. పావు మంచంకోడు ఎక్కదంటారు. గనక మీరు మంచం దిగమాకండి. గూడెంలో పాముల నర్సయ్య వున్నాడు గదా? వెంటనే ఆడ్ని పిలిపించండి. మిగతాదంతా ఆడే సూసుకుంటాడు.

ఆ తాచు ఎట్లాగైనా మీ తానకి వస్తుంది. కనిపించగానే దెబ్బవేసి చంపెయ్యాలి. అంతదాక నిద్ర పోకూడదు" అన్నాడు వీరయ్య, తన యాభై ఏళ్ళ జీవితానుభవంలో తెల్సిన పాము కథల్ని నెమరు వేసుకొంటున్నట్లు.

భూషణం భయంగా చూశాడు.

"అది నిజంగానే నన్ను పగబట్టిందంటావురా?"

వీరయ్య గభాల్న నడక ఆపి, నాలిక బయటపెట్టి, ముక్కుమీద వేలేసుకున్నాడు. కళ్ళు పెద్దవి చేసి గుండ్రంగా తిప్పుతూ "తప్పుదొరా! అట్లనమాకండి. మీరు ఏసిన గునపందెబ్బ దాని పడగ మీద తగిలి దోసెడు నెత్తురు కారింది. అది బుస్సు

బుస్సు మంటూ నోరు తెరచి కోరలు ఆడిస్తూ మీకేసి ఎట్ల సూసింది? మీ మీదికి– తోక చివర నిలిచి– కోపంగ పడగెట్ల విసిరింది? అది నిక్కచ్చిగ మిమ్మల్ని పగబట్టింది దొరా!"

"అంతేనా?"

"అంతే దొరా? ముందుగాలె మీరు నా మాట వినుంటే ఇంత దూరం రాకపొయ్యేది. పుట్ట తవ్వొద్దు దొరా అంటే తవ్వితిరి. పానం మీదకి తెచ్చుకొంటిరి. ఇగనైనా నా మాట వినుండ్రి. ముందు ఇంటికి పొండ్రి. నేసెప్పినట్టు చెయ్యండ్రి. మీ గండం గట్టెక్కుద్ది.

"అట్లాగేరా! బుద్ధి గడ్డితిని నాగరాజుకి అపచారం సేసినానురా" అంటూ టపటప రెండు చేతుల్తో లెంపలు వాయించుకున్నాడు భూషణం.

వడివడిగా నడుస్తూ పదిమంది పాలెగాళ్ళతో ఇంటికి వచ్చాడు భూషణం దొర.

తల నుండు విషము ఫణికిని
వెలయంగా తోక నుండు వృశ్చిక మునకున్
తల తోక యనక వుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!"

వసారాలో చాప మీద కూర్చుని బుద్ధిగా తెలుగు వాచకం ముందెట్టుకుని పద్యం వల్లె వేస్తున్న కొడుకుని చూడగానే భూషణంకి చిర్రెత్తు కొచ్చింది.

"ఛట్! నోర్మూయ్ వెధవ కానా.... సస్తుంటె సంధి మంత్రం అన్నట్టు" ఇంటికి వస్తూనే కొడుకుని కసురుకున్నాడు భూషణం.

తండ్రి గద్దింపుకి భయపడిన ఆరేళ్ళ సీను బేరు మంటు వంటగదిలోకి పరిగెత్తి తల్లిని వాటేసుకున్నాడు.

భర్త గద్దింపు, కొడుకు ఏడుపు చూసిన అరుంధతి బిడ్డని సంజాయిస్తూ దూకుడుగా బయట వసారాలోకి వచ్చింది.

"ఏందయ్యా? పిల్లగాడు బుద్ధిగా కూసుని సదువుకుంటుంటే పనిమాలి వాడ్ని అట్ట గసురుకుంటావ్?" అంటు రుసరుసగ ఇంకా ఏమో అనబోయిన అరుంధతి తుమ్మల్లో ప్రొద్దుక్రుంకి నట్లు – చిన్నబోయిన భర్త మొఖాన్ని, ఆయన వెనకాల వున్న జనాన్ని, వాళ్ళ మొఖాల్లో ద్యోతకమవుతున్న ఆందోళనని చూసి క్షణం అవాక్కుగా అయ్యి గభాల్న ఒక అడుగు వెనక్కి వేసింది.


అయోమయంగా పెద్ద పాలెగాడి ముఖంలోకి చూస్తు– "ఏమయ్యిందయ్యా! ఏంటి సంగతి? అంత ఇట్లొచ్చారు?" అంది.

"ఏం గావాలె దొరసాని? దొరని తాచు పగ పట్టింది?" అన్నాడు.

"ఆ(....." అంటు గభాల్న నిరుచుకుని పడిపోయింది అరుంధతి.

ఆ సందడికి లోపల్నుంచి భూషణం తల్లి, చెల్లెళ్ళు పరిగెత్తుకొని వచ్చారు.

బిలబిల్లాడుతూ అరుంధతిని చుట్టు ముట్టి పరిచర్యలు ప్రారంభించారు.



ఇంతలో –

పావుల సర్పయ్యను పిల్చుకురావటానికి వెళ్ళిన పాలెగాడు ఎంకటి పురుకులు పరుగులతో అక్కడికి వచ్చి–

"దొరా! పాముల సర్పయ్య ఇంట్లో లేడు" అంటూ కేకపెట్టాడు.

గదిలో చొక్కా మార్చుకుంటున్న భూషణం ఆదరాబాదరాగా ఇవతలికి వచ్చి–

"ఇంట్లో లేక ఎక్కడ సచ్చాడ్రా? పావులు పట్టను మొగిలి పుంతలోకి గ్గాని పోయినాడేమో అరుసుకో వద్దురా" అన్నాడు అసహనంగా.

"లేద్దొరా! ఆడసలు వూళ్ళోనే లేడు. విషం అమ్ముకురాను పట్నం పోయిండు...."

"ఎవురన్నార్రా?"

"ఆడి పెండ్లామే సెప్పింది దొరా"

"ఆరి లం..... పుట్టి మునిగి పోయినట్టు ఆడికి ఇప్పుడే దొరికిందిరా సమయం?" అంటు గయ్యి మన్నాడు భూషణం.

"అసలే తాచు పగబట్టింది. ప్రాణభయంతో ఘడియ ఒక యుగంగా వుంది. మంత్రం తంత్రం చేసే ఆ పాముల సర్పిగాడు కూడా సమయానికి ఊళ్ళో లేకుండా పోవాలా? తన కర్మం గాకపోతే?"

తామసంగా కాలు నేలకి తన్నాడు.

"ఇంతకీ ఆ సర్పయ్య ఊర్నుంచి ఎప్పుడు వస్తాడో అదన్నా అడిగినావా?" అన్నాడు వీరయ్య కలుగ చేసుకుంటూ.

"అడిగినా మావా! వెళ్లి నాల్గు రోజులైందిట. నిన్నటి రోజునే వస్తానని సెప్పినాడుట. కాని ఎందుకు రాలేదో మరి... రాత్రికి తప్పక రావాలి..." అంది ఆడి పెండ్లాం.

"అట్లనా! మరి సర్పయ్య కొడుకునైనా పిల్చుకు రాక పొయ్యావ్?"

'సెప్పినా! ఇట్ల మా దొరని పాము పగబట్టింది అని కూడా సెప్పినా! నీ వెనకే వస్తున్నా నడువు అన్నాడు. ఏవో మంత్రం తాయెత్తు అన్ని పట్టుకొని వస్తానని సెప్పినాడు. సరే అని నే పారొచ్చినా" అన్నాడు.

ఇంతలో –

పావుల సర్పయ్య కొడుకు నాగులు చేతిలో చిన్న మూట, భుజానపాంబూరాతో రావటం చూసి "అడిగో మాటల్లోనే వచ్చినాడు నాగులు" అంటూ సంతోషంగా కేకపెట్టాడు.

నాగులు రాకతో భూషణంతో పాటు తక్కిన వాళ్ళకి కూడా కొంత ధైర్యం కలిగింది.

"ఏందిరా నాగులు! మీ నాయన సమయానికి లేకుండా పోయిండు. పొలంలో నల్లతాచు నన్ను పగబట్టిందిరా... పాడై.... ఎట్లనో ఏమో....." అన్నాడు గుబులుగా భూషణం.

నాగులు భూషణం మంచానికి దగ్గరగా నేలమీద చతికిల పడుతూ భుజాన వున్న పాం బూరా కింద

పెట్టి, చేతిలో వున్న రకరకాల మూలికలు తాయత్తులు వున్న మూట చూపిస్తూ–

"తాచు కాదు దాని తాత మిమ్మల్ని పగబట్టినా మీకేం గాదు. నేనీడుండగా మీ కేటి భయం నేదు. మీ పానానికి నా పానం అడ్డు..." అంటూ భూషణం పాదాలకి చెయ్యి వేసి ఆ చేతిని నుదుట తాకించుకుని రకరకాల అడివి ఔషధాలు మూలికలు వున్న మూట విప్పసాగాడు.

ఆ మాటతో భూషణంకి కొండంత ధైర్యం వచ్చినట్లు అయ్యింది.

అంతవరకు నిరాశతో కృంగిపోతున్న ఆయన మొఖంలో ఒక్కసారి వెలుగు మెరిసి మాయం అయ్యింది.

మంత్రోచ్చారణతో భూషణం చేతికి "తాయెత్తు" కట్టాడు.

నల్లమినుముల్ని దీక్షగా మంత్రించి మంచం చుట్టూ గదంతా చల్లాడు. కొన్నింటిని ఇంటి చుట్టూరా కూడా జల్లి వచ్చాడు.

గదిలో బట్టలు తాళ్లు లాంటి వ్రేలాడేవి ఏమీ లేకుండా అన్నింటిని తీయించేసి కిటికీలు తూములు మూయించేశాడు.

గది మధ్యలో భూషణం కూర్చున్న మంచం తప్ప ఇంకేమీ లేకుండా క్షణాల్లో గదంతా ఖాళీ చేయించాడు.

గదిముందు వసారాల్లాంటి నల్గురు పాలెగాళ్ళని కాపలా కాయమని పురమాయించాడు.

ఎరుకల వాళ్ళదగ్గర్నుంచి ఒక ముంగిసని తెప్పించి గదిముందు స్తంభానికి కట్టేశాడు

ఒక ఖాళీ పాములబుట్ట, నాగస్వరం సిద్ధంగా పెట్టుకుని మంచం దగ్గరగా నేలమీద కూర్చున్నాడు నాగులు.

రాత్రికి ఎట్టి పరిస్థితుల్లోనూ పాముల సర్పయ్య ఊర్నుంచి వచ్చేస్తాడు.

అంతవరకు నాగులు వున్నాడన్న ధైర్యం, వాడు చేసిన తతంగం కొంత ధైర్యాన్ని ఇచ్చింది భూషణంకి.

సర్పయ్య ఏక్షణంలో బస్సు దిగినా సరాసరి తన దగ్గరకి తీసుకురమ్మని ఓ పాలెగాడ్ని బస్సు స్టాండింగ్ దగ్గర కాపలా పెట్టాడు.

భూషణం భార్య అరుంధతి నెమ్మదిగా మూర్ఛనుంచి తేరుకుని భర్త దీనస్థితికి మళ్లీ ఒక్కసారి భోరుమని ఏడ్చింది.

అత్త, ఆడబిడ్డలు, ఇరుగు పొరుగు అమ్మలక్కలు వూరడించి సలహాలు చెప్పటంతో గుడ్ల నీరు కుక్కుకుంటూ నెమ్మదిగా లేచి, తలారా చన్నీటి స్నానం చేసి, అప్పటికప్పుడు చిమ్మిలి, చలిమిడి, పప్పు, పానకం, పాలు సిద్ధం చేసి, తడిబట్టలతో రావిచెట్టు కింద వున్న నాగేంద్రుడి గుడికి బయలు దేరింది– తెల్లవార్లూ పూజలు, అభిషేకాలు చేయించే నిమిత్తం.

రాజు తల్చుకుంటే దెబ్బలకి కొదువేముంది?

యమధర్మరాజుని ఎదిరించే మార్కండేయుడిలా

పాము-పగ

భూషణం కంచుకోటలా తన చుట్టూ రక్షణ ఏర్పాటు చేసుకొని నడిమంచాన కాళ్లు ముణగదీసుకుని కూర్చున్నాడు.

అయితే ఇదంతా తాత్కాలికమైన రక్షణ మాత్రమే.

భూషణం శాశ్వతంగా ఆ పాము పగ నుంచి తప్పించుకోవాలంటే ఒక్క పాముల సర్పయ్య వల్లే అవుతుంది.

అందుకే అంతా పాముల సర్పయ్య రాక కోసం క్షణమొక యుగంగా ఎదురు చూస్తున్నారు.

* * * * * * *

పాముల సర్పయ్య ఆ ఊళ్లోనే కాక చుట్టు ప్రక్కల కొన్ని వందల మైళ్ళ దాకా గొప్ప తిరుగులేని పాము మంత్రగాడిగా ప్రసిద్ధి పొందాడు.

తరతరాలుగా వాళ్ల వంశం నాగుల వంశం. పాముల్ని పట్టే వృత్తి జీవనాధారంగా బ్రతుకుతున్న వాళ్ళు.

పాముల్ని పట్టటం, విషం తీసి అమ్మటం, పాముల్ని ఆడించటం విషపు కాటుకి గురైన వ్యక్తి శరీరం లోంచి మంత్రం తంత్రంతో విషాన్ని దించటం.... ఆదిగా గల శక్తియుక్తులన్ని ప్రదర్శించి పొట్ట పోసుకుంటుంటారు.

తరతరాలుగ ఆ వృత్తిలో నే కొనసాగి పోతున్నారు.

నేల మాళిగలో వున్న పాముల పుట్టలో సయితం అవలీలగా– పూలబుట్టలో పెట్టినట్లు చెయ్యి పెట్టి, కాలకూటవిషం కక్కే మిన్నాగుల్ని సైతం పట్టి, పుట్టలోంచి బయటికి తీసి విషం కక్కించగల దిట్ట పాముల సర్పయ్య.

పూలచెండ్లతో ఆడుకుంటున్నట్లు పాములతో పరాచికాలు ఆడటం పాముల సర్పయ్యకి వెన్నతో పెట్టిన విద్య.

ఏ గూటి పిట్ట ఆ గూటి పలుకు

పామెల్లా చిత్రానికి పురిట్లోనే సంధి

ఇటీవల సంచలనం సృష్టించి అందరికీ తన పేరు గుర్తుండేట్లు చేసిన పామెల్లా బోర్డెస్ జీవిత గాథను చిత్రంగా తీద్దామనుకుని భారీ ప్రాజెక్టు చేపట్టారు. కాని పామెల్లా పాత్ర పోషణ చేసే నికితా అకస్మాత్తుగా మరణించటం, ఆ చిత్ర నిర్మాత ఇక్బాల్‌సింగ్ హృద్రోగంతో మరణించటంతో పురిటిలోనే సంధి కొట్టినట్లు అయింది ఈ చిత్రనిర్మాణం. దాంతో ఈ ప్రాజెక్టును విరమించు కున్నారట చిత్ర నిర్మాతలు.

పలుకుతుందన్నట్లు సర్పయ్య తాత తండ్రులు కూడా ఈ విద్యలో అంతకు తీసి పోరు సరికదా సర్పయ్య కంటె నాలుగాకులు ఎక్కువ చదివిన వారే.

పాము కాటుకి గురై శరీరం అంతా విషం ఎక్కిపోయి, డాక్టర్లు సైతం పెదవి విరిచేసిన కేసులు కూడా సర్పయ్య దగ్గరకి వస్తే వాళ్ళ శరీరంలోని రక్తం అంతా తన మంత్ర శక్తితో విరిచేసి తంత్ర యుక్తులతో నిద్రలోంచి లేచి నట్లు మనిషిని లేపి కూర్చోపెడతాడు.

అందుకే ఆ చుట్టు ప్రక్కల గ్రామాల్లో ఎవరైనా విషపు పాము కాటుకి గురైతే ఒక మనిషిఅటు డాక్టరు దగ్గరకి, ఒక మనిషి ఇటు సర్పయ్య దగ్గరకి పరిగెత్తుకుని వస్తారు విరుగుడు కోసం.

ఇవేకాక మరి కొన్ని అద్భుతాలు కూడా చెయ్యగల దిట్ట పాముల సర్పయ్య.

మొగలి కోనలో తాటి తోపుల మధ్య, పుట్టల ముందు 'నాగస్వరం' పట్టుకుని 'ముగ్గు'లోకూర్చొని వాయించటం మొదలు పెట్టాడంటే చుట్టు ప్రక్కల పది ఆమడల దూరంలో వున్న పుట్టల్లోంచి చెట్లలోంచి కూడా దేవజాతి సర్పాలు సైతం.... జరజరా పాకి వచ్చి, ఆతని చుట్టూ బారులు తీర్చి పడగలు విప్పి మైమరచి నాట్యం చెయ్యటం మొదలుపెడతాయి.

నాగస్వరం వాయించటంలో గాని; మిన్నాగుల్ని పట్టటంలో గాని పాముల సర్పయ్యకి సాటి లేరు.

ఏవో శక్తులు, అద్భుతాలు వుంటే తప్పించి అంతగా పాముల్ని లొంగదీసుకోవటం సాధ్యం కాదు.

కాని ఆ మాటంటే సర్పయ్య ఒప్పుకోడు. చిన్నగా నవ్వి.... "నాకు ఏశక్తులు అద్భుతాలు లేవు. వున్నదంతా 'ఒడుపే, అంతా హస్త లాఘవమే. తరతరాలుగ వస్తున్న విద్య మాది" అంటాడు.

శక్తులు, యుక్తుల సంగతేమో గాని సర్పయ్య దగ్గర ఎప్పుడూ ఒక చిన్న మూట వుంటుంది.

ఆ మూటలో రకరకాల తాయెత్తులు, సీసాలు, తైలాలు, అడవి చెట్ల వ్రేళ్ళు, మూళికలు, బీజాక్షరాలు రాసిన రాగి రేకులు.... వగైరా సరంజామా ఎప్పుడూ అతని వెంట సిద్ధంగా వుంటుంది. అంతేకాక సర్పయ్య దగ్గర తాతల కాలం నాటి నుంచి వారసత్వంగా వస్తున్న ఒక చిన్న 'నాగమణి', ఇత్తడి నాగేంద్రుని విగ్రహం కూడా వున్నాయి.

హిమాలయాల్లో సంచరించే ఒక యోగి, ఆ మణిని, విగ్రహాన్ని, వాటితోపాటు 'నాగజాతి'ని లొంగదీసుకొనే ఒక మంత్రాన్ని 'వరం'గా బహూకరించాడని, అవి ఆ వంశీయులకి వారసత్వంగా వస్తున్నాయని, ఇప్పుడు ఆ మణి, నాగేంద్రుని విగ్రహం సర్పయ్య దగ్గర వున్నాయని జనం చెప్పుకుంటారు.

అయితే ఆ మాటల్లో నిజం లేకపోలేదు.

వాటి ప్రభావం వల్లే కాలసర్పాన్ని కూడా తాడుముక్కల్లా తల వాల్చేలా చేస్తాడు.

ఎంతటి ప్రాణాంతకమైన విషాన్నైనా క్షణంలో

విరిచేసి నీళ్ళుగా మార్చేస్తాడు.

అంతేకాక కొన్ని గారడీ విద్యలు కూడా సర్పయ్య ప్రదర్శిస్తాడు.

ప్రాణాల్తో వున్న బతికున్న పాముల్ని మింగటం, ఆ తరువాత గ్లాసుల కొద్ది నీళ్ళు తాగి, ఆ పాముల్ని తిరిగి సజీవంగా నోట్లోంచి తియ్యటం చేస్తాడు.

నల్లతాచు, జెర్రిగొడ్డు, రక్తపింజెర, కట్లపాము లాంటి కాల సర్పాల్ని విషం కోరలు పీకకుండానే చేతుల మధ్య ఒడుపుగా పట్టి ఆడిస్తాడు.

వేలాది జనం చూస్తూ వుండగా ఆ పాముచేత చేతిమీద కాటు వేయించుకొని, వెంటనే ఆ విషాన్ని విరిచేసి ఆ బాధనుంచి విముక్తుడవుతాడు.

ఇలాంటి కొన్ని అద్భుతాల్ని కూడా నడిరోడ్డు మీద అప్పుడప్పుడూ ప్రదర్శిస్తూ వుంటాడు సర్పయ్య.

అయితే ఆ విషం కాటు తిన్నప్పుడు అందరిలాగే నరకయాతన అనుభవిస్తాడు.

పాముల్ని మింగినపుడు తనకి కడుపంతా అస్వస్థతగా వుంటుందని, రోజు రోజుకి ఆకలి మందగించి పోతుందని అంటాడు.

"మరి కష్టసాధ్యమైన అటువంటి ప్రదర్శనలు ఎందుకు చెయ్యటం?" అని ఎవరైనా ప్రశ్నిస్తే చిరునవ్వు చిందిస్తూ "కోటి విద్యలు కూటి కోసమే" అని పొట్ట చూపిస్తాడు.

సర్పయ్య ప్రతిభ ఆ నోటా ఈ నోటా ఢిల్లీదాకా పోయింది.

అక్కడి ఒక రిసెర్చి ఇనిస్టిట్యూట్ వాళ్ళు ప్రత్యేకంగా సర్పయ్య వుండే గ్రామానికి వచ్చి మొగలి కోనని, పున్నాగ అడవుల్ని పరిశీలించారు.

సర్పయ్య ప్రదర్శించిన శక్తియుక్తుల్ని చూసి ఫొటోలు తీసుకొన్నారు. తమకి రకరకాల పాముల విషాలు కావాలని, వాటిని తీసి ఇస్తే మంచి ధర ఇస్తామని చెప్పారు.

అలాగే కొన్ని రకాల జాతికి చెందిన పాముల్ని కూడా సజీవంగా పట్టి ఇవ్వమని కోరారు.

అందుకు అవసరమైన వస్తు సామగ్రి కూడా వాళ్ళే సమకూర్చారు.

అప్పట్నుంచి పాముల సర్పయ్య జీవన స్థాయి పెరిగింది. సంపాదన మూడు పువ్వులు ఆరు కాయలుగా మారింది.

తరచూ పనిబడినప్పుడల్లా ఢిల్లీ వెళ్ళి వస్తాడు.

తను పట్టిన అరుదైన జాతి సర్పాల్ని "ఫారెస్ట్" డిపార్టుమెంటు ద్వారా ఢిల్లీ రిసెర్చి ఇనిస్టిట్యూట్‌కి పంపుతూ వుంటాడు.

ఇప్పుడు ఆ పని మీదే సర్పయ్య ఢిల్లీ వెళ్ళడంతో భూషణందొరకి నడుం విరిగినట్టయ్యింది.

పెరటి చెట్టు వైద్యానికి పనికిరాదన్నట్టు తనని పాము పగ పట్టినప్పుడే సర్పయ్య వూళ్ళో లేకుండా పోవటంతో చిత్తచాంచల్యం కలిగినట్టు చిందులు తొక్కుతున్నాడు.

ఇన్నాళ్ళుగా ఒకే వూళ్ళో వుంటున్నా ఎప్పుడూ పాముల సర్పయ్యతో అవసరం రాలేదు.

అలాంటిది ఇప్పుడు అవసర మొచ్చింది



అనుకుంటే వాడు వూళ్ళో లేకుండా పొయ్యాడు.

ఈ పాము కాటుతో తనకి మరణం రాసి ఉందేమో అన్న గుబులు సన్నగా భూషణం దొర గుండెల్లో రొదపెట్ట సాగింది.

పది లంఖణాలు చేసిన వాడిలా మంచంలో కూర్చుని పాముల సర్పయ్య రాకకోసం క్షణం ఒక యుగంలా ఎదురు చూడ సాగాడు.

ఒక్క రోజులోనే మనిషి పూర్తిగా ఖాయిలా పడిపోయాడు భూషణం దొర.

* * * * * * *

సాయంత్రం ఆరు గంటలు దాటుతూంది.

దట్టంగా చీకట్లు ముసురుకొంటున్నాయ్.

ఒకటొకటిగా ఇళ్ళల్లో దీపాలు వెలిగాయ్.

అంగకి ఒక అడుగు వేస్తూ గంగన్న ఇంటికి వచ్చాడు.

వస్తూనే దుస్తులు విడిచి కొయ్యకి తగిలించి చిన్న అంగవస్త్రం కట్టుకుని పెరట్లోకి వచ్చాడు.

గంగన్న భార్య ఆదెమ్మ పెరట్లో వేప చెట్టు క్రింద కూర్చుని పిల్లాడికి అన్నం తినిపిస్తూంది.

గంగన్న హడావుడిగా బావి దగ్గరకి వెళ్ళి బొక్కెనతో నీళ్ళు చేది తలమీద గుమ్మరించుకుంటు "ఆదీ! తొందరగ అన్నం పెట్టు" అన్నాడు.

"ఏంది అంత హడావుడి? ఇప్పుడే గద వస్తివి. అంత ఆకలయితోందా?"

"ఆకలి సంగతి సరేగాని... మళ్ళీ వెళ్ళాలి?"

"ఎక్కడికి?"

"దొరింటికి".

"ఎందుకు?"

"దొరని నల్లతాచు పగబట్టింది"

"అవునంట. ఊళ్ళో అంత సెప్పుకొంటున్నారు. కాని నాకు తెల్వ కడుగుతా.... అయన్ని పాము పగబడితే నువ్వెళ్ళి చేసేదేంటి?"

"పాముల సర్పయ్య ఊళ్ళో లేడు. వచ్చేదాకా పాలిగాళ్ళమంతా కాపలా...."

సన్నీకి మంచిరోజులు

"చాల్ బాజ్" సినిమా శ్రీదేవి వల్లే విజయవంతం అయ్యిందంటే సన్నీ అగ్గిమీద గుగ్గిలం అవుతాడు. అవుతాడంటే అవడూ? "కిసికె హాత్‌నా ఆయేనీ యా లడ్కీ" పాట సన్నివేశంలో సన్నీడియోల్ స్టెప్స్ [illegible]తో సమానంగా వేసి వుండకపోయినట్టయితే ఆ సినిమా, ఆ పాట అంతగా హిట్ అయ్యేవే కావు.

సన్నీ డాన్స్ బాగా చేయలేదు అన్నవాళ్ళంతా ఈ సన్నివేశంలో సన్నీడాన్స్ చూసి నోరు వెళ్ళబెట్టారు. అతనికి ఈ సందర్భంగా వచ్చిన గుర్తింపు అంతా ఇంతా కాదు. కాకపోతే నునుసిగ్గు అంటారా! అది అతని స్వాభావిక లక్షణం అంతే! అచిరకాలంలో నే తండ్రి ధర్మేంద్రతో సన్నీని పోల్చిచూడటం అనే అంశానికి తెరపడుతుంది.

మూతి మూడు వంకర్లు తిప్పింది ఆదెమ్మ, అక్కసుగా చూస్తూ.

"నువ్వేమన్నా కుక్కవా, నక్కవా కాపలా కాయను" అంది.

గంగడు సన్నగా నవ్వాడు.

"ఏందన్నా అనుకో. ముందు అన్నం పెట్టు. ఇప్పటికే దొర నిప్పుల తొక్కిన కోతిలా గెంతులేస్తున్నాడు. ఆలీసం అయితే ఇంగా మండిపడతాడు...." తుండుతో ఒళ్ళు తుడుచుకుని దణ్ణెం మీద వున్న పంచె తీసి కట్టుకుంటూ వచ్చి నులక మంచం మీద కూర్చున్నాడు.

పెళ్ళాం సిగలో పెట్టుకున్న బొండు మల్లెపూలు ఘుమఘుమలాడాయి.

"ఏందే యాదీ! ఇయ్యాళ ఇంత ముచ్చటగున్నావ్. పూలు మన చెట్టువా... కొనుక్కున్నావా?"

"ఆఁ.... పైసలిచ్చి కొనుక్కునేటంత తీకానా కూడానా? నువ్వంత గొప్ప దొర దగ్గర కొలువు సేస్తుంటివి? సంపాదించిందంతా ఆది పద్దులు లెక్క కట్టనే సరిపోతుందె? ఇంక పూలకెడిది పండ్లకేడిది? డబ్బు... మూడు పూట్ల ముద్ద నోటికి ఎక్కితే చాలు... నీ దొర కొల్వు" చేతులు తిప్పుతూ వెక్కిరించింది.

ఏదోలే:... కానీ... ముందా అన్నం అయితే పెట్టు" అంటూ కొడుకుని ఒళ్ళోకి ఎత్తుకుని "ఒరోరి ...." అంటూ ముద్దులు పెట్టసాగాడు.

వేపకొమ్మల మీంచి చల్లగాలి తిరిగింది.

నింగిలో చంద్రుడు పైపైకి వస్తున్నాడు.

వచ్చేది పున్నమి కావటంతో వెన్నెల నిండుగా వుంది.

సత్తు కంచం నిండా వేడి వేడి అన్నం, మిరపపండు పచ్చడి, రొయ్యల వేపుడు తెచ్చి గంగడి ముందు పెట్టి పిల్లాడ్ని అందుకుంది ఆదెమ్మ.

వెన్నెల వెలుగులో అన్నం కలిపి ముద్ద నోటికి

ఎత్తాడు గంగడు.

"అయినా అంత కన్నుమిన్ను గానకుండా పుట్ట మీద గునపం వేస్తే మరి పావు పగబట్టదా? అందులోనూ నల్లతాచాయిరి? అయినా నాకు తెల్వ కడుగుతాను.... అద్ది పావు పగబడితే మీరంతా ఎందుకు కాపలా? మీలో ఎవురికైనా పగబడితే మీ దొర మీకు ఇట్టానే కాపలా కాస్తాడా?"

గంగడు నవ్వి నీళ్ల గ్లాసు ఎత్తి గడగడ తాగాడు.

"ఆయనకేం గ్రహచారం? ఆయన దొరాయె మనం ఆడి మోసేతి కింద బతికేటోళ్లమాయె?"

ఆదెమ్మ మొఖం చిట్లించింది.

"అయితే? మీకు పెండ్లాం పిల్లలు లేరా? ఇల్లు వాకిలి లేదా?"

"లెవ్వని దొరంటాడా? అనడు గదా?"

"మరింకేంటి?"

"ఆయన కామందు. మనం ఆయన పాలెగాళ్లం. దొరకి కష్టం వస్తే కాసుకోవద్దా? పాము భయానికి రమ్మన్నాడు గాని లేకుంటే రోజా రమ్మంటాడా ఏం?"

ఆదెమ్మ పెటపెట మెటికలు విరిచింది.

"ఓ యబ్బో... దొర! అసలు ఆడే ఓ పెద్ద తాచుపాము. ఇంక అద్ది పాము పగబట్టటమేంటి?"

గంగన్న మళ్లీ నవ్వాడు.

మర్మగర్భంగా భార్యకేసి చూస్తూ అన్నాడు. "ఆడు పామో తేలో.... నాకు తెల్వదు. కాని.... ఇప్పుడు మాత్రం పావు పగబట్టింది".

"అఁ... పట్టనీ మంచిగా ఆ పాము అద్ది కసిక్కిన కాటేస్తేనన్నా ఊరికి పట్టిన పీడా విరగడైపోతుంది. అవుసరానికి అప్పులిస్తూ వడ్డీల పేరుతో ఊళ్లో వాళ్లందరి ఆస్తులు దిగమింగుతున్నాడు. ఆడు మేడల మీద మేడలు కట్టుకుంటూ ఊళ్లో వాళ్లందరి సంసారాలు బూడిద సేస్తున్నాడు. మా సెల్లెలి మగడి చేత దొంగ వేలిముద్రలు వేయించుకొని అళ్ల నాలుగెకరాల పొలం కాజేసింది మీ దొరకాదూ? మా సిన్నాయన కొంపా గోడూ జప్తు చేయించింది కూడా మీ దొరే కాదూ? అంతెందుకు.... సొంత ఎగసాయంతో హాయిగా కలో గంజో తాగేటోళ్లం మనం. అట్టాంటిది ఈ రోజన ఇల్లు వాకిలి పొలం పుట్ర లేకుండా కౌలుకి కుదురుకున్నాం అంటే కారణం మీ దొరే కదా?"

గంగన్న భార్యకేసి సాభిప్రాయంగా చూశాడు.

అయ్యన్ని నిజమే అనుకో. కాని... అయితే ఏమంటావ్?"

"ఏమనేదేముందయ్యా! అట్టాంటోడికి ఇంకా పగలు రాత్రి అనక ఎందుకు వూడిగం సెయ్యాలంటాను! మొన్నటికి మొన్న ఆ రావుడ్ని చెట్టుకి కట్టి కొట్టించాడు. ఇప్పుడు ఆడు మంచాన పడ్డాడు. ఆడి పెల్లాం పిల్లలు గొల్లు గొల్లున ఏడుస్తున్నారు... మరి ఒకప్పుడు ఆ రావుడు మీ దొర పాలెగాడే కదా! నెత్తురు ఒడిచి పొలంలో బంగారం పండించిన ఒడేగదా? అయినా వీసం అంతైనా విశ్వాసం వుందా ఆ దొరకి ముష్టి మూడు


పాము-పగ

వేలు బాకీ జమ కట్టలేదని అంతలా కొట్టిస్తాడా? ఆదేమన్నా న్యాయమేనా? అట్టోంటోడికి నువ్వు పగలనక రేత్తిరనక ఎందుకు చాకిరి చెయ్యాలంటాను?"

"గంగన్న ఊఁ.... అనలేదు. ఆఁ.... అనలేదు. మౌనంగా జేబులోంచి లంక పొగాకు తీసి చుట్టటం మొదలుపెట్టాడు.

మళ్లీ ఆదెమ్మ తనకి తను చెప్పుకుంటున్నట్టు అంది....

"మన కుటుంబాన్ని అటు- ఇటు కూడా పొట్టన పెట్టుకొని మన ఆస్తుల్ని కలుపుకొన్నాడు. అది చాలదన్నట్టు ఆడకూతుళ్ల వుసురు కూడా పోసుకోవటం మొదలు పెట్టాడు. కిందటి వైశాఖంలో ఏమైంది? ఊరికి కొత్తగా ఉద్యోగానికి వచ్చిన పంతులమ్మ మునిమాపు వేళ బస్సు దిగి పొలాల వెంబడి వస్తూంటే వెనకపాటుగా ఒడిసిపట్టి ఆ పిల్లని పాడుచేసి దిగుడుబావిలోకి తోసేసినాడు. పైగా గట్టిమ్మట వస్తూ కాలు జారి పడిపోయినదని శవ పంచాయితీల తీర్పు ఇప్పించాడు. ఆ పూజారి



కూలిన మందాకిని ఆశాసౌధాలు!

ఏవో కొద్దిపాటి అవకాశాలు తప్ప మందాకినికి భవిష్యత్తు శూన్యం అయింది. వృత్తి పరంగాను, వ్యక్తిగతంగాను ఆమె వ్యవహారాలన్నీ తలక్రిందులయ్యాయి.

బాయ్‌ఫ్రెండ్ ఛన్నా మొండిచెయ్యి చూపి తన్వీర్‌ని పెళ్లాడాడు. ఆఖరికి తల్లిదండ్రులు కూడా మందాకినివల్ల కుటుంబానికి ఆదాయం వుండదని గ్రహించి వారి మరో అమ్మాయి పర్వీన్‌ని సినిమాల్లోకి ప్రవేశపెట్టాలని ప్రయత్నిస్తున్నారట. మందాకినీ బట్టబయలు తనమే తన వినాశనానికి కారణమా?

పంతులు పైన పైన కూడబెట్టి పిల్ల పెళ్లికని దాచిన డబ్బుని సరిగ్గా ముహూర్తానికి ముందు రోజు బలిమితో తన బాకీ కింద జమకట్టించుకున్నాడు. కట్నం లేకపొయ్యేసరికి ఆ పెళ్లి కాస్తా ఆగిపోయ్యింది. పీటల మీది పెళ్లి ఆగిపోయిందన్న గుబులుతో ఆ పిల్ల వీధి మొగం చూట్టానికి సిగ్గు పడిపోతూ కుమిలిపోతూంది. పాతికేళ్లు వచ్చినా పిల్ల పెళ్లి కాలేదేమని ఇరుగు పొరుగు కాకుల్లా పొడుస్తుంటే ఆ దిగులుతోనే పూజారాయన పెండ్లాం మంచం పట్టి సచ్చిపోయింది కదూ....?"

చుట్ట వెలిగించి గుప్పున పొగ వదిలాడు గంగన్న.

"అయితే ఏమంటావ్? అయ్యన్ని నాకు తెలవ్వనా?"

"తెలిస్తే ఇంకా ఆడికి పగలు రేత్తిరి వూడిగం ఎందుకు సెయ్యాల? పొద్దుగాల సీకట్లు విడవక ముందు నాగలి కర్రు భుజాన వేసుకొని దొరింటికి పోతివి. ఇంగో చుక్కలు పొడిచినాక వస్తివి. మళ్లీ వురుకులు పరుగుల మీద పోతుంటివి. ఇదేం సొద్యం అంటున్నా? పొలం కౌలుకిచ్చిన భాగ్యానికి మీ దొర పాలెగాళ్లని పెండ్లాలతో సంసారం కూడా చెయ్యనియ్యడా అని అడుగుతున్నా?"

గంగన్న ఆదెమ్మకేసి మురిపెంగా చూస్తూ అన్నాడు.

"ఏం చెయ్యమంటావ్ చెప్పు? రోజు పోవటం లేదు గదా? అళ్ల పొలం కౌలుకి చేసేటోళ్లం గనక దొరలకి కష్టం వచ్చినప్పుడు మేమే కొమ్ము గాయాల. లేకపోతే పొలం తీసేసుకుంటాడు. కౌలుకి ఇయ్యను పొమ్మంటాడు."

"అంటే అన్ని? కష్టపడేటోళ్లకి కాలం ఇంకా సెల్లిపోలేదు. వేరే ఒళ్ల పొలం కవులకి తీసుకుందాం".

గంగన్న పెల్లాంకేసి జాలిగా చూశాడు.

"ఎంతైనా డబ్బున్న ఒళ్లంత ఒకటే. ఇట్టా అవుసరానికి ఆదుకోం, పిలిస్తే పలకం అని తెలిస్తే దొరే కాదూ.... ఏ కామందూ మనకి పొలం కౌలుకి ఇవ్వడు. ఒకరి మోచేతి కింద బతికేటోళ్లం. ఈ పితలాటకం మనకెందుకు చెప్పు? దొరైనా రోజా రాత్రిళ్లు తనింటికి రమ్మంటం లేదు కదా? ఏదో కష్టం వచ్చింది. ఆ పాము భయానికి రమ్మంటున్నాడు. వెడితే పోలే...." అంటూ లేచి చెప్పులు తొడుక్కుని ముల్లుకర్ర అందుకున్నాడు.

ఆదెమ్మ మూతి వంకరగా తిప్పింది.

"మీరంతా ఇట్టా వణుకుతూ మెత్తగా వుండబట్టే ఆడు రోజు రోజుకీ అట్టా పేట్రేగిపోతున్నాడు".

"పోనీ...."

"ఏదీ? మీరంతా ఏడ పోనిస్తున్నారు?"

"మనం పోనిచ్చేదేంటే వెర్రిదానా? పైన దేవుడున్నాడు. పొయ్యే రోజు వస్తే ఎవురాపగలరు? వంద గొడ్లని తిన్న రాబందు ఒక్క గాలివానకి చచ్చుద్ది."

ఆదెమ్మ ఎగసెక్కంగా చెయ్యి తిప్పింది.

(ఇంకా వుంది)

పాములభక్షకుడు

నాగభైరవ చౌదరితో
కాకాని కమల
స్పెషల్ ఇంటర్వ్యూ

(గత సంచిక తరువాయి)

ఇలా... నాగభైరవ గురించి వ్రాస్తే ఒక గ్రంథమే అవుతుంది. అతడు అడవుల్లో ఎలా వున్నాడు? ఏం తిన్నాడు? విషాన్ని భరించే శక్తిని ఎలా సంపాదించుకున్నాడు. ఎందుకు అంత సాహసం చేశాడు? మొదటిసారి పాముని తినడం ఎలా జరిగింది? దానికి ప్రాక్టీసు ఎలా జరిగింది... సైన్సుని సవాల్ చేసే ఎన్నో ఆసక్తికరమైన అంశాలు అతని దగ్గర వున్నాయి.

పాము విషంతో మనిషి మరణిస్తున్నాడు.

కాని అదే పాము విషంతో మనిషిని బ్రతికించటానికి డ్రగ్స్ తయారు చెయ్యాలని పరిశోధనలు జరుగుతున్నాయి. అటువంటి పరిశోధనలకి నాగభైరవ శరీరం ఒక లాబొరేటరి.

అందుకు నాగభైరవ ఎక్కువగా చదువుకోక పోయినా అతడి దగ్గరకి ఎప్పుడూ చదువుకున్న వాళ్ళు, డాక్టర్లు, సైంటిస్టులు కార్లలో వస్తు వుంటారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్, క్రానికల్, ఈనాడు లాంటి ఎన్నో భాషా పత్రికలు (డైలీలు) అతడి ఇంటర్వ్యూలు ప్రచురించాయి. డిమాని స్టేషన్స్ పరిశీలించాయి.

చాలామంది ఇన్వెస్టిగేటివ్ రచయితలు అతడ్ని వదల లేదు విజయవాడ, హైద్రాబాదులో.

"గురూ! గురూ! నీ కథ చెప్పుగురూ! పుస్తకం రాస్తాను" అంటు వెంట పడ్డారుట.

కాని చౌదరి ఇష్టపడలేదు. తన పర్సనల్ విషయాలు ఎవరికి చెప్పదల్చుకోలేదు. అందుకు "నేను ఎవ్వరికి ఏది చెప్పను నా గుమ్మంలోకి కూడా రావద్దు" అని గట్టిగా వార్నింగ్ ఇచ్చానని చెప్పారు చౌదరి.

కాని మరి నేను కూడా "మీ గురించి చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. పుస్తకం రాస్తాను చెప్తారా?" అని అడిగితే "చెప్తాను. కొన్ని వందల పాముల గురించి చెప్తాను. రాసుకోండి" అన్నాడు.

"జీవిత చరిత్ర అంటే అన్ని తెలియాలి. మీ పర్సనల్ విషయాలు కూడా చెప్తారా?" అన్నాను.

"మీరు ఏది అడిగినా చెప్తాను. మీకు విసుగు రావాలి కాని... నాకు మాత్రం విసుగు లేదు" అన్నాడు చౌదరి ఆహ్లాదంగా నవ్వుతూ.

కరిగిపోతాడు" అని చెప్పాడు. కాని...

అప్పాయింట్‌మెంట్ తీసుకొని చెప్పిన ప్రకారం ఒకరోజు వెళ్ళకపోతే తోక తొక్కిన తాచులా బుసలు కొడతాడు (కాస్సేపు). బహుశా అతడికి (చౌదరికి) నిరీక్షణ సరిపడదేమో.

"మా అక్కయ్య కొడుకు నాకు లిఫ్ట్ ఇస్తానన్నాడు. కాని వాడు ఎందుకో రాలేదు. తోడు లేక రాలేకపొయ్యాను. నా మూలాన మీ బిజినెస్ (వజ్రాల) దెబ్బతిందా?" అన్నాను.

"అబ్బే లేదు. కాని... అసలు తోడు ఎందుకు? ఒక్కరూ రావచ్చుకదా?" అన్నాడు.

"నా దగ్గరికి ఒంటరిగా రావటానికి భయపడ వలసిన పనిలేదు" అన్న భావం, సన్నని వేదన ద్యోతకం అయ్యింది.

జాలి అనిపించింది. నేను భయపడిన మాట నిజమే. కాని అతడి శరీరం విషపూరితం అయినా మనసు కాలేదు. అంతరంగిక విషయాలు కూడా అడిగినదే తడవుగా చెప్పేశాడు. అతడి శరీరంలోని విషాన్నంతా విరిచి తిరిగి బ్లడ్ సింపవచ్చుని డాక్టర్సు చెపుతు న్నారట. ప్రదర్శనలు ఇవ్వటానికి త్వరలో నే హాంకాంగ్ వెడుతున్నారు మిస్టర్ చౌదరి బృందం.

సస్పెన్స్, హారర్, టెర్రర్, డాషింగ్, డేరింగ్ ఇలాంటి ఎన్నో అద్భుతమైన పదాల కూడిక కలిగి సైంటిఫిక్ రీజనింగ్‌తో కల్పితమా? అనిపించే అతడి వాస్తవ జీవితం అద్భుతమైన అంశాలలో అతడి జీవిత చరిత్ర వెలుగు చూడబోతూంది. (సహజ చిత్రతితో) అతనికి పిల్లలంటే చాలా ఇష్టం. పాముల్ని చూసి మనం



చక్కగా ఎప్పుడూ నవ్వు ముఖం. అతనిది బ్లాక్ బ్యూటి. చిరాకన్నది అతని ముఖంలో కనిపించదు.

బాహ్య రూపం కొంచెం కఠినం కాని మనసు వెన్నపూస.

"మిస్టర్ చౌదరి ఎలాంటివాడు?" అని నేను అతడి అసిస్టెంట్‌ని ఆఫీసు దగ్గర అడిగినప్పుడు "చాలా మంచివాడు. మెత్తని మనసు. ఇట్టే

శ్రీ నాగభైరవ చెప్పిన వంటకం
(స్పెషల్ డిష్)

నాగుపాము తలని, తోకని కోసేసి, దాని శరీరాన్ని చర్మం వలిచి, మాంసాన్ని 'ఫిష్' ఆకారంలో కోసి, డాల్డాలో ఫ్రై చేసి మషాళా పౌడర్ చల్లుకుని తింటే చాలా రుచిగా వుంటుందిట!

నాగుపాము కంటె కట్లపాము ఇంకా టేస్ట్‌గా వుంటుందని నాగభైరవ చెప్పారు. (మ్యాడమ్‌కి ఒకసారి రుచి చూపిద్దాం అన్నారు నన్ను ఉద్దేశించి అసిస్టెంట్ రాంజీతో నవ్వుతూ.)


"పాములు పగబడతాయా?" అన్న నా ప్రశ్నకి

"పాములు పగబట్టతా యన్నది వట్టి మాట. నేను చాలాసార్లు నాగుపాముల్ని, తాచు పాముల్ని పట్టుకొని, బాగా కొట్టి, వాటిని హింసించి తిరిగి పుట్టలో వదిలి పెట్టాను. అక్కడక్కడే తిరిగాను. (పగలు-రాత్రి) ఎన్ని రోజులు ఎదురు చూసినా ఒక్క పాము కూడా పగ బట్టి నన్ను కరవటానికి రాలేదు" అని చాలా కాన్ఫిడెన్సుతో జవాబు చెప్పాడు మిస్టర్ చౌదరి నవ్వుతూ.

(బహుశా... చౌదర్ని కరిచినా ప్రయోజనం లేదు. అతన్ని విషం ఏం చెయ్యలేదన్న నిరాశతో ఆ పాములు పగబట్టి వుండక పోవచ్చా? అందుకు పాములకి పాము నాగభైరవ అన్నది "నా" అభిప్రాయం. కాని పాములు పగ బడతాయి కదూ?)

(నాగమల్లి, నాగముషిణి, నాగముష్టి ఈ హెర్బల్సుని నాగభైరవ శరీరంలో జీర్ణించుకున్నారు.)





చిత్రలేఖనోపాధ్యాయునిగా 40 సం. రాలు పని చేసిన శ్రీ చల్లా కోటి వీరయ్య పదవీ విరమణ సందర్భంగా పాలకోడేరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు శ్రీ కొత్తపల్లి సూర్యనారాయణ రాజు ప్రభృతులు ఆయనను ఘనంగా సత్కరించారు. శ్రీ కోటి వీరయ్య సుప్రసిద్ధ చిత్రకారులు, పలువురు శిష్యులు వున్నారు.

పాముల భక్షకుడు

భయపడుతాయి. (నిజం.)

అలనాడు శివుడు ముల్లోకాలను రక్షించటానికి గరళాన్ని కంఠంలో దాచుకున్నాడు.

ఈనాడుమానవ కల్యాణం కోసం మిస్టర్ నాగభైరవచౌదరి హాలాహలాన్ని అమృతంలాగ సేవిస్తున్నాడు.

అతడు గత జన్మలో నాగ జాతికి చెందిన సర్పరాజా? శాపవశాన మనిషిగా జన్మించి పాముగా బ్రతుకుతున్నాడా? - మంత్రం - తంత్రం తెలుసా?

సైన్సు అతడి గురించి ఏం చెప్తుంది?

జ్యోతిష్శాస్త్రం ఏం చెబుతూంది.

సైకాలజిస్ట్‌లు ఏమంటున్నారు?

అతడి జీవితాశయం నేరవేరుతుందా?

వైద్య శాస్త్రంలో పూర్వకాలపు కాయ కల్ప చికిత్స మూలికల ప్రభావం నేటి ఆధునిక వైద్య శాస్త్రాన్ని సవాలు చేసేటంతటి గొప్పదా?

ఇలాంటి ఎన్నో అంశాలు నాగభైరవ పుస్తకంలో జవాబులు దొరుకుతాయి.

అయితే మనిషి తల్చుకుంటే సాధించలేనిది లేదన్నది నిర్వివాదాంశం.

దివిశ గంగ భువిదించిన
భగీరథుడు మానవుడే
సృష్టిలో తరగ మారిన
ధృవుడు కూడా మానవుడే
సృష్టికి ప్రతి సృష్టి చేయు
విశ్వామిత్రుడు నరుడే.

మిస్టర్ నాగభైరవచౌదరి మనలాంటి మానవుడే. కాని అతడి సాహసం నభూతో నభ విష్యతి. ప్రపంచం నలుమూలలా అతడి కీర్తి వ్యాపించాలని అతడి జీవితాశయం నెరవేరాలని ఆశిద్దాం. నవ్వుతూ స్నేహార్ద్రత పంచే నాగభైరవకి కృతజ్ఞతలతో - ●



క్రొత్త రకం ఐస్‌క్రీంలు


ఐస్‌క్రీం పరిశ్రమల రంగంలో 30 శాతం అభివృద్ధి గడించిన క్వాలిటీ ఫ్రోజెన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ క్రొత్త రకం ఐస్‌క్రీంల తయారీని ప్రారంభించింది. షార్జా, జెడ్డా వంటి దేశాలలో తన కర్మాగారాలను నెలకొల్పిన క్వాలిటీ సంస్థ- పుష్ అప్స్, రెయిన్‌బో, కార్నెట్టో కోన్స్, స్వింగర్ వంటి వివిధ రకాల పేర్లతో క్రొత్త రకం ఐస్‌క్రీంలను మార్కెట్లోకి విడుదల చేసింది. -(జ. వి.) ●

అవి- యివి- అన్నీ



ఇటీవల విజయవాడలో నవోదయ ప్రచురణ 'బాపూ రమణీయం' పుస్తకం ఆవిష్కరణ జరిగిన సందర్భంలో సర్వశ్రీ బాపు, నండూరి రామమోహనరావు, తుర్లపాటి, రావికొండలరావు, ధూండీ, ముళ్లపూడి వెంకటరమణ ప్రభృతులు.

సినిమా...సినిమా...



"కన్నెపిల్లలు బాబోయ్ కన్నెపిల్లలు"లో ప్రమీల, రాజబాబు

శ్రీ చైతన్య ఆర్ట్ ప్రొడక్షన్స్ చిత్రం


ఏ సబ్జక్టుకు ఏ కోణంలో ప్రజలు ఆకర్షితులవుతారో క్రియేటివ్ అనాలిస్ చేయడంలో అనుభవజ్ఞులైన కొందరు యువకులు ఒక చక్కని ఇతివృత్తం కోసం ఏడాది పైగా కంచు కాగడా పట్టి, గాలించడం ఈ స్పీడ్ యుగంలో విచిత్రంగానే ఉంటుంది. "చిత్రంలో కొన్ని దృశ్యాల నుంచైనా ప్రేక్షకునికి హృదయ స్పందన కలగాలి. మా యూనిట్ వ్యయ ప్రయాసలన్నీ చిత్రంలో ఆద్యంతం కనిపించాలి. అందరూ మెచ్చే చిత్రం కాదు, అందరూ చిరకాలం గుర్తుంచుకునే చిత్రాన్ని తీయాలని మా తపన," అనే ఈ యువకుల ఉత్సాహాభిరుచి, ఉన్నతమైన ఆశయాలు ఎంతైనా ప్రశంసనీయం. వీరి కృషికి ఆల్‌రౌండర్ రాజేంద్రప్రసాద్, ఇన్‌వాల్మెంట్ ఉన్న డైరెక్టర్ రవిరాజా కాంబినేషన్ తోడవడంతో శ్రీ చైతన్య ఆర్ట్ ప్రొడక్షన్స్ సంస్థ నుంచి ఆంధ్రులు గర్వించే చిత్రాలను ఆశించవచ్చు. నిర్మాణత : కొండపనేని ఉమామహేశ్వరరావు. నిర్మాతలు : కె. వేణుమాధవ్, పి. వెంకట్రావ్. సమర్పణ : ఖైవిగళ్ల రాంబాబు. వీరి తొలి చిత్రం షూటింగ్ జూన్ 1 నుంచి నెలాఖరులోగా ఒకేషెడ్యూల్లో పూర్తవుతుంది.



"పసిడి పంటలు" లో డిస్కో శాంతి

"దౌర్జన్యం"

"తప్పని తెలిసీ కూడా తప్పనిసరి పరిస్థితిలో కాంట్రాక్ట్ 'కిల్లర్'గా పనిచేస్తుంటాడొకడు. దౌర్జన్యాన్ని ప్రతిఘటించక పోతే లాభం లేదని అనుభవపూర్వకంగా గ్రహించిన మరొకడు తిరిగి దౌర్జన్యం చేయడానికి పూనుకుంటాడు. ఈ పాత్రలను భానుచందర్, వినోద్‌కుమార్ నిర్వహిస్తున్నారు", అన్నారు తమ్మారెడ్డి భరద్వాజ. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించే జగపతి మూవీ క్రియేషన్స్ "దౌర్జన్యం" చిత్రంలో వాణీ విశ్వనాథ్, విలన్‌గా నాజర్ నటిస్తున్నారు. ఓంకార్ కథ, మాటలు రాశారు. భువనచంద్ర, డి. నారాయణవర్మ గీతాలను, చక్రవర్తి స్వరపరిచారు. ఎం. వి. రఘు ఛాయ, ఆర్. బాబ్జీ శిల్పం, కళ నృత్యం, మురళిరామయ్య కూర్పుతో బి. శ్రీధర్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. సి. హెచ్. లలితాదేవి సమర్పణ, సి. హెచ్. మురళీకృష్ణ నిర్మాణతలో ఈ చిత్రాన్ని నిర్మించే చలసాని. వెంకటేశ్వరరావు, "విజయవాడ పరిసరాలలో ఏప్రిల్ 15 నుంచి మే 30 వరకు ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తవుతుంది", అన్నారు. ఈ చిత్రంలో రాజేష్; లక్ష్మీమోహన్, నిర్మల కూడా నటిస్తున్నారు. రాజేష్ సంయుక్త దర్శకుడు. కలిదిండి జయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్.



"లారీ డ్రైవర్" లో విజయశాంతి, బాలకృష్ణ

సినిమా....

"సూపర్‌స్టార్"

"కృష్ణగారి అతిథి పాత్ర సెన్సేషనల్‌గా ఉంటుంది. ఆయన అభిమానిగా షణ్ముఖ శ్రీనివాస్ హీరో. ఏప్రిల్ 5 నుండి 23 వరకు ఏలూరు ప్రాంతాలలో ఒక షెడ్యూల్ జరిపాం. తదుపరి షెడ్యూల్ మే 5 నుండి 20 వరకు జరుగుతుంది. జూన్ విడుదల", అన్నారు గురుదేవ్. ఈయన స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న గురుజ్యోతి ప్రొడక్షన్స్ "సూపర్‌స్టార్" చిత్రంలో నవతారలు నందిని, ఆలేఖ్యలతో పాటు వేలు, రావికొండలరావు, పొట్టి ప్రసాద్, మల్లికార్జునరావు, ఎస్. వి. రామారావు, కాళిదాసు, బేబీ స్వర్ణ, ఏలూరు రంగస్థలి , కళాకారులు పాల్గొంటున్నారు. కొండముది కథ, మాటలు రాశారు. సీతారామశాస్త్రి గీతాలను రాజ్-కోటి స్వరపరిచారు. ఎం. సుధాకర్ ఛాయ, కోరాడ- ఆంథోని నృత్యాలు, శేఖర్ శిల్పం, అప్పారావు సాహసాలు, మోహన్ ప్రొడక్షన్, జి. జి. కృష్ణారావు కూర్పు నిర్వహిస్తున్నారు.

కె. ఎస్. ఆర్. దాస్ చిత్రం "ధర్మ"

"రాధ సోదరుడు రాంకేశవ్‌ను పరిచయం చేస్తున్నాం. ఏప్రిల్ 20 నుంచి మే 21 వరకు హైదరాబాద్‌లో ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది", అన్నారు కె. ఎస్. ఆర్. దాస్. ఈయన స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న "ధర్మ" చిత్రంలో రాధ, నాగబాబు, కన్నడ ప్రభాకర్, విశ్వనాథ్, ఆంథోని, చక్రవర్తి, బాబూ మోహన్. విలన్‌గా ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలు సమకూర్చిన ఓంకార్ నటిస్తున్నారు. ఫిలిప్స్ సంగీతం, ప్రభాకర్ ఛాయ, కృష్ణ శిల్పం, సుందరం-శివశంకర్ నృత్యాలు, రాజా సాహసాలు, ఉమాపతిరాజా- ప్రభాకర్ ప్రొడక్షన్, వెంకటరత్నం కూర్పు నిర్వహిస్తున్నారు.

"సంసార వీణ"

"పుట్టిన కవలల విషయంలో జాగ్రత్త వహించకపోతే సంసార వీణలో వినిపించే అపశృతులే ఈ చిత్ర కథాంశం. ఏప్రిల్ నెలాఖరు వరకు తిరుపతి పరిసరాలలో షూట్ చేశాం. రెండో షెడ్యూల్ విశాఖపట్నంలో ప్లాన్ చేశాం. ద్విపాత్రలు ధరిస్తున్న రాధ సరసన శరత్‌బాబు, రఘు నాయకులు", అన్నారు ముత్యాల సుబ్బయ్య. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో వై. నాగేశ్వరరెడ్డి, పి. సూర్యనారాయణరెడ్డి నిర్మించే సృజన ఆర్ట్స్ "సంసారవీణ" చిత్రంలో గొల్లపూడి, జె. వి. సోమయాజులు, వేలు, పొట్టిప్రసాద్, చలపతిరావు, బ్రహ్మానందం, అత్తిలి లక్ష్మి, అన్నపూర్ణ, బేబీ విజయ, మాస్టర్ వినోద్ నటిస్తున్నారు. టి. మధు మాటలు, సీతారామశాస్త్రి గీతాలు, కె. వి. మహదేవన్ సంగీతం, డి. డి. ప్రసాద్ ఛాయ, గౌతంరాజు కూర్పు నిర్వహిస్తున్నారు.

చిరంజీవితో దేవీ ఫిలిమ్ ప్రొడక్షన్స్

"ఈ సంవత్సరం ద్వితీయార్థంలో నిర్మాణం." అన్నారు దేవీ వరప్రసాద్. ఈయన "ఖైదీ నెంబర్ 1, నా దేశం, గూండా దొంగ, భలే దొంగ, కొండవీటి రాజా" వగైరా హిట్ చిత్రాల అనంతరం నిర్మించే తాజా భారీ చిత్రంలో చిరంజీవి సరసన విజయశాంతి నాయిక. పరుచూరి సోదరులు స్క్రిప్టు తయారు చేస్తున్నారు. కె. రాఘవేంద్రరావు దర్శకుడు.


"రాముడు కాదు రాక్షసుడు" మే నెలలో

"హోమ్ మినిస్టర్‌గా ఈ చిత్ర నిర్మాత అట్లూరి రాధాకృష్ణమూర్తి మహాద్భుతంగా నటించారు." అన్నారు దాసరి నారాయణరావు. ఈయన స్క్రీన్‌ప్లే మాటలు, పాటలు, దర్శకత్వం నెఱపిన ప్రభావతి ప్రొడక్షన్స్ "రాముడు కాదు రాక్షసుడు" చిత్రంలో సుమన్, రాధ, భానుప్రియ, రామిరెడ్డి, జగ్గయ్య, మాగంటి సుధాకర్, రాజా, మహేష్, ఆనంద్, బాబూ మోహన్, శుభలేఖ సుధాకర్, రాళ్ళపల్లి, అనూరాధ, నిర్మల, హేమా చౌదరి పాత్రధారులు. శ్రీశెట్టి, రాజ్-కోటి, ఎ. ఎస్. ఆర్. స్వామి, తార, విజయన్, కృష్ణంరాజు, పేకేటి రంగా తెర వెనుక కృషి చేశారు.



"కిరాయి గూండా" లో కృష్ణ, రమ్యకృష్ణ





"సూరసంహారం"లో కమల్

చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త జి. రామారావు సమర్పించే సాయికిరణ్ చిత్రానికి ఓంకార్ కథ, మాటలు రాస్తున్నారు. రాజ్-కోటి సంగీతం, జయరాం ఛాయ, కళ నృత్యం, మురళి- రామయ్య కూర్పుతో సూరనేని భావనారాయణ నిర్మాత.

"ఆడది" మేలో

"తణుకు, అలంపురం, అత్తిలి ప్రాంతాలలో చిత్రీకరణ జరిపాం", అన్నారు శివకృష్ణ. ఈయన సమర్పిస్తూ, నటించిన "ఆడది" చిత్రంలో ఊర్వశి శారద ఒక విలక్షణమైన పాత్రను నిర్వహించారు. యమున నాయిక. గుమ్మడి, చలపతిరావు, రాళ్ళపల్లి, రాజ్‌వర్మ, కిరణ్, అన్నపూర్ణ, రాజేశ్వరి, చంద్రికతో పాటు ఈ చిత్ర రచయితలు పరుచూరి సోదరులు కూడా నటించారు. వేటూరి గీతాలు, రాజ్-కోటి సంగీతం, ప్రకాశరావు శిల్పం, కళ నృత్యాలు, ముస్తాఫా సాహసాలు, గౌతంరాజు కూర్పుతో ఎ. పి. స్వామి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. మోహన్‌గాంధి దర్శకత్వంలో కె. వి. గోపాలకృష్ణంరాజు నిర్మాత.

బాలకృష్ణతో శ్రీ గీతాంజలి ఆర్ట్స్

"మలయాళంలో 'చిత్రం' అనే చిత్రం గొప్ప సంచలన విజయం సాధించింది. దాని దర్శకుడు ప్రియదర్శన్‌కే తెలుగు వెర్షన్ దర్శకత్వా[illegible] అప్పగించాం. వినోదంతో పాటు సెంటిమెంట్ ఉ[illegible] ఈ చిత్రం అక్టోబర్ నుంచి నవంబర్ వరక[illegible] షెడ్యూల్స్‌లో షూటింగ్ పూర్తి చేసుక[illegible] అన్నారు సినిమారంగంలో అనేక [illegible] అనుభవం గల ఎం. ఎ. రెడ్డి. ఈయ[illegible] [illegible] ఆర్ట్స్ పతాకంలో నిర్మించే ఈ విశి[illegible] చిత్రంలో బాలకృష్ణ హీరో. గణేష్‌పాత్రో మాటలు, ఇళయరాజా సంగీతం, కుమార్ ఛాయతో చారుహాసన్ సమర్పణ.

రాశీ మూవీ క్రియేషన్స్

"హాస్య ప్రధాన చిత్రం. విశాఖపట్నం పరిసరాలలో ఒకే షెడ్యూల్లో పూర్తవుతుంది," అన్నారు విజయబాపినీడు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎం. నరసింహారావు నిర్మిస్తున్న రాశీ మూవీ క్రియేషన్స్ చిత్రంలో రాజేంద్రప్రసాద్, నీరోషా, శ్రీధర్, సత్యనారాయణ, రాళ్ళపల్లి, దుర్గబాబు, రాఘవ, బ్రహ్మానందం, శుభ, మమత, అనిత వగైరా నటవర్గం. కాశీ విశ్వనాథ్, భువనచంద్ర, ఉపేంద్రకుమార్, శ్రీనివాసరెడ్డి, త్రినాథ్, వికీ, దిలీప్‌సింగ్, శివసుబ్రహ్మణ్యం, ప్రమీల, నరేష్ కృష్ణ, వి. కొండలరావు ప్రభృత సాంకేతిక వర్గంతో జి. శివశంకరరావు సహ నిర్మాత.

-జి. వి. జి.

సినిమా....

ఎస్. వి. ఎస్. క్రియేషన్స్ చిత్రానికి కృష్ణ దర్శకత్వం

"కామెడీతో పాటు చక్కని సెంటిమెంట్ ఉన్న సంగీత ప్రణయగాథ", అన్నారు కృష్ణ. ఈయన స్క్రీన్‌ప్లే, కూర్పు, దర్శకత్వంలో కెప్టెన్ ఎన్. ఎ. చౌదరి నిర్మించే ఎస్. వి. ఎస్. క్రియేషన్స్ తొలి చిత్రంలో కృష్ణ, విజయశాంతి, కోట శ్రీనివాసరావు, దేవరాజ్, అన్నపూర్ణ ఆదిగాగల వారు పాల్గొంటారు. శాతవాహన కథ, మహారథి మాటలు, చక్రవర్తి సంగీతంతో ఎన్. గోపీకృష్ణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్."మే 20 నుంచి 30 వరకు మొదటి షెడ్యూల్. జూన్ 20 నుంచి జులై 25 వరకు మలి షెడ్యూల్," అన్నారు నిర్మాత నన్నపనేని అన్నారావు. నిర్మాణ సారథ్యం : మోహన్‌కుమార్.

నరేష్ ద్విపాత్రాభినయంతో సాయికిరణ్ చిత్రం

"నరేష్ ద్విపాత్రాభినయం చేసే తొలి చిత్రం- కామెడీతో పాటు యాక్షన్ ఉంటుంది. జులై, ఆగస్టులలో హైదరాబాద్‌లో ఒకేషెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది", అన్నారు తమ్మారెడ్డి భరద్వాజ. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో హైదరాబాద్‌కు